ఈనాడు

కరీంనగర్ 6-10-2024 ఆదివారం సిటీ సంపుటి 51. సంచిక 57

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 8-00. పేజీలు 22+28 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru


BAJAJ ELECTRONICS
LG Life's Good.
Light up this Diwali with exciting offers on the LG Objet Collection with MoodUP Refrigerator Series and let your mood set the vibe.
CELEBRATION OFFERS
INSTANT CASHBACK UP TO ₹45,000*
FIXED EMI Starting from ₹9999
0 DOWN PAYMENT
FREE 8 PIECE BOROSIL GLASS LOCK KIT Worth ₹5000
SAMSUNG
Bespoke AI™ Festival
28th Sept - 5th Nov, 24
Upgrade to AI - Powered French Door & Side by Side refrigerators and enjoy amazing Offers
20% CASHBACK Up to ₹20,000*
EMI Starting ₹3990/-*
20 Year Warranty**
Haier
VICTORIES START WITH rama CELEBRATION STARTS WITH HAIER
OPEN DOOR TO MORE WITH 3-DOOR CONVERTIMAX SIDE BY SIDE REFRIGERATOR
EXCITING OFFERS
20% INSTANT DISCOUNT
18 MONTHS LONG TENURE
0 DOWN PAYMENT
2 Years Complete Warranty on Product & 10 Years on Compressor
BOSCH Invented for life
India's only* flexible refrigerator for its diverse needs.
Flexible #LikeABosch
₹6,000* Instant discount on selected models.
Fixed EMI ₹2,501*
EASY EMI* 8 | 10/2 and 12/4
Whirlpool
Dhamaal OFFER
OFFERS AVAILABLE
0* DOWN PAYMENT
UP TO 15% CASHBACK* WITH
LOW COST EMI*
REFRIGERATOR
RANGE STARTS FROM ₹12,490/-*
LG SAMSUNG Haier Whirlpool BOSCH
SPLIT AC RANGE STARTS FROM ₹29,990/-*
ATTRACTIVE CASHBACK*
NO COST EMI*
INSTALLATION FREE*
LG LLOYD DAIKIN BLUE STAR SAMSUNG Haier GENERAL
LG
Light up this Diwali by bringing home the New Form of Laundry with exciting offers on LG WashTower.
CELEBRATION OFFERS
CASHBACK UP TO 20%*
Max up to ₹12000/-*
(Applicable on 10 kg and Above Select Models)
SAMSUNG
Bespoke AI™ Festival
28th Sept - 5th Nov, 24
No load too big
Bespoke AI™ Laundry now available in 12kg.
WW12DB8B54GBTL
MRP ₹ 74990
Special Offer Price ₹ 59000
20% cashback of up to ₹8,000*
EMI Starting @ ₹ 2490*
20 years warranty* on Digital Inverter Motor
NEW ARRIVAL
Haier
DISCOVER THE FUTURE OF LAUNDRY with DBT
WASHING ASSURANCE 30-DAY MONEYBACK GUARANTEE
EXCITING OFFERS
0* DOWN PAYMENT
FIXED EMI STARTING ₹994*
20% CASH BACK
5 YEARS WARRANTY*
iPhone
iPhone 13 (128 GB) MRP ₹49,900/- EFFECTIVE PRICE ₹22,900/-* per day EMI ₹34
iPhone 15 (128 GB) MRP ₹69,900/- EFFECTIVE PRICE ₹26,500/-* per day EMI ₹42
iPhone 16 (128 GB) MRP ₹79,900/- EFFECTIVE PRICE ₹36,900/-* per day EMI ₹57
iPhone 16 Plus (128 GB) MRP ₹89,900/- EFFECTIVE PRICE ₹46,900/-* per day EMI ₹71
No Cost EMI Available for 24 Months
SAMSUNG
Galaxy Fold6 12GB + 256GB MRP ₹1,64,999/- EFFECTIVE PRICE ₹1,52,499/-* per day EMI ₹209*
S24 Ultra 12GB + 256GB MRP ₹1,29,999/- EFFECTIVE PRICE ₹1,09,999/-* per day EMI ₹153*
A55 5G 8GB + 256GB MRP ₹42,999/- EFFECTIVE PRICE ₹36,999/-* per day EMI ₹86*
Galaxy Flip6 12GB + 256GB MRP ₹1,09,999/- EFFECTIVE PRICE ₹98,999/-* per day EMI ₹135*
S24 8GB + 128GB MRP ₹79,999/- EFFECTIVE PRICE ₹59,999/-* per day EMI ₹83*
A35 5G 8GB + 128GB MRP ₹30,999/- EFFECTIVE PRICE ₹25,999/-* per day EMI ₹76*
Samsung Care+ @ 999/-*
vivo
V40e 8GB + 128GB MRP ₹33,999/- EFFECTIVE PRICE ₹26,100/-*
Y28s 4GB + 128GB MRP ₹17,999/- EFFECTIVE PRICE ₹12,499/-*
Effective Price Includes Cashback & Offers*
oppo
F27 5G 8GB + 128GB MRP ₹27,999/- EFFECTIVE PRICE ₹18,900/-*
A3 Pro 5G 8GB + 128GB MRP ₹20,999/- EFFECTIVE PRICE ₹16,499/-*
Effective Price Includes Cashback & Offers*
mi
Redmi Note 13 5G 6GB + 128GB MRP ₹20,999/- EFFECTIVE PRICE ₹14,999/-*
Redmi 13 C 5G 4GB + 128GB MRP ₹13,999/- EFFECTIVE PRICE ₹10,499/-*
*Effective Price Includes Cashback & Offers
OnePlus Nord CE4 8GB + 128GB RANGE STARTS FROM ₹21,499/-*
OnePlus Nord CE4 Lite 8GB + 256GB RANGE STARTS FROM ₹19,999/-*
*inclusive of bank discount and offers
WIDEST RANGE OF LAPTOPS
ASUS VIVOBOOK 15 MRP ₹44,990 OFFER PRICE ₹32,990* EMI - ₹3,666
DELL INSPIRON 3530 MRP ₹74,397 OFFER PRICE ₹58,490* EMI - ₹6,499
FREE BAG* + Get ₹5,990 worth Accessories @ ₹1,990 only
1 EMI FREE* | 0 DOWN PAYMENT*
HP Fest-O-Mania OFFER Pay 299 and get VIP Trolly Bag of worth ₹9500/-*
Lenovo SLIM 5 83DA0043IN MRP ₹1,11,890 OFFER PRICE ₹83,490* EMI - ₹6,958
HP VICTUS FA1332TX MRP ₹1,18,668 OFFER PRICE ₹99,990* EMI - ₹6,666
Mac Book Air 256GB EFFECTIVE PRICE ₹60,000* Per Day EMI ₹89
Mac Book Air 256GB EFFECTIVE PRICE ₹72,000* Per Day EMI ₹112
No Cost EMI Available for 24 Months
కరీంనగర్: డాక్టర్ బి.వి.రెడ్డి కాంప్లెక్స్, కమాన్ రోడ్ | H. No. 2-229/A, RTC వర్క్‌షాప్ 2వ గేట్ ఎదురుగా, జగిత్యాల రోడ్
సిద్దిపేట: కొత్త బస్టాండ్ దగ్గర, హైదరాబాద్ రోడ్ | మంచిర్యాల: రిలయన్స్ పెట్రోల్ బంక్ ఎదురుగా, గర్మిళ్ల విలేజ్ | నిర్మల్: D. No. 7-3-238, ఇబ్రహీంబాగ్
ఆదిలాబాద్: 10-1, 10-2 & 10-3, హనుమాన్ నగర్ | పెద్దపల్లి: D. No. 2-1-134, సర్వే నం. 326, రాజీవ్ హైవే, ప్రగతి నగర్
గజ్వేల్: H. No. 11-88/17, రాజారెడ్డిపల్లి | రామగుండం: H. No. 5-6-112/2/1, గ్రౌండ్, 1st & 2nd ఫ్లోర్, మేడిపల్లి విలేజ్, NTPC, గోదావరిఖని
గిఫ్ట్ కార్డ్స్, కార్పొరేట్ బుకింగ్‌లు లేదా బల్క్ ఆర్డర్ల కోసం, దయచేసి మాకు ఈమెయిల్ చేయండి corporatesales@bajajelectronics.in

సోనోవిజన్‌లో దసరా స్క్రాచ్ కార్డ్ స్కీమ్
సోనోవిజన్ స్క్రాచ్ కార్డ్ స్కీమ్ అందరిని ఆకట్టుకుంటోంది. మామూలు డిస్కౌంట్‌తో పాటు కార్డ్ స్క్రాచ్ చేయగా మినిమం 6%, చాలా మందికి మరింత ఎక్కువ ఎమౌంట్ రావడంపై కొనుగోలుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

కరీంనగర్ 6-10-2024 ఆదివారం సిటీ సంపుటి 51. సంచిక 57

రూ. 8-00. పేజీలు 22+28 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

సోనోవిజన్‌లో కొనుగోలుదారుల సందడి
దసరాకు సోనోవిజన్ అందించే డిస్కౌంట్ సేల్‌ను ఈ సంవత్సరం ప్రజలు అనూహ్యంగా ఆదరిస్తున్నారు. అన్ని పెద్ద కంపెనీల నుండి ఎల్.ఇ.డి, వాషింగ్ మెషిన్స్, రిఫ్రిజిరేటర్స్, ఎ.సి, మొబైల్స్ & ల్యాప్‌టాప్స్ మరియు గృహోపకరణములు అత్యంత విస్తృతశ్రేణిలో లభిస్తున్నాయి. ముఖ్యంగా సోనోవిజన్ స్పెషల్ క్యాష్‌బ్యాక్ ఆఫర్స్‌లో 20% వరకు లభించడం ఈ సంవత్సరం ప్రత్యేకత.



దసరా శుభాకాంక్షలతో...

సోనోవిజన్ దసరా సేల్

LG

Life's Good.



CELEBRATION OFFERS

CASHBACK UP TO 15%* (On Select Refrigerators up to ₹15000)

FIXED EMI Starting from ₹2999*

FREE* 8 PIECE BOROSIL GLASS LOCK KIT Worth ₹5000 (On Select Models of LG Refrigerators)

FREE* MINI REFRIGERATOR worth up to ₹11999# (On Purchase of InstaView Side-by-Side Refrigerators GL-X257ABS3 & GL-X257AMC3)

CASHBACK UP TO 10%* (On select Refrigerators up to ₹2500)

FIXED EMI Starting from ₹888*

0* DOWN PAYMENT (Rest in EMIs) (On select Models)

Exciting Offers On
LG Refrigerators and Washing Machines



Win LG Dream Home Package
EVERY DAY



(Side-by-Side Refrigerator, Front Load Washing Machine, Microwave Oven, Water Purifier, Air Conditioner & OLED)

Grab Assured Gifts
Up to ₹51 CRORES

To participate, send an SMS <"First Name" "Last Name" GTM Code> to 7835073507



CELEBRATION OFFERS

CASHBACK UP TO 22.5%* Max Up To ₹13500 (Applicable on 10 kg and Above Select Models)

FIXED EMI STARTING FROM ₹3999* (Applicable on Select Machines)

AI DD® | Steam™ | LG ThinQ™ | 6 MOTION DD | TurboWash™

T & C Apply

LG BEST Care | LG 24 x 7 CUSTOMER CARE 08069379999 | www.lg.com/in/support | LG WhatsApp No. 9711709999 | LG Service India Mobile App Available at Google Play | www.facebook.com/lgindiapage/ | www.twitter.com/LGIndia | To know more about LG, visit www.lg.com/in For Corporate/Institutional enquiries, please write to corp.enquiries@lge.com | 24x7 NOW SHOP AT LG BRAND STORE www.lgbrandstore.com/in | LG Greencycle

Regd. Office: LG Electronics India Pvt. Ltd., A-24/6, Mohan Cooperative Industrial Estate, Mathura Road, New Delhi-110044 CIN No. U32107DL1997PTC220109

*T&C Apply. Images are for illustration, actual product may vary. For more information, kindly visit www.lg.com/in

You can take EMI with finance anywhere, wherever you are
No local address proof required

Special Offers On Mobiles & Laptops
AMAZON PAY Upto 2000/- CASH BACK Selected Bank Cards, Conditions Apply

అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో అందరి అభిమానం పొందిన షోరూం సోనోవిజన్

విశాఖపట్నం
డైమండ్‌పార్క్ - 1 ద్వారకా నగర్, వైజాగ్ 8333924946
డైమండ్‌పార్క్ - 2 ద్వారకా నగర్, వైజాగ్ 9246667474, 8333924929
ద్వారకానగర్ 2వ లైన్, పోలక్స్‌స్కూల్ ఎదురు, వైజాగ్. 8712635857, 858, 859.
శ్రీకన్య థియేటర్ ఎదురు, గాజువాక 9246667575, 9154281127
న్యూ గాజువాక జంక్షన్,గాజువాక. 9440804187, 9100991705
న్యూ సుకన్య థియేటర్,గోపాలపట్నం 9100991704, 9154281129
భారత్ పెట్రోల్ బంక్ ఎదురు, గోపాలపట్నం. 8712635833
కార్‌షెడ్ జంక్షన్, మధురవాడ. 9246666214, 9390006613

తూర్పు గోదావరి
కోటిపల్లి బస్టాండ్, రాజమండ్రి. 9246662288, 9246666212
జె.యన్.రోడ్, రాజమండ్రి. 9100991700, 9154281119
సాయికృష్ణ థియేటర్, ఇన్నస్‌పేట, రాజమండ్రి. 9154281197, 98, 99
రామయ్య స్ట్రీట్, కాకినాడ. 9246665511, 9246666201
యన్.సి.సి.బోట్ క్లబ్ ఎదురు, సర్పవరం జంక్షన్, కాకినాడ. 7331149376, 77, 78

శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా
చెన్నయ్ బస్టాండ్ దగ్గర, నెల్లూరు. 9246666206, 9154279913
ముత్తుకూరు గేట్, మిని బైపాస్ రోడ్, నెల్లూరు.- 8712600519, 20, 21

పశ్చిమ గోదావరి
జువ్వల పాలెం రోడ్, భీమవరం. 8333924936, 9154281175
బడేటి పార్క్ ఎదురు, ఏలూరు. 9246666205, 9154281172
అశోక్ నగర్, ఏలూరు. 9390006620, 9154281112
అంబికాదేవి టెంపుల్, సత్రంపాడు, ఏలూరు - 8712635838, 839
పైడిపర్రు రోడ్, తణుకు. 8333924938, 9154281115

తాడేపల్లిగూడెం
గొల్లగూడెం సెంటర్, తాడేపల్లిగూడెం. 8712635854, 55, 56

విజయనగరం
3 లాంతర్ల సెంటర్, 9246666208, 9390006630
ఐస్ ఫ్యాక్టరి జంక్షన్, 8712600523, 8712600535

శ్రీకాకుళం
రామలక్ష్మణ్ జంక్షన్, జి.టి.రోడ్, శ్రీకాకుళం. - 9154281140, 41

విజయవాడ ఎన్.టి.ఆర్. జిల్లా, కృష్ణా జిల్లా.
రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ. 9440804182, 9246666202
కంట్రోల్ రూమ్ దగ్గర, యం.జి.రోడ్, విజయవాడ. 9440804183, 9246666209
ఆల్ ఇండియా రేడియో ఎదురు, యం.జి.రోడ్, విజయవాడ. 9246666203, 9154281640
మోహన్‌దాస్ థియేటర్ దగ్గర, పటమట, విజయవాడ. 9246661616, 9100991702
శ్రీనగర్ కాలని, రింగ్ రోడ్, విజయవాడ. 8712600531, 532, 533
విజయప్లాజా (విజయటాకీస్) ఏలూరు రోడ్, విజయవాడ. 9154281648, 649, 650.
ప్రియదర్శిని థియేటర్ బిల్డింగ్, అరండల్‌పేట, విజయవాడ. 9100991701, 9246666664
ఎనికేపాడు, విజయవాడ. 9100991703, 9154281626
ఆంధ్రహాస్పిటల్ బిల్డింగ్, గొల్లపూడి, విజయవాడ. 8333924930, 9154281628
కానూరు, యం.జి.రోడ్, విజయవాడ. 8712600536, 8712600537
మెయిన్ రోడ్ సెంటర్, పోరంకి 9154281645, 46, 47

గుడివాడ
ఏలూరు రోడ్, గుడివాడ. 9100991708, 9154281178, 79

మచిలీపట్నం
మునిసిపల్ పార్క్ ఎదురు, రామనాయుడుపేట, కోనేరు సెంటర్, మచిలీపట్నం - 7331149379, 80, 81

గుంటూరు జిల్లా
జిన్నాటవర్ సెంటర్, గుంటూరు. 9154279910, 9440804185
లక్ష్మీపురం, మెయిన్ రోడ్, గుంటూరు. 9246667373, 9154867822, 23, 24
లక్ష్మీపురం, గుంటూరు. 9246666204, 9154279905
బ్రాడిపేట్, గుంటూరు. 9246666215, 9100991706
రత్నాటాకీస్ దగ్గర, తెనాలి. 8333924937, 9154279903
టౌన్ చర్చ్ ఎదురు, బోస్ రోడ్, తెనాలి. 9246666211, 9154279901
మునిసిపల్ ఆఫీస్ ఎదురు, రేపల్లె. 9390006609, 9154281200
కనకదుర్గమ్మ వారధి దగ్గర, తాడేపల్లి - 7331149366, 367, 368

ఒంగోలు
బాపూజి మార్కెట్, ఒంగోలు. 9246666329, 9154279918

రాయలసీమ
న్యూ బాలాజి కాలని, ఎయిర్ బైపాస్ రోడ్, తిరుపతి - 7331149370, 371, 372
అలిపిరి రోడ్, లీలామహల్ జంక్షన్, తిరుపతి - 9100991707, 9154279918
నేతాజి రోడ్, తిరుపతి. 9440804186, 9154279916
ఎగ్జిబిషన్ గ్రౌండ్ ఎదురు, పార్క్ రోడ్, కర్నూలు - 9154281642, 43,
అమ్మా హాస్పిటల్ సెంటర్, సి-క్యాంప్ ఆఫీస్, కర్నూలు - 8333924947, 48
హెచ్.పి.పెట్రోల్ బంక్ ప్రక్కన, సుభాష్ రోడ్, అనంతపురం - 9154281191, 92
రాజీవ్ గాంధి పార్క్ రోడ్, యన్.ఆర్.రాజీవ్ పార్క్ కడప - 9154281194, 96
పలమనేరు రోడ్, దర్గా ఎదురు, చిత్తూరు. 8712600528, 8712600530
తపోవనం స్కూల్ ఎదురు, వెల్లూరు రోడ్డు, చిత్తూరు. 8712635836, 46, 47
టి.టి.డి. కళ్యాణ మండపం ఎదురు, శ్రీనివాస నగర్ నంద్యాల - 8712600525, 526, 527

ఖమ్మం
కస్బాబజార్, ఖమ్మం. 9246666319, 9154281634
వైరా రోడ్, ఖమ్మం. 9100991709, 9154281635
పర్ణశాల ఎదురు, వైరారోడ్, ఖమ్మం. 8333924931, 9154281637, 38


కొత్తగూడెం
కొత్తగూడెం, భద్రాచలం రోడ్. 9154867825, 26, 27

మా నూతన షోరూం సందర్శించండి మహబూబ్‌నగర్
గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర. మెట్టుగడ్డ - 8712635851, 52, 53

మా నూతన షోరూం సందర్శించండి మిర్యాలగూడ
ఆర్&బి సాగర్ రోడ్, వైష్ణవిగ్రాండ్ దగ్గర 8712635848

హైదరాబాద్
పంజాగుట్ట, హైదరాబాద్. 9246663535, 9440804181
మెట్రోస్టేషన్ దగ్గర, కూకట్‌పల్లి. 9154281180, 9154281181
హైదర్ నగర్, హైదరాబాద్. 7331149363, 364, 365
మలక్‌పేట్, హైదరాబాద్. 8333924932 / 933
ఎల్.బి.నగర్, డి-మార్ట్ ఎదురు. 8333924943, 9154281188

కరీంనగర్
వి. పార్క్ ఎదురుగా, జగిత్యాల రోడ్ 8712635843, 44, 45
వేములవాడ రోడ్, మంకమ్మతోట 8712635841, 42



ఈనాడు



కరీంనగర్ 6-10-2024 ఆదివారం సిటీ సంపుటి 51. సంచిక 57
THE LARGEST CIRCULATED TELUGU DAILY
రూ. 8-00. పేజీలు 22+28 www.eenadu.net
Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

స్వింగ్‌ల్లో కింగ్ ఎవరు?

- అమెరికా అధ్యక్ష ఎన్నికను మలుపు తిప్పగల 7 రాష్ట్రాలు
- వాటిలో సర్వశక్తులూ ఒడ్డుతున్న ట్రంప్, హారిస్






అమెరికా అధ్యక్ష ఎన్నిక దగ్గరపడుతున్న కొద్దీ... అభ్యర్థులతో పాటు అందరి దృష్టీ కొన్ని రాష్ట్రాలపై కేంద్రీకృతమైంది! అవే స్వింగ్ రాష్ట్రాలు! తటస్థ ఓటర్లతో అధ్యక్ష ఎన్నికను ప్రభావితం చేయగల రాష్ట్రాలు కావటమే వీటి ప్రత్యేకత! అంటే అధ్యక్ష ఎన్నికను మలుపు తిప్పగల సామర్థ్యమున్న రాష్ట్రాలని అర్థం! అందుకే డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్, రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌లిద్దరూ... స్వింగ్ రాష్ట్రాలను గెల్చుకోవటానికి సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. 2020లో ఏడు రాష్ట్రాలకుగాను ఆరింట జో బైడెన్ పైచేయి సాధించి 306-232 ఓట్ల తేడాతో అధ్యక్ష పీఠం అధిష్ఠించారు. ఒక్క నార్త్ కరోలినాలో మాత్రమే అప్పుడు ట్రంప్ ఆధిక్యంలో నిలిచారు. ఈసారి స్వింగ్ రాష్ట్రాల్లో ట్రంప్, హారిస్ మధ్య పోరు పోటాపోటీగా ఉందంటున్నారు.



అమెరికాలో ఓటర్ల రాజకీయ అనుబంధం బహిరంగం! అంటే చాలామంది తాము ఏ పార్టీకి మద్దతిస్తామో ముందే వెల్లడించేస్తారు. రిపబ్లికన్లుగా, డెమోక్రాట్లుగా గుర్తింపు పొందుతారు కూడా! తద్వారా ఏయే రాష్ట్రాల్లో రిపబ్లికన్లకు, డెమోక్రాట్లకు మద్దతుందనేది దాదాపుగా తెలిసిపోతుంది (అలాగే ఓటు వేయాలని నియమం ఏమీ లేదు.) అయితే కొన్ని రాష్ట్రాల్లో ప్రజలు మాత్రం పార్టీల సిద్ధాంతాలకు కట్టుబడకుండా తటస్థంగా ఉంటారు. ఏ పార్టీకీ గుడ్డిగా మొగ్గు చూపరు. ఇవే ఎన్నికలో కీలకంగా పరిణమించి... ఫలితాలను మార్చేస్తుంటాయి. వీటినే స్వింగ్ రాష్ట్రాలుగా పరిగణిస్తారు.



3లో

ఈసారి ఎన్నికల్లో పెన్సిల్వేనియా, ఆరిజోనా, జార్జియా, మిషిగన్, నెవడా, నార్త్ కరోలినా, విస్కాన్సిన్‌లను స్వింగ్ రాష్ట్రాలుగా భావిస్తున్నారు.

విశ్రాంతి వేళ.. విరుచుకుపడిన మృత్యువు


- బలగాల రాకను పసిగట్టలేకపోయిన మావోయిస్టులు
- ఎన్‌కౌంటర్‌లో 31 మంది మృతితో భారీ నష్టం
- మృతుల్లో 18 మంది పురుషులు.. 13 మంది మహిళలు
- 16 మందిని గుర్తించిన పోలీసులు
- వారిలో కీలక నాయకురాలు నీతి అలియాస్ ఊర్మిళ

10లో

దసరా నుంచి ధాన్యం కొనుగోళ్లు

- నల్గొండ, మెదక్ జిల్లాలతో ఆరంభం

7లో



ఎలా ఆదుకుందామో మీరే చెప్పండి!

మూసీ నిర్వాసితుల మేలుకు అన్ని పక్షాలతో కమిటీ వేద్దామా?



- ప్రతిపక్ష నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్
- కాకాను గత పాలకులు పట్టించుకోలేదని ధ్వజం
- రవీంద్రభారతిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో వెంకటస్వామి జయంత్యుత్సవం

రవీంద్రభారతి - న్యూస్‌టుడే

మూసీ పరీవాహక ప్రాంతాల్లోని పేదలెవర్నీ నిర్వాసితుల్ని చేయబోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎవరైనా రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే వారి మాటలు నమ్మవద్దని కోరారు. కేవలం తమ ఆస్తులు, ఫాంహౌస్‌లు కాపాడుకోవడానికే వారిని కొందరు కవచంగా వాడుకుంటున్నారు తప్ప.. పేదల ప్రయోజనాల కోసం కాదన్నారు. 'మూసీ పరీవాహక ప్రాంతాల్లోని ప్రజల కోసం ఏం చేద్దాం? ప్రత్యామ్నాయం ఏమిటి? ఇళ్లు కట్టిద్దామా? మూసీని ఇలాగే వదిలేసి మూసేద్దామా? చర్చించుకుందాం రండి' అని ఈటల రాజేందర్, కేటీఆర్, హరీశ్‌రావులకు సీఎం సవాల్ విసిరారు. శనివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి(కాకా) 95వ జయంత్యుత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

...మిగతా 6లో

> మూసీ నిర్వాసితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అవసరమైతే మలక్‌పేట్‌లోని రేస్‌కోర్సును, అంబర్‌పేట్‌లోని పోలీసు అకాడమీని ఊరి బయటకు తరలిద్దాం. అక్కడ ఈ పేదలందరికీ మంచి ఇళ్లు కట్టిద్దాం.
>
> -సీఎం రేవంత్

హరియాణాలో హస్తం.. కశ్మీర్‌లో హంగ్!

ఎగ్జిట్‌పోల్స్ అంచనా..

హరియాణా (90 స్థానాలు. ఆధిక్యానికి కావాల్సినవి 46)

	కాంగ్రెస్+	భాజపా	జేజేపీ+	ఐఎన్ఎల్‌డీ+	ఆప్	ఇతరులు
దైనిక్ భాస్కర్	44-54	15-29	0-1	1-5	0-1	4-9
ధ్రువ్ రీసెర్చ్	50-64	22-32	0	0	0	2-8
ఇండియాటుడే -సీ ఓటర్	50-58	20-28	0	0	0	10-14
పీపుల్స్ పల్స్	49-61	20-32	0-1	2-3	0	3-5
రిపబ్లిక్ -మ్యాట్రిజ్	55-62	18-24	0-3	3-6	0	2-5

జమ్మూకశ్మీర్ (90 స్థానాలు. ఆధిక్యానికి కావాల్సినవి 46)

	ఎన్సీ-కాంగ్రెస్	భాజపా	పీడీపీ	ఇతరులు
ఇండియా టుడే- సీ ఓటర్	40-48	27-32	6-12	6-11
దైనిక్ భాస్కర్	35-40	20-25	4-7	12-18
రిపబ్లిక్-గులిస్థాన్ న్యూస్	31-36	28-30	5-7	3-6
పీపుల్స్ పల్స్	46-50	23-27	7-11	4-6



ఝజ్జర్‌లో ఓటేసిన అనంతరం సిరా గుర్తును చూపుతున్న ఒలింపిక్స్ పతక విజేత మను భాకర్

హరియాణాలో 61% దాటిన పోలింగ్

3లో



రైతు ధర్నాలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కేటీఆర్. చిత్రంలో అంజయ్యయాదవ్, సురభి వాణీదేవి, సబితారెడ్డి, మహమూద్ అలీ, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, జైపాల్‌యాదవ్ తదితరులు

సీఎంవన్నీ అబద్ధాలే

- 100 శాతం రుణమాఫీ అవాస్తవం
- దిల్లీకి మూటలను పంపించడానికే మూసీ ప్రక్షాళన
- ఆయనపైనా పరువు నష్టం దావా వేస్తా
- కందుకూరులో రైతు ధర్నాలో కేటీఆర్

కందుకూరు, న్యూస్‌టుడే: డిసెంబరు 9న తొలి సంతకం చేసి రూ.2 లక్షల పంట రుణాల మాఫీ చేస్తామన్న హామీతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ రైతులతోపాటు అన్ని వర్గాలను మోసం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు.


...మిగతా 3లో

ఒక్కరికే రెండు పోస్టులు రావు

- తొలుత స్కూల్ అసిస్టెంట్ విభాగంలో 1:1 నిష్పత్తిలో జాబితా విడుదల
- ఆ తర్వాతే ఎస్‌జీటీ జాబితా

ఈనాడు, హైదరాబాద్: డీఎస్సీలో అభ్యర్థులు స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ), సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పోస్టుల్లో ఏదో ఒక దానికే ఎంపికయ్యేలా పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఇటీవల డీఎస్సీ ఫలితాలు వెల్లడి కాగా వందల మంది అభ్యర్థులు రెండు, మూడు పోస్టులకు ఎంపికవుతున్న పరిస్థితి నెలకొంది. వారు ఏదైనా ఒక దాంట్లో చేరితే మళ్లీ వందల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉంటాయి. ఈ పరిస్థితిని నివారించేందుకు తొలుత ఎస్ఏ విభాగంలో 1:1 నిష్పత్తిలో జాబితా విడుదల చేస్తామని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఆ తర్వాత ఎస్‌జీటీకి ఎంపికైన వారిది ఇస్తామన్నారు. మొదటి జాబితాలో ఉన్న వారెవరైనా రెండో దానిలోనూ ఉంటే ఆ పేరును తొలగించి తర్వాత మెరిట్‌లో ఉన్న వారిని చేరుస్తామని స్పష్టంచేశారు. ఆ మేరకు సాఫ్ట్‌వేర్‌ను కూడా సిద్ధం చేశామని తెలిపారు.

...మిగతా 3లో



మహారాష్ట్రలో బంజారా మ్యూజియం ప్రారంభం సందర్భంగా ఢంకా మోగిస్తున్న ప్రధాని మోదీ

కాంగ్రెస్‌ని నడిపేది అర్బన్ నక్సల్స్

- ఆ పార్టీది ప్రమాదకర ఎజెండా
- తెలంగాణలో ఇప్పటికీ రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు
- ప్రధాని నరేంద్ర మోదీ

10లో

పరిశ్రమలొస్తున్నాయ్!

భారీగా పెట్టుబడులు... ఉపాధి కల్పన

- రాయితీల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తులు
- మంత్రివర్గ ఉపసంఘానికి ప్రతిపాదనలు

ఈనాడు - హైదరాబాద్

తెలంగాణలో కొత్తగా 24 భారీ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. వీటిలో వేల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. తమకు రాయితీలు, ప్రోత్సాహకాలు కల్పించాలని ఆయా సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నాయి. టీ ఐడియాలో మెగా ప్రాజెక్టు హోదా కింద వీటి రాయితీల ప్రతిపాదనలు ఉన్నాయి. వాటిని మంత్రివర్గ ఉపసంఘం ఆమోదించి సిఫారసు చేస్తే రాష్ట్రప్రభుత్వం దానికి అనుగుణంగా నిర్ణయం తీసుకుంటుంది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెట్టుబడుల కోసం పారిశ్రామిక సంస్థలను ఆహ్వానించింది. భారీగా రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తామని ప్రకటించింది. ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సంప్రదింపులు జరిపింది. దీంతో పారిశ్రామిక సంస్థల నుంచి సానుకూలత వ్యక్తమైంది. దీంతో అవి కొత్త ప్రతిపాదనలతో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నాయి. మంత్రివర్గ ఉపసంఘం ఆమోదిస్తే అవి కార్యరూపం దాల్చుతాయి.



ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురంలో మూతపడిన కాగితం మిల్లు స్థానంలో 2.50 లక్షల టన్నుల సామర్థ్యంతో పేపర్‌బోర్డు మిల్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని ఎలక్ట్రానిక్ (ఫ్యాబ్) సిటీలో ప్రీమియర్ ఎనర్జీస్ గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 75 ఎకరాల్లో 4 గిగావాట్ల పీవీ టాప్‌కాన్ సెల్, మాడ్యూల్స్, 14.86 ఎకరాల్లో 1 గిగావాట్ సోలార్ పీవీ మాడ్యూల్, 19.06 ఎకరాల్లో రూ.700 కోట్లతో 1033 మెగావాట్ల సోలార్ పీవీ సెల్, 1014 సోలార్ మాడ్యూల్స్ తయారీ పరిశ్రమ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకుంది.

...మిగతా 10లో




RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి
ప్రతి నూలుపోగులో సంప్రదాయం విజయోత్సవంతో మన జాతికి చెందిన గౌరవమర్యాదలను కనుగొనండి
ఈ దసరాపండుగ సంప్రదాయాన్ని ప్రతిబింబించే వస్త్రధారణతో, పండుగ కాలపు విజయోత్సవస్ఫూర్తితో అడుగుపెట్టింది. ప్రతి వేడుక కోసం ఉత్పత్తి చేయబడుతోన్న మన సంప్రదాయ వస్త్రాలను మరియు ధోవతులను రామ్‌రాజ్ కాటన్ మీకు అందిస్తోంది. సదాచారం మరియు వారసత్వపు వస్త్రాల ద్వారా సంప్రదాయం మరియు సాంస్కృతిక విజయానికి చేయూతనివ్వండి.
SCAN QR CODE FOR STORE LOCATION
Power of Trust
India's Most Trusted Dhoti Brand

వరదలతో అతలాకుతలం..
విరాళాలతో ఉపశమనం

ఎప్పటిలాగే ఆ రోజూ తెల్లారింది.. కానీ ఉన్నట్టుండి కనీవినీ ఎరుగని వరద హోరుతో వాకిళ్లన్నీ నీటికుంటలను తలపించగా.. వీధులన్నీ కాలువలయ్యాయి. విపత్తు నుంచి తేరుకునే లోపే వేల మంది జీవితాలు తలకిందుల య్యాయి. సుడిగుండంలో చిక్కుకున్న వారికి దాతలు చేయూతనిస్తున్నారు.




ఈనాడు ఎండీ కిరణ్‌కు రూ.2.5 లక్షల విరాళం అందజేస్తున్న 'ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఎంప్లాయిస్' (హైదరాబాద్) ప్రతినిధులు పి.వి.సుబ్బయ్య చౌదరి, కేఎస్ఏ గోవిందరాజన్, కె.రాజేశ్, ఎం.మురళీకృష్ణ

తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితులకు అండగా నిలిచేందుకు రామోజీ గ్రూపు తరఫున రూ.5 కోట్లతో ఏర్పాటు చేసిన 'ఈనాడు సహాయనిధి'కి ఉదారంగా విరాళాలు ఇస్తున్న దాతలకు కృతజ్ఞతలు. ఈనాడు పిలుపు అందుకొని స్పందిస్తున్న సహృదయుల వివరాలు..



ఎస్.బదరీనాథ్ రావు, ఎస్.పూర్ణ సుధ, హైదరాబాద్ **రూ.1,50,000**



కొత్తపల్లి సత్యనారాయణ, విశాఖపట్నం **రూ.1,00,000**

ఈనాడు సహాయనిధికి విరాళాలిచ్చిన దాతలు

వ్యక్తులు / సంస్థలు	సాయం (రూ.లలో)
పి.ఎస్.రావు కార్పొరేట్ అడ్వైజర్స్ ఎల్ఎల్‌పీ, హైదరాబాద్	2,00,000
పి.ఎస్.రావు అండ్ అసోసియేట్స్, హైదరాబాద్	2,00,000
బండికట్ల నాగాచార్యులు, హైదరాబాద్	11,000
ఎ.బి.పద్మావతి, సికింద్రాబాద్	10,116
ఎస్వీఆర్ బ్రదర్స్, గుడివాడ, కృష్ణా జిల్లా	10,116
గుమ్మడి వెంకట నాయుడు, పుట్టపర్తి, సత్యసాయి జిల్లా	10,116
కొండవీటి కమల, విజయనగరం	10,116
తిప్పన్నగారి పవన్‌కుమార్, కర్నూలు	10,000
అరవపల్లి గోపాలకృష్ణ సత్యనారాయణ, మడకశిర	10,000
లక్ష్మీదుర్గ రామనాథన్, హైదరాబాద్	10,000
బి.పవన్‌కుమార్, సికింద్రాబాద్	10,000
మోపర్తి కొండయ్య, హైదరాబాద్	10,000
పులిపాటి శివకల్యాణ్, గుంటూరు	9,501
అనుముల వెంకటేశ్వర్లు, సుగుణ, హైదరాబాద్	5,555
యార్లగడ్డ హేమసుందర్, విశాఖపట్నం	5,007
మాదినేని గాయత్రి అంగలకుదురు, గుంటూరు జిల్లా	5,002
మాదినేని గీతిక, అంగలకుదురు, గుంటూరు జిల్లా	5,002
తెర్లి రామమోహనరావు, శివగౌరి, పెరికీడు, కృష్ణాజిల్లా	5,000
డి.వి.ఎస్.ఎస్.పి.ఎస్.శర్మ, రాజమహేంద్రవరం	5,000
బి.దయానందం, సికింద్రాబాద్	5,000
గోపు పద్మజ, హైదరాబాద్	5,000
టి.కృష్ణమూర్తి, హైదరాబాద్	5,000
దేరంగుల శ్రీనివాసరావు, రెంటచింతల, పల్నాడు జిల్లా	5,000
దేరంగుల లలితకుమారి, రెంటచింతల, పల్నాడు జిల్లా	5,000
గట్టు నీలకంటప్ప, హైదరాబాద్	5,000
గుంటూరు రంగావంశీకృష్ణ, బెంగళూరు	5,000
వెన్నెలదాస్ సంతోష్, ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా	5,000

పరిమళించే దాతృత్వం అభాగ్యులకు ఆధారం

RAMOJI GROUP

విరాళాలు పంపవలసిన ఎకౌంట్ వివరాలు

ఈనాడు రిలీఫ్ ఫండ్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
సైఫాబాద్ బ్రాంచి,
SB A/C No: 370602010006658
IFSC: UBIN0537063

దాతలకు ముఖ్య సూచన: మీరిచ్చే విరాళాలకు రసీదులు పొందేందుకు ఈ వివరాలు పంపవలసిందిగా మనవి. 1. దాత పేరు 2. పూర్తి చిరునామా 3. పాన్‌కార్డు నంబరు.
- ఈ వివరాలను 9154990933 నంబరుకు లేదా relieffund@eenadu.in ఈ మెయిల్ ఐడీకి పంపగలరు.



రిస్కు తీసుకుంటేనే ఉన్నత స్థానానికి వెళ్లగలరు

అవసరమైన సమయాల్లో రిస్కు తీసుకోకుండా కంఫర్ట్ జోన్‌లోనే ఉండిపోతే మీరు ఉన్నత స్థాయికి ఎదగలేరు. సౌకర్యవంతమైన పరిస్థితులకు అలవాటు పడితే మీలోని అసలైన శక్తిసామర్థ్యాలను తెలుసుకోలేరు. మీకు ఎదురయ్యే ప్రతి క్లిష్ట పరిస్థితిని మీ ఉన్నతికి అందివచ్చిన అవకాశంగా భావించండి. దాన్ని అధిగమించగలిగితే మీ ఆత్మవిశ్వాసం రెట్టింపవుతుంది. ఒకవేళ అందులో విఫలమైతే మీరు దాన్నుంచి పాఠాలు నేర్చుకుంటారు. ఆ అనుభవంతో తదుపరి సవాళ్లను సునాయాసంగా ఎదుర్కోగలరు.

– నావల్ రవికాంత్, వ్యాపారవేత్త

గ్రహం అనుగ్రహం
6–10–2024 ఆదివారం

శ్రీ క్రోధి నామ సంవత్సరం; దక్షిణాయణం; శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం

చవితి: పూర్తి; **విశాఖ:** రా. 9-58 తదుపరి అనురాధ; **వర్జ్యం:** రా. 2-14 నుంచి 3-56 వరకు; **అమృత ఘడియలు:** మ. 12-24 నుంచి 2-08 వరకు; **దుర్ముహూర్తం:** సా. 4-09 నుంచి 4-56 వరకు; **రాహుకాలం:** సా. 4-30 నుంచి 6-00 వరకు

సూర్యోదయం: ఉ. 5.54; సూర్యాస్తమయం: సా.5.44

వాతావరణం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
రాజమహేంద్రవరం	39.0	26.0
కరీంనగర్	36.0	21.0
ఖమ్మం	35.2	25.4
నిజామాబాద్	34.6	25.3
సూర్యాపేట	34.5	31.0
హనుమకొండ	34.5	24.0
ఆదిలాబాద్	34.3	23.2
రామగుండం	34.2	24.6
మెదక్	33.6	21.0
నల్గొండ	32.0	23.4
హైదరాబాద్	29.4	23.2
మహబూబ్‌నగర్	29.1	22.5

స్వింగ్‌ల్లో కింగ్ ఎవరు?

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో నవంబరు 5న ప్రజలు వేసే ఓట్లతో ఆయా రాష్ట్రాల నుంచి ప్రతినిధులను ఎంచుకుంటారు. వీరిని ఎలక్టోరల్ కాలేజీ అంటారు. ఆయా రాష్ట్రాల జనాభా ఆధారంగా ఈ సీట్లుంటాయి. అన్ని రాష్ట్రాల్లో కలిపి 538 ఎలక్టోరల్ కాలేజీ స్థానాలున్నాయి. వీటిలో 270 నెగ్గినవారు అధ్యక్షులవుతారు. ఈసారి ఎన్నికల్లో స్వింగ్ రాష్ట్రాలుగా భావిస్తున్న పెన్సిల్వేనియా, అరిజోనా, జార్జియా, మిషిగన్, నెవడా, నార్త్ కరోలినా, విస్కాన్సిన్– రాష్ట్రాల్లో కలిపి 93 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లున్నాయి. ఇవే అధ్యక్ష పీఠాన్ని మలుపుతిప్పుతాయన్నది భావన! అందుకే వాటిపై పట్టుకోసం హారిస్, ట్రంప్ హోరాహోరీగా ప్రయత్నిస్తున్నారు.



1 పెన్సిల్వేనియా
ఎలక్టోరల్ ఓట్లు: 19
గత ఎన్నికల్లో : బైడెన్ ఆధిక్యం 1.16 %

మామూలుగానైతే డెమోక్రాట్ల కంచుకోటగా చెప్పే ఈ రాష్ట్రంలో ఇటీవలికాలంలో రిపబ్లికన్లు బలమైన పోటీ ఇస్తుండటం గమనార్హం. సమకాలీన ఎన్నికల్లో ఈ రాష్ట్రం ఏడుసార్లు డెమోక్రటిక్ అభ్యర్థికి, ఐదుసార్లు రిపబ్లికన్లకు మొగ్గు చూపింది. దశాబ్దాలుగా పారిశ్రామిక ప్రగతి తిరోగమనంలో ఉందిక్కడ. ట్రంప్‌పై జులైలో హత్యాయత్నం జరిగిందిక్కడే! ఈ నేపథ్యంలో... వలసదారులతో నష్టంపై ట్రంప్ మద్దతుదారులు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. గ్రామీణ, పట్టణ శివార్లలో ఓటర్లను ఆకట్టుకోవటానికిగాను ఇంటింటికీ వెళ్లి ప్రచారం సాగిస్తున్నారు. మరోవైపు హారిస్ వర్గం పట్టణప్రాంత ప్రజల ఓట్లపై ఆశపెట్టుకుంది. 100 బిలియన్ డాలర్లతో పరిశ్రమలు ప్రారంభిస్తామని హారిస్ హామీ ఇచ్చారు. అయితే... పెరిగిన ద్రవ్యోల్బణం ఈసారి ఎన్నికల్లో ప్రభావం చూపించొచ్చని అనుకుంటున్నారు.

2 విస్కాన్సిన్
ఎలక్టోరల్ ఓట్లు: 10
2020లో బైడెన్ 0.63% ఆధిక్యం

2016లో ట్రంప్, 2020లో బైడెన్ విజయాల్లో స్వల్ప తేడాతోనే అయినా కీలకంగా నిలిచిందీ రాష్ట్రం. 1988 నుంచి 2016 దాకా డెమోక్రటిక్ అభ్యర్థికే ఓటు వేసిన విస్కాన్సిన్ 2016లో మాత్రం ట్రంప్ వైపు మొగ్గు చూపింది. ఇక్కడ మూడో పార్టీ అభ్యర్థి ట్రంప్, హారిస్‌ల ఫలితాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉందంటున్నారు. రాబర్ట్ ఎఫ్ కెనెడీ జూనియర్ స్వతంత్ర అభ్యర్థిగా తొలుత బరిలోకి దిగినా తర్వాత ట్రంప్‌నకు మద్దతుగా విరమించుకున్నారు. గ్రీన్‌పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న జిల్ స్టెయిన్‌ను అనర్హుడిగా చేసేందుకు డెమోక్రాట్లు ప్రయత్నిస్తున్నారు. విస్కాన్సిన్‌లో ఈసారి నెగ్గుతామని ట్రంప్ బలంగా నమ్ముతున్నారు. రిపబ్లికన్ పార్టీ జాతీయ సదస్సును కూడా ఈసారి విస్కాన్సిన్‌లోనే నిర్వహించారు.

3 మిషిగన్
ఎలక్టోరల్ ఓట్లు: 15
2020లో బైడెన్ 2.78 % ఆధిక్యం

అరబ్-అమెరికన్ ఓటర్లు ఎక్కువగా ఉండే రాష్ట్రమిది. గత ఎన్నికల్లో బైడెన్ వైపు మొగ్గు చూపిన మిషిగన్ ఓటర్లు ఆ తర్వాతి పరిణామాల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తితో ఉన్నారు. ముఖ్యంగా గాజా-పాలస్తీనా విషయంలో ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతివ్వటాన్ని వారు హర్షించటం లేదు. డెమోక్రాట్లకు బలమైన కేంద్రంగా పేరొందిన ఇక్కడ 2016 ఎన్నికల్లో పైచేయి సాధించిన ట్రంప్... ఈసారి కూడా ఆ రికార్డు సృష్టించాలని ఉవ్విళ్లూరుతున్నారు.

4 నార్త్ కరోలినా
ఎలక్టోరల్ ఓట్లు: 16
2020లో: ట్రంప్ 1.35% ఆధిక్యం

2016లోనే కాకుండా... 2020లో ట్రంప్ వైపు మొగ్గు చూపిన ఏకైక స్వింగ్ రాష్ట్రం నార్త్ కరోలినా! 1980 తర్వాత కేవలం ఒకేసారి ఈ రాష్ట్రం డెమోక్రాట్లకు ఓటేసింది. ఇక్కడ ఆఫ్రో అమెరికన్ ఓటర్లు దాదాపు 22శాతం దాకా ఉన్నారు. వారంతా కమలా హారిస్ వైపు నిలుస్తారని డెమోక్రాట్లు నమ్ముతున్నారు. అయితే... ఇటీవల హెలెన్ తుపాను నార్త్ కరోలినాపై విరుచుకుపడింది. భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. దీని ప్రభావం ఎలా ఉంటుందన్నదే డెమోక్రాట్లకు కాసింత ఆందోళన కలిగిస్తోంది.

5 జార్జియా
ఎలక్టోరల్ ఓట్లు: 16
2020లో: బైడెన్ 0.24% ఆధిక్యం

2020లో అత్యంత వివాదాస్పదమైన ఎన్నికల బరి ఇది. స్వల్ప మెజారిటీని తనవైపు తిప్పేలా చేయాలని ఎన్నికల అధికారులపై 2020లో ట్రంప్ ఒత్తిడి తెచ్చినట్లు కేసు నమోదైంది. అయితే ఈ కేసును 2024 ఎన్నికల ఫలితాల వరకూ వాయిదా వేయటం ట్రంప్‌నకు ఊరట కలిగించింది. ఆఫ్రో-అమెరికన్లు ఎక్కువగా ఉండే ఈ రాష్ట్రం 1992 నుంచి డెమోక్రటిక్ అభ్యర్థికి ఒక్కసారి కూడా ఓటు వేయలేదు. అలాంటిది 2020లో స్వల్ప తేడాతో బైడెన్ వైపు మొగ్గు చూపింది. ఈ నాలుగేళ్లలో మళ్లీ బైడెన్‌పై ఆఫ్రో-అమెరికన్లలో వ్యతిరేకత వ్యక్తమైనట్లు చెబుతున్నారు. అయితే... అభ్యర్థి మారి... కమలా హారిస్ రంగంలోకి దిగిన నేపథ్యంలో డెమోక్రాట్లకు ఇబ్బంది ఉండకపోవచ్చని అంచనా!

6 అరిజోనా
ఎలక్టోరల్ ఓట్లు: 11
2020లో: బైడెన్ 0.31 % ఆధిక్యం

మెక్సికోతో సుదీర్ఘ సరిహద్దుగల ఈ రాష్ట్రం దశాబ్దాలుగా రిపబ్లికన్లకు కంచుకోటలాంటిది! అయితే లాటినో ఓటర్లు పెరగటం, కాలిఫోర్నియా నుంచి చాలామంది డెమోక్రాట్ అభిమానులు ఇక్కడికి వలస రావటంతో ఆసక్తి నెలకొంది. సరిహద్దుల్లోంచి అక్రమంగా వస్తున్న వలసలు, వాటితో తలెత్తుతున్న సమస్యలను ట్రంప్ అస్త్రంగా మలచుకునే ప్రయత్నం చేస్తున్నారు. అందుకు సమాధానంగానా అన్నట్లు హారిస్ ఇటీవలే సరిహద్దుల్లో పర్యటించి... వలసను అరికడతానని హామీ ఇచ్చారు. ఇక్కడి సర్వేల్లో ట్రంప్ రెండు శాతం ఓట్లతో హారిస్‌పై ఆధిక్యంలో ఉన్నట్లు చెబుతున్నారు.

7 నెవడా
ఎలక్టోరల్ ఓట్లు: 6
2020లో: బైడెన్ 2.39% ఆధిక్యం

సుమారు 30లక్షల మంది ఓటర్లున్న ఈ రాష్ట్రం 2004 నుంచి రిపబ్లికన్ అభ్యర్థిని ఎంచుకోలేదు. అయితే ఈసారి హిస్పానిక్ ఓటర్ల మద్దతుతో ఆ రికార్డును తిరగరాస్తామని రిపబ్లికన్లు నమ్ముతున్నారు. కొవిడ్ అనంతరం దేశమంతా కోలుకున్నా... ఆతిథ్యరంగంపై ఆధారపడ్డ ఈ రాష్ట్రం మాత్రం వెనకబడింది. దేశంలో నిరుద్యోగశాతం ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఇది అగ్రభాగంలో ఉంది.

- ఈనాడు ప్రత్యేక విభాగం

సీఎంవన్నీ అబద్ధాలే

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి షరతులు లేని రుణమాఫీ చేసే వరకు భారాస రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా కందుకూరులో మాజీ మంత్రి సబితారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ధర్నాలో కేటీఆర్ మాట్లాడారు. "రుణమాఫీ మొదట రూ.49 వేల కోట్ల ప్రతిపాదనల నుంచి చివరకు అది రూ.7.5 వేల కోట్లకు పడిపోయింది.. ఇప్పటికీ రుణమాఫీ చారణా మందికి కూడా కాలేదు. వందశాతం రుణమాఫీ చేశామని సీఎం చెప్పిన మాటలన్నీ అబద్ధాలే. ఈ ప్రభుత్వానికి ఇళ్లు కట్టడం రాదు.. కూలగొట్టడమే పనిగా పెట్టుకుంది. నిరుపేదల ఇళ్లు కూల్చొద్దు.. సీఎం కళ్లు శాంతిస్తాయంటే పదే పదే ప్రచారం చేస్తున్నట్లు మా అక్రమ నిర్మాణాలుంటే కూల్చండి. దాంతోపాటు చిత్తశుద్ధి ఉంటే కొడంగల్ రెడ్డికుంటలోని సీఎం నివాసంతోపాటు దుర్గం చెరువులోని సీఎం అన్న ఇల్లు ముందుగా కూల్చాలి. రుణమాఫీ చేసేందుకు పైసల్లేవంట. కానీ మూసీలో మాత్రం రూ.1.5 లక్షల కోట్లు పోస్తారంట. ప్రజలకు పథకాలు, మంచి చేస్తే కమీషన్లు రావు.. మూసీ ప్రాజెక్టు అయితే రూ.25 వేల కోట్ల నుంచి రూ.30 వేల కోట్లు దోచుకోవచ్చు. సీఎం సీటు కాపాడుకోవడంతో పాటు డబ్బుల మూటలను దిల్లీకి పంపించేందుకే మూసీ ప్రక్షాళన, సుందరీకరణ అంటున్నారు. అది బ్యూటిఫికేషన్ కాదు లూటిఫికేషన్ మాత్రమే.

కాంట్రాక్టుల కోసమే ఆర్ఆర్ఆర్ పనులు..

ఎన్నికల ముందు ఫార్మాసిటీ రద్దు చేసి రైతులకు భూములు తిరిగి ఇస్తామన్న హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలి. ఫార్మాసిటీకి సేకరించిన భూములనే ఫోర్త్ సిటీ కోసం వాడే ప్రయత్నం చేస్తున్నారు. కోర్టులో ఫార్మాసిటీ రద్దు కాలేదని చెబుతూ... బయట మాత్రం ఫోర్త్‌సిటీ అంటున్నారు. అది ఫోర్త్ సిటీ కాదు.. రేవంత్‌రెడ్డి ఫోర్ బ్రదర్స్ సిటీ. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం పనులను కేంద్రం వాటాతో చేయాల్సి ఉంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రమే చేస్తుందని చెబుతోంది. కాంట్రాక్టుల పేరుతో భారీగా డబ్బులు దోచుకునే ప్రయత్నమిది. కోమటిరెడ్డితో సహా అస్మదీయులకు కాంట్రాక్టులు ఇచ్చేందుకే ఇదంతా చేస్తున్నారు. నా మీద అడ్డగోలుగా మాట్లాడిన మంత్రిని వదిలిపెట్టను. క్రిమినల్ కేసుతోపాటు పరువు నష్టం దావా కూడా వేస్తా. ముఖ్యమంత్రి మీద కూడా పరువు నష్టం దావా వేస్తా. తప్పు చేయకుండా పిచ్చి మాటలు మాట్లాడతామంటే ఊరుకునేది లేదు. బతుకమ్మ చీరలు ఇవ్వలేదు. ఒక్క చీర కాదు, రెండు ఇస్తా అన్న సీఎం ఉన్న చీరలూ ఇవ్వలేదు. కనీసం బతుకమ్మ పండగ నిర్వహించేందుకు పైసలు కూడా ఇవ్వలేదు" అని విమర్శించారు. మాజీ మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ.. రైతులందరికీ రుణమాఫీ అయ్యే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ప్రజాప్రతినిధులు, నేతలు ముఠా గోపాల్, సురభి వాణీదేవి, నవీన్‌రెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మహముద్అలీ, శంభీపుర్‌రాజు, జైపాల్‌యాదవ్, పట్నం నరేందర్‌రెడ్డి, అంజయ్యయాదవ్, కార్తీక్‌రెడ్డి, రజిని తదితరులు పాల్గొన్నారు.

నేడు దిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం రాత్రి దిల్లీకి వెళ్లనున్నారు. సోమవారం దిల్లీలో కేంద్ర హోంశాఖ నిర్వహించే సమావేశంలో ఆయన పాల్గొంటారని సమాచారం. అక్కడ కాంగ్రెస్ అగ్ర నేతలను సైతం రేవంత్‌రెడ్డి కలిసి రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాల గురించి వివరించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం సీఎంకు ఏమైనా సూచనలిస్తుందా అని ఆశావహులు ఎదురుచూస్తున్నారు. సోమవారం రాత్రి లేదా మంగళవారం సీఎం తిరిగి హైదరాబాద్‌కు వస్తారని సమాచారం.

ఒక్కరికే రెండు పోస్టులు రావు

(మొదటి పేజీ తరువాయి)

ఉదాహరణకు సిద్దిపేట జిల్లాలో 43 మంది అభ్యర్థులు రెండు, మూడు పోస్టులకు ఎంపికయ్యే జాబితాలో ఉన్నారు. వారికి డీఈవో కార్యాలయ సిబ్బంది ముందుగానే ఫోన్ చేసి ఏ పోస్టు కావాలో డిక్లరేషన్ తీసుకుంటున్నారు. మొత్తం 11,062 ఉపాధ్యాయ ఖాళీలకు సంబంధించి 1:3 నిష్పత్తిలో ధ్రువపత్రాల పరిశీలన శనివారం అర్ధరాత్రి వరకు కొనసాగింది. మరోవైపు ఖాళీలు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులకు కూడా అన్ని జిల్లాల్లో ధ్రువపత్రాల పరిశీలన చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. తక్కువ సమయంలో టీచర్లకు నియామక పత్రాలు ఇవ్వనుండటం అభినందనీయమన్నారు.

స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులకు 17 జిల్లాల్లోనే..

ప్రత్యేకావసరాల పిల్లలకు బోధించేందుకు ఈసారి 220 ఎస్ఏ, 796 ఎస్‌జీటీ స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. వీటికి టెట్ అవసరం లేదని గత ఏప్రిల్‌లో 62 మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో 17 జిల్లాల్లోనే ధ్రువపత్రాల పరిశీలన చేశామని, 16 జిల్లాల్లో జరగలేదని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి.

◆ టీచర్ పోస్టులకు పోటీపడిన వారిలో అధిక శాతం మంది మహిళలే ఉన్నారు. వివాహం ముందు, తరువాత వారి ఆధార్‌కార్డుల్లో ఇంటి పేర్లు, ఇతర వివరాలు వేరుగా ఉండటంతో ధ్రువపత్రాల పరిశీలన సందర్భంగా డీఈవోలు అభ్యర్థుల భర్తలను పిలిచి వారితో ఈమె తన భార్య అని లెటర్ రాయించుకుంటున్నారు.

ధ్రువపత్రాల పరిశీలనకు 24,466 మంది హాజరు

ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో భాగంగా ధ్రువపత్రాల పరిశీలనకు మొత్తం 25,924 మందికి అవకాశం కల్పించగా... 24,466 మంది హాజరైనట్లు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి తెలిపారు.

హరియాణాలో హస్తం.. కశ్మీర్‌లో హంగ్!
ఎగ్జిట్‌పోల్స్ అంచనా

దిల్లీ, చండీగఢ్: హరియాణా శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఎగ్జిట్‌పోల్స్ అంచనా వేశాయి. జమ్మూకశ్మీర్‌లో బొటాబొటిగా కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి గట్టెక్కవచ్చని, లేదంటే హంగ్ ఏర్పడుతుందని అవి లెక్కగట్టాయి. శనివారం సాయంత్రం హరియాణా పోలింగ్ ముగిసిన వెంటనే వివిధ సంస్థలు తమ నివేదికలను విడుదల చేశాయి. హరియాణా విషయంలో దాదాపు అన్ని మీడియా సంస్థలూ కాంగ్రెస్సే విజేత అని తేల్చాయి. హ్యాట్రిక్ సాధించాలన్న భాజపా ఆశలు అక్కడ నెరవేరే అవకాశాల్లేవని అంచనాకు వచ్చాయి. 90 సీట్లున్న జమ్మూకశ్మీర్‌లో నామినేటెడ్ ఎమ్మెల్యేల నియామకంతో మెజారిటీ మార్కు 48కి చేరనుంది. ఒకవేళ ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యంరాని పరిస్థితి తలెత్తితే నామినేటెడ్ ఎమ్మెల్యేలు కీలకం కానున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. హోంశాఖ సలహాపై ఎల్జీ ఐదుగురిని ఎమ్మెల్యేలుగా నామినేట్ చేస్తారు.

హరియాణాలో 61% దాటిన పోలింగ్

హరియాణాలో శాసనసభ 90 స్థానాలకు శనివారం నిర్వహించిన పోలింగులో 61% మందికి పైగా ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసిన ప్రముఖుల్లో స్టార్ షూటర్ మను బాకర్, కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, మాజీ రెజ్లర్/ కాంగ్రెస్ అభ్యర్థి వినేశ్ ఫొగాట్ తదితరులు ఉన్నారు. రెండు రాష్ట్రాల్లో ఈ నెల 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.


ఈనాడు

పచ్చని లోకం

'అక్కడి చెట్లకు గాయాలుండవు' అనేది ఎంతో అర్థవంతమైనదే కాదు, అత్యంత అధునాతన కవితా అభివ్యక్తి. చెప్పింది మాత్రం- అతి ప్రాచీనుడు, ఆదికవి వాల్మీకి. రామరాజ్యంలోని ప్రజలెవరూ చెట్లకు హాని చేయరు... 'పత్రాణామపి అవ్రణం' అని ఊరుకోలేదు- ఆ భావం మన గుండెల్లో స్థిరపడేందుకు రావణుడి జండామీద పుర్రెబొమ్మను, రాముడి ధ్వజాంకం మీద చెట్టుబొమ్మను చిత్రించాడాయన. చెట్టు గొప్పదనం గురించి చెప్పాలంటే ఇదొక్కటీ చాలదూ? 'వేసవి తాపాన్ని తాము తలదాల్చి, అవి ఆశ్రితులకు చల్లని నీడను ఇస్తాయి' అన్నాడు శాకుంతలంలో కాళిదాసు. 'అపకారంబులు సేయవు ఎవ్వరికిని...' అంటూ ఆరంభించి, చెట్లనుంచి లభించే 16 రకాల ప్రయోజనాలను స్పష్టంగా చెప్పాడు భాగవతంలో పోతన. ఆధునిక కవులు ఏమైనా తీసిపోయారా... 'నరునితో చెట్టు సహజీవనమ్ము సేయు, నరునితో చెట్టు సహగమనమ్ము చేయు' అన్నారు. ఊత'కర్ర' సాయంతో వృద్ధాప్యాన్ని వెళ్లదీసిన మనిషి- 'కట్టెలు' తోడుగా కడతేరిపోతాడన్న సత్యాన్ని గుర్తిస్తే- బులుసుకవి పద్యంలోని ఆ సహజీవన, సహగమనాల ఊహ గుండెను తడుముతుంది, తడుపుతుంది.

అప్పటికీ ఆ బంధం తెగిపోదన్నారు 'చెట్టు కవి' ఇస్మాయిల్. 'పల్లెలో మా పాతిల్లు గోడలు కూలిపోయాక చెట్లు మొలిచాయి. చెట్టును వాటేసుకుని పట్టు వదలని తీగ- మా తాతగారి ఆత్మ!' అన్నారాయన. కల్పం అనే మాటకు 'కోరిక' అనే అర్థమూ ఉంది. వ్రతకల్పాలే కాదు, కల్పవృక్షాలు సైతం మనిషి కోరికలను తీరుస్తాయి. కలప వృక్షాలనుకొని మనం నరికి పోగులు పెడుతున్నవన్నీ నిజానికి కల్పవృక్షాలే! కవులెంత చమత్కారులంటే- పెద్దపెద్ద నాయకులను సింహాలతోను, పులులతోను పోలుస్తారా... తమ కావ్యాలను మాత్రం- కల్పతరువులనే అంటారు. 'లలిత స్కంధము కృష్ణమూలము... భాగవత వృక్షానికి కొమ్మలు సుకుమారం, కాండం చేవదీరినది' అంటాడు పోతన. భారతం- అనేకానేక చిన్ని కథలనే శాఖలతో విస్తరించిన వృక్షం... 'అమిత ఆఖ్యానక శాఖలంబొలిచి...' అన్నాడు నన్నయ. విశ్వనాథవారు తమ పుస్తకమే ఓ కల్పవృక్షం అని ప్రకటించారు. ఆముక్తమాల్యదలో కృష్ణరాయలు చెప్పిన పద్యం 'కాంచెన్ వైష్ణవుడు...' చదివితే- చెట్ల పరోపకార గుణం ఏ స్థాయిదో తెలుస్తుంది.

వినాయక చవితి రాగానే చెట్లమ్మటా, చేల గట్లమ్మటా పడి పత్రి కోసుకొచ్చిన తరం- ఆ 21 పత్రాల్లో కనీసం పది పదిహేనింటిని గుర్తుపట్టేది. అలాంటివారు సైతం అమ్మకానికి వచ్చిన ఆకుకూరల్లో- పాలకూర ఏదో, చుక్కకూరేదో, ఏది మెంతికూరో మర్చిపోతున్నారు. బాల్యంలో ఏభై అరవై చెట్ల పేర్లు తేలిగ్గా వల్లించినవారే- ఇప్పుడు వాటి ఆనవాళ్లు తెలియవంటున్నారు. చేల ఊసులనుంచి చెట్ల బాసలనుంచి పచ్చదనం నుంచి- ఎంత దూరం వచ్చేశాం మనం! నాగరికతకు ఇదేనా అర్థం? అలాంటివారంతా ఒక్కసారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కె.ఎన్.రాజశేఖర్ అనే ప్రకృతి ప్రేమికుడి 'హరితదీక్ష' గురించి తెలుసుకోవాలి. తండ్రి స్ఫూర్తితో తన 11వ ఏటినుంచే ఆరంభించి 'మొక్క'వోని సంకల్పంతో ఇప్పటికి పాతికవేల మొక్కలను నాటి ప్రేమగా సాకుతున్నాడు అతడు. తాజాగా మన దేశ ప్రధాని ప్రశంసకు నోచుకొన్నాడు. నండూరికవి చెప్పినట్లు 'పరగు ఇంటి ముందు పచ్చతోరణముగ, చెట్ల వరుసకంటె చెలువం(సొగసు) ఏముంది' అంటూ ప్రత్యేక సందర్భాలన్నింటా జనానికి మొక్కలను కానుక చేస్తున్నాడట. మరి మనమో...!




నా కెరీర్ ప్రారంభంలో చాలా కాలం అందరు సైంటిస్టుల్లాగే నేనూ ప్రపంచంతో సంబంధం లేకుండా నాదైన ఐవరీ టవర్‌లో బతికాను. కానీ, ఈ రోజుల్లో పాలనా వ్యవస్థకి లా అండ్ ఆర్డర్ ఎంత ముఖ్యమో సైన్స్ అండ్ టెక్నాలజీ కూడా అంతే ముఖ్యం. అందుకే రాజకీయాల్లోకి వచ్చాను.

– మేఘనాథ్ సాహా, ఆస్ట్రో ఫిజిసిస్ట్

జీవితమే ఒక పరీక్ష

జీవితం కన్నా ముఖ్యమైన పరీక్ష... కఠినమైన పరీక్ష... మరొకటి ఉండదు. చదువుకునే రోజుల్లో ఎన్నో పరీక్షలు రాస్తాం. అవన్నీ 'ఆఖరు పరీక్ష' బాగా రాయటానికి చేసిన అభ్యాసాలే. ఈ పరీక్షలన్నీ ఈ లోకానికి సంబంధించినవి. అలా అని చెప్పి మన విజయాలకు ఈ పరీక్షలే కొలమానాలు అనుకోకూడదు. పరమాత్ముడు పెట్టే పరీక్షల్లో నెగ్గి, ఆయన మెప్పు పొంది, మళ్లీ జనన మరణ చక్రంలో పడకుండా విముక్తి పొందాలి.

పరీక్షిత్తు మహారాజు పేరులోనే పరీక్ష ఉంది. అతడు పరీక్షకు గురైనవాడు. అలాగే ప్రహ్లాదుణ్ని అనేక హింసలకు గురిచేస్తూ తండ్రి ఎన్నో పరీక్షలు పెట్టాడు. శ్రీహరిని గట్టిగా పట్టుకున్న ప్రహ్లాదుడు గుండె సడలి పోకుండా వాటికి ఎదురొడ్డి నిలిచాడు. సామాన్యుల కన్నా భక్తులకు ఎక్కువ పరీక్షలు ఉంటాయి. స్వామి వెన్నుదన్నుగా నిలిచి వాటి నుంచి వారిని గట్టెక్కిస్తుంటాడు. గురువుగా... తనను కూడా పరీక్ష చేసుకోమని రామకృష్ణ పరమహంస వివేకానందుడికి అవకాశం ఇచ్చారు. ఆ తరవాత గురుదేవుల గుణగణాలను పరీక్షించి తెల్లబోవడం ఆ గొప్ప శిష్యుడి వంతయ్యింది.



అంతర్యామి

కాలం ఎన్నో పరీక్షలు పెడుతూ ఉంటుంది. చెక్కుచెదరని ధైర్యంతో, దేవుడి మీద నమ్మకంతో వాటిని ఎదుర్కోవాలి. మనం ఏంటో, మన శక్తిసామర్థ్యాలు ఏంటో దైవానికి తెలియనివి కావు. మనలో ఓర్పును, సహనాన్ని పెంపొందించడానికి అలా చేస్తూ ఉంటాడు. ఈ పరీక్షల పేరుతో మనకి ఎన్నో కొత్త విషయాలు ఎరుకపరుస్తాడు.

చెడు జరుగుతూ ఉంటే దక్షత ఉండి కూడా ఊరికే చేతులు కట్టుకుని ఉండిపోకూడదు. అలా ఉంటే దైవం మెచ్చదన్న విషయం మహాభారతంలో 'సారపు ధర్మమున్ విమల సత్యమున్...' అన్న పద్యంలో చదువుకున్నాం. కేవలం ఒక ప్రేక్షకుడిగా చూస్తూ ఉంటే అది మనకే చేటు... అని కవీంద్రుడితో పలికించాడు భగవానుడు.

సీతాదేవి లాంటి సాధ్వి కూడా అగ్నిపరీక్షకు గురికావటం... మన జాతి కన్నీళ్లతో పాడుకున్న రామాయణ గీతం. విలువైన బంగారాన్నికైనా స్వచ్ఛతా ప్రమాణ పరీక్ష చేయడానికి ఒక గీటురాయి కావాలి.

కాలు పట్టుకున్న మొసలితో తన శక్తియుక్తులు ఉడిగే దాకా పోరాడి ఆపై భగవంతుణ్ని శరణాగతి వేడుకుంది గజరాజు. గజేంద్రమోక్షం ఘట్టంతో భక్త కవి పోతన లోకానికి గొప్ప శరణాగతి పద్యాన్ని బహుమతిగా ఇచ్చాడు. 'నీవే తప్ప నితః పరం బెరుగ మన్నించదగున్ దీనునిన్ రావే ఈశ్వర కావవే వరద సంరక్షించు భద్రాత్మకా...' అని మనందరి తరఫున కరి రాజు స్వామికి విన్నవించుకున్నాడు. ఇంతకు మించిన శరణాగతి రచన బహుశా ప్రపంచ భక్తి సాహిత్యం అంతటా వెతికినా దొరకదేమో. స్వామికి శరణాగతి చేస్తే ఇక ఏ పరీక్షా అవసరం ఉండదనే సందేశం ఉందీ ప్రార్థనలో. అప్పుడు అన్నీ పరమాత్మ దగ్గరుండి చూసుకుంటాడు... మన పోరాట ఆరాటాల అవసరం ఉండదు. ఇక అన్ని పరీక్షలు అంతటితో సమాప్తం.

– భమిడిపాటి వెంకటేశ్వరరావు

అవకాశాల స్వర్గం..!

భారత్, అమెరికా, రష్యా, చైనా, జపాన్ తదితర దేశాలు పోటాపోటీగా అంతరిక్ష ప్రయోగాలు చేపడుతున్నాయి. వీటి ద్వారా సత్ఫలితాలు వస్తుండటంతో ఐక్యరాజ్య సమితి అంతరిక్ష విజ్ఞానాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని నిర్ణయించింది. ఆ మేరకు సుమారు 70 దేశాల్లో ఏటా అక్టోబరు నాలుగో తేదీ నుంచి ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తున్నారు.



ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను అక్టోబరులో నిర్వహించడానికి ప్రధాన కారణం- ఒకప్పటి సోవియట్ యూనియన్ 1957, అక్టోబరు 4న స్పుత్నిక్-1 అనే మొట్టమొదటి మానవ నిర్మిత ఉపగ్రహాన్ని నింగిలోకి పంపడం. ఆ తరవాత పదేళ్లకు 1967, అక్టోబరు 10న అంతరిక్షాన్ని శాంతి ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ విజ్ఞానాన్ని దుర్వినియోగం చేయరాదని ఐక్యరాజ్యసమితి తీర్మానించింది. ఆ మేరకు సభ్య దేశాలనడుమ ఒడంబడిక కుదిర్చింది. ఈ రెండు కీలక ఘటనల నేపథ్యంలోనే ఏటా అవే తేదీల మధ్య అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. 'అంతరిక్షం- వాతావరణ మార్పులు' అంశంపై అందరికీ అవగాహన కల్పించడం ఈ ఏడాది ఉత్సవాల లక్ష్యం. దీంతోపాటు అంతరిక్ష పరిశోధనల్లో యువతను భాగస్వామ్యం చేయాలన్న ఉద్దేశంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ప్రపంచవ్యాప్త ఖ్యాతి...

అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే అతి తక్కువ ఖర్చుతో అంతరిక్ష ప్రయోగాలను చేపడుతున్నది ఇండియానే. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఇప్పటికే 34 దేశాలకు చెందిన 417 ఉపగ్రహాలను తక్కువ ఖర్చుతో నిర్ణీత కక్ష్యల్లోకి చేర్చింది. తద్వారా ఆ సంస్థకు రూ.4,000 కోట్లకు పైగా రాబడి సమకూరింది. 2008లో ఇస్రో రూ.386 కోట్లతో చంద్రయాన్-1 ప్రయోగం చేపట్టింది. రూ.450 కోట్ల వ్యయంతో మార్స్ మీదకు పంపిన మంగళయాన్ ఉపగ్రహం శాస్త్రవేత్తల అంచనాలను మించి ఎక్కువకాలం సేవలందించింది. మార్స్ మీదకు నాసా ప్రయోగించిన అమెరికా మావెన్ ఆర్బిటర్ ప్రయోగానికి ఇంతకన్నా పదిరెట్లు అధికంగా ఖర్చయింది. దాంతో మంగళయాన్ ప్రయోగాన్ని ప్రపంచమంతా కొనియాడింది. నిరుడు జాబిలిపై విక్రమ్ ల్యాండర్ సురక్షితంగా, మృదువుగా దిగడంతో చంద్రయాన్-3 భారీ విజయం నమోదు చేసింది. చంద్రుడిపై అడుగు పెట్టిన నాలుగో దేశంగా, అక్కడి దక్షిణ ధ్రువంలో కాలుమోపిన మొదటి దేశంగా ఇండియా చరిత్రకెక్కింది. వారోత్సవాల సందర్భంగా ఇస్రో- మన దేశ అంతరిక్ష ప్రయోగాలు, వాటి ప్రయోజనాల గురించి వివరిస్తూ యువతలో స్ఫూర్తి నింపడానికి విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలల్లో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

ప్రైవేటు అంతరిక్ష సేవల విషయంలో ప్రపంచంలోనే అమెరికాది అగ్రస్థానం. ఆ దిశగా ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్న భారత్- 'న్యూ ఇండియా స్పేస్ లిమిటెడ్' పేరిట ప్రత్యేక వాణిజ్య సంస్థను నెలకొల్పింది. ఎర్నెస్ట్ అండ్ యంగ్ నివేదిక ప్రకారం, 2021 నాటికి అత్యధికంగా అమెరికాలో 5,582 స్పేస్ టెక్ కంపెనీలు ఉన్నాయి. ఈ విషయంలో భారత్‌ది అయిదో స్థానం. 2019లో దేశంలో ప్రారంభమైన స్పేస్ స్టార్టప్‌లు క్రమంగా పెరుగుతున్నాయి. 2021 నాటికి దేశంలో వందకు పైగా అంతరిక్ష సాంకేతిక స్టార్టప్‌లు ఉన్నాయి. స్కైరూట్ ఏరోస్పేస్, అగ్నికుల్ వంటి సంస్థలు ఈ రంగంలో కీలకంగా మారాయి.

ఇస్రో చంద్రయాన్-4, 5 దశల ప్రయోగాలు చేపట్టేందుకు డిజైన్లు పూర్తిచేసింది. చంద్రయాన్-4, వీనస్ మిషన్లకు సంబంధించి కేంద్రం నుంచి అనుమతులు వచ్చాయి. చంద్రయాన్-4 మిషన్‌లో చంద్రుడిపై మృదువైన ల్యాండింగ్ తరవాత అక్కడి నుంచి శిలలు, మట్టిని భూమికి తీసుకురావడం వంటివి చేయనున్నారు. 2028లో ఈ ప్రయోగం చేపట్టాలని లక్షించారు. అమెరికా, సోవియట్ యూనియన్, జపాన్‌లు ఇప్పటికే శుక్రుడి దగ్గరికి ప్రయోగాలు చేపట్టాయి. జపాన్ భాగస్వామ్యంతో యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ సైతం ఇటువంటి ప్రయత్నం చేసింది. అమెరికా మరో రెండు వీనస్ ప్రయోగాలు చేపట్టేందుకు ప్రణాళికలు రచించింది. 2029లో డావించీ, 2031లో వెరిటాస్ ప్రయోగాలు చేపట్టనుంది.

భవిష్యత్తు ప్రణాళిక...

అంతరిక్ష వ్యర్థాలను గుర్తించి, పరిరక్షించడానికి 'స్పేస్ డెబ్రీస్ రాడార్'ను ఇస్రో అభివృద్ధి చేయనుంది. ఇది వ్యర్థాలను నిర్ణీత సమయంలో ట్రాక్ చేయడానికి దోహదపడుతుంది. నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికల్ (ఎన్‌జీఎల్‌వీ) అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదం తెలిపింది. రాకెట్ ప్రయోగం తర్వాత వివిధ భాగాలను తిరిగి వినియోగించడం, ప్రయోగాల ఖర్చును తగ్గించడంతోపాటు అంతరిక్ష పరిశ్రమలో భారత స్థానాన్ని మెరుగుపరచడమే ఎన్‌జీఎల్‌వీ లక్ష్యం. రానున్న అయిదేళ్లలో 70 ఉపగ్రహాలను ప్రయోగించేలా ఇస్రో ప్రణాళికలు రచించింది. ఇందులో నావిగేషన్, సమయ సేవలను అందించడానికి నావిక్ ప్రాంతీయ నావిగేషన్ సిస్టమ్, ఇన్శాట్ 4డీ వాతావరణ ఉపగ్రహాలు, రిసోర్స్‌శాట్ సిరీస్ ఉపగ్రహాలు, రిమోట్ సెన్సింగ్, అధిక రిజల్యూషన్ ఇమేజింగ్ కోసం కార్టోశాట్ ఉపగ్రహాలు వంటివి ఉన్నాయి. అందుకోవాలేగాని అంతరిక్షంలో ఇటువంటి అవకాశాలెన్నో!

ఎవరివి ఎన్నంటే...

ఆధునిక సాంకేతికత నానాటికీ కొత్తపుంతలు తొక్కుతోంది. ఈ క్రమంలో పలు దేశాలు తమ అవసరాలకు అనుగుణంగా ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపుతున్నాయి. 2022 చివరి నాటికి ఆయా దేశాలకు సంబంధించి మొత్తం ఎన్ని ఉపగ్రహాలు సేవలు అందిస్తున్నాయంటే...

అమెరికా	చైనా	యూకే	రష్యా	జపాన్	ఈఎస్‌ఏ	ఇండియా
4529	592	563	177	90	64	62


(ఆధారం: ఆర్థిక సహకార, అభివృద్ధి సంస్థ-ఓఈసీడీ నివేదిక)

– కల్లిపూడి దేవేంద్రరెడ్డి

ఏది సత్యం... ఏదసత్యం!

పాఠకులను కుదిపేసి కొన్నాళ్లపాటు వెంటాడే చిన్న పుస్తకం ఇది. పేరు 'విరాట్'. రచయిత స్టెఫాన్ జ్వైక్. ఆస్ట్రియాలో పుట్టిన ఈ జర్మన్ రచయిత ఇండియా వచ్చి భారతీయ తత్వశాస్త్రాన్నీ గీతాసారాన్నీ అర్థం చేసుకుని రాసిన పుస్తకం. తెలుగుతో సహా పలు భాషల్లోకి అనువాదమై కోట్లాది కాపీలు అమ్ముడైంది.

బుద్ధుడు పుట్టకముందు నాటి కథ ఇది. వీరవాఘ రాజ్యాన్ని పాలిస్తున్న రాజుకు కుడిభుజం లాంటి యోధుడు విరాట్. ఒకసారి అకస్మాత్తుగా తిరుగుబాటు జరగడంతో ఒంటరివాడైన రాజు విరాట్ సాయం అర్థించడంతో, అతడు వెళ్లి రాత్రికి రాత్రి శత్రువులందరినీ తుదముట్టిస్తాడు. చనిపోయిన వాళ్లలో తన అన్నని చూసి హతాశుడై, ఇక కత్తి ముట్టబోనన్న విరాట్‌ని ప్రధాన న్యాయాధికారిగా నియమిస్తాడు రాజు. విరాట్ జాగ్రత్తగా తీర్పులు చెప్పేవాడు. తీర్పు న్యాయంగా ఉందా అని ముద్దాయినే అడిగేవాడు. అందరూ న్యాయంగానే ఉందనేవారు. ఒకసారి పదకొండు మందిని చంపిన యువకుడికి 11సార్లు వందేసి కొరడా దెబ్బల శిక్ష వేస్తాడు విరాట్. ఆ ఖైదీ 'నువ్వు క్రూరుడివి, కొరడా దెబ్బలు, జైలుజీవితం ఎలా ఉంటాయో నీకు తెలుసా' అని ఈసడించుకుంటాడు. దాంతో ఆలోచనలో పడ్డ విరాట్ నెల రోజులు సెలవు పెట్టి ఆ ఖైదీతో ఒప్పందం చేసుకుని అతడి స్థానంలో తాను జైలుకెళ్తాడు. పాతాళ ఖైదులో జీవితం ఎంత దుర్భరంగా ఉంటుందో తెలుస్తుంది. ఒకరోజు అతడికి ఆ ఖైదీ తిరిగి రాకపోతే ఎలా అన్న సందేహం వచ్చి తీవ్ర అశాంతికి లోనవుతాడు. మొత్తానికి ఖైదీ తిరిగొస్తాడు. విషయం రాజుకు తెలిసి స్వయంగా జైలుకి వెళ్లి విరాట్ గొప్పతనాన్ని ప్రశంసిస్తాడు. అయితే న్యాయాధికారిగా ఇతరులను శిక్షించే అధికారం తనకు లేదంటాడు విరాట్. సరే, ప్రధాన సలహాదారుగా ఉండమంటే అదీ వద్దని ఇంటివద్దే ఉండిపోతాడు. ఒకసారి అతనింట్లో పనిచేసే బానిస పారిపోతే విరాట్ కొడుకులు పట్టుకుని రక్తమోడేలా కొడతారు. బానిసల్ని స్వేచ్ఛగా వదిలేయాలంటాడు విరాట్. 'నువ్వెప్పుడైనా నీ పనులు చేసుకున్నావా' అని వాళ్లు ఎదురు ప్రశ్నిస్తే, నిజమే కదా అనుకుంటాడు విరాట్. ఈసారి అందరినీ వదిలి అడవికి వెళ్లిపోతాడు. కొన్నాళ్లకు అతణ్ని చూసి మరికొంత మంది సర్వసంగ పరిత్యాగులవడంతో వాళ్ల సంసారాలు రోడ్డున పడతాయి. అందుకు కారణమైన విరాట్‌ని తిట్టిపోస్తారు మహిళలు. మరోసారి రాజు దగ్గరికెళ్లి పనిలో గొప్పదీ, తక్కువదీ అంటూ ఏదీలేదని తెలుసుకున్నానంటాడు విరాట్. విసిగిపోయిన రాజు- అయితే కుక్కల కాపలాదారుగా ఉండమంటాడు. ఆ పనే చేస్తూ అనామకుడిగా చనిపోతాడు విరాట్.



పరాజితుడిలా తోచే విరాట్ జీవితంలోని ప్రతి మలుపులోనూ ఎన్నో ధర్మసందేహాలు చర్చకు వస్తాయి. రక్షణ, న్యాయ, కార్మిక, ఆధ్యాత్మిక... ఇలా అన్ని వ్యవస్థల్లోనూ రెండో కోణాన్ని చూడగానే తప్పించుకుని వెళ్లిపోయిన ఆ వ్యక్తిలో మనసున్న మనిషి ఎదుర్కొనే సంఘర్షణ కనిపిస్తుంది. అడుగడుగునా ఏది సత్యం, ఏది అసత్యం అన్న మీమాంస ఆలోచింపజేస్తుంది.

– మిహిర

కులవివక్ష అనే కారాగారంలో...

పాలకులుగా, ప్రజలుగా చీలిపోయిన సమాజంలోంచి రాజ్యం పుట్టుకొచ్చింది. ఆ ప్రజలను మళ్లీ వీలైనంతగా విభజిస్తూ, ఒకరిపై మరొకరిని ఉసిగొలుపుతూ, జనమంతటినీ తన ఇనుప పాదాల కింద నలిపేస్తూ రాజ్యం బలసంపన్నమైంది. ఆ భూస్వామ్య రాచరిక నిరంకుశ రాజ్యం క్రమేణా తన రూపం మార్చుకుంది. కాలగమనంలో తప్పనిసరై ప్రజాస్వామ్యమనే అందమైన మేలిముసుగు కప్పుకొంది. అంతేకానీ, ఇప్పటికీ తన దుర్లక్షణాలకు రాజ్యం దూరం కాలేదు. కాబట్టే కుల, మత, లింగ వివక్షలతో దేశీయంగా అత్యధికులు నేటికీ నానాబాధలు అనుభవిస్తున్నారు. ముఖ్యంగా భారతీయ సమాజాన్ని కసిగా కాటేస్తున్న కులవివక్ష అనే విషసర్పానికి పాలుపోసి సాకుతోంది రాజ్యమే... దాన్ని ఏలుతున్న రాజకీయ నాయకులే! ఇదంతా ఎవరైనా మాట్లాడితే- కొంతమంది సన్నాయినొక్కులు నొక్కుతుంటారు. 'ఈ రోజుల్లో కులమెక్కడ ఉందండీ...' అంటూ అతితెలివి రాగాలు తీస్తుంటారు. కానీ, కళ్ల ముందు కనపడుతున్న రోగాన్ని దాచిపెట్టడం ఎవరికి సాధ్యం? అద్దె ఇంటికోసం వచ్చిన మనుషులను ముందు 'మీరేవిట్లు' అంటూ ఆరాతీసి, వారికి ఇల్లు ఇవ్వాలో వద్దో అప్పుడు ఆలోచించేవాళ్లు పట్టణభారతంలో లెక్కకుమిక్కిలిగా పోగుపడ్డారు. అలా జనావాసాలూ ఆధ్యాత్మిక కేంద్రాలూ సర్కారీ కార్యాలయాలు మొదలు నిచ్చెనమెట్ల కులవ్యవస్థ కట్టుబాట్లను కళ్లకద్దుకుని పాటించే కారాగారాల దాకా మన దేశంలో అడుగడుగునా వివక్షే రాజ్యమేలుతోంది!

"ఏదైనా దేశాన్ని నిజంగా అర్థం చేసుకోవాలంటే- అక్కడి జైళ్లలో కొంతకాలం గడపాలి. తన పౌరుల్లోని అత్యున్నత వర్గాలతో కాదు, అట్టడుగు జనంతో ఎలా వ్యవహరిస్తుందన్న దాన్ని బట్టి ఆ దేశాన్ని అంచనా వేయాలి" అన్నది నెల్సన్ మండేలా విశిష్ట వ్యాఖ్య! బడుగు బలహీన వర్గాల పట్ల సమాజం ప్రవర్తించే తీరే దాని విలువలు, ప్రాధాన్యాలను పట్టిచూపుతుంది. న్యాయం, మానవ హక్కులు, ఖైదీల సంస్కరణ, పునరావాసం వంటి అంశాల్లో రాజ్యం ధోరణిని గమనిస్తే చాలు, దాని నైతికత ఏపాటిదో బోధపడుతుంది. అసమానతలు, వివక్షలు, నేరన్యాయ వ్యవస్థ వైఫల్యాలను పట్టిచూపిస్తూ, విస్తృత సామాజిక సమస్యలకు సూక్ష్మ ప్రతిబింబాలుగా కనపడుతుంటాయి కారాగారాలు. జైళ్ల స్థితిగతులేంటో తెలిస్తే తప్ప దేశం అవగతం కాదని నెల్సన్ మండేలా వ్యాఖ్యానించడానికి కారణమిదే. ఆ మేరకు భారతీయ చెరసాలలను పరిశీలిస్తే తేలేదేంటి? పది మంది పట్టే చోట ముప్పై నలభై మందిని కుక్కేసే దారుణ ప్రదేశాలుగా మన జైళ్ల గొప్పతనం గురించి అందరికీ తెలుసు. కానీ, ఖైదీలను కులాలవారీగా విడదీసి... ఫలానా సామాజిక వర్గానికి చెందినవారు ఫలానా పని మాత్రమే చేయాలని నిర్బంధిస్తున్న అమానవీయ చీకటికొట్టాలవి! భారతీయులందరూ సమానులేనని, అంటరానితనాన్ని పాటించడం నేరమని నిర్దేశించిన రాజ్యాంగాన్ని రాజ్యమే పాతాళంలోకి తొక్కేస్తున్న అసహ్యకర అవ్యవస్థ- దేశానికెంత అవమానకరం!

మరుగుదొడ్లు కడగడం, జైలు గదులను ఊడవడం, వంట చేయడం వంటి పనుల్లో ఏవి ఎవరు చేయాలో కులాలను బట్టి నిర్ణయించాలనే కారాగార నిబంధనలపై సుప్రీంకోర్టులో ఒక కేసు దాఖలైంది. దానిపై మొన్న జనవరిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలతో పాటు మొత్తం 11 రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది సర్వోన్నత న్యాయస్థానం. ఆ కేసుకు సంబంధించి మొన్న గురువారం 'సుప్రీం' చరిత్రాత్మక ఉత్తర్వులను జారీచేసింది. కుల వివక్షాపూరితమైన జైలు మాన్యువళ్లు రాజ్యాంగ విరుద్ధమైనవని స్పష్టంచేస్తూ, వాటిని కొట్టేసింది. తెల్లదొరల కాలం నాటి కర్కశ నిబంధనలు నేటికీ కొనసాగడమేంటని సుప్రీంకోర్టు విస్మయం వ్యక్తంచేసింది. జైళ్ల నిబంధనలను తక్షణం మార్చాలంటూ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కేంద్రానికీ ఆదేశాలిచ్చింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా ప్రభుత్వాలు ఇంకా ఆ పాత కిరాతక చట్టాలనే పట్టుకుని వేలాడటమేంటి? అణగారిన వర్గాల సామాజిక ఆర్థిక అసహాయతలను ఆసరాగా చేసుకుని, వారి శ్రమను దోచుకోరాదని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఏనాడో పేర్కొన్నారు. ఆ దారుణ నేరమెక్కడా జరగకుండా చూడాల్సిన ప్రభుత్వాలే ఆ మహాపరాధానికి పాల్పడుతుంటే ఇక మన దేశంలో పాలనంతా చట్టబద్ధంగా సాగుతోందని చంకలు గుద్దుకోవడంలో అర్థమేమన్నా ఉందా?



పుణ్యభూమి

"క్రిమినల్ జాతులు అన్న మాట ప్రభుత్వ రికార్డుల నుంచి తొలిగిపోయింది కానీ, ఆ భావన పోలీసుల మెదళ్లలోంచి పోలేదు. కులసంస్కృతి విషం తలకెక్కిన సమాజం ఆలోచన నుంచి కూడా అది తొలిగిపోలేదు" అని అంటారు పౌరహక్కుల ఉద్యమనేత బాలగోపాల్. అక్షరాలా సత్యమిది. ఖైదీలను కులాలుగా విభజించి, భిన్న వర్గాల వారిని విభిన్న గదుల్లో బంధించి పెట్టే అన్యాయం కొన్ని రాష్ట్రాల్లోని జైళ్లలో అమలవుతోంది. కొన్ని తెగల వారిపై పుట్టుకతోనే నేరగాళ్లనే ముద్రవేసే పాశవిక విధానాలు మరికొన్ని రాష్ట్రాల్లో ఇంకా ఉనికిలో ఉన్నాయి. అలాంటి వాటిపైనా సుప్రీంకోర్టు కన్నెర్ర చేసింది. న్యాయం, సమానత్వం విషయంలో జాతీయ దృక్పథం అవసరమని... వ్యవస్థాగత వివక్షను గుర్తించి నిర్మూలించాలని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. తమ స్వార్థ ప్రయోజనాల కోసం భారతీయ కులవ్యవస్థను ఎంచక్కా వాడుకున్న బ్రిటిషర్లు- దేశంలోని పలు తెగలూ సామాజిక వర్గాలపై నేరజాతులనే నల్లముద్ర వేశారు. అది అనాగరికమని బుద్ధీ జ్ఞానం ఉన్నవారెవరైనా ఒప్పుకొంటారు. అలాంటి హేయ నిబంధనలను జైళ్లలో ఇంకా తు.చ.తప్పకుండా అమలు చేస్తున్నారంటే మన యంత్రాంగం గురించి ఏమనుకోవాలి? చట్టాలూ రాజ్యాంగం గురించి చదువుకున్న అధికారులకు కుల, మత, ప్రాంత, లింగ భేదాలను పాటించడం మనిషితనం కాదని ఒకరు చెప్పాలా?

నేరగాళ్లను శిక్షించాలే తప్ప అమాయకులకు అరదండాలు వేయకూడదన్నది న్యాయసూత్రం. కానీ, నేరం చేశారో లేదో నిర్ధారణ కాకుండానే మన దేశంలో ఎంతోమంది జైళ్లలో మగ్గిపోతున్నారు. అలాంటి విచారణ ఖైదీల్లో అత్యధికులు అణగారిన వర్గాలవారే. సామాజికంగా ఆర్థికంగా బలవంతులైన వారు సులువుగా బెయిళ్ల మీద బయటికొచ్చేస్తున్నారు. బడుగు బలహీన వర్గాల వారేమో బెయిల్ మంజూరైనా పూచికత్తుకు డబ్బులేని దురవస్థలో కటకటాల వెనకే కుంగి కుశించిపోతున్నారు. ఇదెక్కడి న్యాయం?

'సామాజిక అన్యాయాలు పాతుకుపోయేలా చేసిందీ కులవ్యవస్థ. సహజ న్యాయసూత్రాలను విస్మరించే వాతావరణాన్ని సృష్టించింది. అణగారిన వర్గాలెప్పుడూ అట్టడుగునే ఉండేలా... వారు ప్రాథమిక హక్కులు, గౌరవం కోల్పోయేలా చేసింది' అంటూ సుప్రీంకోర్టు మొన్న గురువారం ఆవేదనాత్మకంగా వ్యాఖ్యానించింది. బూజుపట్టిన మెదళ్లలో పేరుకుపోయిన చెత్త భావాలను వదిలించుకోకపోతే మన సమాజం ఎప్పటికీ నాగరికం కాబోదు. మనుషులను ఎక్కువ తక్కువలుగా జమకట్టి ఒకరిని సత్కరించి, మరొకరిని ఛీత్కరించే చోట ప్రజాస్వామ్యానికి విలువ ఉండదు. అలాంటి దేశం ఎప్పటికీ నిజమైన అభివృద్ధిని సాధించలేదు.

– శైలేష్ నిమ్మగడ్డ

హాయ్! బుజ్జీ!!

కోపానికి ఫలితం!

దేవాపురం అనే గ్రామంలో జానకీరాం ఒంటరిగా నివాసం ఉండేవాడు. అతని వారసులంతా.. విదేశాల్లో స్థిరపడ్డారు. ప్రతి చిన్న విషయానికి పనివాళ్లను విపరీతంగా కసురుకునేవాడు. తాను ధనవంతుణ్ని అని గర్వం చూపించేవాడు. నెలకు ఇద్దరు పనివాళ్లను మార్చుతుండేవాడు. అలా మారుతూ ఉండగా.. సీతయ్య అక్కడ పనికి చేరాడు. అతను మంచి పనిమంతుడు.. అలాగే ఆత్మాభిమానం కలిగిన వ్యక్తి. కారణం లేకుండా ఎవరైనా ఏదైనా అంటే అస్సలు పడేవాడు కాదు. జానకీరాం మాత్రం సీతయ్యను కూడా అందరిలాగే.. ఏ పని చేసినా 'అది బాగోలేదు.. ఇది బాగోలేదు' అంటూ కసురుకునేవాడు.



ఒకరోజు సీతయ్య వంట చేస్తున్నప్పుడు ఓ పిల్లి వచ్చి.. పాలన్నీ పారబోసింది. కాసేపటికి అక్కడికి వచ్చిన జానకీరాం.. చెప్పేది వినకుండా ఇష్టం వచ్చినట్లుగా సీతయ్యను తిట్టసాగాడు. దాంతో అతను 'ఇక మీ దగ్గర నేను పని చేయలేను' అంటూ వెళ్లిపోయాడు.

అప్పుడు.. 'అదేంటి? ఇప్పటి వరకు వచ్చిన వాళ్లను నేనే తీసేశాను. కానీ ఇతను మాత్రం నా దగ్గర పని కాదనుకొని వెళ్లిపోయాడు' అని ఆలోచించసాగాడు.

అయినా.. సీతయ్య కాకపోతే ఇంకెవరైనా వచ్చి చేరతారనుకొని, మళ్లీ పని వాళ్ల కోసం వెతకడం ప్రారంభించాడు. కానీ ఈసారి ఎవరూ రాలేదు. వృద్ధాప్యం వల్ల ఒక్కడే పనులన్నీ చేసుకోలేక పోయాడు. 'పనివాళ్లను కసురుకోకుండా ఉండాల్సింది. ఎంత ధనం ఉన్నా.. నా కోపం, నోటి దురుసుతో నేను ఈ దుస్థితిని కొని తెచ్చుకున్నాను' అని తర్వాత బాధపడ్డాడు. కానీ ప్రయోజనం లేకుండా పోయింది. అధికారం, డబ్బు ఉన్నాయి కదా.. అని ఎదుటివాళ్లను మనం ఎప్పుడూ తక్కువ చేసి మాట్లాడకూడదు. చివరికి అది మనకే.. నష్టం కలిగేలా చేస్తుంది. ★

చెప్పుకోండి చూద్దాం!

ఇక్కడ పిల్లలు కొన్ని ఆట వస్తువులతో ఆడుకుంటున్నారు కదా! కింద వాటి పేర్లలో ఒక్కో అక్షరం లేదు. ఆ లేని అక్షరాలను ఓచోట చేరిస్తే ఒక అబ్బాయి పేరు వస్తుంది. ప్రయత్నించండి.



జవాబు: RAMU


LARGER
than LIFE
ఒక అద్భుతమైన
అనుభవం కోసం
తయారవ్వండి. మహారాష్ట్ర
లోని అత్యుత్తమ విశ్వ
వారసత్వ స్థలాల యొక్క
కళ, సంస్కృతి మరియు
చరిత్ర కథలు తెలుసుకోండి.
DIRECTORATE
MAHARASHTRA
TOURISM
www.maharashtratourism.gov.in
ఎల్లోరా గుహలు
అధిక సమాచారం కోసం +91 9403878864 కి 'Hi' పంపండి
బుకింగ్స్ మరియు రిజర్వేషన్‌ల కొరకు: www.mahabooking.com
మమ్మల్ని అనుసరించండి: MaharashtraTourism @maha_tourism
maharashtratourismofficial diot@maharashtratourism.gov.in
stark.in

తెలంగాణలో పనిచేస్తున్న 3,874 మంది ఉపాధి హామీ సిబ్బందికి పేస్కేలు ఇవ్వాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో తీర్మానం చేశారు. పంచాయతీరాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎలా ఆదుకుందామో మీరే చెప్పండి!

(మొదటి పేజీ తరువాయి)


కాకా తనయుడు, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 'ప్రతిపక్షాలు ఇచ్చే సలహాలు, సూచనలను తీర్మాన రూపంలో అసెంబ్లీలో పెడదాం. మూసీని ఇలాగే వదిలేస్తే.. కూల్చడానికి ఇప్పుడొచ్చే బుల్డోజర్లను ఆపగలమేమో. ఇప్పటిలాగే వదిలేస్తే నీళ్ల బుల్డోజర్ నుంచి పేద రాజాలను ఎలా కాపాడుకోగలమో చెప్పండి' అని సీఎం కోరారు. ఇంకా సీఎం ఇలా మాట్లాడుతూ.. "మోదీ గుజరాత్‌లో సబర్మతి రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టు చేపడితే ఈటల చప్పట్లు కొట్టారు. ఇక్కడ మూసీ రివర్‌ఫ్రంట్ చేపడితే ఆయనకు వచ్చిన కష్టమేంటో అర్థం కావడం లేదు. ఇళ్లు కోల్పోయినవారికి బాధ, దుఃఖం కలుగుతుంది. బతకడమే దండగ అనుకుంటారు. ఇదంతా మాకు తెలియదా? పేదల బాధలు తెలియకుండానే ఇంత దూరం వచ్చామా? ఒక్కో మెట్టు ఎక్కుతూ.. పేదలకు అండగా నిలబడుతూ వచ్చాం. కొందరు ప్రతి పనికి అడ్డుపడుతున్నారు. రూ. రెండు లక్షల లోపు రుణం ఉన్న ప్రతి రైతుకూ మాఫీ చేశాం. రూ. 2 లక్షలకు పైన ఉన్నవారు.. ఆపైన ఉన్నది కడితే రూ.2 లక్షల రుణం మాఫీ చేస్తామని చెప్పాం. అయినా రుణమాఫీ చేయలేదని దీక్ష పెట్టారు. ప్రాజెక్టు రీడిజైనింగ్ పేరుతో గత పాలకులు రూ.లక్ష కోట్లు మింగేసి నిర్మించిన కాళేశ్వరం 'కట్టుడు. కూలుడు' రెండు జరిగిపోయాయి. ఇప్పుడు వాళ్లే అధికారంలో ఉంటే ఆ కాంట్రాక్టర్లకు పనులిచ్చి రూ.10 వేల కోట్లు మింగేసేవారు. భారాస ఖాతాలో రూ.1,500 కోట్లున్నాయి. అందులో రూ.500 కోట్లివ్వండి. ప్రజల కోసం ఖర్చు పెడదాం. మూసీ నిర్వాసితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. మీరు సరే అంటే మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈటల, హరీశ్‌రావు, కేటీఆర్, ఇతర ప్రతిపక్షాల నాయకులతో పేదలకు మేలు చేయడానికి కమిటీ వేద్దాం.

కాకా ప్రజల ఆస్తి.. పేదోళ్ల ధైర్యం

రాష్ట్రం నుంచి పీవీ నరసింహారావు తరువాత జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన గొప్ప నాయకుడు జి.వెంకటస్వామి(కాకా). అలాంటి మహా నాయకుడి జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. గతంలో పదేళ్ల అధికారంలో ఉన్నవారు కాకాను కాంగ్రెస్ పార్టీ కోణంలోనే చూశారో లేక ఆయనను ప్రజల నుంచి దూరం చేయాలని ఆలోచించారో తెలియదు గానీ పెద్దగా పట్టించుకోలేదు. కాకా ప్రజల ఆస్తి, పేదోళ్ల ధైర్యం. నిలువ నీడలేని 80 వేల మందికి ఆశ్రయం కల్పించినట్టు లెక్కలు చెబుతున్నాయి. ఈరోజు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తేనే వందసార్లు చెప్పుకొంటాం. ఇక రెండు పడకగదుల ఇళ్లు ఇచ్చినోళ్లు అయితే అందరి జీవితాలే బాగు చేసినట్లు చెప్పుకొంటున్నారు. మరి 80 వేల మందికి నిలువ నీడనిచ్చిన కాకాను మరిచిపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. సింగరేణి దివాలా తీసి, మూతపడే సందర్భంలో ఆ సంస్థను కాపాడిన వ్యక్తి కాకా. ఆదిలాబాద్ జిల్లాకు నీరందించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయాల్లో కాకా కుటుంబం పాత్ర క్రియాశీలకంగా ఉంటుంది" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు మల్లు రవి, గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు వినోద్ వెంకటస్వామి, నాగరాజు, ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం, జస్టిస్ చంద్రయ్య, మాజీ ఎమ్మెల్యే శంకరరావు, సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి, ఐఎన్‌టీయూసీ నేత వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి వెంకటస్వామి జయంతి వేడుకలను ప్రారంభిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, చిత్రంలో పొన్నం ప్రభాకర్, గడ్డం వంశీకృష్ణ, భట్టివిక్రమార్క, శంకరరావు, వినోద్, వివేక్ వెంకటస్వామి.




అభివాదం చేస్తున్న మోహిని మోహన్ మిశ్ర ★ మహాసభకు హాజరైన రైతులు

నిరంతర ఆందోళనలతోనే రైతుల సమస్యల పరిష్కారం

అఖిల భారతీయ కిసాన్ సంఘ్ ప్రధాన కార్యదర్శి మోహిని మోహన్ మిశ్ర

కామారెడ్డి వ్యవసాయం, న్యూస్‌టుడే: నిరంతర ఆందోళనలతోనే రైతు సమస్యలు పరిష్కారమవుతాయని అఖిల భారతీయ కిసాన్ సంఘ్ ప్రధాన కార్యదర్శి మోహిని మోహన్ మిశ్ర పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా రైతులు ప్రస్తుతం విత్తనాల కొనుగోలుకే రూ.6 లక్షల కోట్లు వెచ్చించాల్సిన దయనీయ పరిస్థితి నెలకొందన్నారు. వ్యవసాయదారులను దళారులు వివిధ రూపాలుగా దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహాసభలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు జోగినపల్లి శ్రీరంగారావు, ప్రధాన కార్యదర్శి అంబట్ ఆనందరావు, కార్యదర్శి కొమిరెడ్డి అంజన్న, జాతీయ కార్యదర్శి సాయిరెడ్డి, ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పైడి విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన వరంగల్ డిక్లరేషన్‌ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరుతూ మహాసభలో తీర్మానం చేశారు. వంట నూనెలు, పాలల్లో కల్తీని అరికట్టాలని, పాడి రైతుల బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. భూయజమానులకు హక్కులను కల్పించాలని, పంటలను పూర్తిగా ప్రభుత్వమే కొనాలని, కల్లాలు నిర్మించాలని, కూరగాయలకు లాభసాటి ధర అందించాలని, కమీషన్ ఏజెంట్ల దోపిడీ నుంచి కర్షకులను కాపాడాలని కోరుతూ తీర్మానించారు.

తెలంగాణ బియ్యం కావాలన్న ఫిలిప్పీన్స్

- ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ఆ దేశ ఆహార మంత్రి చర్చలు
- 3 లక్షల టన్నుల ఎగుమతికి ప్రతిపాదన


ఈనాడు, హైదరాబాద్ : తెలంగాణ బియ్యం కావాలని ఫిలిప్పీన్స్ కోరింది. ఆ దేశ ఆహార, వ్యవసాయశాఖ మంత్రి రోజేర్స్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ఈ విషయంపై చర్చించారు. ఆ దేశ ప్రతినిధులు కొద్దిరోజుల క్రితం రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కమిషనర్ డి.ఎస్.చౌహాన్, ఇతర నిపుణులతో మాట్లాడివెళ్లారు. శనివారమిక్కడ పౌరసరఫరాల భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఫిలిప్పీన్స్ మంత్రి రోజేర్స్ పాల్గొన్నారు. తెలంగాణ నుంచి 3 లక్షల టన్నుల బియ్యం ఎగుమతులపై ప్రతిపాదనపై ప్రాథమికంగా చర్చించారు. తెలంగాణ బియ్యం నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని మంత్రి తెలిపారు. తెలంగాణలో ధాన్యం రకాలు, బియ్యం నాణ్యతపై వివరించారు. ప్రస్తుతం విదేశాలకు బియ్యం ఎగుమతులపై 10 శాతం సుంకం ఉంది. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న నేపథ్యంలో బియ్యం ఎగుమతులపై సుంకం మినహాయింపుపై రాష్ట్రప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్ణయించారు. త్వరలో ఫిలిప్పీన్స్‌కు వెళ్లి మరో దఫా చర్చలు జరపనున్నారు. ఈ ప్రక్రియ కొలిక్కి వచ్చాక బియ్యం ధరపై నిర్ణయం ఉంటుందని పౌరసరఫరాలశాఖ వర్గాల సమాచారం.


ఫిలిప్పీన్స్ మంత్రి రోజేర్స్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి. చిత్రంలో కమిషనర్ డీఎస్ చౌహాన్, ఇతర అధికారులు

సురేఖ బలహీనవర్గాల మహిళా మంత్రి

- ఆమెకు మేమంతా అండగా ఉంటాం
- విలేకరులతో ఇష్టాగోష్ఠిలో మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, న్యూస్‌టుడే: కేటీఆర్ వ్యవహారంలో సినిమా వాళ్లపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న తర్వాత కూడా ఇంత దాడి ఎందుకని బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. ఆయన శనివారం గాంధీభవన్‌లో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "ఆమె తన వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నాక సమస్య ముగిసినట్లే. ఆమె బలహీనవర్గాల మహిళా మంత్రి. ఒంటరి కాదు, మేమంతా అండగా ఉంటాం. సురేఖ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని నాగార్జున కుటుంబం కోరింది. ఆమె వాటిని వెనక్కి తీసుకున్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ కూడా ఈ విషయంపై చర్చ చేయొద్దని కోరారు. ఇంతటితో సమస్య ముగియాలి. కానీ, సినిమా వాళ్లు ఇంకా స్పందించడం సరికాదు. సురేఖపై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టు పెట్టి, ట్రోలింగ్ చేసినప్పుడు మాట్లాడని వారు ఇప్పుడు మాట్లాడుతున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే సీన్ ఎవరికీ ఉండదు" అని పొన్నం వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పది నెలల పాలన విజయవంతంగా సాగిందని, సంతృప్తినిచ్చిందని పొన్నం అన్నారు. ''ఆర్థిక ఇబ్బందులున్నా అధిగమిస్తున్నాం. వరద నష్టం రూ.10వేల కోట్లు అడిగితే, కేంద్రం ఇచ్చింది కేవలం రూ.400 కోట్లు. మరి రాష్ట్రంలో కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రులుగా ఉండి తెలంగాణకు ఏం చేసినట్లు? వారేమీ మాట్లాడటం లేదు... భారాస నాయకులూ పట్టించుకోవట్లేదు. ఈ సంవత్సరం మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. విద్యార్థులకు పాములు, దోమల లాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరా. మెస్ ఛార్జీలు తదితర అంశాల్లో గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశా" అని వివరించారు.



యాదాద్రిలో గిరి ప్రదక్షిణ

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: యాదగిరిగుట్టలో శ్రీలక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా శనివారం దేవస్థానం చేపట్టిన గిరి ప్రదక్షిణ వైభవంగా జరిగింది. వేకువజామున వైకుంఠ ద్వారం వద్ద ఆలయ ఈవో భాస్కర్‌రావు దంపతులు ప్రత్యేక పూజలు చేసి ప్రదక్షిణకు శ్రీకారం చుట్టారు. ప్రధాన ఆలయంలో కొలువై ఉన్న మూలవరులకు 108 కలశాల పుణ్యజలం, పంచామృతంతో అభిషేకం నిర్వహించారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

చింతకాని, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ సిబ్బంది నిర్లక్ష్యం ఓ రైతు నిండు ప్రాణాన్ని బలిగొంది. ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో ఈ ఘటన జరిగింది. వివరాలిలా ఉన్నాయి. మూడు రోజుల క్రితం వచ్చిన గాలి దుమారానికి లచ్చగూడెం సమీపంలోని వ్యవసాయ పొలాల్లో విద్యుత్తు తీగలు నేలపై తెగిపడ్డాయి. విషయాన్ని రైతులు లైన్‌మెన్, ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. ఆ లైన్‌కు విద్యుత్తు సరఫరా నిలిపివేశామని రైతులకు లైన్‌మెన్ సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం గూని ప్రసాద్(55).. తన ఇద్దరు సోదరులు అప్పారావు, వెంకటేశ్వర్లుతో కలిసి వరి పొలంలో క్రిమిసంహారక మందు పిచికారి చేసేందుకు వెళ్లారు. ప్రసాద్ పురుగు మందు కొట్టే క్రమంలో తీగ తగిలి విద్యుదాఘాతానికి గురయ్యారు. గట్టిగా కేక వేయడంతో దూరంగా ఉన్న అప్పారావు వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి సరఫరాను నిలిపివేశారు. అప్పటికే ప్రసాద్ మరణించారు. విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ దుర్ఘటన జరిగిందని పేర్కొంటూ కుటుంబీకులు, గ్రామస్థులు కొదుమూరు విద్యుత్తు ఉపకేంద్రం ఎదుట మృతదేహంతో ఆందోళన చేపట్టారు. మూడు గంటల పాటు ఉద్రిక్తత నెలకొంది. మృతదేహాన్ని ట్రాక్టర్‌లో ఖమ్మం కలెక్టరేట్‌కు తీసుకెళ్లేందుకు యత్నిస్తున్న ఆందోళనకారులను పోలీసులు అడ్డుకొన్నారు. ఒకానొక దశలో పోలీసులు, ఆందోళనకారుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఆందోళనకారులతో విద్యుత్తు డీఈ నంబూరి రామారావు తదితరులు చర్చలు జరిపారు. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు. ప్రసాద్‌కు భార్య, ముగ్గురు పిల్లలున్నారు. తనతోపాటు అప్పటి వరకూ పొలం పనుల్లో ఉన్న సోదరుడు మృతి చెందటంతో వెంకటేశ్వర్లు తీవ్రంగా రోదిస్తూ గుండెపోటుకు గురయ్యారు. అపస్మారక స్థితికి చేరిన ఆయన్ను ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు.


పొలంలోనే మృతి చెందిన రైతు ప్రసాద్

వేములవాడలో నూలు డిపో

- రూ.50 కోట్లతో ఏర్పాటు
- 30 వేల మంది మరమగ్గాల కార్మికులకు లబ్ధి: మంత్రి తుమ్మల

ఈనాడు, హైదరాబాద్: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో మరమగ్గాల కార్మికుల కోసం రూ.50 కోట్లతో నూలు(యార్న్) డిపో ఏర్పాటు చేసేందుకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర చేనేత సహకార సంఘం(టెస్కో) దీనికి నోడల్ ఏజెన్సీగా వ్యవహరించాలని ఆదేశించింది. ఇప్పటివరకు డిపో లేకపోవడం వల్ల ఆసాముల వద్ద కార్మికులు నూలు తీసుకొని వస్త్రాలు తయారు చేస్తున్నారు. దీంతో కార్మికులకు తగిన ఆదాయం, వేతనాలు రావడం లేదు. టెస్కో ఇకపై పరపతి(క్రెడిట్) విధానంలో కార్మికులకు నూలు సరఫరా చేస్తుంది. ఆయా వస్త్రాలకొనుగోలు సమయంలో నూలు విలువను మినహాయించి మిగిలిన మొత్తాన్ని అందిస్తుంది. దీంతో 30 వేల మంది మరమగ్గాల కార్మికులకు లబ్ధి చేకూరుతుందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

కుటుంబాన్ని కబళించిన అప్పులు

తీర్చే మార్గం లేక తల్లిదండ్రులు, కుమారుడి బలవన్మరణం

ఎడపల్లి, న్యూస్‌టుడే: అప్పుల ఊబిలో కూరుకుపోయి భార్యాభర్తలు, వారి కుమారుడు బలవన్మరణానికి ఒడిగట్టిన విషాదమిది. బోధన్ సీఐ విజయ్‌బాబు, గ్రామస్థుల కథనం ప్రకారం.. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం వడ్డేపల్లికి చెందిన రంగనవేణి సురేష్ (53), హేమలత (45) దంపతులు. వీరి కుమారుడు హరీష్ (22) ఉన్నారు. ముగ్గురూ కష్టపడి కుటుంబాన్ని నెట్టుకొచ్చేవారు. అయిదారేళ్లుగా దఫదఫాలుగా చేసిన అప్పులు తడిసిమోపెడయ్యాయి. దీనికితోడు కుమారుడు ఆన్‌లైన్ ఆటలకు బానిసై.. పెద్దలకు తెలియకుండా ఎడాపెడా అప్పులు చేసేశాడు. అవన్నీ అసలు వడ్డీతో కలిపి.. రూ. 30 లక్షల మేర పేరుకుపోయాయి. అవి తీర్చేదెలాగని మథనపడిన వారు.. ఆత్మహత్యే శరణ్యమని భావించారు. శుక్రవారం రాత్రి ఇంట్లో దూలానికి ఒకేసారి ముగ్గురూ ఉరి వేసుకుని బలవన్మరణం చెందారు. శనివారం ఉదయం గమనించిన గ్రామస్థులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సురేష్, హేమలత దంపతుల కుమార్తె అయిదేళ్ల వయసులో అనారోగ్యంతో చనిపోయింది. ఇప్పుడు కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకోవడంతో బంధువుల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.


సురేష్, హేమలత, వారి కుమారుడు హరీష్

దసరా నుంచి ధాన్యం కొనుగోళ్లు

- నల్గొండ, మెదక్ జిల్లాలతో ఆరంభం
- కొనుగోలు కేంద్రాలకు వర్షాలపై ముందస్తు సూచనలు
- పౌరసరఫరాల సంస్థ కార్యాచరణ ఇదీ



ఈనాడు, హైదరాబాద్: ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ల కార్యాచరణ అమలుకు పౌరసరఫరాల సంస్థ సిద్ధమవుతోంది. దసరా నుంచి జనవరి నెలాఖరు వరకు దాదాపు నాలుగు నెలల పాటు ధాన్యం కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఇటీవల జరిగిన సమావేశంలో కార్యాచరణను సంస్థ వివరించింది. ముందస్తుగా వరి పంట దిగుబడి వచ్చే జిల్లాల్లో ఈసారి వరి కోతలు కొంత ఆలస్యం అవుతున్నాయి. రెండు వారాలుగా కురుస్తున్న వర్షాలే ఇందుక్కారణం. దీంతో దసరా తర్వాత కొనుగోళ్లు ప్రారంభించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధం అవుతోంది. జిల్లాలు, నెలలవారీగా ధాన్యం కొనుగోళ్ల ప్రణాళికను రూపొందించారు.

రైతులకు షెల్టర్లు..

ఈ యాసంగిలో కొంతమేర, గతేడాది యాసంగి సీజన్‌లో భారీ ఎత్తున ధాన్యం తడిచి రైతాంగం పెద్దఎత్తున నష్టపోయింది. ఈ నేపథ్యంలో వర్ష సూచనల్ని ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలకు అందించేలా పౌరసరఫరాల సంస్థ సాంకేతిక ఏర్పాట్లు చేస్తోంది. వర్షం కురిసే అవకాశం ఉన్న ప్రాంతాల కొనుగోలు కేంద్రాలకు గంట ముందుగా సమాచారం పంపించనున్నట్లు పౌరసరఫరాల సంస్థ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. సూచనల్ని బట్టి ధాన్యం బస్తాలు తడవకుండా జాగ్రత్తలు తీసుకునేలా.. అదేవిధంగా రైతులు కూడా వానకు తడవకుండా చిన్నపాటి షెల్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కొనుగోలు కేంద్రాలకు నవంబరు, డిసెంబరులో భారీ ఎత్తున ధాన్యం వస్తుందని పౌరసరఫరాల సంస్థ గుర్తించింది.

ఏ నెలలో ఎంతెంత ధాన్యం?

నెల	ధాన్యం	శాతం
అక్టోబరు	8.16	9
నవంబరు	33.10	36
డిసెంబరు	36.57	40
జనవరి	13.79	15
మొత్తం	91.62	100

★ ధాన్యం: లక్షల టన్నుల్లో.

జిల్లాల వారీగా అంచనాలు

నల్గొండ, మెదక్ జిల్లాల్లో అక్టోబరు తొలి వారం ఆఖరులో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాక ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. రెండో వారంలో నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల, యాదాద్రి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణపేట; మూడో వారంలో కరీంనగర్, జగిత్యాల, వరంగల్, జనగామ, సూర్యాపేట, మేడ్చల్; నాలుగో వారంలో మంచిర్యాల, సంగారెడ్డి, పెద్దపల్లి, హనుమకొండ జిల్లాల్లో వరి కోతలు మొదలవుతాయి.

● **నవంబరు నెలలో:** తొలి వారంలో నిర్మల్, సిద్దిపేట, రంగారెడ్డి; రెండో వారంలో ఆసిఫాబాద్, కొత్తగూడెం, వనపర్తి, గద్వాల; మూడో వారంలో భూపాలపల్లి, ములుగు, ఖమ్మం; నాలుగో వారంలో మహబూబాబాద్, వికారాబాద్, ఆదిలాబాద్ జిల్లాలో వరి కోతలు మొదలై కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాక ప్రారంభం అవుతుంది.

హైడ్రా కొనసాగుతుంది.. ఆక్రమణదారులను వదిలిపెట్టం

● పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: ఎంత ఒత్తిడి వచ్చినా రాష్ట్ర రాజధానిలో హైడ్రా కొనసాగుతుందని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. చెరువులు కబ్జా చేసిన వారు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన చేసి తీరుతుందని స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీశ్‌రావు ప్రకటించి మాట తప్పారని విమర్శించారు. పదేళ్ల భారాస పాలనలో రుణమాఫీకి ఎన్ని నిధులు ఇచ్చారు, తొమ్మిది నెలల తమ పాలనలో ఎంత ఖర్చు చేశాం అన్న వివరాలను తెల్చుకోవడానికి చర్చకు రావాలని సవాలు విసిరారు. ఎంఐఎంతో పొత్తు పెట్టుకోబోమని, ఎన్నికల సమయంలో అప్పటి పరిస్థితులను బట్టి ఆలోచిస్తామన్నారు.



ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

● దేవాదాయశాఖలో పదోన్నతులే అందుకు ఉదాహరణ: మంత్రి కొండా సురేఖ

● 33 మంది జూనియర్ అసిస్టెంట్లకు గ్రేడ్-3 పదోన్నతి పత్రాల పంపిణీ

ఈనాడు, హైదరాబాద్: ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి దేవాదాయ శాఖలో కల్పించిన పదోన్నతులే ఉదాహరణ అని ఆ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. శనివారం సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 33 మంది జూనియర్ అసిస్టెంట్లకు గ్రేడ్-3 కార్యనిర్వాహక అధికారులు(ఈవో)గా నియామక పత్రాలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'ఒక్క సంతకంతో పూర్తయ్యే పదోన్నతుల ప్రక్రియను గత భారాస ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇప్పటికే గ్రేడ్- 1, 2 ఈవోలుగా పలువురికి పదోన్నతులు కల్పించింది. ప్రస్తుతం కొత్త ఈవోలుగా బాధ్యతలు చేపట్టిన అధికారులు ఆలయాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. దేవాదాయశాఖ భూముల్లో సౌర విద్యుదుత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలనే ప్రణాళిక ఉంది. వాటికి జియో ట్యాగింగ్ పూర్తి చేసి ఆక్రమణల నుంచి రక్షిస్తాం. కోర్టు కేసుల్లో ఉన్న భూములకు విముక్తి కల్పించేందుకు శాఖలో న్యాయాధికారులను నియమిస్తాం' అని సురేఖ తెలిపారు.

మీ వ్యక్తిత్వానికి అద్దం పట్టేవి అవే..



మీ వ్యక్తిత్వాన్ని నిర్ణయించేవి రెండు లక్షణాలు: మీ దగ్గర ఏమీ లేనప్పుడు తప్పుడు మార్గం ఎంచుకోకుండా మీదైన రోజు కోసం ఓపిగ్గా ఎదురుచూడటం; మీ వద్ద అన్నీ ఉన్నప్పుడు వినయంతో వ్యవహరించడం. దీన్ని పాటించేవారు జయాపజయాలు, సంపాదనతో సంబంధం లేకుండా సమాజం నుంచి గౌరవం పొందుతారు. **- శేష్, రిలేషన్‌షిప్ కోచ్**

రోజుకు 2.10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి: సింగరేణి

ఈనాడు, హైదరాబాద్: ఇకపై రోజుకు 2.10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని అన్ని గనుల జనరల్ మేనేజర్లకు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరాం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో సింగరేణిలోని అన్ని ఏరియాల్లో నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. శనివారం సింగరేణి భవన్ నుంచి జనరల్ మేనేజర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా ఓపెన్ కాస్ట్ గనుల్లో నిల్వ ఉన్న నీటిని యుద్ధప్రాతిపదికన తొలగించాలని, అవసరమైతే అదనపు పంపులు వినియోగించాలని ఆదేశించారు. బొగ్గు నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ ఏడాది ప్రారంభం కావాల్సిన నైనీ బొగ్గు గని, వీకే, రొంపేడు, గోలేటీ ఓపెన్ కాస్ట్ గనులకు ప్రాథమిక అటవీ పర్యావరణ అనుమతులను సాధించామని, వాటిలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జనరల్ మేనేజర్లకు సూచించారు.

కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమమ్ టైమ్ స్కేల్ ఇవ్వాలి

● 13 సమస్యల్ని పరిష్కరించాలని జాక్టో తీర్మానం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల(కేజీబీవీ)లోని ఉపాధ్యాయులకు మినిమమ్ టైమ్ స్కేల్(ఎంటీఎస్) అమలు చేసి వేతనాలు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి(జాక్టో) డిమాండ్ చేసింది. హైదరాబాద్‌లోని ఎస్టీయూ భవన్‌లో శనివారం జాక్టో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 13 సమస్యలను పరిష్కరించాలని తీర్మానించారు. బదిలీలు, పదోన్నతుల సందర్భంగా అప్పీళ్లను పరిష్కరించాలని, తరగతి గదికి ఒక టీచర్‌ను నియమించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలనే తదితర తీర్మానాలున్నాయి. సమావేశం అనంతరం 13 సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డికి జాక్టో నేతలు వినతిపత్రం సమర్పించారు. సమావేశంలో ఛైర్మన్ జి.సదానందంగౌడ్, సెక్రటరీ జనరల్ మట్టపల్లి రాధాకృష్ణ, కోశాధికారి కె.కృష్ణుడు, ఇతర ప్రతినిధులు పర్వత్‌రెడ్డి, ఎం.చెన్నయ్య చైతన్య తదితరులు పాల్గొన్నారు. జాక్టోలో కొత్తగా పీఆర్‌టీయూ తెలంగాణ భాగస్వామ్యమైనట్లు నేతలు తెలిపారు.



నరసింహారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కృష్ణుడు, సదానందం, పర్వత్‌రెడ్డి, రాధాకృష్ణ, చెన్నయ్య తదితరులు

చాంపియన్

మధ్యాహ్నం 3.30 నుంచి

మామూలుగా పాకిస్థాన్‌తో పోరంటే భారత అమ్మాయిలకు విజయం నల్లేరుపై నడకే! టీ20 ప్రపంచకప్‌లోనూ హర్మన్‌ప్రీత్ సేన అలవోకగానే పాక్‌ను ఓడించేస్తుందనే ధీమా ఉండేది. కానీ రెండు రోజుల వ్యవధిలో కథ మారిపోయింది. తన తొలి మ్యాచ్‌లో శ్రీలంకపై విజయంతో పాకిస్థాన్ మంచి ఊపు మీదుండగా.. ఆరంభ పోరులో న్యూజిలాండ్ చేతిలో చిత్తయిన భారత్ తీవ్ర ఒత్తిడిలో ఉంది. ఇంత ఒత్తిడి మధ్య చావోరేవో అనదగ్గ ఈ పోరులో హర్మన్‌ప్రీత్ సేన ఎలాంటి ప్రదర్శన చేస్తుందో?

చిరకాల ప్రత్యర్థితో చావోరేవో!

- పాకిస్థాన్‌తో భారత అమ్మాయిల పోరు నేడు


ఫాతిమా


హర్మన్‌ప్రీత్


స్మృతి మంధాన

దుబాయ్

టీ20 ప్రపంచకప్‌లో తన ఆరంభ మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఏకంగా 58 పరుగుల తేడాతో ఓడడంతో ఒక్కసారిగా భారత జట్టు సెమీస్ అవకాశాలు సంక్లిష్టమైపోయాయి. దీంతో లీగ్‌దశలో భారత్‌కు ప్రతి మ్యాచూ చావోరేవోనే. ముఖ్యంగా పాకిస్థాన్‌పై ఆదివారం గెలిచి తీరాల్సిందే. లేదంటే ఆరంభ దశలోనే ఇంటిముఖం పట్టాల్సిందే. శ్రీలంక్‌పై 116 పరుగులే చేసినప్పటికీ.. బౌలర్ల అద్భుత ప్రదర్శనతో 31 పరుగుల తేడాతో విజయం సాధించింది పాక్. కివీస్‌పై తేలిపోయిన భారత బ్యాటర్లు.. పాక్ బౌలింగ్‌ను ఎలా ఎదుర్కొంటారో చూడాలి. బ్యాటర్లు రాణించని పక్షంలో మరో ఓటమి తప్పదు. బ్యాటింగ్‌లో మూల స్తంభాలైన స్మృతి మంధాన, షెఫాలి వర్మ, హర్మన్‌ప్రీత్ పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడాల్సిన అవసరముంది. ఓపెనర్లు దూకుడుగా ఇన్నింగ్స్‌ను ఆరంభిస్తే.. పెద్ద స్కోరు చేయడం కష్టమేమీ కాదు. కివీస్‌పై బౌలర్ల ప్రదర్శన కూడా ఆశాజనకంగా సాగలేదు. పేసర్ రేణుక సింగ్, స్పిన్నర్ ఆశ శోభన మాత్రమే పొదుపుగా బౌలింగ్ చేశారు. వికెట్లూ తీశారు. ప్రధాన స్పిన్నర్ దీప్తి శర్మ తేలిపోయింది. శ్రేయాంక కూడా నిరాశపరిచింది. ఫామ్‌లో ఉన్న పూజ వస్త్రాకర్‌తో హర్మన్‌ప్రీత్ ఒక్క ఓవరే బౌలింగ్ చేయించడం ఆశ్చర్యం కలిగించింది. పాక్‌పై ఆమెను పూర్తిగా ఉపయోగించుకోవాలి. కివీస్‌పై ఓడినప్పటికీ జట్టులో మార్పులు ఉండకపోవచ్చు. పిచ్‌ను అనుసరించి ఒక పేసర్‌ను తగ్గించుకుని స్పిన్నర్‌ను పెంచుకుంటారేమో చూడాలి. అదే ఆలోచన ఉంటే అరుంధతి రెడ్డిని తప్పించి రాధ యాదవ్‌ను ఆడించవచ్చు.

6 టీ20 ప్రపంచకప్‌లో భారత్, పాకిస్థాన్ ఆడిన మ్యాచ్‌లు. నాలుగుసార్లు భారత్ గెలిస్తే.. పాక్ రెండు మ్యాచ్‌లను సొంతం చేసుకుంది.

15 భారత్, పాకిస్థాన్ తలపడ్డ టీ20లు. 12 మ్యాచ్‌ల్లో భారత్ నెగ్గగా, పాక్ 3 గెలిచింది.

తుది జట్లు (అంచనా)

భారత్: స్మృతి, షెఫాలి, హర్మన్‌ప్రీత్ (కెప్టెన్), జెమీమా, రిచా, దీప్తి, శ్రేయాంక, పూజ, రేణుక, ఆశ, అరుంధతి/రాధ.

పాకిస్థాన్: గుల్ ఫెరోజా, మునీబా, సిద్రా, నిదా, ఫాతిమా, ఒమైమా, ఆలియా, సాదియా, నష్రా, ట్యూబా, డయానా బేగ్.

బౌలింగే బలం

పాక్ పురుషుల జట్టు లాగే మహిళల జట్టుకూ బౌలింగే బలం. ముఖ్యంగా స్పిన్‌లో ఆ జట్టుకు తిరుగు లేదు. మాజీ కెప్టెన్ నిదా దర్, సాదియా ఇక్బాల్, నష్రా సంధు, ట్యూబా హసన్, ఒమైమా సోహైల్.. ఇలా అందరూ చక్కగా బంతిని స్పిన్ చేస్తూ బ్యాటర్లను ఇబ్బంది పెట్టగలరు. పేసరైన కెప్టెన్ ఫాతిమా సనా కూడా మంచి ఫామ్‌లో ఉంది. శ్రీలంకపై తక్కువ స్కోరే చేసినా.. ప్రత్యర్థిని పాక్ బౌలర్లు 85 పరుగులకే కట్టడి చేశారు. ఫాతిమా, నిదా, ఒమైమా, నిదా బ్యాటింగ్‌లోనూ రాణించగలరు. ఓపెనర్లయిన వికెట్ కీపర్ మునీబా అలీ, గుల్ ఫెరోజా దూకుడుగా ఆడతారు. వీరిని త్వరగా పెవిలియన్ చేర్చాలి. ప్రధానంగా పాక్ స్పిన్నర్లను భారత బ్యాటర్లు ఎలా ఎదుర్కొంటారన్నదే ఈ మ్యాచ్ ఫలితాన్ని నిర్దేశించనుంది.

ఆసీస్ మొదలుపెట్టింది

లంకపై విజయం


మెగాన్ షట్

షార్జా: మహిళల టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా అదరగొట్టింది. దూకుడైన ఆటతో ఆ జట్టు శుభారంభం చేసింది. శనివారం గ్రూప్-ఎ మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో శ్రీలంకను ఓడించింది. మొదట మెగాన్ షట్ (3/12), సోఫి మోలనూ (2/20) విజృంభించడంతో లంక తడబడింది. 6 పరుగులకే 2 వికెట్లు చేజార్చుకున్న ఆ జట్టు ఆ తర్వాత కోలుకోలేపోయింది. 20 ఓవర్లలో 7 వికెట్లకు 93 పరుగులే సాధించగలిగింది. నీలాక్షిక సిల్వా (29 నాటౌట్), హర్షిత సమరవిక్రమ (23) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. ఛేదనలో ఆసీస్ ఆట కూడా లంక ఇన్నింగ్స్‌నే తలపించింది. పవర్‌ప్లే ఆఖరికి ఆ జట్టు 35/3తో ఇబ్బందుల్లో పడింది. కానీ బెత్ మూనీ (43 నాటౌట్) నిలిచి కంగారూ జట్టును విజయపథంలో నడిపించింది. పెర్రీ (17), గార్డ్‌నర్ (12).. మూనీకి మద్దతుగా నిలిచారు. ఆసీస్ 14.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. లంకకు ఇది వరుసగా రెండో ఓటమి.

సంక్షిప్త స్కోర్లు... శ్రీలంక: 93/7 (నీలాక్షిక 29 నాటౌట్, హర్షిత 23; మెగాన్ షట్ 3/12, మోలనూ 2/20); **ఆస్ట్రేలియా:** 14.2 ఓవర్లలో 94/4 (బెత్ మూనీ 43 నాటౌట్; సుగంధిక కుమారి 1/16)

ఇంగ్లాండ్ బోణీ


వ్యాట్

షార్జా: మహిళల టీ20 ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్ శుభారంభం చేసింది. శనివారం ఆ జట్టు 21 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది. బ్యాటింగ్‌కు కష్టంగా మారిన పిచ్‌పై మొదట ఇంగ్లిష్ జట్టు 7 వికెట్లకు 118 పరుగులే చేసింది. డానీ వ్యాట్ (41) టాప్‌స్కోరర్. బంగ్లా బౌలర్లలో నహిద అక్తర్ (2/32), ఫాతిమా ఖాతూన్ (2/18) సత్తా చాటారు. అనంతరం ఛేదనలో బంగ్లా పోరాడినా.. చివరికి 97/7కు పరిమితమైంది. ఆ జట్టులో శోభన మోస్తరీ (44) రాణించింది. ఇంగ్లాండ్ బౌలర్లలో లిన్సీ స్మిత్ (2/11), చార్లీ డీన్ (2/22), నటాలీ (1/20), సారా గ్లెన్ (1/22) ఆకట్టుకున్నారు. డానీ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా ఎంపికైంది.

భారత ఆర్చరీ జట్టుకు రజతం

దిల్లీ: ఆసియా యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత్ టీమ్ విభాగంలో రజతంతో మెరిసింది. అండర్-18 మహిళల టీమ్ కేటగిరి తుది పోరులో వైష్ణవి పన్వర్, ప్రాంజల్ తోలియా, జన్నత్‌లతో కూడిన భారత జట్టు చైనీస్ తైపీ చేతిలో షూటాఫ్‌లో ఓడిపోయింది. ఫైనల్లో 2-4తో వెనుకబడిన స్థితి నుంచి పుంజుకున్న భారత్ స్కోరు సమం చేసింది. కానీ షూటాఫ్‌లో ప్రత్యర్థికి తలొంచింది. అంతకుముందు సెమీస్‌లో కొరియాను భారత్ ఇలాగే షూటాఫ్‌లో ఓడించింది. ఈ టోర్నీలో జట్టు రజతం నెగ్గడంలో మహారాష్ట్ర ఆర్చర్ వైష్ణవి కీలకపాత్ర పోషించింది. వ్యక్తిగత విభాగంలో ఆమె క్వార్టర్‌ఫైనల్ చేరింది.


కోల్‌కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో వయొలిన్ వాయిస్తున్న షూటర్ మను బాకర్


రాత్రి 7 గంటల నుంచి

కుర్రాళ్లు కుమ్మేస్తారా..

- బంగ్లాదేశ్‌తో భారత్ తొలి టీ20 నేడు

టెస్టుల్లో బంగ్లాను మట్టికరిపించిన టీమ్‌ఇండియా ఇక పొట్టి సమరానికి సిద్ధమైంది. కానీ పూర్తిగా భిన్న జట్టుతో.. కుర్రాళ్లతో! అయినా భారత్‌ను ఎదుర్కోవడం బంగ్లాకు పెద్ద సవాలే. ఐపీఎల్‌తో అందరి దృష్టినీ ఆకర్షించిన నితీశ్‌కుమార్ రెడ్డి, మయాంక్ యాదవ్ వంటి యువ ఆటగాళ్లకు సత్తా చాటడానికి ఈ సిరీస్ ఓ చక్కని అవకాశం.

గ్వాలియర్

ఇక ధనాధన్ పోరు. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగే మొదటి మ్యాచ్‌లో భారత జట్టు.. బంగ్లాదేశ్‌ను ఢీకొంటుంది. కీలక ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చిన టీమ్‌ఇండియా.. అవకాశాన్ని కుర్రాళ్లు అందిపుచ్చుకోవాలని కోరుకుంటోంది. ఇందులో మెరిస్తే ఆటగాళ్ల ఐపీఎల్ విలువ కూడా పెరుగుతుంది. మరి వాళ్లు ఎలా రాణిస్తారో చూడాలి.

కళ్లన్నీ అతడిపైనే..: న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ నేపథ్యంలో శుభ్‌మన్ గిల్, పంత్, జైస్వాల్, సిరాజ్, అక్షర్ పటేల్‌లకు విశ్రాంతినిచ్చారు. ఈ కీలక ఆటగాళ్ల గైర్హాజరీలో టీమ్ఇండియా కుర్రాళ్లు ఎలా ఆడతారన్నది ఆసక్తి కలిగిస్తోంది. ముఖ్యంగా పేస్ సంచలనం మయాంక్ యాదవ్‌పై అందరి కళ్లూ ఉంటాయనడంలో సందేహం లేదు. తన తొలి ఐపీఎల్‌లో ఈ ఏడాది నిలకడగా 150 కిలోమీటర్ల వేగంతో బంతులేసిన మయాంక్.. క్రికెట్ ప్రపంచం దృష్టిలో పడ్డాడు. కానీ పక్కటెముకల గాయం కారణంగా టోర్నీ నుంచి వైదొలిగాడు. సాధారణంగా జాతీయ జట్టు ఎంపికలో పరిగణనలోకి తీసుకోవాలంటే గాయం నుంచి కోలుకున్న ఏ ఆటగాడైనా దేశవాళీ క్రికెట్లో ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాలి. కానీ 22 ఏళ్ల మయాంక్‌ను నేరుగా జట్టులోకి తీసుకున్నారు. అతడిపై మంచి అంచనాలే ఉన్నాయి. మయాంక్ ఫిట్‌నెస్, నైపుణ్యాలకు ఈ సిరీస్ పెద్ద పరీక్ష. ఐపీఎల్‌లో ప్రదర్శించిన నియంత్రణ, కచ్చితత్వాలను ఈ సిరీస్‌లోనూ అతడు ప్రదర్శించగలడా అన్నది చూడాలి. తెలుగు కుర్రాడు ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్‌రెడ్డి అరంగేట్రం చేయొచ్చు. శివమ్ దూబె గాయం కారణంగా సిరీస్‌కు దూరం కావడంతో నితీశ్‌కు మార్గం సుగమమైంది. జింబాబ్వే పర్యటనకు కూడా ఎంపికైన నితీశ్.. గాయం వల్ల ఆ పర్యటనకు వెళ్లలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్, హార్దిక్ పాండ్యలతో మయాంక్ పేస్ భారాన్ని పంచుకుంటాడు. పలువురు ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చిన నేపథ్యంలో బ్యాటింగ్‌లో కెప్టెన్ సూర్య, హార్దిక్‌ల బాధ్యత పెరిగింది. ఓపెనర్‌గా జింబాబ్వేలో సెంచరీతో ఆకట్టుకున్న అభిషేక్ శర్మకు సత్తాచాటడానికి ఇది మరో మంచి అవకాశం. ఈ సిరీస్‌లో అతడితో కలిసి సంజు శాంసన్ ఇన్నింగ్స్ ఆరంభించే అవకాశముంది. టీమ్‌ఇండియా తరఫున ఇప్పటివరకు ఆరు టీ20లు ఆడే అవకాశం దక్కినా.. ఐపీఎల్‌లోలా రాణించలేకపోయిన రియాన్ పరాగ్, ఈసారైనా సత్తా చాటాల్సిన అవసరముంది. మరోవైపు దాదాపు మూడేళ్ల విరామం తర్వాత భారత జట్టులో చోటు దక్కించుకున్న మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి.. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలనే పట్టుదలతో ఉన్నాడు. అతడితో పాటు రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్‌లతో భారత స్పిన్ విభాగం మెరుగ్గా కనిపిస్తోంది.

షకిబ్ లేకుండా..: ఈ సిరీస్‌లో మెరుగైన ప్రదర్శనతో టెస్టు ఓటమి నుంచి ఊరట పొందాలనుకుంటున్న బంగ్లాదేశ్‌కు ఆల్‌రౌండర్ షకిబ్ లేకపోవడం పెద్ద లోటే. అతడు ఇటీవలే టెస్టు, టీ20 క్రికెట్ నుంచి రిటైరైన సంగతి తెలిసిందే. అయితే మహ్మదుల్లా, ముస్తాఫిజుర్, లిటన్ దాస్, తస్కిన్ అహ్మద్, మెహదీ హసన్ వంటి అనుభవజ్ఞులు జట్టులో ఉండడం బంగ్లాకు సానుకూలాంశమే. కనీసం 50 టీ20 మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉన్న ఈ ఆటగాళ్లు సమష్టిగా రాణిస్తే.. బంగ్లాను ఓడించడం భారత్‌కు అంత తేలిక కాదు.



పిచ్.. వాతావరణం

మ్యాచ్ వేదిక శ్రీమంత్ మాధవ్‌రావు సింధియా క్రికెట్ స్టేడియంలో ఇదే తొలి అంతర్జాతీయ మ్యాచ్. దీంతో పిచ్ ఎలా ఉంటుందన్నది పెద్దగా తెలియదు. సాయంత్రం నుంచి వాతావరణం చల్లగా ఉంటుంది. వర్షం ముప్పు లేదు.

తుది జట్లు (అంచనా)... భారత్: అభిషేక్ శర్మ, సంజు శాంసన్, సూర్యకుమార్, రియాన్ పరాగ్, నితీశ్ కుమార్ రెడ్డి, హార్దిక్, రింకు సింగ్, సుందర్, రవి బిష్ణోయ్, మయాంక్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్

బంగ్లాదేశ్: లిటన్ దాస్, ఎమాన్, తంజిద్, నజ్ముల్ శాంటో, మెహిదీ హసన్ మిరాజ్, తౌహిద్ హృదోయ్, మహ్మదుల్లా, రిషాద్, తంజిమ్, తస్కిన్, ముస్తాఫిజుర్


ముంబయి జట్టు

ముంబయి 27 ఏళ్ల తర్వాత..

- ఇరానీ ట్రోఫీ కైవసం
- రెస్ట్‌తో మ్యాచ్ డ్రా
- తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో పైచేయి

లఖ్‌నవూ: రంజీ ఛాంపియన్ ముంబయి.. ఇరానీ ట్రోఫీని కూడా కైవసం చేసుకుంది. ఆ జట్టు 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈ కప్పును గెలుచుకుంది. రెస్టాఫ్ ఇండియాతో పోరు డ్రాగా ముగిసినప్పటికీ.. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఆధారంగా ముంబయి టైటిల్ సాధించింది. ఆ జట్టుకిది 15వ ఇరానీ ట్రోఫీ. 153/6తో చివరి రోజైన శనివారం రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన ముంబయి.. ఇంకో 38 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసి 329/8 వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. స్పిన్ ఆల్‌రౌండర్ తనుష్ కొటియన్ (114 నాటౌట్; 150 బంతుల్లో 10×4, 1×6) అద్భుత శతకం సాధించాడు. మోహిత్ అవస్థి (51 నాటౌట్)తో అభేద్యమైన 9వ వికెట్‌కు అతను 158 పరుగులు జోడించాడు. తొలి ఇన్నింగ్స్‌లో సాధించిన 125 పరుగుల ఆధిక్యం కలిపి 454 పరుగులకు చేరుకుంది. రెండో ఇన్నింగ్స్ ఆడకుండానే రెస్ట్ డ్రాకు అంగీకరించింది. తొలి ఇన్నింగ్స్‌లో ముంబయి 537 పరుగులు చేయగా.. రెస్ట్ 416కు ఆలౌటైంది. ముంబయి తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ చేసిన సర్ఫరాజ్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా ఎంపికయ్యాడు. రంజీ ట్రోఫీతో పాటు సుదీర్ఘ విరామం తర్వాత ఇరానీ ట్రోఫీని సాధించిన తమ జట్టును ముంబయి క్రికెట్ సంఘం సన్మానించనుంది.


తిలక్ వర్మ

దూబె స్థానంలో తిలక్ వర్మ

గ్వాలియర్: ఆల్‌రౌండర్ శివమ్ దూబె గాయం కారణంగా బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు దూరమయ్యాడు. అతడి స్థానంలో తిలక్ వర్మ జట్టుకు ఎంపికయ్యాడు. ''వెన్ను గాయంతో దూబె మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు దూరమయ్యాడు. అతడి స్థానంలో సెలక్టర్లు తిలక్ వర్మను ఎంపిక చేశారు. తిలక్ ఆదివారం ఉదయం జట్టుతో చేరతాడు'' అని బీసీసీఐ కార్యదర్శి జై షా ఓ ప్రకటనలో తెలిపాడు. 21 ఏళ్ల తిలక్ ఇప్పటివరకు భారత్ తరఫున 16 టీ20 మ్యాచ్‌లు ఆడాడు.

ముకేశ్‌కు కాంస్యం

- దివాంశి పసిడి గురి
- ప్రపంచ జూనియర్ షూటింగ్


ముకేశ్

లిమా (పెరూ): ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలుగు తేజం ముకేశ్ నెలవల్లి జోరు కొనసాగిస్తున్నాడు. ఇప్పటికే నాలుగు స్వర్ణ పతకాలు కైవసం చేసుకున్న ఈ గుంటూరు కుర్రాడు.. మరో కాంస్యాన్ని కూడా ఖాతాలో వేసుకున్నాడు. శనివారం పురుషుల 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ ఈవెంట్లో ముకేశ్ 568 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు. ఈ విభాగంలో సూరజ్ శర్మ (571) పసిడి.. ఇవాన్ రకీసకీ (పోలెండ్) రజతం సాధించారు. 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ వ్యక్తిగత, టీమ్ విభాగాలతో పాటు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత, టీమ్ విభాగాల్లో ముకేశ్ బంగారు పతకాలు సాధించాడు. మరోవైపు దివాంశి కూడా సత్తా చాటుతోంది. ఈ అమ్మాయి ఈ టోర్నీలో రెండో స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. మహిళల 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ ఈవెంట్లో దివాంశి 564 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఈ విభాగంలో రజత, కాంస్య పతకాలు కూడా భారత్‌కే దక్కాయి. పరీషా గుప్తా (559), మాన్వి జైన్ (557) రెండు, మూడో స్థానాలు దక్కించుకున్నారు. మరో భారత షూటర్ శిఖా చౌదరి (554) కొద్దిలో పతకం కోల్పోయింది. 50 మీటర్ల రైఫిల్ ప్రోన్‌లో మెల్వీనా (617.5) మాత్రమే కాస్త మెరుగ్గా 14వ స్థానంలో నిలిచింది. ఈ టోర్నీలో భారత్ మొత్తం 21 (13 స్వర్ణాలు, 2 రజతాలు, 6 కాంస్యాలు) పతకాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

ఆనంద్, అర్జున్ గేమ్‌లు డ్రా

గ్యాంజెస్‌కు హ్యాట్రిక్ ఓటమి


సరీన్

లండన్: గ్లోబల్ చెస్ లీగ్‌లో గ్యాంజెస్ గ్రాండ్‌మాస్టర్స్‌కు వరసగా మూడో ఓటమి ఎదురైంది. శనివారం ఆ జట్టు 3-12తో అలాస్కన్ నైట్స్‌కు తలొంచింది. తొలి గేమ్‌లో అనీష్ గిరితో స్టార్ ఆటగాడు విశ్వనాథన్ ఆనంద్ డ్రాగా ముగించగా.. తర్వాత నొడిర్‌బెక్‌తో అర్జున్ ఇరిగేశి పాయింట్ పంచుకున్నాడు. అనీష్‌తో పోరులో ఒక దశలో ఆనంద్‌దే పైచేయిగా కనిపించింది. కానీ పుంజుకున్న నెదర్లాండ్స్ ఆటగాడు.. భారత స్టార్‌ని నిలువరించాడు. అక్కడ నుంచి అలాస్కన్ దూకుడుగా ఆడింది. షహర్యార్, జాంగ్‌జీ, అలీనా విజయాలు నమోదు చేయడంతో 11-2తో ఆధిక్యంలో నిలిచింది. ఆఖరి పోరులో వాలోదార్‌ను సరీన్ నిలువరించడంతో అలాస్కన్ ఘన విజయాన్ని అందుకుంది. 4 మ్యాచ్‌ల్లో 4 విజయాలతో గ్యాంజెస్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. మరో మ్యాచ్‌లో అల్పైన్ ఎస్‌జీ పైపర్స్ 12-4తో అప్‌గ్రాడ్ ముంబా మాస్టర్స్‌పై నెగ్గింది. విదిత్‌పై ప్రజ్ఞానంద.. రౌనక్‌పై డానియల్ గెలిచి పైపర్స్ విజయంలో కీలకపాత్ర పోషించారు. ముంబా స్టార్లు కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక డ్రా మాత్రమే చేసుకోగలిగారు. పైపర్స్ ఐకానిక్ ప్లేయర్ మాగ్నస్ కార్ల్‌సన్.. మాక్సిమ్ లాగ్రేవ్‌తో డ్రా చేసుకున్నా కూడా ఆ జట్టు విజయానికి ఢోకా లేకపోయింది. మరో పోరులో త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ 15-3తో అమెరికన్ గ్యాంబిట్స్‌ను ఓడించింది. అలీరెజా, అలెగ్జాండ్రా, వీయ్ యీ తమ గేమ్‌లు గెలిచి త్రివేణిని విజేతగా నిలిపారు.

దక్షిణాఫ్రికాదే సిరీస్

రెండో వన్డేలో ఐర్లాండ్ చిత్తు


స్టబ్స్

అబుదాబి: ఐర్లాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను దక్షిణాఫ్రికా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే చేజిక్కించుకుంది. శనివారం జరిగిన రెండో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 174 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. స్టబ్స్ (112 నాటౌట్), వెరీన్ (67), ముల్డర్ (43), రికెల్టన్ (40) చెలరేగడంతో మొదట దక్షిణాఫ్రికా 4 వికెట్ల నష్టానికి 343 పరుగులు చేసింది. ఛేదనలో ఐర్లాండ్ 30.3 ఓవర్లలో 169 పరుగులకే కుప్పకూలింది. క్రెయిగ్ యంగ్ (29 నాటౌట్) టాప్ స్కోరర్. లిజాడ్ విలియమ్స్ మూడు వికెట్లు పడగొట్టాడు. ఎంగిడి, ఫోర్టుయిన్ చెరో రెండు వికెట్లు చేజిక్కించుకున్నారు. సిరీస్‌లో దక్షిణాఫ్రికా 2-0తో ఆధిక్యంలో ఉంది.

వసుంధర

vasundhara@eenadu.in

పాపకి... స్ట్రెచ్‌మార్క్స్!

మా పాపకి 15 ఏళ్లు. తనకి రొమ్ము దగ్గర్నుంచి తొడ వరకు స్ట్రెచ్‌మార్క్ వచ్చేశాయి. తను పెద్దగా లావు కూడా కాదు. అయినా ఇలా ఎందుకవుతోంది? – ఓ సోదరి

గర్భిణులకు, ప్రసవమయ్యాక స్ట్రెచ్‌మార్క్స్ వస్తాయనుకుంటారు కానీ... పెరిగే పిల్లల్లోనూ కనిపిస్తాయి. ఒక్కసారిగా బరువు పెరిగినా, తగ్గినా, పొడవు పెరుగుతున్నా, డైట్ చేస్తున్నా ఇవి వచ్చే ఆస్కారముంది. హార్మోనుల్లో మార్పులు, వంశపారంపర్యం కూడా కారణమే. 13-16 ఏళ్ల వయసు పిల్లల్లో ఇది చాలా సహజం. ముదురు ఎరుపు రంగులో మొదలై తెలుపు గీతల్లా మిగులుతాయి. నిజానికి ఇవి చాలామందిలో వాటంతటవే తగ్గిపోతాయి. ఆలివ్ ఆయిల్, కోకోబటర్, విటమిన్- ఇ, హైలురోనిక్ యాసిడ్... ఉన్న క్రీములు రాస్తే చర్మానికి తేమ అంది, సమస్య కాస్త తగ్గుతుంది. రాత్రుళ్లు రెటినాయిక్ యాసిడ్ క్రీములు, సిలికాన్ జెల్ రాసి మసాజ్ చేసినా మంచిదే. క్రీములకే పరిమితం కావొద్దు. జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంటూ ఎ, సి విటమిన్లు, మినరల్స్, జింక్, సెలీనియం, ఫైబర్ ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. కప్పు చక్కెరలో పావుకప్పు ఆలివ్‌నూనె, కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి, కాసేపు రుద్ది కడిగేయాలి. ఇలా వారానికి రెండుసార్లు ప్రయత్నించి చూడండి. అయినా తగ్గకపోతే వైద్యులను సంప్రదించండి.

డియర్... వసుంధర



డా. శైలజ సూరపనేని
సౌందర్య నిపుణులు



సీత

'ఆడపిల్లవి... వ్యాపారం చేయగలవా... అనుభవం ఉందా', 'మగవారితో మార్కెట్‌లో పోటీపడలేవు', 'పెళ్లి చేసుకుని వెళ్లిపోతే... మా పెట్టుబడులు వృథా'... అంటూ బిజినెస్ చేయాలనుకునే మహిళల చుట్టూ ఎన్నో ప్రశ్నలు, మరెన్నో అనుమానాలు. ఇవి వారి అడుగులకు సంకెళ్లు. అయితే, ఈ బంధనాలను తెంచుకుని ఆంత్రప్రెన్యూర్‌లుగా రాణించాలనుకునే స్త్రీలకు తాము అండగా నిలబడతాం అంటోంది 'వి-హబ్'. వారి కలలకు రెక్కలిచ్చి... వ్యాపారవేత్తలుగా స్థిరపడేలా తోడుంటామంటోంది. స్త్రీ శక్తికి ప్రతిరూపంగా నిలుస్తోన్న ఆ సంస్థ సీఈవో సీత పల్లచోళ్ల ఆ వివరాలను 'వసుంధర'తో పంచుకున్నారు.

వ్యాపార కలల్ని నిజం చేస్తాం!

ఆడవాళ్ల పనికి లెక్కగట్టకపోయినా, గుర్తింపు ఇవ్వకపోయినా... ప్రపంచాన్ని నడిపిస్తోన్న అతి పెద్ద కార్మిక శక్తి మాత్రం స్త్రీలే. ఆమెకు కాస్త బలమందిస్తే చాలు అద్భుతాలు చేయగలదని నా నమ్మకం. అందుకే, నా ఆలోచనలు ఎప్పుడూ మహిళాసాధికారతకోసం కృషి చేసే దిశగానే సాగుతున్నాయి. అందులో భాగంగానే ఇప్పుడు వి-హబ్ వేదికగా వారికి చేయూతనిచ్చే కార్యక్రమాలెన్నో రూపొందించాం. అయితే, ఈనాటి నా ప్రయాణానికి పునాది కెరియర్ ఆరంభంలోనే పడింది.

అప్పుడే మొదటి సారి విన్నా...

నేను పుట్టి పెరిగిందంతా హైదరాబాద్‌లోనే. ఇక్కడే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో చదివా. అందరమ్మాయిల్లానే నేనూ ఐటీ రంగంలో స్థిరపడాలని కలలు కన్నా. సీబీఐటీలో ఇంజినీరింగ్ చేశా. 'సత్యం స్కూల్ ఆఫ్ లీడర్‌షిప్'లో తొలి ఉద్యోగం. ఇప్పుడెంతో ప్రాచుర్యంలో ఉన్న ఎంపవర్‌మెంట్, లీడర్‌షిప్, ఆంత్రప్రెన్యూర్‌షిప్ కోచింగ్, మెంటారింగ్... వంటి పదాల్ని 2008లో మొదటి సారి అక్కడే విన్నా. ఆ ప్రయాణం ఎన్నో విషయాలను నేర్పింది. వ్యాపారవేత్తగా నన్ను నేను నిరూపించుకోవాలన్న ఆలోచన కలిగించింది. దాంతో ఇంజినీరింగ్ విద్యలో థియరీతో పాటు ప్రయోగాత్మక విద్య అవసరం అని భావించి ట్రాన్స్‌ఫర్మేషన్ ఎడ్యుకేషన్ అనే స్టార్టప్ స్థాపించా. తరవాత సింగపూర్ వెళ్లిపోయా. అక్కడ ఓ టెక్ కంపెనీ ఏర్పాటులో ఫౌండింగ్ మెంబర్‌గా పనిచేసే అవకాశం లభించింది. ఈ సంస్థ సింగపూర్, థాయ్‌లాండ్, ఇండోనేషియాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆపై ఓ క్రౌడ్ ఫండింగ్ స్టార్టప్‌ని నిర్వహించా. ఈ జర్నీలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లెన్నో అర్థం చేసుకోగలిగా. అందుకే, వీటి పరిష్కారానికి 'మహిళలు పరస్పరం సహకరించుకోవాలి. ఒకరికొకరు స్ఫూర్తినివ్వాలి' అనే నినాదంతో ఇండియాకి తిరిగి వచ్చి ఏంజెల్ సమిట్‌ని ప్రారంభించా. ఇందుకోసం దేశవ్యాప్తంగా పలు వేదికలు ఏర్పాటు చేసి ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలు ఒకతాటిమీదకు వచ్చే ప్రయత్నం చేయగలిగా.

వి-హబ్ ఏం చేస్తుందంటే...

పదహారేళ్ల పాటు స్టార్టప్ రంగంలో పనిచేసిన అనుభవమే తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోన్న వి హబ్ సీఈవోగా కొత్త బాధ్యతల్నీ అందించింది. ఇది నా లక్ష్యానికి దగ్గరగా ఉన్న పని కావడంతో నేనూ ఉత్సాహంగా విధుల్లో చేరిపోయా. జీవితంలో మహిళలు చాలారకాల పాత్రల్లో ఒదిగిపోతారు. ఎన్నోరకాల బాధ్యతలూ నిర్వర్తిస్తారు. అయినా వారి శ్రమకు గుర్తింపు దక్కదు. వారి లక్ష్యాలకు సరైన మద్దతు, సహకారం దొరకదు. అందుకే, తమ లక్ష్యాల్ని, కలల్ని నెరవేర్చుకోవాలనే మహిళలకు వి-హబ్ అండగా నిలబడుతుంది. ప్రీ ఇంక్యుబేషన్, ఇంక్యుబేషన్, యాక్సిలరేషన్ కార్యక్రమాలతో ఐడియా దశ నుంచి వారి ఉత్పత్తులు మార్కెట్‌లోకి వెళ్లేవరకూ ఎవరికి ఏది అవసరమో గుర్తించి టైలర్‌మేడ్ సొల్యూషన్స్‌ని అందిస్తాం. ఆలోచనా దశ నుంచి వారు తన లక్ష్యం చేరుకునే వరకూ అన్ని విధాలుగా సాయపడతాం. వారికి ప్రభుత్వ పథకాలను అమలు చేయడం, మార్కెట్, క్రెడిట్ లింకేజీలు, ఇతర నిధుల అవకాశాలను కల్పిస్తాం. సంబంధిత రంగాల నిపుణులను తీసుకొచ్చి మెంటారింగ్ చేయిస్తాం. దేశీయ, అంతర్జాతీయ నిధుల సేకరణ మార్గాలను చూపిస్తాం. అర్బన్ ఇన్నోవేషన్, సోషల్ ఇంపాక్ట్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ విభాగాలతో... నగరాల్లోని స్త్రీలకే కాకుండా, గ్రామీణ ప్రాంత మహిళలకూ ఆలంబనగా వ్యవహరిస్తుంది మా సంస్థ. అలాగని వి హబ్ కేవలం టెక్ స్టార్టప్స్‌కో, కుట్లూ, అల్లికలు, వస్త్ర వ్యాపారాలకో పరిమితం కాదు... మహిళలు తమ కలలకు రెక్కలు తొడుక్కునేందుకు ఏ రంగంలోనైనా తోడుండే వన్ స్టాప్ సొల్యూషన్ ఇది.



లలితా త్రిపుర సుందరీ దేవి!

శక్తిరూపం

దసరా నవరాత్రుల్లో నాలుగో రోజున దుర్గమ్మను శ్రీలలితా త్రిపుర సుందరిగా అలంకరిస్తారు. సకల దేవీ స్వరూపాలకు లలితాదేవి మూల రూపం కాబట్టి ఏ అమ్మవారిని కొలిచినా లలితా సహస్రనామాలతో పూజిస్తారు. శ్రీచక్ర అధిష్ఠాన దేవతగా, పంచదశాక్షరీ మంత్రాధిదేవతగానూ ఆరాధిస్తారు. త్రిపురా త్రయంలో లలితది రెండో స్వరూపం. ఆమె కామేశ్వరుణ్ని పెళ్లి చేసుకున్నారు. లక్ష్మి, సరస్వతి ఇరువైపులా ఉండి వింజామరలు వీస్తుండగా, శ్రీచక్ర అధిష్ఠాన శక్తిగా లలితా దేవి కొలువై ఉంటుంది. చెరకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించి శివుడి వక్షస్థలంపై కూర్చుని భక్తులకు వరాలిస్తుంది. ఆమెను కొలిస్తే దారిద్ర్య దుఃఖాలను తొలగించి సకల ఐశ్వర్యాభీష్టాలను సిద్ధింపజేస్తుందని నమ్మకం. ఇచ్ఛ, జ్ఞాన, క్రియ శక్తులు కలిగిన లలితా దేవిని స్త్రీ శక్తికి ప్రతిరూపంగా చెబుతారు. ఈ లక్షణాలను పెంచుకుని నచ్చిన రంగంలో రాణించే అమ్మాయిలకు ఆమెను మార్గదర్శకంగానూ చూపిస్తారు.

పూల జాతర

అందాల గుమ్మడి... బతుకమ్మ సందడి!

పూలనే దైవంగా భావించే ప్రత్యేక పండగ బతుకమ్మ. ఈ సంబరాల్లో గుమ్మడి పూలది ప్రత్యేక స్థానం. ఈ కాలంలో పూలు పూస్తూ, మొగ్గ తొడుగుతుంది ఈ తీగ. అందుకేనేమో, ఈ ఆకులతో బతుకమ్మను పేర్చడం మొదలుపెట్టి... పువ్వులోని గౌరమ్మను ప్రతిష్ఠించడంతో పూర్తి చేస్తారు. 'పసుపులో పుట్టిన గౌరమ్మలో' అని పాడుతూ పూజిస్తారు. ఎందుకంటే ఈ పువ్వులో సహజంగా గౌరమ్మ కొలువై ఉంటుందని పల్లెపడుచుల నమ్మకం. ఆయుర్వేద వైద్యం ప్రకారం కాయలతో పాటు గుమ్మడి పూలు, ఆకులకు కూడా ఔషధగుణాలెక్కువట. అందుకే, చాలా ప్రాంతాల్లో వీటిని వంటకాల్లోనూ వినియోగిస్తారు. ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రతల్ని సమతుల్యం చేసేందుకు ఈ పూలను వాడతారట. దగ్గు, జలుబు, వైరల్ జ్వరాలకు మందుగా ఉపయోగిస్తారు. ముఖ్యంగా ఈ పూలల్లో విటమిన్ ఎ, సి, కాల్షియం, పొటాషియంలు వ్యాధినిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి.



బంగారం-వెండి



5న ముగింపు-క్రితం

	హైదరాబాద్		విజయవాడ		ప్రొద్దుటూరు		రాజమహేంద్రవరం		విశాఖపట్నం	
బంగారం (24క్యా)	78,220	78,140	75,875	75,900	78,000	77,950	78,200	77,630	77,400	77,400
ఆర్నమెంట్	72,000	72,000	71,200	71,100	72,230	72,090	71,900	71,360	71,200	71,200
వెండి (కిలో)	95,150	94,407	95,200	93,700	92,800	92,500	93,500	93,200	92,000	92,000

తమిళనాడు (రూ.లలో)		
ఆర్నమెంట్ (గ్రా)	7,120	7,120
వెండి (గ్రా)	103.00	103.00

అదృష్టం అంటే ఈమెదే!

నమ్మలేని నిజం



అది 1915 ఏప్రిల్ 14. అట్లాంటిక్ మహాసముద్రంలో టైటానిక్ ఓడ ప్రయాణిస్తోంది. రాత్రి 11:40 గం. విధులు నిర్వహిస్తోన్న నర్సు 'వయొలెట్ జెసాప్'తో సహా అందరూ నిద్రలోకి జారుకుంటున్నారు. అంతలో ఆమెకో పెద్ద అరుపు వినిపించింది. వచ్చి చూస్తే... ఓడ భారీ మంచుకొండను ఢీకొట్టిందని తెలుసుకుంది. ఈలోపే అధికారులు ఆమెకు మహిళలనీ, పిల్లలనీ లైఫ్‌బోట్స్‌లోకి ఎక్కించే బాధ్యత అప్పగించారు. కానీ, అందులోకి ఎక్కడానికి వాళ్లంతా భయపడుతుంటే.. ధైర్యం నింపడానికి వయొలెట్‌ను మొదట బోట్‌లోకి ఎక్కమన్నారు అధికారులు. పడవలో కూర్చొన్న ఆమె ఒళ్లో ఓ శిశువును ఉంచి రక్షించమన్నారు. ఆ రాత్రి 1500 మంది చనిపోగా బతికిన 705మందిలో తను కూడా ఒకరు. ఆ తరవాత.. మొదటి ప్రపంచయుద్ధ సమయంలో 'బ్రిటిష్ రెడ్‌క్రాస్'లో చేరారు. గాయాలైన సైనికులను 'బ్రిటానిక్' ఓడలో బ్రిటన్‌కు తీసుకెళ్తున్నారు. దురదృష్టవశాత్తు ఓ భారీ బండరాయికి ఢీకొని ఆ ఓడ మునిగిపోతోంది. ఈ సమయంలో లైఫ్‌బోట్లకు ఓడ అడుగు భాగంలోని బ్లేడ్లు తగిలి ముక్కలు ముక్కలుగా అయిపోతున్నాయట. అది గమనించిన వయొలెట్ తన పడవలోంచి నీటిలోకి దూకేసింది. అప్పుడు ఓ బ్లేడు తగిలి తన తలకు తీవ్రగాయమైంది. అదృష్టవశాత్తూ కెప్టెన్ ఇంజిన్‌ను ఆపేయమని చెప్పడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది.

నిజానికి వయొలెట్ టైటానిక్ కంటే ముందు 'ఒలింపిక్' ఓడలో నర్సుగా పనిచేసింది. 1911లో ఈ ఓడ అట్లాంటిక్ మహాసముద్రంలో ప్రయాణిస్తున్నప్పుడు హెచ్‌ఎమ్‌ఎస్ హాక్ అనే మరో ఓడను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండు ఓడలూ బాగా దెబ్బతిన్నాయి. ఆ సమయంలో వయొలెట్‌ను రక్షించారట అక్కడి అధికారులు. అలా మొదటిసారి ఈ ప్రమాదం నుంచి తప్పించుకున్న వయొలెట్‌కు 'టైటానిక్' అద్భుత అవకాశమనీ, అందులో ఉద్యోగం కోసం ప్రయత్నించమనీ స్నేహితులు చెప్పారట. అలా టైటానిక్‌లోకి వచ్చిందీమె. ఇలా ఒలింపిక్, టైటానిక్, బ్రిటానిక్... మూడు అతిపెద్ద ఓడ ప్రమాదాల నుంచీ బయటపడి 'మిస్ అన్‌సింకబుల్' అయ్యారీమె. ఆ తరవాతా 42ఏళ్లపాటు ఈ వృత్తిలోనే కొనసాగారు. రిటైర్ అయ్యాక 1950లో ఓ రోజు రాత్రి వయొలెట్‌కి ఫోన్‌కాల్ వచ్చింది. 'మీరు టైటానిక్ మునిగిపోయినప్పుడు ఓ బిడ్డను కాపాడారట నిజమేనా?' అన్నది అవతలి వ్యక్తి ప్రశ్న. దానికి వయొలెట్ 'అవును' అని సమాధానమిచ్చింది. అప్పుడా వ్యక్తి నవ్వి...'ఆ బిడ్డను నేనే' అన్నారట.

హాబీ ఉంటే అంతా హ్యాపీ!



పెయింటింగ్, అల్లికలు, సంగీతం... ఇలా ఏదో ఒక హాబీ ఉంటే ఆరోగ్యానికి లాభం అంటున్నాయి పరిశోధనలు. సాధారణంగా మహిళల జీవితకాలం పురుషుల కంటే ఎక్కువ. వయసు పెరిగే కొద్దీ శరీరంలో మార్పులు వస్తాయి. దాంతో అనారోగ్య సమస్యలు వస్తాయి. వీటికి చెక్ పెట్టడానికి హాబీలు మేలు చేస్తాయి.

- హాబీలు డెమెన్షియా నుంచి దూరంగా ఉంచి మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ముఖ్యంగా న్యూరోప్లాస్టిసిటీని పెంచుతాయి.. అంటే, నాడీవ్యవస్థ మార్పులకు లోనయ్యేలా, కొత్త అంశాలకు అలవాటుపడేలా, కొత్త వ్యవస్థలను రూపొందించుకునేలా సాయపడతాయి. ఈ వ్యవస్థలు హాబీతోపాటు ఇతర నైపుణ్యాలూ పెరిగేందుకు సాయపడుతాయి. సంగీతం నేర్చుకునేవాళ్లు.. గణితంలోనూ రాణించడం లాంటి వాటి వెనక కారణం ఇదే కావొచ్చట. తరచూ ఇష్టమైన పనులు చేయడంవల్ల మెదడులో జీవరసాయన మార్పులు వచ్చి ఉత్తేజితమవుతుంది. మెదడును 'ఉపయోగించుకో లేదా పోగొట్టుకో' అనే పరిస్థితి ఉంటుంది. కాబట్టి మనం ఎన్ని రకాల పనులు చేస్తే అంతగా మన మెదడు చురుకుగా మారుతుందన్నమాట.
- హాబీని ఆస్వాదిస్తూ సమయం గడపడంవల్ల ఆనందాన్ని కలిగించే రసాయనాలైన ఎండార్ఫిన్లు విడుదలవుతాయి. ఇవి బీపీనీ, అంతర్గత వాపు(ఇన్‌ఫ్లమేషన్)నీ తగ్గిస్తాయి. నిద్ర పట్టేలా చేస్తూ, వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారు హాబీని కొనసాగించడంవల్ల క్రమంగా తగ్గుముఖం పడతాయనేది ఓ పరిశోధన.
- హాబీని కొనసాగిస్తే ఎనిమిది శాతం సంతోషం పెరుగుతుందనీ... ఒత్తిడి, ఆందోళన 10 శాతం తగ్గుతాయనీ ఓ అధ్యయనం. పాడటం, వాద్య పరికరాలు వాయించడం, ఇతర రకాల కళలు ప్రదర్శించడంద్వారా నలుగురిలో కలుస్తాం. ఫలితంగా ఆత్మగౌరవమూ పెరుగుతుంది. కాబట్టి సమయం లేదనో మరో కారణంతోనో హాబీని పక్కన పెట్టేయొద్దు.

స్వల్పశ్రేణి క్షిపణి పరీక్ష విజయవంతం



దిల్లీ: స్వల్పశ్రేణి గగన తల రక్షణ క్షిపణి వ్యవస్థ (వీఎస్‌హెచ్‌ఓఆర్‌ఏడీఎస్)ను భారత్ శనివారం విజయవంతంగా పరీక్షించింది. ఒకేరోజు మొత్తం మూడుసార్లు ఈ అస్త్రాన్ని పరీక్షించడం విశేషం. రాజస్థాన్‌లోని పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్ ఇందుకు వేదికైంది. ఈ అధునాతన క్షిపణి పరిమాణం చాలా చిన్నగా ఉంటుంది. దీన్ని సైనికులు భుజం మీద మోసుకెళ్లగలరు. హైదరాబాద్‌లో రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో)కు చెందిన రీసెర్చ్ సెంటర్ ఇమారత్ (ఆర్‌సీఐ) దీన్ని రూపొందించింది. ఇందులో మినియేచరైజ్డ్ రియాక్షన్ కంట్రోల్ వ్యవస్థ, ఇంటిగ్రేటెడ్ ఏవియానిక్స్ వంటివి ఉన్నాయి.

బుర్కినా ఫాసోలో ఉగ్ర పంజా

- గంటల వ్యవధిలో 600 మంది ఊచకోత

ఇంటర్నెట్ డెస్క్: పశ్చిమ ఆఫ్రికా దేశం బుర్కినా ఫాసోలో జరిగిన అత్యంత భయానక ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. బర్సాలోగో పట్టణంలో ఉగ్రవాదులు అత్యంత కిరాతకానికి పాల్పడ్డారు. కొన్ని గంటల వ్యవధిలో దాదాపు 600 మందిని ఊచకోత కోశారు. ఆగస్టు నెలాఖరులో జరిగిన ఈ దారుణాన్ని అంతర్జాతీయ మీడియా కథనాలు తాజాగా వెల్లడించాయి. మృతదేహాలను గుర్తించడానికే మూడు రోజులు పట్టినట్లు తెలిపాయి. అల్‌ఖైదా, ఇస్లామిక్ స్టేట్ అనుబంధ సంస్థ 'జమాత్ నుస్రత్ అల్ ఇస్లామ్ వాల్ ముస్లిమీన్' (జేఎన్ఐఎం) మిలిటెంట్లు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఉగ్రవాదుల నుంచి రక్షణ కోసం ఆగస్టు 24న బర్సాలోగో ప్రజలు కందకాలు తవ్వుతుండగా ఉగ్రవాదులు వారిని సైనికులుగా భావించి కాల్పులు జరిపారు. ప్రాణభయంతో పరుగులు తీస్తున్నవారిని వెంటాడి మరీ కాల్చారు.

కాంగ్రెస్‌ను నడిపేది అర్బన్ నక్సల్స్

- ఆ పార్టీది ప్రమాదకర ఎజెండా
- మహారాష్ట్రలో విరుచుకుపడ్డ మోదీ

వాశిం (మహారాష్ట్ర): కాంగ్రెస్ పార్టీని నడిపేది అర్బన్ నక్సల్స్ ముఠాయేనని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఆ పార్టీ ప్రమాదకర, విభజనవాద ఎజెండాను తిప్పికొట్టడానికి ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్రలో వివిధ ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం వాశిం జిల్లాలో బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. "మనమంతా ఒక్కటైతే.. దేశాన్ని విభజించాలనే కాంగ్రెస్ ఎజెండా విఫలమవుతుంది. భారతదేశాన్ని ఎప్పటికీ ఒకే కుటుంబం పాలించాలని వారు భావిస్తారు. ఇటీవల దిల్లీలో రూ.వేల కోట్ల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. దానివెనుక ప్రధాన సూత్రధారి ఓ కాంగ్రెస్ నేత అనే అనుమానాలున్నాయి. తెలంగాణలో రైతులు ఇప్పటికీ రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు. కర్ణాటకలో భాజపా పాలనలో అమలైన సాగునీటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపేసింది" అని ఆరోపించారు.

రూ.50,000 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

మహారాష్ట్రలో వివిధ రంగాలకు సంబంధించిన రూ.50,000 కోట్ల పనులకు ప్రధాని మోదీ ప్రారంభాలు, శంకుస్థాపనలు చేశారు. ముఖ్యమంత్రి సౌర్ కృషి వాహిని యోజన 2.0 కింద 19 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 5 సౌరవిద్యుత్తు పార్కులను ఆరంభించారు. వీటిని హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజినీరింగ్ ప్రాజెక్ట్స్ నిర్మించింది. అనంతరం సంత్ సేవాలాల్ మహారాజ్ సమాధి వద్దకు వెళ్లి సంప్రదాయ ఢంకా వాయించారు. బంజారా విరాసత్ మ్యూజియాన్ని ప్రారంభించారు. ముంబయిలో మొట్టమొదటి భూగర్భ మెట్రోరైలు మార్గాన్ని మోదీ ప్రారంభించారు. శాంతాక్రూజ్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించి, ప్రయాణికులతో, నిర్మాణపనుల్లో పాల్గొన్న కూలీలతో ముచ్చటించారు.


పూర్తి వివరాలు www.eenadu.net లో..

బెంగాల్‌లో మరో దారుణం

- అనుమానాస్పద స్థితిలో 10 ఏళ్ల బాలిక మృతి
- అత్యాచారానికి గురై ఉండొచ్చని అనుమానం

కోల్‌కతా: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం ఘటన మరవకముందే బెంగాల్‌లో మరో దారుణం చోటు చేసుకుంది. కోచింగ్ సెంటర్‌కు వెళ్లి అదృశ్యమైన ఓ మైనర్ బాలిక ఒంటి నిండా గాయాలతో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బెంగాల్‌లోని సౌత్ 24 పరగణాల జిల్లాకు చెందిన 10 ఏళ్ల బాలిక శుక్రవారం ఇంటి నుంచి కోచింగ్ సెంటర్‌కు వెళ్లింది. రాత్రయినా తిరిగి రాకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో ఓ పొలంలో ఆమె మృత దేహం లభ్యమైంది. బాలిక అత్యాచారానికి గురై ఉండొచ్చని అనుమానించిన స్థానికులు పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్ఐఆర్ నమోదులో పోలీసులు తీవ్ర జాప్యం చేశారని, వెంటనే స్పందించి ఉంటే బాలిక ప్రాణాలతో దక్కేదని ఆరోపించారు.

పూర్తి వివరాలు www.eenadu.net లో..



అంతరాత్మను మోసం చేస్తే నష్టం మీకే

మీరు జీవితంలో విజయం సాధించాలంటే పాటించాల్సిన ఏకైక సూత్రం.. మీతో మీరు ఎప్పుడూ అబద్ధం చెప్పకపోవడం. అప్పుడే మీలోని లోపాలను, బలహీనతలను అంగీకరించి సరిదిద్దుకోగలరు. అంతరాత్మను మోసం చేసినన్నాళ్లూ మీలోని ప్రతికూలతలేంటో తెలుసుకోవడానికి ఇష్టపడరు. అలాంటివారు జీవిత చరమాంకంలో పరాజితుడిగా మిగిలి పశ్చాత్తాపం చెందుతారు.

– పాలో కొయెల్హో, రచయిత

ఆరని పశ్చిమాసియా అగ్గి

- ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఘర్షణ మొదలై రేపటికి ఏడాది
- ప్రాంతీయ యుద్ధంగా రూపాంతరం!

ఈనాడు ప్రత్యేక విభాగం

యుద్ధమంటేనే విధ్వంసం.. గెలిచినా, ఓడినా ఇద్దరికీ నష్టమే. అసలు యుద్ధమే వద్దనుకునే పరిస్థితుల్లో ఏడాదిపాటు అది కొనసాగితే ఆ నష్టాన్ని ఊహించడం కష్టం. అదీగాక ఆ యుద్ధం మరిన్ని దేశాలకు విస్తరిస్తే ప్రపంచానికే ప్రమాదకరం. ఇజ్రాయెల్, హమాస్ ఘర్షణ యుద్ధంగా మారి ఇప్పుడదే ప్రమాదకర పరిస్థితులను తెచ్చి పెట్టింది. పశ్చిమాసియాను అగ్ని గుండంగా మార్చింది. ప్రాంతీయ యుద్ధం స్థాయికి చేరింది. ఇప్పటికే రెండేళ్లకుపైగా సాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచానికి భారీ నష్టం జరగ్గా.. పశ్చిమాసియా ఘర్షణతో అది మరింత తీవ్రమైంది. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధానికి సోమవారంతో ఏడాది పూర్తవుతోంది.

హమాస్ రాజేసిన చిచ్చు..

ఊహించని ఉరుములా.. గత ఏడాది అక్టోబరు 7వ తేదీన చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఇజ్రాయెల్‌పై హమాస్ విరుచుకుపడింది. దాదాపు 1200 మందిని చంపేసి 250 మందికి పైగా ఇజ్రాయెలీలను బందీలుగా చేసుకుంది. ఇప్పటికీ దాదాపు 100 మంది ఇంకా హమాస్ చెరలోనే బందీలుగా ఉన్నారు. అయితే వారిలో 70 మందే బతికి ఉన్నారని అంటున్నారు.

గాజా నేలమట్టం

యుద్ధంలో తీవ్రంగా నష్టపోయింది గాజానే. 41,000 మందికిపైగా పౌరులను పోగొట్టుకోవడంతోపాటు లక్షల మంది నిరాశ్రయులయ్యారు. లక్షల మంది తాత్కాలిక శిబిరాల్లోనే ఆశ్రయం పొందుతున్నారు. భవనాలన్నీ నేలమట్టమయ్యాయి. ఇప్పుడు యుద్ధం ముగిసినా గాజా కోలుకోవడానికి ఎన్నేళ్లు పడుతుందో చెప్పడం కష్టం. ఇజ్రాయెల్‌ను చావు దెబ్బ తీయాలని ప్రయత్నించిన హమాస్ తానే చావు దెబ్బ తింది.



గతేడాది అక్టోబరు 7న ఇజ్రాయెల్‌లో సంగీత కార్యక్రమంపై హమాస్ దాడి అనంతరం చెల్లాచెదురుగా వాహనాలు

అసహనంలో ఇజ్రాయెల్

యుద్ధానికి ఏడాది పూర్తవుతుండడంతో ఇజ్రాయెలీల్లో అసహనం, నైరాశ్యం కనిపిస్తున్నాయి. ఇంకా బందీలను విడిపించుకోలేకపోవడం, ఇటు హెజ్‌బొల్లాతో యుద్ధం ప్రారంభం కావడం వారిని ఇబ్బందికి గురి చేస్తోంది. యుద్ధం దీర్ఘకాలం కొనసాగడంపై ఇజ్రాయెలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్‌తోపాటు హెజ్‌బొల్లా, హూతీల నుంచి క్షిపణి దాడులను ఇజ్రాయెలీలు చవిచూస్తున్నారు. 61 శాతం మంది ఇజ్రాయెలీలు యుద్ధాన్ని సమర్థిస్తున్నా దాని ప్రభావంపట్ల వారిలో ఆందోళన నెలకొంది.

ఇజ్రాయెల్, ఇరాన్ ఘర్షణ

యుద్ధం ప్రారంభం నుంచీ హమాస్‌కు ఇరాన్ మద్దతిస్తూ వస్తోంది. అయితే ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొనలేదు. హమాస్‌కు, హెజ్‌బొల్లాకు, హూతీలకు అండగా నిలుస్తూ వస్తోంది. కానీ ఇటీవల హెజ్‌బొల్లా కీలక నేతలను హతమార్చడంతోపాటు తమ భూభాగంలో కొంత మంది నేతలను ఇజ్రాయెల్ చంపడంతో స్వయంగా క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఒక్కసారిగా రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. యుద్ధం కొత్త రూపం తీసుకుంది. ఇప్పుడు ఆ రెండు దేశాల మధ్య యుద్ధం తీవ్రమవుతుందేమోనన్న ఆందోళన ప్రపంచ దేశాలను భయపెడుతోంది.

- గాజాతోపాటు లెబనాన్ సరిహద్దు, ఎర్ర సముద్రం ఇప్పుడు యుద్ధ క్షేత్రాలుగా మారాయి. అది యెమెన్, ఇరాన్‌లదాకా పాకింది.
- ప్రస్తుతం యుద్ధం పాశ్చాత్య దేశాలు అండగా నిలిచే ఇజ్రాయెల్‌కు, చైనా, రష్యా మద్దతిచ్చే ఇరాన్‌కు మధ్యగా మారింది. ఇజ్రాయెల్‌కు అమెరికా, ఇరాన్‌కు రష్యా ఆయుధాలను సమకూరుస్తామని హామీ ఇచ్చాయి.

యుద్ధంలో కీలక ఘటనలు

- 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై రాకెట్లతో విరుచుకుపడిన హమాస్. 1200 మందికిపైగా హత్య. 250 మంది అపహరణ. వెంటనే వైమానిక దాడులతో గాజాపై ఇజ్రాయెల్ దాడులు.
- 2023 అక్టోబరు 27న భూతల పోరు ప్రారంభం.
- 2023 నవంబరు 24న కాల్పుల విరమణ ఒప్పందం. 80 మంది బందీల విడుదల. 240 మంది పాలస్తీనా ఖైదీల అప్పగింత.
- 2024 ఏప్రిల్ 13న డ్రోన్లు, క్షిపణులతో ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు.
- 2024 జులై 30న హెజ్‌బొల్లా కీలక నేత ఫవాద్ షుకుర్ హత్య. తదుపరి రోజే హమాస్ రాజకీయ వ్యవహారాల బాధ్యుడు ఇస్మాయిల్ హనియే హతం.
- 2024 సెప్టెంబరు 17న హెజ్‌బొల్లా లక్ష్యంగా వేల పేజర్లను పేల్చేసిన ఇజ్రాయెల్. తర్వాతి రోజే రేడియో పరికరాల పేల్చివేత. ఈ ఘటనల్లో 37 మంది మృతి. 2,931 మందికి గాయాలు.
- 2024 సెప్టెంబరు 27న లెబనాన్ రాజధాని బీరుట్‌పై వైమానిక దాడులు చేసి హెజ్‌బొల్లా అధినేత నస్రల్లా హత్య.
- నస్రల్లా, హనియే హత్యలకు ప్రతీకారంగా 2024 అక్టోబరు 1న ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు. లెబనాన్‌లో భూతల పోరు ప్రారంభించిన ఇజ్రాయెల్.

రిజర్వేషన్లపై 50% పరిమితిని తొలగించాలి: రాహుల్

కొల్హాపుర్: రిజర్వేషన్లపై ప్రస్తుతమున్న 50 శాతం పరిమితిని తొలగించడం రాజ్యాంగ పరిరక్షణకు అవసరమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు పార్లమెంటులో బిల్లుల ఆమోదానికి 'ఇండియా' కూటమి చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రజలను భయపెట్టి, రాజ్యాంగాన్ని, వ్యవస్థలను నాశనం చేశాక, ఇప్పుడు వచ్చి ఛత్రపతి శివాజీకి క్షమాపణలు చెప్పడం వల్ల ప్రయోజనం లేదని ప్రధాని మోదీపై ఆయన మండిపడ్డారు. శనివారం ఆయన మహారాష్ట్రలోని కొల్హాపుర్‌లో పర్యటించారు. ఇక్కడ ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించి, ప్రసంగించారు. అనంతరం 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్'లో మాట్లాడారు. కులాల ప్రాతిపదికన జనాభా లెక్కల సేకరణకు అవసరమైన చట్టాలను ఇండియా కూటమి తీసుకొస్తుందని రాహుల్ పేర్కొన్నారు. దేశ జనాభాలో 90% మందికి అవకాశాల తలుపులను మూసేశారని చెప్పారు. కులగణన అనేది లోపాలను గుర్తించే ఎక్స్‌రే లాంటిదని చెప్పారు.

పూర్తి వివరాలు www.eenadu.net లో..

ఓపిక నశించింది.. ఇదే ఆఖరి అవకాశం

- వలస కార్మికులకు రేషన్ కార్డుల అంశంలో రాష్ట్రాలపై సుప్రీం అసహనం

దిల్లీ: రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యంచేస్తున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్రాల తీరు ఆందోళనకరమని, ఈ విషయంలో తమకు ఓపిక నశించిందని జస్టిస్ సుధాంశు ధూలియా, జస్టిస్ అమానుల్లాల ధర్మాసనం పేర్కొంది. "ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు చోటు లేదని మరోసారి స్పష్టంగా చెబుతున్నాం. ఓపిక నశించింది. ఉత్తర్వులను పాటించేందుకు మీకు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుంది" అని హెచ్చరించింది. ఈ వ్యవహారంపై వచ్చే నెల 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది.

ఎన్నికల బాండ్ల రద్దు తీర్పుపై సమీక్ష అక్కర్లేదు

- పిటిషన్లను కొట్టివేసిన సుప్రీంకోర్టు

దిల్లీ: ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమంటూ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సమీక్షించాలంటూ దాఖలైన పిటిషన్లను శనివారం సుప్రీంకోర్టు తిరస్కరించింది. "సమీక్ష పిటిషన్లను పరిశీలించాం. తీర్పులో ఎలాంటి తప్పిదాలు, లోపాలు కనిపించలేదు. సుప్రీంకోర్టు రూల్స్-2013లోని ఉత్తర్వు 47 రూల్ 1 కింద ఏ కేసునూ సమీక్షించలేం. అందుకే పిటిషన్లను కొట్టివేస్తున్నాం" అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రల ధర్మాసనం పేర్కొంది. మోదీ ప్రభుత్వం తెచ్చిన ఎన్నికల బాండ్ల పథకాన్ని రాజ్యాంగ ధర్మాసనం ఫిబ్రవరి 15న రద్దు చేసిన సంగతి తెలిసిందే.

పరిశ్రమలొస్తున్నాయ్!

(మొదటి పేజీ తరువాయి)

మహబూబ్‌నగర్ జిల్లాలోని దివిటిపల్లి ఎనర్జీ పార్కులో 20 ఎకరాల్లో లోహం మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ క్రిటికల్ మెటీరియల్స్ రీసైక్లింగ్, రిఫైనింగ్, ప్రాసెసింగ్ పరిశ్రమ, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఆదిభట్లలో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ సంస్థ ఏరో స్పేస్ సెజ్‌లో విమానాల విడి భాగాల అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీస్ పరిశ్రమల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజేశాయి. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం భవానీపురంలో డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ సంస్థ తమ సిమెంట్ పరిశ్రమ విస్తరణకు దరఖాస్తు చేసింది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం గోవిందాపూర్ గ్రామంలో హట్సన్ ఆగ్రో ప్రొడక్ట్స్ లిమిటెడ్ సంస్థ చాక్లెట్ల తయారీ పరిశ్రమ, పాలశుద్ధి కేంద్రం, 25 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు సుముఖత వ్యక్తంచేసింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం ఎలక్ట్రానిక్ సిటీలో రెన్యూసిస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సంస్థ సోలార్ పీవీ మాడ్యుల్ లైన్స్ టాప్‌కాన్ పరిశ్రమ, రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపూర్‌లో జెమిని ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ (జీఈఎఫ్ ఇండియా) సంస్థ నూనెల శుద్ధి పరిశ్రమలకు దరఖాస్తు చేశాయి. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం కందవాడలో స్పిన్‌మాక్స్ టైర్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ నాలుగు చక్రాల వాహనాల టైర్ల యూనిట్, నల్గొండ జిల్లా నార్కట్‌పల్లిలో మహారాష్ట్ర సీమ్‌లెస్ లిమిటెడ్ సంస్థ పైపుల తయారీ పరిశ్రమ, మహేశ్వరం ఎలక్ట్రానిక్ సిటీలో లెన్స్‌కార్ట్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ కళ్లద్దాల తయారీ పరిశ్రమ, సిద్దిపేట జిల్లా వర్గల్‌లోని ఆహారశుద్ధి ప్రత్యేకమండలిలో మయోరా ఇండియా ప్రైవేటు లిమిటెడ్ చాక్లెట్లు, బిస్కట్ల తయారీ కేంద్రం, ఆర్ఎంజే వెరిటబుల్ ప్రొడక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ఆహారశుద్ధి పరిశ్రమ, మానె ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ఆహారశుద్ధి పరిశ్రమ, సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం కర్కపట్లలోని బయోటెక్ పార్కు-3లో సిరో ఫార్మా ప్రైవేటు లిమిటెడ్ సంస్థ క్యాన్సర్ నిర్మూలన ఔషధాల తయారీ, మెదక్ జిల్లా నంది కంటిలో బ్లూక్రాఫ్ట్ ప్రైవేటు లిమిటెడ్ (బీపీఎల్) మొక్కజొన్న ఉత్పత్తులు, సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గుంతపల్లిలో మోనిన్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సంస్థ పండ్ల గుజ్జు, రసాల తయారీ పరిశ్రమ, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పారిశ్రామిక పార్కులో మలబార్ గోల్డ్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ వజ్రాలు, బంగారు ఆభరణాల తయారీ కేంద్రం, సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం శ్రీనగర్ గ్రామంలో మైహోం ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ భారీ సిమెంట్ కర్మాగారం, మెదక్ జిల్లా మనోహరాబాద్‌లో ఐటీసీ ఫుడ్ డివిజన్ సంస్థ భారీ ఆహారశుద్ధి పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి దరఖాస్తు చేసుకున్నాయి.

ప్రతిపాదనలు ఇలా ఉన్నాయి

పరిశ్రమ	పెట్టుబడి (రూ. కోట్లలో)	ఉపాధి
ఐటీసీ పేపర్ డివిజన్	4000	230
ప్రీమియర్ ఎనర్జీస్	3342	1000
ప్రీమియర్ ఎనర్జీస్	220	300
ప్రీమియర్ ఎనర్జీస్	700	370
లోహం మెటీరియల్స్	502	414
టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్	690	670
డెక్కన్ సిమెంట్స్	1218	320
హట్సన్ ఆగ్రోప్రొడక్ట్స్	555.72	1000
రెన్యూసిస్ ఇండియా	407.08	440
జెమిని ఎడిబుల్స్	377	1000
స్పిన్‌మాక్స్ టైర్స్	298.88	650
మహారాష్ట్ర సీమ్‌లెస్	301	200
లెన్స్‌కార్ట్ సొల్యూషన్స్	1532	2100
మయోరా ఇండియా	123.27	776
ఆర్ఎంజే వెరిటబుల్	149.20	255
మానె ఇండియా	210	100
సిరో ఫార్మా	298.26	360
బ్లూక్రాఫ్ట్	243.85	462
మోనిన్ ఇండియా	300	134
మలబార్ గోల్డ్	182	2700
మైహోం	1500	500
ఐటీసీ ఫుడ్ డివిజన్	860	1500

✦ మరో రెండు పరిశ్రమల ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయి.

సంస్థలు కోరుతున్నవి...

✦ మెగా ప్రాజెక్టు కింద మూలధన పెట్టుబడిలో 30 శాతం రాయితీ

✦ భూ కేటాయింపులు... ఒక వేళ సంస్థే భూములు కొనుగోలు చేస్తే అందులో 25 శాతం చెల్లింపు

✦ వంద శాతం స్టాంపు, ట్రాన్స్‌ఫర్ డ్యూటీలు, రిజిస్ట్రేషన్ రుసుం మినహాయింపు

✦ విద్యుత్ సబ్సిడీ, వడ్డీ రాయితీ, నైపుణ్య శిక్షణ రాయితీలను సంస్థలు కోరాయి.

ఐటీసీ సంస్థ కమలాపురం వద్ద పరిశ్రమకు 1.25 లక్షల ఎకరాల్లో మొక్కల పెంపకానికి అనుమతించాలని ప్రత్యేకంగా అభ్యర్థించింది.

నియంత్రణరేఖ వద్ద కాల్పులు.. ఇద్దరు ఉగ్రవాదులు హతం

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని భారత్ - పాక్ సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ) మీదుగా భారత్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన ఉగ్రవాదులను భద్రతా బలగాలు శనివారం అడ్డుకున్నాయి. ఈ క్రమంలో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. కుప్వారాలోని గుగల్‌ధర్‌లో అనుమానస్పద కార్యకలాపాలను గుర్తించినట్లు తొలుత పోలీసులు 'ఎక్స్'లో పేర్కొన్నారు. చొరబాట్లకు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషను కొనసాగుతున్నట్లు ఆర్మీ ఉన్నతాధికారులు వెల్లడించారు.

విశ్రాంతి వేళ.. విరుచుకుపడిన మృత్యువు

చర్ల, న్యూస్‌టుడే: భారీవర్షం.. అంతుబట్టని అడవిలో మైళ్ల కొద్దీ ప్రయాణం.. దుర్గమమైన మార్గం.. ఈ నేపథ్యంలో భద్రతా బలగాల కూంబింగ్ సమయంలో జరిగిన ఎన్‌కౌంటర్ మావోయిస్టులకు తీవ్రమైన నష్టం కలిగించింది. వారు భోజనాలు చేసి, విశ్రాంతి తీసుకునే సమయంలోనే పోలీసు బలగాలు నలువైపులా చుట్టుముట్టడంతో కాల్పులు మొదలయ్యాయి. నారాయణపుర్-దంతెవాడ సరిహద్దులో శుక్రవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్ నేపథ్యమిది. ఈ ఘటనలో 31 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. మృతుల్లో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ (డీకేఎస్‌జడ్‌సీ) తూర్పు బస్తర్ ప్రాంత ఇన్‌ఛార్జి నీతి అలియాస్ ఊర్మిళ సహా పలువురు నాయకులున్నారు. భద్రతా బలగాలు దాదాపు రోజున్నర సమయం దట్టమైన అరణ్యంలో గాలింపు చేపట్టాయి. మావోయిస్టులకు గట్టి పట్టున్న ఆ ప్రాంతంలో వారి కంటపడకుండా జాగ్రత్త వహిస్తూ.. 10 కి.మీ. ద్విచక్రవాహనాలపైన, తర్వాత 12 కి.మీ. మేర కాలినడకన పయనించారు. 3, 4 పర్వతాలను దాటుకుని.. తుల్‌తులి-నెందూరు అటవీప్రాంతానికి చేరుకున్నారు. వారి రాకను పసిగట్టలేకపోవడంతో మావోయిస్టులు భారీమూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. మృతుల్లో ఊర్మిళతో పాటు మావోయిస్టు పార్టీ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన డీవీసీ (డివిజన్ కమిటీ), పీఎల్‌జీఏ (పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) నంబరు-6కు చెందిన నాయకులు ఉన్నట్లు బస్తర్ ఐజీ సుందరరాజ్ ప్రకటించారు. ఊర్మిళ తలపై రూ.25 లక్షల రివార్డుందని తెలిపారు. మృతుల్లో 16 మందిని గుర్తించామని, మిగిలిన వారి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

ఇలా ఉప్పందింది..

నారాయణ్‌పుర్-దంతెవాడ సరిహద్దులోని ఓర్చా, బర్సూర్ పోలీసుస్టేషన్ల పరిధిలోని గోవెల్, నెందూర్, తుల్‌తులి ప్రాంతాల్లో కమలేశ్ సహా డీకేఎస్‌జడ్‌సీ, పీఎల్‌జీఏ కంపెనీ-6, ఇంద్రావతి ఏరియా కమిటీ, ప్లాటూన్ నంబర్-6కి చెందిన అగ్ర శ్రేణి నాయకులు సమావేశం అవుతున్నట్లు నిఘా వర్గాల సమాచారం అందింది. దీంతో ఉన్నతాధికారులు ఈ నెల 3వ తేదీ ఉదయాన్నే ఆ ప్రాంతానికి ప్రత్యేక బలగాలను పంపారు. వారు కూంబింగ్ చేపట్టగా.. శుక్రవారం మధ్యాహ్నం ఎదురుకాల్పులు సాగాయి. ఈ ఘటనలో గాయపడిన డీఆర్‌జీ జవాన్‌ను ఆసుపత్రికి తరలించారు. ఎల్ఎంజీ రైఫిల్-1, ఏకే57-4, ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు-6, ఇన్సాస్ రైఫిళ్లు-3, 303 రైఫిళ్లు-2, పలు క్యాలిబర్ రైఫిళ్లు, స్థానికంగా తయారు చేసిన వాటితోపాటు ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

మృతి చెందిన మావోయిస్టులు వీరే..

నీతి అలియాస్ ఊర్మిళ, డివిజన్ కమిటీ సభ్యులు సురేశ్ సలాం, మీనా మడకం, పీఎల్‌జీఏ కంపెనీ నంబర్-6కు చెందిన అర్జున్, సుందర్, బుదురాం, సుక్కు, పూలో, బసంతి, సోమే, జమిలా అలియాస్ బుద్రీ, ఏరియా కమిటీ సభ్యులు రామ్‌దేర్, సోహన్, సుక్లూ అలియాస్ విజయ్, జమ్లీ, సోనూ కోరంల మృతదేహాలను గుర్తించామని ఐజీ తెలిపారు. మృతుల్లో 16 మంది తలలపై రూ.1.30 కోట్ల నజరానా ఉందన్నారు. బస్తర్ డివిజన్‌లో ఈ ఏడాది ఇప్పటివరకు 188 మంది మావోయిస్టులు ఎదురుకాల్పుల్లో మరణించారని చెప్పారు. 706 మంది మావోయిస్టులను అరెస్టు చేశామని, మరో 733 మంది లొంగిపోయారని వివరించారు.





ఎన్‌కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలు (అంతరచిత్రం నీతి అలియాస్ ఊర్మిళ) ★ అడవి నుంచి మృతదేహాలను తీసుకువస్తున్న జవాన్లు

అబూజ్‌మడ్‌లో అలజడి

ఈనాడు, హైదరాబాద్ – చర్ల, న్యూస్‌టుడే: అబూజ్‌మడ్ అడవుల్లో పోలీసులకు, మావోయిస్టుల పోరు తీవ్రస్థాయికి చేరుతోంది. మావోయిస్టు పొలిట్‌బ్యూరో సహా అగ్రనేతల రహస్య స్థావరాల్ని ఛేదించేందుకు దూసుకెళ్తున్నాయి. మావోయిస్టులు తమకు అభేద్య స్థావరంగా భావించే అబూజ్‌మడ్ అడవుల్లోకి చొచ్చుకెళ్లి.. వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బకొట్టడమే ధ్యేయంగా 'ఆపరేషన్ కగార్'ను ముమ్మరం చేశాయి. సీఆర్పీఎఫ్, కోబ్రా, ఎస్టీఎఫ్, డీఆర్‌జీ బలగాలకు చెందిన పోలీసులు దండకారణ్యం దిశగా కదులుతున్నారు. 2026 మార్చినాటికల్లా దేశాన్ని మావోయిస్టు రహితంగా చేస్తామంటున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దిశానిర్దేశం మేరకు బలగాలు కార్యాచరణ రూపొందిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో ఈఏడాది ఏప్రిల్ 16న కాంకేర్ జిల్లా కోరుగుట అడవుల్లో 29 మంది, ఇప్పుడు నారాయణ్‌పుర్-దంతెవాడ సరిహద్దుల్లోని తుల్‌తులిలో 31 మంది మావోయిస్టులను మట్టుపెట్టడం మావోయిస్టులకు పెద్ద దెబ్బ.

అక్కడ మావోయిస్టులే పాలకులు...

ఛత్తీస్‌గఢ్‌లో సుమారు 4 వేల చదరపు కి.మీ. మేర విస్తరించిన అబూజ్‌మడ్ అడవులు ఎక్కువగా నారాయణ్‌పుర్ జిల్లా పరిధిలో ఉన్నాయి. దక్షిణ బస్తర్ నుంచి.. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా వరకు విస్తరించిన ఈ ప్రాంతాన్నే మావోయిస్టులు తమ కంచుకోటగా మార్చుకున్నారు. ఇన్నాళ్లూ అక్కడ 'జనతన సర్కార్' పేరిట మావోయిస్టులదే పాలన. జన్‌అదాలత్‌ల పేరిట తీర్పులిచ్చేదీ వారే. అక్కడ కేంద్రబలగాలు అడుగుపెట్టిన దాఖలాలు లేవు. 1980 ఏప్రిల్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పీపుల్స్ వార్ గ్రూప్ (పీడబ్ల్యూజీ)ని ఏర్పాటు చేసిన కొండపల్లి సీతారామయ్య అప్పట్లోనే అబూజ్‌మడ్‌ను తమ భవిష్యత్ కేంద్రస్థానంగా ఎంచుకున్నారు. నాటి నుంచే దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీని ఏర్పాటు చేసి అబూజ్‌మడ్ ప్రాంతంలోని ఆదివాసీల్లో పట్టు సాధించారు. నేపాల్‌లోని పశుపతి నుంచి బిహార్, పశ్చిమబెంగాల్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యం మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి వరకు 92 వేల చదరపు కి.మీ. మేర అడవులతో కూడిన 'రెడ్‌కారిడార్'ను తమ స్థావరంగా ఏర్పాటు చేసుకొని కార్యకలాపాలు సాగించారు. 2004 తర్వాత క్రమేపీ అబూజ్‌మడ్‌కు మకాం మార్చారు. ఇప్పుడు అదే ప్రాంతం మావోయిస్టు అగ్రనేతలకు ఏకైక రహస్య స్థావరంగా ఉంది. మావోయిస్టు సుప్రీం గణపతి, కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజ్, అధికార ప్రతినిధి అభయ్, మిసిర్‌బెస్రా.. తదితర పొలిట్‌బ్యూరో సభ్యులతోపాటు కేంద్ర కమిటీ అగ్రనేతలంతా అక్కడే స్థావరాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటికే వృద్ధాప్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఈ అగ్రనేతల్ని నియంత్రించగలిగితే మావోయిస్టు ఉద్యమాన్ని అంతం చేయవచ్చని పాలకులు బలంగా నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలోనే అబూజ్‌మడ్ వైపు కేంద్రబలగాలు దూసుకెళ్తున్నాయి. తూర్పు బస్తర్ ప్రాంతంలోని అబూజ్‌మడ్ తుల్‌తులి అడవుల్లో శుక్రవారం జరిగిన ఆపరేషన్‌లో మావోయిస్టులను పోలీసులు అష్టదిగ్బంధంతో అంతం చేశారు. మావోయిస్టు ఆవిర్భావ ద్విదశాబ్ది ఉత్సవాల వేళ మావోయిస్టులకు భారీ ప్రాణనష్టం కలిగింది.

బూటకపు ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ జరపాలి

పౌరహక్కుల సంఘం డిమాండ్

గన్‌ఫౌండ్రి, పెద్దపల్లి, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం అబూజ్‌మడ్ ప్రాంతంలోని తుల్‌తులి-నెందూరు సమీప అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమని పౌరహక్కుల సంఘం ఆరోపించింది. ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని, వీటిపై సుప్రీంకోర్టు సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. శనివారం హైదర్‌గూడ న్యూస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు మాట్లాడారు. ఈ నెల 4న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతుల పేర్లు, వివరాలు, ఫొటోలతో సహా బహిరంగపరచాలని కోరారు. పది నెలల కాలంలో దాదాపు 200 మంది మావోయిస్టులు చనిపోతే చట్ట ప్రకారం జరగాల్సిన న్యాయ విచారణకు ప్రభుత్వం అనుమతించడం లేదన్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు దాడులు చేపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి రవి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు తిరుపతయ్య, ఎం.కుమారస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యుడు లింగన్న పాల్గొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో కొన్నేళ్లుగా మావోయిస్టులపై జరుపుతున్న దాడులు, హత్యాకాండలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ నిర్వహించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి చంద్రన్న శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

EENADU Vol: 51, Iss: 57 | Printed and Published by D N Prasad on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Pvt. Ltd. Printed and Published at Ushodaya Publications, Eenadu Press, Door No. 5-13/2, Alugunoor Village, Thimmapur Mandal, Karimnagar District - 505 527, Telangana State. Editor: D N Prasad. Mobiles: 9959021802, 9959021803, RNI No. 52793/1992. Regd. No. L/RN/KAR/48/2024-2026 Eenadu, Karimnagar. Air Surcharge Extra. Mumbai, Kolkata, Goa. Re. 1.00, Portblair Rs. 10.00. | Founder Ramoji Rao


duroflex
Great Sleep. Great Health.
60 YEARS OF TRUST
ఇండియాస్ #1
ఆర్థోపెడిక్ మ్యాట్రెస్
Recommended By
NATIONAL HEALTH ACADEMY
NHAచే ఆమోదించబడింది
5-జోన్ ఆర్థోపెడిక్ మద్దతు
amazon
4.9 Average Rating
₹7,000/-కి ప్రారంభం
duroflex DUROPEDIC
FREE
లిమిటెడ్ ఆఫర్
FREE
FREE RECLINER WORTH ₹25,399/- WITH SELECT MATTRESSES*
మీకు దగ్గరలో ఉన్న డ్యూరోఫ్లెక్స్ స్టోర్‌ను సందర్శించండి
లేదా
మా వెబ్‌సైట్ పై షాపింగ్ చేయండి
నియమాలు మరియు షరతులు వర్తిస్తాయి. భంగిమ సక్రమంగా ఉండే క్యూబాయిడ్ మ్యాట్రెస్ యొక్క కొనుగోలుపై ఉచిత మేన్యువల్ ఫ్యాబ్రిక్ రిక్లైనర్ పొందండి.
ఈ ఆఫర్ డ్యూరోఫ్లెక్స్ ఎక్స్ పీరియెన్స్ సెంటర్స్ మరియు వెబ్ సైట్ పై క్వీన్ & కింగ్ సైజ్ లను కొనుగోలు చేసినప్పుడు వర్తిస్తుంది. సరుకు ఉన్నంత వరకు ఆఫర్ చెల్లుతుంది.
TRADE & ENQUIRY: KARIMNAGAR: 9966281503 | KHAMMAM: 7396830025 | MAHABUBNAGAR: |
SURYAPET/NALGONDA: 7396830025

hp with intel CORE ULTRA 7

This festive season, exchange happiness, love and laughter with

HP AI LAPTOPS

Unlock new AI experiences with Intel® Core™ Ultra 7 processor



Create up to 65% faster with generative AI**

Collaborate anywhere with 9 MP AI camera and Poly Studio

15-hour* battery with HP Smart Sense AI

Walk-in with your old PC to an HP World Store and exchange it for the latest HP AI laptop.

HP Pavilion Plus AI PC at

~~₹84 999.00~~

₹63 999.00*

14-ew1082TU
(Intel® Core™ Ultra 5)

Festive offers

Exchange benefit up to ₹16 000.00*

Instant cashback up to ₹5 000.00*

Zero down payment. Up to 12-month NCEMI*

Get Poly Voyager earbuds at ~~₹29 676.00~~ ₹3 999.00*

AMERICAN EXPRESS | BOBCARD | DBS | ICICI Bank | IDFC FIRST Bank | kotak | SBI card | YES BANK

Find a store

*Terms and conditions apply. The above HP Festive offers for HP Notebooks are valid from 25th Sep'2024 to 5th Nov'2024. *Effective price indicated for HP Pavilion Plus 14-ew1082TU(Intel® Core™ Ultra 5), after adding ₹5 000.00 cashback, ₹11 000.00 exchange offer(assuming an 10th Gen Intel core i5 processor and above laptop), and ₹5 000.00 exchange bonus(Assuming new purchase as HP Pavilion Notebooks and old laptop models of Any Brand). Valid on transactions via Pinelabs, Paytm & Benow on end customer purchases from authorized HP partners, HP World stores and HP Online store and also available at Croma, Reliance Digital, Vijay Sales. Cashback offer may differ for different banks/NBFC. To redeem the offers or know more about the offer and for offer T&Cs visit www.redeemnow.in/hpfestiverushoffer.**As measured by text to image generative AI workload using Intel plugin for GIMP with Stable Diffusion on Intel® Core™ Ultra 7 165H vs. prior gen. See www.intel.com/PerformanceIndex for details. Results may vary. Images for representation purposes only. Arc, Arria, Celeron, Cyclone, eASIC, Intel Ethernet, Intel, the Intel logo, Intel Agilex, Intel Atom, Intel Core, Intel Data Center GPU Flex Series, Intel Data Center GPU Max Series, Intel Evo, Gaudi, Intel Inside, the Intel Inside logo, Intel Optane, Intel vPro, Iris, Killer, MAX, Movidius, Pentium, Intel RealSense, Intel Select Solutions, Intel Si Photonics, Stratix, the Stratix logo, Tofino, Ultrabook, Xeon are trademarks of Intel Corporation or its subsidiaries.

ఒక్కేసి పువ్వేసి చందమామ



కోలాటంలో యువతి, బాలిక



జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న ఉద్యోగులు, సిబ్బంది

ఒక్కేసి పువ్వేసి చందమామ.. అంటూ కరీంనగర్‌లో శనివారం రాత్రి వివిధ కూడళ్లలో మహిళలు, యువతులు కలిసి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కేంద్ర సహకార బ్యాంకు ప్రాంగణంలో ఉద్యోగులు, సిబ్బంది బతుకమ్మ ఆడారు. బ్యాంకు ఛైర్మన్ కొండూరి రవీందర్ రావు వేడుకలను ప్రారంభించారు.

– న్యూస్‌టుడే, కరీంనగర్ సాంస్కృతికం

ఇసుక అక్రమ దందాపై
పోలీసుల నజర్



గుత్తేదారు, 52 మంది ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానుల అరెస్టు

న్యూస్‌టుడే, జమ్మికుంట

మానేరు నుంచి ఇసుక అక్రమ రవాణా వ్యవహారంలో శనివారం జమ్మికుంట మండలం విలాసాగర్‌కు చెందిన 52 మంది ట్రాక్టర్ల డ్రైవర్లు, యజమానులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రవి తెలిపారు. గత నెల 26న జమ్మికుంట మండలం శంభునిపల్లి సమీపంలో స్థానిక పోలీసులు అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక లారీలను పట్టుకొని ఇసుక డంపును గుర్తించి డ్రైవర్లపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం శంభునిపల్లి సమీపంలో ఇసుక టెండర్ గుత్తేదారు గంగ్రపల్లికి చెందిన మాధవరావును పట్టుకొని విచారించగా విలాసాగర్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ల డ్రైవర్లు, యజమానుల ద్వారా మానేరు ప్రాంతం నుంచి ఇసుకను అక్రమంగా తరలించి విక్రయించేందుకు శంభునిపల్లి సమీపంలో నిల్వ చేశామని అంగీకరించారని సీఐ తెలిపారు. గుత్తేదారు మాధవరావుతోపాటు విలాసాగర్‌కు చెందిన 52 మంది డ్రైవర్లు, ట్రాక్టర్ యజమానులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఇసుకను అక్రమంగా నిల్వ చేసిన వారిలో 60 మంది డ్రైవర్లు ఉన్నారని వారిలో 52 మందిని రిమాండ్ చేశామని వివరించారు. ఇసుక అక్రమ రవాణా దందాలో ఒకేసారి 53 మందిని అరెస్టు చేయటం ఇదే మొదటిసారి.

కదలిక తెచ్చిన 'ఈనాడు' కథనం

మానేరు ప్రాంతం నుంచి యథేచ్ఛగా ఇసుకను అక్రమ రవాణా చేయడంపై 'ఈనాడు-



పట్టుబడితే కేసులు.. తప్పితే కాసులు

మానేరు నుంచి యథేచ్ఛగా ఇసుక రవాణా

అక్టోబరు 1న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనం

కరీంనగర్'లో మంగళవారం 'పట్టుబడితే కేసులు.. తప్పితే కాసులు' శీర్షికన ప్రచురితమైన కథనం అధికార యంత్రాంగంలో కదలిక తెచ్చింది. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు చేశారు. ఇసుక టెండర్ పొందామని అక్రమ రవాణా చేయడం, మానేరు ప్రాంతం నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా ఆరు నెలలుగా నెలకు 20 నుంచి 25 ట్రాక్టర్లను పట్టుకోవడంతో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ఒకే గ్రామానికి చెందిన 52 మందిని అరెస్టు చేశారు.


శాకంబరి రూపంలో మహాశక్తి అమ్మవారు

దేవీ నవరాత్రోత్సవాలలో భాగంగా జిల్లాలోని ఆలయాల్లో, ఉత్సవ మండపాల్లో దుర్గామాత శాకంబరి రూపంలో దర్శనమిచ్చారు. కరీంనగర్ మహాశక్తి దేవాలయంలో అన్నపూర్ణదేవికి పూజలు చేసి కూరగాయలతో అలంకరించారు. సాయంత్రం 108 రకాల నైవేద్యాలను సమర్పించారు. ప్రత్యేక పూజల్లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ పాల్గొన్నారు. కొడకండ్ల రాధాకృష్ణశర్మ బృందం భగవన్నామ సంకీర్తనలతో అలరించింది. రాత్రి దాండియా ఆటాపాటలతో సందడి చేశారు.

– న్యూస్‌టుడే, కరీంనగర్ సాంస్కృతికం



కొడకండ్ల రాధాకృష్ణ శర్మ సంకీర్తనకు హాజరైన కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్, భక్తులు



బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ



బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

బతుకమ్మ, దసరా సెలవులకు స్వగ్రామాలకు వచ్చే వారితో, ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారితో కరీంనగర్ బస్టాండ్ శనివారం రద్దీగా మారింది. మరో వైపు జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి షాపింగ్ చేయడానికి వస్తున్న వారితో రద్దీ మరింత పెరిగింది. ఎక్కడ చూసినా ప్రయాణికులే కనిపించారు. బస్సులు ప్లాట్‌ఫాంల వద్దకు రాకుండానే సీట్ల కోసం పరుగులు తీయడం కనిపించింది. అధికారులు రద్దీకి అనుగుణంగా ఆయా రూట్లలో బస్సులు నడిపించారు. ప్రైవేటు వాహనాలు బస్టాండ్‌లోకి రావడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

– న్యూస్‌టుడే, కరీంనగర్ రవాణా విభాగం

పండగ పనులకు తొలగిన ప్రతిష్టంభన

గుత్తేదారులతో కుదిరిన ఒప్పందం

కార్పొరేషన్, న్యూస్‌టుడే: బతుకమ్మ పండగ పనుల టెండర్లపై నెలకొన్న ప్రతిష్టంభనకు తెర పడింది. గత మూడు రోజులుగా పనులు చేసేందుకు గుత్తేదారులు ఎవరూ టెండర్లలో పాల్గొనకుండా బహిష్కరించడంతో నగర మేయర్ వై.సునీల్‌రావు రంగంలోకి దిగి గుత్తేదారులు, ఇంజినీరింగ్ అధికారులతో వేర్వేరుగా చర్చలు జరిపారు. ప్రధానంగా అంచనాల రేట్లు పెంచాలని డిమాండ్‌పై ఇంజినీరింగ్ అధికారులు పలు మార్లు సమీక్షించి నిర్ణయం తీసుకున్నారు. వినాయక చవితి పండగ టెండర్‌లలో ఇచ్చినట్లే కంకరపొడికి రేట్లు ఇవ్వాలని నిర్ణయించారు. మిగతా 20 మందికి రూ.60 వేల చొప్పున చెక్కులు అందించారు. గుత్తేదారులు ముందుకొచ్చి పనులు చేస్తామని తెలపడంతో శనివారం ఒకరోజు గడువుతో బాక్స్ టెండర్లు పిలిచారు. రూ.45 లక్షలతో 77 పనులు ఉండగా ఇప్పటివరకు 55 మంది గుత్తేదారులు పాల్గొన్నట్లు సమాచారం. మిగతా వారు ఆసక్తి చూపకపోవడంతో సోమవారం రీకాల్ చేసే అవకాశమున్నట్లు తెలిసింది. రూ.1.15 కోట్లతో తాత్కాలిక లైటింగ్, టెంట్ వంటి 33 పనులు, 6 సివిల్ పనులకు ఈ ప్రొక్యూర్‌మెంట్ టెండర్ పిలవగా శనివారం సాయంత్రంతో గడువు ముగిసింది. వీటికి కూడా పెద్దగా పోటీ పడలేదని తెలుస్తోంది. సద్దుల బతుకమ్మకు అయిదు రోజుల గడువు ఉండటంతో పనులలో వేగం పెంచాల్సిన అవసరముంది.

న్యాయమూర్తుల బదిలీ

జగిత్యాల, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో ఆరుగురు జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల బదిలీలు జరగ్గా వారిస్థానాల్లో వివిధ ప్రాంతాల నుంచి కొత్త వారిని నియమించారు. ఇందులో కరీంనగర్ జిల్లా నుంచి ఇద్దరు ఉన్నారు. పెద్దపల్లి జూనియర్ సివిల్ జడ్జి కె.రాణిని కరీంనగర్ అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేశారు. చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి పి.బి.కిరణ్‌కుమార్‌ను హుజూరాబాద్ సీనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేశారు.

అట్టహాసంగా కళా ఉత్సవాలు

తిమ్మాపూర్, న్యూస్‌టుడే : రాష్ట్రీయ ఏక్తా పర్వ్ క్లస్టర్ లెవల్‌లో భాగంగా అల్గునూర్‌లోని కేంద్రీయ విద్యాలయంలో రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న కళా ఉత్సవాలు శనివారం ముగిసాయి. చిత్రలేఖన, గాన, నృత్య, కళా ప్రదర్శనల విభాగాలు తదితర 12 రకాల పోటీలను నిర్వహించగా 8 కేంద్రీయ విద్యాలయాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలు ప్రాంతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ప్రిన్సిపల్ పంకజ్‌కుమార్ తెలిపారు. ప్రిన్సిపల్ పంకజ్‌కుమార్, ఉపాధ్యాయులు వామన్‌రావు, వందన, శ్రీరాం నారాయణ తదితరులు పాల్గొన్నారు.



పాట పాడుతున్న విద్యార్థినులు

కల్తీ వరి విత్తనాలతో
అన్నదాత కుదేలు



వరి గొలుసులో తాలు ఉందని చూపుతున్న ఈ రైతు పేరు పెరుమాండ్ల శ్రీనివాస్. చామనపల్లికి చెందిన ఈయన ఎకరన్నరలో వరి సాగు చేశారు. పంట రాబడి తగ్గేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

న్యూస్‌టుడే, కరీంనగర్ గ్రామీణం

కల్తీ వరి విత్తనాలతో అన్నదాత కుదేలవుతూనే ఉన్నాడు. కరీంనగర్ గ్రామీణ మండలంలోని అధిక శాతం మంది రైతులు వానాకాలంలో ముంబయికి చెందిన ఓ ప్రైవేట్ కంపెనీ వరి విత్తనాలు కొనుగోలు చేసి జులై నెలలో సాగు చేశారు. ప్రస్తుతం గొలుసు దశలో ఉండగా.. సగం వరకు పంట తాలుగా మారింది. అన్నదాతలు లబోదిబోమంటూ వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించారు. రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. తమకు నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేస్తున్నారు.

పది ఎకరాల్లో సాగు చేశా..

డిమాండ్ ఉన్న వరి రకం విత్తనాలు ప్రైవేట్ కంపెనీ వద్ద కొనుగోలు చేసి, పది ఎకరాల్లో వేశాను. ప్రస్తుతం వరి గొలుసు దశలో ఉండటంతో కల్తీ అని తెలిసింది. పంట చేతికి వస్తే ఖర్చులుపోగా రూ.7 లక్షల వరకు ఆదాయం సమకూరేది. ప్రస్తుతం రూ.3 లక్షలు రావడం కష్టంగా మారింది. కంపెనీ నుంచి నష్ట పరిహారం ఇప్పించాలని వ్యవసాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేశాం. పది రోజులైనా స్పందన లేదు.

– భూసారపు భూమయ్య, చామనపల్లి, కరీంనగర్ గ్రామీణ మండలం

కంపెనీకి సమాచారం ఇచ్చాం

ముంబయికి చెందిన ప్రైవేట్ కంపెనీని నుంచి కొనుగోలు చేసి అధిక శాతం మంది మండలంలో వరి సాగు చేశారు. ప్రస్తుతం గొలుసు దశలో కల్తీ అని బయట పడింది. కంపెనీ నుంచి రైతులకు నష్టపరిహారం అందేలా చూస్తాం. కంపెనీ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారు.

– సత్యం, వ్యవసాయాధికారి, కరీంనగర్ గ్రామీణం

చిన్ని తెర.. పెద్ద సందేశం

స్ఫూర్తిదాయక లఘు చిత్రాల రూపకల్పన


ఆదివారం ప్రత్యేకం

న్యూస్‌టుడే, మేడిపల్లి

సృజనాత్మకత ఉండి సినిమాలు తీయడం సాధ్యం కాని వారికి యూట్యూబ్ ఒక అవకాశంగా మారింది.. యువత దర్శకులుగా, నిర్మాతలుగా, ఫొటోగ్రఫీ తదితర సాంకేతిక రంగాల్లో తమదైన ముద్ర వేయడానికి తోడ్పడుతోంది.. ఎక్కువ మంది యూట్యూబ్‌ను ఆదాయ మార్గంగా మలచుకుంటుండగా కొందరు మాత్రం సామాజిక అంశాలను స్పృశిస్తూ లఘుచిత్రాలు నిర్మిస్తున్నారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న గంజాయి, బాలికలపై వేధింపులు, ట్రాఫిక్ నిబంధనల అమలుపై అవగాహన కల్పిస్తూ లఘు చిత్రాలు నిర్మిస్తూ అవార్డులు కూడా సొంతం చేసుకుంటున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇలా విభిన్న అంశాలను చిత్రాలుగా మలచి సామాజిక బాధ్యత చూపుతున్న వారిపై కథనం...

మతమా.. మానవత్వమా





లఘుచిత్రం : మతమా... మానవత్వమా

నిర్మాత, దర్శకుడు : దామెర శంకర్ స్వస్థలం : గోదావరిఖని

అవార్డు : వీకేఆర్, ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేం మీడియా రాష్ట్రస్థాయి అవార్డు

కథాంశం : రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ హిందువును క్రిస్టియన్, ముస్లిం, హిందూ మతాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు ఆసుపత్రిలో చేర్పించి రక్తదానం చేస్తారు. కోలుకుంటున్న వ్యక్తిని తమ మతంలో చేర్చుకుంటామంటూ ముస్లిం, క్రిస్టియన్ వ్యక్తులు అంటుంటే గాయపడిన వ్యక్తి మీరిచ్చిన రక్తం తనకు వద్దంటూ చేయి కోసుకుంటాడు. అక్కడే ఉన్న వైద్యుడు మతం కంటే మానవత్వమే గొప్పదంటూ చేసిన హితబోధతో లఘు చిత్రం ముగుస్తుంది.



దర్శకుడు : అనసూరి భూనాథా చారి

స్వస్థలం : బెజ్జంకి మండలం తోటపల్లి

ప్రస్తుతం : కరీంనగర్

మధ్య తరగతి జీవితాలకు నిలువుటద్దం

లఘుచిత్రాలు : రాజవ్వ, పల్లవి, మనిషి



కథాంశాలు : భర్త తాగుడుకు బానిసైనా, తను నిరాదరణకు గురయినా నిలదొక్కుకునే అంశంతో రాజవ్వను తెరకెక్కించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చాలా మంది బాలికలను ప్రోత్సహించాల్సింది పోయి వారిని సూటిపోటి మాటలతో వేధించే వారే ఎక్కువ. ప్రభుత్వ పాఠశాలలో చదివే ఓ బాలిక తన తల్లి క్యాన్సర్‌తో బాధపడుతుంటే మధ్యాహ్న భోజనం సమయంలో ఇచ్చే గుడ్డు తీసుకుని ఇంటికి వెళ్తుంది. తోటి పిల్లలు గుడ్డు దొంగతనం చేస్తోందంటూ బాలికపై ఫిర్యాదు చేస్తారు. ప్రిన్సిపల్ బాలిక వెనకే వెళ్లి చూడగా పేదరికంతో మగ్గుతున్న తన తల్లికి క్యాన్సర్ ఉన్నందున గుడ్డు తినిపిస్తుందని తెలిసి చిన్నారిని ప్రోత్సహించిన అంశంతో పల్లవి అనే లఘు చిత్రాన్ని తీశారు. మనిషి పశువైతే అనే లఘుచిత్రంలో మానవత్వం లేని క్రూరుడిని ధైర్యం కూడబలుక్కుని చంపేసే చిన్నారుల కథతో లఘు చిత్రం తెరకెక్కించారు.

మత్తు వదలాలని..



దర్శకుడు : శివకృష్ణ బుర్రా

నిర్మాణం : మై విలేజ్ షో

స్వస్థలం : లంబాడిపల్లి, మల్యాల మండలం

లఘు చిత్రం : రేవ్‌పార్టీ




కథాంశం : గంజాయికి అలవాటుపడిన యువకులు కుటుంబసభ్యులను ఇబ్బందులకు గురి చేస్తుంటారు. పోలీసులు నిఘా వేసి రేవ్ పార్టీ ఏర్పాటు చేసి యువకులను ఆ పార్టీకి రప్పించి అరెస్టు చేస్తారు. గంజాయి సరఫరా సహా డీలర్లపై నిఘా పెంచుతారు. మత్తుకు బానిసైన యువకులను రిహాబిలిటేషన్ కేంద్రానికి పంపి మామూలు యువకులుగా మారుస్తారు.

సామాజిక అంశాలే ఇతివృత్తంగా..



వన్ డే ఫర్ సీనియర్ సిటిజన్స్



రామ్ మొగిలోజి

దర్శకుడు: రామ్ మొగిలోజి స్వస్థలం : గంగాధర మండలం కాసారం

ప్రస్తుత నివాసం : కరీంనగర్

లఘుచిత్రాలు : వృద్ధుల హక్కుల పరిరక్షణ, స్త్రీ స్వేచ్ఛ, అంకితం, డయల్ 100, గంజాయి డౌన్‌డౌన్

■ ఒడిశాలో ప్రస్తుతం నిర్వహిస్తున్న అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో గంజాయి డౌన్‌డౌన్ లఘుచిత్ర దర్శకుడు రామ్ మొగిలోజి బెస్ట్ డైరెక్టర్‌గా నామినేట్ అయ్యారు. అక్టోబరు 17న తుది ఫలితాలు వెలువడనున్నాయి.

కథాంశాలు : నిత్య జీవితంలో వివిధ ప్రదేశాల్లో నిరాదరణకు గురవుతున్న వృద్ధులకూ హక్కులు ఉంటాయనే వివరణతో చిత్రం తీశారు. స్త్రీ స్వేచ్ఛ అనే చిత్రంలో స్త్రీ అంటే భారం కాదు ఆస్తిగా భావించే రోజులొచ్చాయనే అంశాన్ని స్పృశించారు. భార్య, కుమారుడితో ఉంటున్న కానిస్టేబుల్ విధి నిర్వహణకే అంకితమై కుటుంబానికి సమయం ఇవ్వలేక... ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అంశాన్ని అంకితం ద్వారా వివరించారు. విధి నిర్వహణలో ఉన్న మహిళా ఎస్సై తన కూతురుకు తీవ్ర జ్వరం వచ్చినా ఫోన్‌కూ స్పందించకపోవడంతో అక్కయ్యతో కలిసి ఆసుపత్రికి వెళ్తుంటే ఆకతాయిల నుంచి ప్రమాదంలో పడే సమయంలో తనను తాను రక్షించుకునే కథను డయల్ 100లో చూపారు. పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహిస్తే గంజాయి బారిన పడిన చిన్నారి కథాంశంతో గంజాయి డౌన్ డౌన్ అనే లఘుచిత్రం తీశారు.

నిన్న నగరం.. నేడు గ్రామీణం

■ ఒక్క రోజులోనే మారిన ప్రాంతాలు

■ విద్యుత్తు సంస్థ ఉద్యోగుల బదిలీల్లో గందరగోళం

న్యూస్‌టుడే, భగత్‌నగర్

విద్యుత్తు సంస్థ బదిలీల్లో రోజుకో కొత్త విషయం వెలుగు చూస్తుండటంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. జగిత్యాల సర్కిల్‌లో సీనియర్ అసిస్టెంట్ డిప్యుటేషన్‌పై కరీంనగర్ సర్కిల్‌లో పనిచేస్తుండగా అతని సీనియారిటీని పరిగణనలోకి తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం రేకుర్తి, తీగలగుట్టపల్లి, అల్గునూర్ ప్రాంతాలను నగర పరిధిలోనివిగా పరిగణించి ఉద్యోగుల నుంచి ఐచ్ఛికాలు(ఆప్షన్స్) తీసుకున్నారు. శుక్రవారం సాయంత్రం 5 గంటలలోపు ఐచ్ఛికాలకు ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. శనివారం ఉన్నతాధికారులు ఆ మూడు ప్రాంతాలను గ్రామీణ పరిధిలోనే పరిగణించాలని నిర్ణయం తీసుకోవడంతో ఉద్యోగుల్లో కలవరం మొదలైంది.

ఆందోళనలో ఉద్యోగులు

ఇప్పటికే ఐచ్ఛికాలు ఇచ్చిన ఉద్యోగులు ఆ మూడు ప్రాంతాలను గ్రామీణం కింద పరిగణించడంతో తమ ఐచ్ఛికాల్లో మార్పు వస్తుందా? అని ఆందోళన చెందుతున్నారు. ముందే గ్రామీణ పరిధిలో ప్రకటిస్తే ఐచ్ఛికాల సమయంలో మార్చుకునే వారమని కొందరు వాపోతున్నారు. ఈ విషయంపై ఎస్ఈ వడ్లకొండ గంగాధర్‌ను సంప్రదించగా మొదట ఈ మూడు ప్రాంతాలను నగర పరిధిలోనివిగా పరిగణించిన విషయం నిజమేనన్నారు. సీఎండీ వరుణ్‌రెడ్డి గత బదిలీ సమయం నిబంధనలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించడంతో ఆ మూడు ప్రాంతాలను గ్రామీణం కింద లెక్కలోకి తీసుకున్నామన్నారు. కొత్తగా ఐచ్ఛికాలు(ఆప్షన్) ఎవరి నుంచి తీసుకోలేదని, శుక్రవారం ఇచ్చిన దరఖాస్తులను సీల్ చేసి పెట్టామని తెలిపారు.

మినహాయింపునకు అడ్డదారులు

విద్యుత్తు సంస్థ కార్మిక, ఇంజినీర్, కుల, మత సంఘాల నాయకులకు బదిలీ నుంచి మినహాయింపు ఇచ్చింది. ఆయా సంఘాల ప్రాంతీయ అధ్యక్షుడు, కార్యదర్శి ఇద్దరిలో ఎవరో ఒకరికి బదిలీ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఇలా 16 సంఘాలకు బదిలీ మినహాయింపునకు అవకాశమిచ్చారు. ఈ అవకాశాన్ని కొందరు దుర్వినియోగం చేసేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. అధ్యక్ష, కార్యదర్శుల పేర్లు బదిలీ జాబితాలో లేకపోవడంతో.. మరికొందరిని బదిలీ నుంచి తప్పించేందుకు వీరి పదవుల్లో వాళ్లను నియమించారు. ఆయా సంఘాల నాయకత్వాలు సైతం కొత్త వారికి నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఇలా బదిలీ నుంచి మినహాయింపు పొందేందుకు అడ్డదారులు తొక్కుతున్నారు. బదిలీ ప్రక్రియ సమయంలో కొత్తగా నియామకమవుతున్న అధ్యక్ష కార్యదర్శులకు మినహాయింపు ఇవ్వొద్దనే వాదన మిగతా ఉద్యోగుల్లో వినిపిస్తోంది. సంఘాల నాయకులు బదిలీల నుంచి తప్పుకుంటే సాధారణ ఉద్యోగులకు బదిలీ వేటు తప్పడంలేదని ఆరోపిస్తున్నారు.

అభివృద్ధి పనులకు ప్రత్యేక ఆసరా

రూ. 3.89 కోట్ల కేటాయింపు

న్యూస్‌టుడే, కరీంనగర్ కార్పొరేషన్

కరీంనగర్ నియోజకవర్గంలో గ్రామాలతోపాటు డివిజన్లలో పనులు చేసేందుకు 'ప్రత్యేక అభివృద్ధి' నిధులు మంజూరు అయ్యాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి 104 పనులకు రూ.3.98 కోట్లు కేటాయించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆమోదం తెలపడంతో అనుమతి లభించింది. నియోజకవర్గంలో కొత్తపల్లి, కరీంనగర్ గ్రామీణం పరిధిలో 50 పనులకు రూ.2.01 కోట్లు, నగరంలోని పలు డివిజన్లలో 54 పనులలో రూ.1.96 కోట్లు మంజూరు చేశారు.

నామినేషనా? టెండర్లా?

నియోజకవర్గానికి కేటాయించిన నిధుల ఉత్తర్వులను జిల్లా పంచాయతీరాజ్ అభివృద్ధి శాఖ, మిషన్ భగీరథ, నగరపాలక కమిషనర్, కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ పేరుతో జిల్లా ప్రణాళిక అధికారి పంపించారు. వీటిని ఏ ప్రాతిపదికన పనులు చేస్తారో వివరించలేదు. రూ.10 లక్షల నుంచి రూ.80 వేల వరకు చేపట్టే పనులు ఉన్నాయి. వీటిని నామినేషన్ ప్రకారం చేస్తారా? టెండర్లు నిర్వహిస్తారా? అనేది లేకపోవడంతో గమనార్హం. ఏది ఏమైనా ఈ నిధులతో చేపట్టే పనులు త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.



రంగులు, బొమ్మలు వేసే సప్తగిరికాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రహరీ

అత్యధికంగా వీటికే

పార్టీ కార్యకర్తలు సూచించిన చోటనే ఈ పనులు చేసుకునేలా అంచనాలు తయారు చేసి పంపించారు. సీసీ రహదారులు, హైమాస్ట్ వీధిదీపాలు, ఓపెన్‌జిమ్‌లు, బోర్‌వెల్, మురుగుకాలువలు, శ్మశానవాటిక, అంగన్‌వాడీ కేంద్రం భవనం, ప్యాచ్‌వర్క్ పనులు, సామాజిక భవన నిర్మాణాలు, ప్రభుత్వ పాఠశాల ప్రహరీలకు రంగులు, బొమ్మలు వేయడం వంటి పనులు ఉన్నాయి.

బాలలకు సాంస్కృతికోత్సవ పోటీలు

కరీంనగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: బాలల దినోత్సవం సందర్భంగా కోదూరి శాంతమ్మ స్మారక సాంస్కృతికోత్సవాలు నవంబరు 15న హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ కార్యదర్శి జె.చెన్నయ్య తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 6 నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులు కథ (రెండు పేజీలకు మించరాదు), వచన కవిత(20 పంక్తులకు మించకుండ), పద్య కవిత(5 పద్యాలు), చిత్ర లేఖనం ఒక బొమ్మను విద్యార్థులు తెలంగాణ సారస్వత పరిషత్తు, తిలక్‌రోడ్డు, అబిడ్స్, హైదరాబాద్-500001 చిరునామాకు పంపించాలని కోరారు. హైదరాబాద్‌లో అప్పటికప్పుడు వ్యాసరచన, వకృత్వం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం, ఏకపాత్రాభినయం నిర్వహించే పోటీల్లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. పేరు, ఊరు, జిల్లా, తరగతి, సెల్ నం., ఇతర వివరాలతో 9603727234 వాట్సప్ నంబర్‌కు ఈ నెల 20వ తేదీలోగా పంపాలన్నారు.

ఎమ్మెస్సీ రసాయన శాస్త్రం పరీక్ష ఫలితాల విడుదల

కరీంనగర్ కలెక్టరేట్ : శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో గత జులై, ఆగస్టు నెలల్లో నిర్వహించిన ఎమ్మెస్సీ(రసాయన శాస్త్రం) నాలుగో, రెండో సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల చేసినట్లు ఎస్‌యూ పరీక్షల నియంత్రణాధికారి డా.శ్రీరంగప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాలు www.satavahana.ac.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

జమ్మికుంట : ఆబాది జమ్మికుంట విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్వహణ పనులు ఆదివారం చేపడుతున్నామని ఏఈ సరేశ్వరాచారి తెలిపారు. జమ్మికుంట కృష్ణాకాలనీ, ఎంప్లాయిస్ కాలనీ, టీచర్స్‌కాలనీ, పత్తి మార్కెట్ ఏరియా, బస్టాండ్ ఏరియా, గాంధీచౌక్ ఏరియా, ఆబాది జమ్మికుంట పరిశ్రమల ప్రాంతం, జగ్గయ్యపల్లి. కోరపల్లిలో ఉదయం 10 గంటల నుంచి 11.30 దాకా విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని చెప్పారు.

బాణసంచా దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే: దీపావళి సందర్భంగా తాత్కాలిక పద్ధతిలో బాణసంచా విక్రయాల కోసం ఏర్పాటు చేసుకునే దుకాణాల నిర్వహణకు ఈనెల 12లోపు దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ప్రకటనలో తెలిపారు. నిర్దేశిత ప్రాంతాల్లో కాకుండా ప్రజలు నివసించే ప్రాంతాల్లో బాణాసంచా దుకాణాలు ఏర్పాటుకు అనుమతి ఉండదని తెలిపారు.


బతుకమ్మకు పూజ చేస్తున్న జిల్లా ఇంటర్ విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి

విద్యార్థినుల బతుకమ్మ ఆట

న్యూస్‌టుడే, యంత్రాంగం

జిల్లాలో పలు చోట్ల శనివారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కరీంనగర్ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యాధికారి జి.జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి సంబరాలను ప్రారంభించారు. విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు, సిబ్బంది బతుకమ్మలను ఆడుతూ అలరించారు. ప్రిన్సిపల్ ఎ.నిర్మల పాల్గొన్నారు. చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు అలరించారు. ప్రిన్సిపల్ శరత్‌బాబు, ప్రోగ్రాం అధికారి సవితారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు. పలు ప్రైవేటు కళాశాలలోనూ సంబరాలను నిర్వహించారు.


చొప్పదండిలో..


తిమ్మాపూర్: జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో..


తిమ్మాపూర్: వాగేశ్వరి ఇంజినీరింగ్‌లో..


హుజూరాబాద్: కిట్స్ ఇంజినీరింగ్‌లో..


జమ్మికుంట కాకతీయ జూనియర్ కళాశాలలో..

బల్దియా ఉద్యోగులకు కార్పొరేటర్ పండగ కానుక

కార్పొరేషన్, న్యూస్‌టుడే: బతుకమ్మ, దసరా పండగ సందర్భంగా నగరపాలక కార్యాలయంలో పని చేస్తున్న అటెండర్లకు, ఒప్పంద డ్రైవర్లకు 21వ డివిజన్ కార్పొరేటర్ జంగిలి సాగర్ నూతన వస్త్రాలను అందజేశారు. శనివారం కార్యాలయంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ పంపిణీ చేశారు.

కార్పొరేషన్ : టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో నగరపాలక సంస్థ కార్యాలయానికి ప్రథమ బహుమతి లభించింది. పోటీలో తీరొక్క పూలతో ఉద్యోగులు బతుకమ్మను పేర్చి ఆటపాటల్లో పాల్గొన్నారు. శనివారం నగర మేయర్ వై.సునీల్‌రావు, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ మహిళా ఉద్యోగులను అభినందించారు. అదనపు కమిషనర్ సువార్త, డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.


నూతన వస్త్రాలను పంపిణీ చేస్తున్న మేయర్ సునీల్‌రావు, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్

సద్దుల బతుకమ్మ, దసరా పండగలకు ఏర్పాట్లు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: సద్దుల బతుకమ్మ, దసరా పండగలకు రూ.2 కోట్లతో భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు నగర మేయర్ వై.సునీల్‌రావు అన్నారు. శనివారం 38వ డివిజన్ శ్రీహరినగర్‌లో రూ.12 లక్షలతో మూడు చోట్ల నిర్మించే సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. గిద్దెపెరుమాండ్ల గుడి, రాంనగర్ మార్క్‌ఫెడ్ రాంలీలాకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కార్పొరేటర్ కచ్చు రవి, డీఈఈ వెంకటేశ్వర్లు, ఏఈ గట్టు స్వామి, కాలనీవాసులు పాల్గొన్నారు.

మానకొండూర్ ఇన్‌ఛార్జి సీఐగా లక్ష్మీనారాయణ

మానకొండూర్ : మానకొండూర్ సీఐగా లక్ష్మీనారాయణ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన సీఐ సదన్‌కుమార్ దీర్ఘకాలిక సెలవులో వెళ్లడంతో తిమ్మాపూర్ సీఐ స్వామి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు. పని భారం అధికం కావడంతో ఆయన స్థానంలో ఇన్‌ఛార్జి సీఐగా లక్ష్మీనారాయణను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన జగిత్యాల సీసీఎస్‌లో పని చేస్తున్నారు.

ముగిసిన డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

కరీంనగర్ విద్యావిభాగం, న్యూస్‌టుడే: డీఎస్సీ-2024 ఉపాధ్యాయ ఉద్యోగాలకు మెరిట్ జాబితాలో ఎంపికైన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన కార్యక్రమం శనివారం ముగిసింది. జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ధన్గర్‌వాడీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. 1:3 పద్ధతిలో అభ్యర్థులను ఎంపిక చేసి వారి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. మొత్తం 620 మంది హాజరుకావాల్సి ఉండగా, 585 మంది హాజరైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు. కొలువులకు ఎంపిక చేసిన అభ్యర్థులకు 9న ముఖ్యమంత్రి నియామక పత్రాలను అందించనున్నారు.

‘అంతా రామమయం’ కవితా సంకలనం ఆవిష్కరణ



కరీంనగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: రుద్రమ సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో డా.అడువాల సుజాత సంపాదకత్వంలో వెలువడిన ‘అంతా రామమయం’ బడి పిల్లల కవితా సంకలనాన్ని శనివారం కరీంనగర్ ఫిలింభవన్‌లో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జీవీ.శ్యాంప్రసాద్ లాల్, నేషనల్ బుక్ ట్రస్ట్ సంపాదకులు డా.పత్తిపాక మోహన్ కలిసి ఆవిష్కరించారు. మామిడాల పల్లి పాఠశాల విద్యార్థులు స్ఫూర్తితో కవితలు రాయడం గొప్ప పరిణామమని శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. స్తంభంకాడి గంగాధర్ పుస్తక సమీక్ష చేశారు. అనంతోజు పద్మశ్రీ సభా సమన్వయం చేయగా కార్యక్రమంలో సాహితీ గౌతమి అధ్యక్షుడు నంది శ్రీనివాస్, జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు గాజుల రవీందర్, పుస్తక సంపాదకురాలు డా.అడువాల సుజాత, డా.గండ్ర లక్ష్మణ్‌రావు, కల్వకుంట రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


ఆలయ అభివృద్ధికి విరాళం

కరీంనగర్ సాంస్కృతికం : ప్రముఖ సాహితీవేత్త డా.గండ్ర లక్ష్మణ్‌రావు రచించిన లక్ష్మీ నరసింహ శతకాన్ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ జీవీ.శ్యాంప్రసాద్ లాల్ ఆవిష్కరించారు. గంగాధర మండలం కోట్ల నర్సింహులపల్లెలోని కోట్ల లక్ష్మీనరసింహ స్వామి రాసిన శతకాన్ని ఆ స్వామి సన్నిధిలోనే ఆవిష్కరించారు. మొత్తం 60 మంది కవులు పాల్గొన్నారు. ప్రవాసాంధ్రులు బి.వి.రావు ఆలయ అభివృద్ధి కోసం రూ.50 వేలు విరాళంగా అందించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మానకొండూర్ : ఈదులగట్టెపల్లికి చెందిన ఏడేళ్ల బాలుడు సాయి కుమార్ శుక్రవారం అగ్ని ప్రమాదంలో మృతి చెందగా శనివారం ఆ బాలుడి కుటుంబాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. కరీంనగర్‌లోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో ఉన్న మృతదేహాన్ని చూసి కుటుంబసభ్యులతో మాట్లాడారు.

జపాన్ పర్యటనకు నవోదయ విద్యార్థి


రిత్విక్‌రెడ్డి

చొప్పదండి : జవహర్ నవోదయ విద్యాలయంలో 12వ తరగతి చదువుతున్న పి.రిత్విక్‌రెడ్డి జపాన్‌లో ఈనెల 18-26 వరకు జరిగే ‘సకుర సైన్స్ ప్రాజెక్టు’కు ఎంపికైనట్లు ప్రధానాచార్యులు పి.మంగతాయారు తెలిపారు. ఆ దేశంలోని పలు విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలను సందర్శించి పలు విషయాలు తెలుసుకునే అవకాశముంటుందని పేర్కొన్నారు.

నూతన వరి వంగడాలపై దృష్టి సారించాలి


శంకరపట్నం : రైతులు నూతన వరి వంగడాలపై దృష్టి సారించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వరి ప్రధాన శాస్త్రవేత్త దామోదర రాజు, తెగుళ్ల ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్‌బాబు అన్నారు. శంకరపట్నం మండలం చింతలపల్లి గ్రామంలో శనివారం చిరు సంచుల దశలో ఉన్న వరి రకం కెఎన్ఎం-12368 సాగుపై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, డాక్టర్ మహేశ్, ఆత్మ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యుడు వంగల వెంకట్‌రెడ్డి, మానకొండూర్ ఏడీఏ శ్రీధర్, కూనారం వరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త శ్రీధర్ సిద్ధి పాల్గొన్నారు.


అండర్ ట్రయల్ ఖైదీలతో మాట్లాడుతున్న కరీంనగర్ మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి డి.వెంకటేష్, న్యాయమూర్తులు

ఉపకారాగారాన్ని సందర్శించిన జడ్జిలు

హుజూరాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే : హుజూరాబాద్ ఉప కారాగారాన్ని శనివారం కరీంనగర్ మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి డి.వెంకటేష్, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి కె.వెంకటేష్ సందర్శించారు. వంటగది, రికార్డులను పరిశీలించి జైలు సిబ్బందితో మాట్లాడారు. భోజన నాణ్యతపై అండర్ ట్రయల్ ఖైదీలతో వారు మాట్లాడి వివరాలు తెలుసుకొన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.అలేఖ్య, రెండో అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జి.స్వాతి, ఉప కారాగారం పర్యవేక్షణాధికారి దేవేందర్ పాల్గొన్నారు.

లారీ ఢీకొని యువకుడి దుర్మరణం


రమేష్‌రెడ్డి

తిమ్మాపూర్ : లారీ ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. తిమ్మాపూర్ మండలం పోరండ్లకు చెందిన రావుల రమేష్ రెడ్డి (34) కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు కారు షోరూంలో సేల్స్‌మెన్‌గా పని చేస్తున్నారు. పని నిమిత్తం శనివారం రాత్రి పోరండ్ల నుంచి కరీంనగర్‌కు బయల్దేరిన రమేష్ అల్గునూర్ వద్ద ఆగాడు. కాలి నడకన రోడ్డు దాటేందుకు యత్నిస్తుండగా కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ అతడిని ఢీకొట్టి వెళ్లిపోయింది. తీవ్ర గాయాలపాలయిన రమేష్ రెడ్డి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఎల్ఎండీ ఎస్సై వివేక్‌ను సంప్రదించగా తమకె లాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

శంకరపట్నం : రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వీణవంక మండలం గన్ముక్ల గ్రామానికి చెందిన మిడిదొడ్డి సమ్మయ్య (55) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కేశవపట్నం ఎస్సై రవి కథనం ప్రకారం.. వీణవంక మండలం గన్ముక్ల గ్రామానికి చెందిన మిడిదొడ్డి మల్లయ్య, మిడిదొడ్డి సమ్మయ్య ఈ నెల 1న ద్విచక్ర వాహనంపై హుజూరాబాద్ నుంచి వస్తుండగా శంకరపట్నం మండలంలోని ఆముదాలపల్లి, మెట్‌పల్లి గ్రామాల మధ్యలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడింది. వెనకాల కూర్చొన్న సమ్మయ్యకు తీవ్ర గాయాలవగా వరంగల్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి సమ్మయ్య మృతి చెందాడు. సమ్మయ్య కుమార్తె నవ్య ఫిర్యాదు మేరకు మిడిదొడ్డి మల్లయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

శంకరపట్నం : హుస్నాబాద్‌కు చెందిన సుజార్తి రాజు హుజూరాబాద్ నుంచి కరీంనగర్ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. కేశవపట్నం వంతెన వద్ద నిలిచి ఉన్న వరికోత యంత్రాన్ని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని బ్లూకోల్ట్స్ పోలీసులు పరిశీలించారు.

అట్రాసిటీ కేసు నమోదు

గన్నేరువరం : గుండ్లపల్లికి చెందిన అనిల్‌ను కులం పేరుతో దూషించడమే కాకుండా ద్విచక్ర వాహనం ధ్వంసం చేసిన సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం దేవక్కపల్లికి చెందిన కరివేద సంపత్ రెడ్డి, పుట్ట కుమార్‌లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు గన్నేరువరం ఎస్సై నరేశ్ తెలిపారు.


బాలికల జట్టు

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ద్వితీయ స్థానం

కరీంనగర్ క్రీడా విభాగం, న్యూస్‌టుడే: నారాయణపేట జిల్లా కోస్గి మండలంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-17 బాలబాలికల హ్యాండ్‌బాల్ పోటీల్లో కరీంనగర్ జిల్లా బాలబాలికల జట్లు ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాయి. బాలికల జట్టు ఆదిలాబాద్ జట్టుతో, బాలుర జట్టు మహబూబ్‌నగర్‌తో తలపడి రెండో స్థానంలో నిలిచాయి. పోటీల్లో కరీంనగర్ జిల్లా బాలికల జట్టుకి కోచ్‌గా భాను, మేనేజర్‌గా రాజ్‌కుమార్, బాలుర జట్టు కోచ్‌గా కరిగేటి శ్రీనివాస్, మేనేజర్‌గా రాకేశ్‌లు వ్యవహరించారు. టోర్నమెంట్ అబ్జర్వర్‌గా జి.శ్రీను వ్యవహరించారు. కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి సి.హెచ్ జనార్దన్‌రావు, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వేణుకుమార్ తదితరులు అభినందించారు.

రెజ్లింగ్‌లో తృతీయ స్థానం

కరీంనగర్ క్రీడా విభాగం, న్యూస్‌టుడే: పాఠశాలల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి అండర్-17 బాలికల రెజ్లింగ్ ఛాంపియన్ షిప్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తృతీయ స్థానంలో నిలిచింది. నారాయణపేట జిల్లా ధన్వాడలో జరిగిన పోటీల్లో అండర్-14 టి.కారుణ్య (39 కిలోల విభాగం), బి.శ్రీక్ష (57 కిలోలు) రజత పతకాలు, ఈ.మధుప్రియ (30 కిలోలు), ఎం.రచనలు (36 కిలోలు) కాంస్య పతకాలు సాధించారు. అండర్-17లో కె.శృతి (69 కిలోలు) రజత, పి.శ్రీహర్ష (57 కిలోలు) కాంస్య పతకాలు సాధించారు. అండర్-19లో సంజన (55 కిలోలు) కాంస్య పతకం సాధించారు. వీరిని తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం, జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి అభినందించారు.


కోచ్‌తో రెజ్లింగ్ క్రీడాకారులు

బాక్సింగ్ పోటీలకు అయిదుగురు ఎంపిక

కరీంనగర్ కొత్తపల్లి : హైదరాబాద్‌లో ఈనెల 5, 6న జరుగుతున్న రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు కరీంనగర్ పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు పి.రచన, నక్షత్ర, నిధి, తనిష్‌రాజ్, సేత్రిమిత్‌రెడ్డి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ తెలిపారు. వీరిని పాఠశాల ఛైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు అభినందించారు.

ఎస్‌జీఎఫ్ క్రికెట్‌కు..

కరీంనగర్ కొత్తపల్లి : గద్వాల్‌లో ఈనెల 8న జరగనున్న రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ క్రికెట్ పోటీలకు స్థానిక సెయింట్ జార్జ్ (సీబీఎస్ఈ) పాఠశాల విద్యార్థి దీక్షిత్ ఎంపికైనట్లు పాఠశాల ఛైర్మన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి తెలిపారు. పాఠశాల ఛైర్మన్ ఫాతిమారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లా స్థాయి క్రీడలకు..

శంకరపట్నం (సైదాపూర్) : సైదాపూర్ మండలం సోమారం ఆదర్శ పాఠశాలలో చదువుతున్న 30మంది విద్యార్థులు వివిధ క్రీడా పోటీలకు ప్రాతినిధ్యం వహించి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సంపత్‌కుమార్ తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు.

సీపీఎల్ క్రికెట్ క్రీడలు ప్రారంభం

చిగురుమామిడి : చిగురుమామిడి మండల కేంద్రంలో శనివారం సీపీఎల్ క్రికెట్ పోటీలను భారాస నాయకులు శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. తిరుపతి, అంజయ్య క్రీడాకారులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ రెఫరీలుగా జిల్లావాసులు


ప్రభాకర్, వెంకటేష్

కరీంనగర్ క్రీడా విభాగం : హైదరాబాద్‌లో ఈనెల 3 నుంచి 7 వరకు జరుగుతున్న జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో రెఫరీలుగా కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రభాకర్, వెంకటేష్‌లు వ్యవహరిస్తున్నట్లు రాష్ట్ర అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్‌కుమార్ తెలిపారు. వీరిని జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌రావు, లక్ష్మణ్, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మహిపాల్, జనార్దన్‌రెడ్డి, డీవైఎస్‌వో శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు.



సమ్మేళనంలో చదువు నేర్పిన ఉపాధ్యాయులతో విద్యార్థులు

అపూర్వ సమ్మేళనం

కరీంనగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: కరీంనగర్ గ్రామీణ మండలం మొగ్దుంపూర్‌లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1988-99 పదోతరగతి పూర్వ విద్యార్థులు శనివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఉపాధ్యాయులను సన్మానించారు.

దళితబంధు బాధితులకు అండగా ఉంటాం

వీణవంక,న్యూస్‌టుడే : దళితబంధు రెండో విడత లబ్ధిదారులకు అండగా ఎమ్మార్పీఎస్ ఉంటుందని ఆ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌ఛార్జి ఇంజం వెంకటస్వామి అన్నారు. వీణవంకలో దళిత బంధు రెండో విడత లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు.

దేశంలో మహిళలకు రక్షణ కరవు


మాట్లాడుతున్న మైథిలి

చైతన్యపురి: దేశంలో మహిళలకు రక్షణ కరవైందని, పురుషులతో సమానమైన జీవితాన్ని గడిపే అవకాశం లేకుండా పోయిందని ఎల్ఐసీ మహిళా ఉద్యోగుల సమన్వయ కమిటీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ వి.మైథిలి అన్నారు. ఎల్ఐసీ ఉద్యోగ సంఘం బీమా సంస్థ ఎంప్లాయిస్ యూనియన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక కట్టరాంపూర్‌లోని జరిగిన మహిళా ఉద్యోగుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా జి.వాణి, కోకన్వీనర్‌గా బి బాలసుధారాణి, సభ్యులు ఆర్ శ్రీలత తదితరులను ఎన్నుకున్నారు. మహిళ కమిటీ సభ్యులు ఆర్ శ్రీలత, ఉపాధ్యక్షులు పి.సుజాత, కరీంనగర్ డివిజన్ అధ్యక్షులు ఎ.రామ్మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఉద్యోగుల నిరసన



భగత్‌నగర్, న్యూస్‌టుడే: యాదాద్రి విద్యుత్తు ఉత్పత్తి కేంద్ర నిర్వహణను ప్రైవేట్‌కు ఇవ్వొద్దని, రామగుండం థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రంలో సింగరేణి కాలరీస్‌కు భాగస్వామ్యం కల్పించొద్దంటూ తెలంగాణ విద్యుత్తు ఉద్యోగుల ఐకాస ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్‌లోని ఎస్ఈ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. నాయకులు రఘు, భాస్కర్, శ్రీనివాస్, సంపత్ కుమార్, స్వామి, సుధీర్, కిరణ్, శ్రీనివాస్, రఘుపతి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.


కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో..

కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామికి ఘన నివాళి

సుభాష్‌నగర్, న్యూస్‌టుడే : కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతిని శనివారం జిల్లాలో పలు చోట్ల నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో వెంకటస్వామి చిత్రపటానికి డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్‌రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి పురుమల్ల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. బల్దియా కార్యాలయంలో మేయర్ వై.సునీల్‌రావు, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, కార్పొరేటర్లు నివాళులర్పించారు.

బీసీలు ఏకతతో ముందుకు సాగాలి

శంకరపట్నం, న్యూస్‌టుడే : బీసీలు ఏకతతో ముందుకు సాగాలని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ అన్నారు. శంకరపట్నం మండలం వంకాయగూడెంలో శనివారం బీసీ ఆత్మీయ సదస్సు నిర్వహించారు. బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి అభిలాష్‌గౌడ్, నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య స్పృహతో ఆహార మార్పు

సంప్రదాయ పదార్థాలకు పెరిగిన ప్రాధాన్యం



రాగి జావ

ఆధునిక జీవనంలో అనారోగ్యాలతో సతమతమవుతున్న ఉమ్మడి జిల్లా వాసులు ఆహారపు అలవాట్లు మార్చుకుంటున్నారు. సంప్రదాయ ఆహారం మేలని రాగి, జొన్న జావ, గటుక, చిరుధాన్యాలు, మొలకెత్తిన తృణ ధాన్యాలు వంటి వాటిని ఉదయం, సాయంత్రం ఆహారంగా తీసుకుంటున్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా వాటికి డిమాండ్ పెరుగగా, విక్రయ కేంద్రాలు కూడా విరివిగా అందుబాటులోకి వస్తున్నాయి. ఉదయం అల్పాహారంగా వీటిని తీసుకుంటున్నవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది..

న్యూస్‌టుడే- కరీంనగర్ విద్యావిభాగం

☛ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని వయసుల వారు ఆహారం, ఆరోగ్యంపై దృష్టి పెడుతున్నారు. సంప్రదాయ రుచులను ఆస్వాదిస్తున్నారు.

☛ ఉదయం వేళ అల్పాహారం స్థానంలో రాగి జావ, జొన్న గట్క, అలోవెరా, క్యారెట్, బీట్‌రూట్ జ్యూస్ తదితరాలు తీసుకునేవారు పెరుగుతున్నారు. ఉదయపు నడక, వ్యాయామాలు పూర్తి చేసి ఈ ఆహారాన్ని ఆస్వాదిస్తున్నారు.

☛ రాత్రి వేళల్లో చాలా మందికి జొన్న రొట్టె ఇష్టమైన ఆహారంగా మారిపోయింది.

☛ అధిక బరువును తగ్గించేందుకు, శక్తికి, ఎముకల బలానికి, మధుమేహ నియంత్రణకు, కొవ్వును తగ్గించేందుకు ఈ ఆహారం దోహదపడుతుందని చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు.

☛ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రధాన మైదానాలు, రహదారుల పక్కన ప్రత్యేకంగా వీటి విక్రయ కేంద్రాలు విరివిగా వెలిశాయి. సుమారు రెండు వందల కేంద్రాలు ఉన్నట్లు విక్రయదారులు పేర్కొంటున్నారు.

☛ నిత్యం ఒక్కో కేంద్రంలో జావ, గటుక కోసం 150 మంది వరకు వస్తున్నారని నిర్వాహకులు తెలుపుతున్నారు. వ్యాయామం చేసేవారే కాకుండా ఉద్యోగులు, గృహిణులు వీటిని తీసుకోవడం పెరుగుతోంది.

☛ మొలకెత్తిన తృణ ధాన్యాలను నిత్య ఆహారంలో భాగంగా చేసుకుంటున్నారు. దీంతో విక్రయాలు పెరుగుతున్నాయి.



గటుక

చిరుధాన్యాలతో అల్పాహారం

నూనెతో తయారు చేసిన అల్పాహారం ఆరోగ్యానికి హాని చేస్తుందని భావిస్తున్నవారు చిరుధాన్యాలతో చేస్తున్న అల్పాహారం వైపు మొగ్గు చూపుతున్నారు. జిల్లా వ్యాప్తంగా పలు టిఫిన్ సెంటర్ల వారు వాటిని రుచికి తగ్గట్టుగా తయారు చేసి విక్రయిస్తున్నారు. కొర్రల ఉప్మా, రాగులతో ఇడ్లీ, దోశ, ఉప్మా, మిల్లెట్ దోశ తదితరాలు తయారు చేస్తున్నారు. పీచు, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం వాటిల్లో ఎక్కువగా ఉండటం కొవ్వు శాతం తక్కువ కావడంతో మధుమేహం, అధిక బరువుతో బాధపడుతున్న వారు ఈ అల్పాహారం తీసుకునే సంస్కృతి పెరిగింది.



కరీంనగర్‌లోని ఓ రాగి జావ కేంద్రం వద్ద సందడి

విభిన్న రకాల జ్యూస్‌లు..

వివిధ రకాల జ్యూస్‌ల అమ్మకాలు విపరీతంగా పెరిగాయి. మునగాకు, బూడిద గుమ్మడి, సొరకాయ, బీట్‌రూట్, క్యారెట్, గోధుమ గడ్డి, కలబందలతో జ్యూస్‌లు తయారు చేసి విక్రయించే కేంద్రాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వెలిశాయి. వీటిల్లో అధికపోషక విలువలు ఉండటం, ఊబకాయాన్ని, వివిధ రకాల రుగ్మతల నివారణకు ఇవి ఉపకరిస్తున్నాయని భావిస్తుండటంతో గిరాకీ పెరిగింది. 35 ఏళ్ల పైబడిన వారి నుంచి వృద్ధుల వరకు నిత్యం వాటిని తీసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలోని నగరాలు, పట్టణాల్లో 10 వరకు వాటి విక్రయ కేంద్రాలు ఉండగా, ఒక్కో కేంద్రంలో 50 నుంచి 80 గ్లాసుల వరకు జ్యూస్‌లు విక్రయిస్తున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు.



కలబంద జ్యూస్

ఆస్తి కోసం దారుణ హత్య

తల్లిదండ్రులతో కలిసి అన్నను చంపిన తమ్ముడు



రాజు

హుజూరాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆస్తి కోసం కన్నేసిన తమ్ముడు అన్నను అడ్డు తొలగించుకుంటేనే తాను భూమి పొందొచ్చని భావించాడు.. తల్లిదండ్రులు కూడా అతనికి సహకరించారు.. దీంతో కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం రాజపల్లిలో శుక్రవారం రాత్రి నోముల రాజు (35)ను అయినవారే దారుణంగా హత్య చేశారని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. రాజపల్లికి చెందిన నోముల చంద్రయ్య, ఎల్లమ్మ దంపతులకు నోముల రాజు (35), అంజి ఇద్దరు కుమారులు. అవివాహితుడైన రాజు స్థానికంగా ఉంటూ వృత్తి రీత్యా డ్రైవర్‌గా పని చేసుకుంటూ కుటుంబానికి చెందిన మూడున్నర ఎకరాల పొలంలో వ్యవసాయ పనులు చూసుకునేవారు. అంజికి వివాహం కాగా, కొంతకాలం హైదరాబాద్‌లో కారు నడుపుకొంటూ జీవించాడు. కొద్ది రోజుల క్రితం హుజూరాబాద్‌కు వచ్చి ఉంటున్నాడు. చెడు వ్యసనాలకు బానిసై అప్పులు చేసిన అతను వ్యవసాయ భూమి తనకు ఇవ్వాలని రాజుతో ఇటీవల తరచూ గొడవకు దిగుతున్నాడు. రాజు ఒప్పుకోకపోయేసరికి కక్ష పెంచుకున్నాడు. రాజును హత్య చేస్తే ఆస్తి మొత్తం తనకే దక్కుతుందని భావించి తల్లిదండ్రులతో కలిసి కుట్ర పన్నాడు. శుక్రవారం రాత్రి రాజు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో కర్రతో తలపై మోది చంపాడు. శనివారం తెల్లవారుజామున రాజు నిద్రలేవడం లేదని తల్లిదండ్రులు ఇరుగుపొరుగు వారిని పిలిచారు. మంచంపై అతను చనిపోయినట్లు కనిపించటంతో గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ తిరుమల్‌గౌడ్, ఎస్సై మహ్మద్ యూనుస్ అలీలు సంఘటన స్థలాన్ని పరిశీలించడంతోపాటు కుటుంబసభ్యులు, గ్రామస్థులతో మాట్లాడారు. విచారణలో కుటుంబంలో గొడవలు జరుగుతున్నట్లు గుర్తించారు. క్లూస్ టీం వేలిముద్రలను సేకరించింది. రాజును తమ్ముడు అంజి, తల్లిదండ్రులు చంద్రయ్య, ఎల్లమ్మలు కలిసి బలమైన ఆయుధంతో తలపై కొట్టి హత్య చేసి ఉంటారనే అనుమానం ఉందని పంచాయతీ కార్యదర్శి కృపారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అంజి, రాజు తల్లిదండ్రులను విచారించగా కర్రతో కొట్టి చంపినట్లు వెల్లడించారని ఏసీపీ తెలిపారు. ఈ మేరకు అంజి, చంద్రయ్య, ఎల్లమ్మలను శనివారం రాత్రి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

బావను హతమార్చి వరదకాలువలో పడేసిన బావమరింది

కోరుట్ల, న్యూస్‌టుడే: చెల్లె, కోడలుకు ఆపద పొంచి ఉందని భావించి బావను బావమరిదే హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే యత్నం చేశాడు. పోలీసులు అనుమానితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా హత్య విషయం బయటపడింది. కోరుట్లలో మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు శనివారం వివరాలు వెల్లడించారు. కథలాపూర్ మండలం చింతకుంటకు చెందిన నేతుల మల్లేశం 2015లో కన్న కుమారుడిని హత్య చేయగా కోరుట్ల కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. గతేడాది జైలు నుంచి విడుదలైన ఆయన భార్య లావణ్య, కూతురును వేధిస్తూ చంపుతానని బెదిరిస్తున్నాడు. చెల్లె, కోడలుకు అతనితో ఆపద ఉందని భావించి బావను హత్యచేయాలని భూషణ్‌రావుపేటకు చెందిన భూపతి గంగారాం నిర్ణయించుకున్నాడు. ఈ నెల 1న మల్లేశంకు ఫోన్ చేసి ఇంటికి పిలిపించుకొని మద్యం తాగించాడు. అనంతరం మెట్‌పల్లి మండలం వెల్లుల్ల శివారులో విందు ఉందని చెప్పి అక్కడికి తీసుకెళ్లి మద్యం తాగారు. రాత్రి ఇంటికి తిరిగొచ్చే క్రమంలో దుంపేట వరద కాలువ వద్ద మళ్లీ మద్యం తాగారు. మల్లేశం మద్యం మత్తులో ఉండగా గంగారాం బండరాయితో తలపై మోదడంతో పాటు వంతెన గోడకు బలంగా బాదాడు. మృతదేహాన్ని కాలువలో పడేసి వాహనాన్ని కిందపడేసి పరారయ్యాడు. వరద కాలువ వంతెన వద్ద మల్లేశం ద్విచక్ర వాహనం పడి ఉండడంతో పాటు కనిపించడం లేదని ఆయన సోదరుడు రాజమల్లయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గంగారాంపై అనుమానంతో 4న అదుపులోకి తీసుకొని విచారించగా హత్య విషయం, కారణాలను వెల్లడించారు. మృతదేహం మేడిపల్లి మండలం విలయతాబాద్ వద్ద లభించిందని, హత్యలో గంగారాంతో పాటు ఇంకెవరైనా పాలుపంచుకున్నారా అని దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ తెలిపారు. సీఐ సురేష్‌బాబు, కథలాపూర్ ఎస్సై నవీన్‌కుమార్ ఉన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు

తుది దశకు డీఎస్సీ-2008 ధ్రువపత్రాల పరిశీలన

కరీంనగర్ విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఒప్పంద పద్ధతిలో ఎస్జీటీల నియామకాలకు జిల్లా విద్యాశాఖ చేపట్టిన ఉమ్మడి జిల్లాలోని డీఎస్సీ 2008 బాధిత అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన తుది దశకు చేరుకుంది. జిల్లా విద్యాశాఖ ఉమ్మడి జిల్లాలోని 186 మంది జాబితాను ప్రకటించింది. జాబితాలో పేర్లు ఉన్న వారిలో చాలామంది వేర్వేరు కారణాలతో ధ్రువపత్రాల పరిశీలనకు రాలేదు. ఆదివారం కూడా ధ్రువపత్రాల పరిశీలన చేపడతామని అధికారులు తెలిపారు.



డీఈవో కార్యాలయం ముందు జాబితాలో పేర్లు లేని అభ్యర్థులు

96 మంది మాత్రమే హాజరు..

జిల్లా విద్యాశాఖ గత నెల 27 నుంచి శనివారం వరకు నిర్వహించిన ధ్రువీకరణపత్రాల పరిశీలనకు మొత్తం 96 మంది అభ్యర్థులు హాజరైనట్లు సంబంధిత అధికారులు చెప్పారు. మిగిలిన 90 మంది అభ్యర్థులు హాజరుకాలేకపోవడంపై అధికారులు విస్మయం వ్యక్తంచేశారు. పదో తరగతి మార్కుల మెమోలు, స్టడీ సర్టిఫికెట్లు వారి వద్ద లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. పరిశీలనకు హాజరుకాలేని పలువురు డూప్లికేట్ మార్కుల మెమో కోసం రాష్ట్ర విద్యాశాఖకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయం వద్ద మెమోల కోసం నిరీక్షిస్తున్నారని కొందరు తెలిపారు. వీరికి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఈ విషయంలో అధికారులు సానుకూలంగా ఉన్నారు.

తమకూ న్యాయం చేయాలి

ధ్రువీకరణపత్రాల పరిశీలనకు జిల్లా విద్యాశాఖ ప్రకటించిన జాబితాలో అర్హులైన తమ పేర్లు లేవని, తమకు న్యాయం చేయాలని 8 మంది (పాత మెరిట్ జాబితాలో ఉన్నవారు) ఆందోళన వ్యక్తం చేశారు. కేబినెట్ సబ్‌కమిటీ సభ్యులుగా ఉన్న మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు ఈ విషయంలో చొరవ చూపి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

ఛాంపియన్‌గా కరీంనగర్ క్రికెట్ జట్టు

కరీంనగర్ క్రీడా విభాగం, న్యూస్‌టుడే: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌లో జరిగిన అంతర్ జిల్లాల అండర్-19 క్రికెట్ టోర్నమెంట్‌లో కరీంనగర్ జట్టు ఛాంపియన్స్‌గా నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్లో కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లా జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మహబూబ్‌నగర్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 240 పరుగులు సాధించింది. కరీంనగర్ జట్టు 49.5 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. విగ్నేష్ 53 (నాటౌట్), ఖమ్రాన్ 50, రిత్విక్ 29 పరుగులతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. మ్యాన్ ఆఫ్ ది ఫైనల్స్, మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా విగ్నేష్ ఎంపికైనట్లు జిల్లా జట్టు మేనేజర్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి.మనోహర్‌రావు తెలిపారు. క్రీడాకారులను జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.ఆగంరావు, ఉపాధ్యక్షుడు వై.మహేందర్‌గౌడ్, సి.హెచ్.అజిత్‌కుమార్, విద్యాసాగర్‌రావులు నగదు బహుమతులు అందించి క్రీడాకారులను ప్రోత్సహించి అభినందించారు.



బహుమతి అందుకుంటున్న జిల్లా క్రీడాకారులు

ఈనాడు సినిమా

ముంబయిలో 'వార్ 2' సన్నాహాలు


ఎన్టీఆర్

'దేవర' విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు కథానాయకుడు ఎన్టీఆర్. ఇప్పుడీ ఉత్సాహంలోనే 'వార్ 2' కోసం రంగంలోకి దిగేందుకు సమాయత్తమవుతున్నారు. ఆయన.. హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. యశ్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ సినిమా కోసం తారక్‌పై ఇప్పటికే ఓ షెడ్యూల్‌ను పూర్తి చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడాయన మళ్లీ ఈ చిత్ర సెట్లోకి అడుగు పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఈ నెల రెండో వారం నుంచి ఈ చిత్ర కొత్త షెడ్యూల్ చిత్రీకరణ మొదలు కానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కాగా, మూడో వారం నుంచి తారక్ రంగంలోకి దిగనున్నట్లు బాలీవుడ్ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. దీనికోసం ముంబయిలోనే ఓ సెట్‌ను సిద్ధం చేస్తున్నారని.. అందులోనే ఎన్టీఆర్ - హృతిక్‌లపై ఓ పాట తెరకెక్కిస్తారని ప్రచారం సాగుతోంది. నవంబరు నుంచి మళ్లీ యాక్షన్ షెడ్యూల్ ప్రారంభించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ యాక్షన్ థ్రిల్లర్ వచ్చే ఏడాది తెరపైకి రానుంది.

'దేవర 2' ఎప్పుడంటే..

'దేవర: పార్ట్ 1'కు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తుండటంతో రెండో భాగంపై అంచనాలు రెట్టింపవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఎన్టీఆర్ 'దేవర: పార్ట్ 2' ఎప్పుడు మొదలవుతుందన్న అంశంపై స్పందించారు. "దేవర 1' చిత్రీకరణ సమయంలోనే పార్ట్2లోని కొన్ని సన్నివేశాలు షూట్ చేశాం. "దేవర' తొలి భాగం విజయం సాధించడంతో మాపై బాధ్యత పెరిగింది. ఈ చిత్రం కంటే సీక్వెల్ ఇంకా బాగుంటుంది. అందుకే దీన్ని ప్రేక్షకులకు మరింత నచ్చేలా తీర్చిదిద్దేందుకు కొంత సమయం తీసుకోవాలనుకుంటున్నాం. ఇప్పటికే దీనికి సంబంధించిన కథ సిద్ధమైంది. దానికి మెరుగులు దిద్దాలి. ఈ చిత్రం కోసం కొరటాల శివ ఎంతో కష్టపడ్డారు. అందుకే తనని ఓ నెలన్నర పాటు విశ్రాంతి తీసుకోమని చెప్పా. ఆయన మళ్లీ హాలీడే నుంచి తిరిగొచ్చాక రెండో భాగం పనులు ప్రారంభిస్తాం" అన్నారు ఎన్టీఆర్.

మనిషిలో ఆశ సావనంతవరకూ నా యాపారానికి సావుండదు


కరుణ కుమార్, రజనీ తాళ్లూరి, వరుణ్ తేజ్, విజేందర్ రెడ్డి

"మనకి ఏది అవసరమో అదే ధర్మం" అంటున్నారు వరుణ్ తేజ్. ఇప్పుడాయన హీరోగా కరుణ కుమార్ తెరకెక్కిస్తున్న చిత్రం 'మట్కా'. రజనీ తాళ్లూరి, విజేందర్ రెడ్డి తీగల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి కథానాయికలు. నవీన్ చంద్ర, అజయ్ ఘోష్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా నవంబరు 14న రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం విజయవాడలో ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. ఈ ప్రచార చిత్రంలో వరుణ్ నాలుగు కోణాల్లో సాగే పాత్రలో అలరించారు. "విశాఖపట్నం అంటే ఒకటి సముద్రం గుర్తుకు రావాలి.. లేదా ఈ వాసు గుర్తుకు రావాలి", "మనిషిలో ఆశ సావనంత వరకు నా యాపారానికి సావుండదు" అంటూ టీజర్‌లో వరుణ్ పలికిన సంభాషణలు ఆసక్తి రేకెత్తించేలా ఉన్నాయి. ఈ సందర్భంగా హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ.. "టీజర్ అందరికీ నచ్చిందనే అనుకుంటున్నా. నన్ను చాలా మంది 'గద్దలకొండ గణేష్'లాంటి చిత్రాలు మళ్లీ చేయట్లేదేంటని అడుగుతుంటారు. నా నుంచి అలాంటి సినిమా ఎదురు చూస్తున్న వాళ్ల కోసమే ఈ 'మట్కా'. 1960-80ల మధ్య కాలం నాటి వైజాగ్ నేపథ్యంలో సాగే కథగా ఉంటుంది" అన్నారు. కార్యక్రమంలో రజనీ తాళ్లూరి, కిశోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంగన త్రిపాత్రాభినయం?


కంగన

'తను వెడ్స్ మను'.. బాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని చిత్రమిది. ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో కంగనా రనౌత్, ఆర్.మాధవన్ జంటగా కనిపించి తను, మను పాత్రల్లో చేసిన సందడి ప్రేక్షకులను మెప్పించింది. ఆనంద్ ఎల్ రాయ్ తెరకెక్కించిన ఈ చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన 'తను వెడ్స్ మను రిటర్న్స్' మంచి విజయాన్ని అందుకుంది. ఇటీవలే ఈ సిరీస్‌లో 'తను వెడ్స్ మను 3'ను తెరకెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు దర్శకుడు. తాజాగా దీని గురించి ఓ ఆసక్తికర విషయం బయటికొచ్చింది. ఈ రాబోయే చిత్రంలో కంగన త్రిపాత్రాభినయం చేయబోతున్నట్లు సమాచారం. "కంగన తొలి సారి తన కెరీర్‌లో మూడు భిన్నమైన పాత్రల్లో కనిపించడానికి చాలా ఉత్సాహంగా ఉంది. ప్రస్తుతం దర్శకుడు స్క్రిప్ట్‌ను పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ మూడో భాగాన్ని మరింత వినోదాత్మకంగా తీర్చిదిద్దుతున్నారు. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నార'ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

'ఖడ్గం'లాంటి చిత్రాన్ని మళ్లీ తీయలేం: శ్రీకాంత్


కృష్ణవంశీ, శ్రీకాంత్

"ఎన్ని తరాలు మారినా సరే దేశ భక్తి చిత్రాలన్నింటిలో 'ఖడ్గం' గొప్ప చిత్రంగా ఉంటుంద"న్నారు నటుడు శ్రీకాంత్. ఆయన.. రవితేజ, ప్రకాశ్‌రాజ్ ప్రధాన పాత్రల్లో కృష్ణవంశీ తెరకెక్కించిన విజయవంతమైన సినిమా 'ఖడ్గం'. ఇది ఈ నెల 18న రీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నటుడు శ్రీకాంత్ మాట్లాడుతూ.. "ఇన్నేళ్లలో ఈ సినిమాని టీవీల్లో ఎప్పుడు చూసినా ఈ మధ్యే తీశామన్నంత ఫ్రెష్ ఫీలింగ్ కలుగుతుంటుంది. నేను చేసిన చిత్రాల్లో అత్యుత్తమమైన సినిమా ఇది. చాలా మంది నన్ను 'ఖడ్గం'లాంటి చిత్రం చేయమని అడుగుతుంటారు. కానీ, ఇలాంటి సినిమాని ఇప్పుడు మళ్లీ తీయలేం. ఎందుకంటే ఇదొక మాస్టర్‌పీస్. నిజానికి తొలుత ఈ సినిమాలో నిర్మాత మధు మురళీ నన్ను వద్దన్నారు. కానీ, వంశీ పట్టుబట్టి ఆయన్ని ఒప్పించి.. నన్ను ఈ చిత్రంలోకి తీసుకున్నారు. నా జీవితంలో ఈ సినిమాని మర్చిపోలేను. ఇది మళ్లీ ప్రేక్షకుల ముందుకొస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది" అన్నారు. "ఈ చిత్రాన్ని ఒప్పుకున్నందుకు.. విడుదల సమయంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొని మాకు అండగా నిలిచినందుకు నిర్మాత మధు మురళీకి ధన్యవాదాలు. భారతీయ జెండా ఒక 'ఖడ్గం' అనే ఉద్దేశంతో ఈ సినిమాకి ఆ పేరు పెట్టాం" అన్నారు దర్శకుడు కృష్ణవంశీ. ఈ కార్యక్రమంలో శివాజీ రాజా, షఫీ తదితరులు పాల్గొన్నారు.

ఓ 'అభిమాని' కథ


సురేశ్, కె.రాఘవేంద్రరావు, రాంబాబు, అక్సాఖాన్

'అభిమాని'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు సురేశ్ కొండేటి. ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రాంబాబు దోమకొండ తెరకెక్కించారు. ఎస్కే రెహ్మాన్, కంద సాంబ శివరావు నిర్మించారు. అక్సాఖాన్ కథానాయిక. ఇది త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే దర్శకుడు కె.రాఘవేంద్రరావు శనివారం ఈ చిత్ర గ్లింప్స్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "గ్లింప్స్ బాగుంది. టైటిల్ ఆరోగ్యకరంగా ఉంది. అభిమాని అంటే ఫస్ట్‌షో చూసి, థియేటర్లలో కాగితాలు ఎగరేయడం కాదు. తన అభిమాన హీరో చేసే మంచి కార్యక్రమాలు, వారిలో ఉన్న మంచి లక్షణాలు, కష్టపడి పైకి ఎదిగిన తీరును స్ఫూర్తిగా తీసుకుని.. అదే బాటలో నడుస్తూ పది మందికీ చెప్పడం. అదే ఈ చిత్ర ముఖ్య ఉద్దేశమని అర్థమవుతోంది. ఇది మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా" అన్నారు. 'నేను గతంలో కొన్ని చిత్రాల్లో నటించా. అవన్నీ ఒకెత్తు.. ఈ సినిమా మరొకెత్తు. దీంట్లో నాది ప్రధాన పాత్ర. నటుడిగా నేను మరో స్థాయికి చేరుకోవడానికి ఇది దోహదం చేస్తుందని నమ్ముతున్నా" అన్నారు నటుడు సురేశ్ కొండేటి. ఈ కార్యక్రమంలో రాంబాబు, అక్సాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాతల్ని రక్షించడమే సినిమా లక్ష్యం కాదు!


శ్రీను వైట్ల

పసందైన వినోదంతో పాటుగా అన్ని రకాల మసాలాలు అద్దుకుని పక్కా కమర్షియల్ ప్యాకేజ్‌గా కనిపిస్తుంటాయి దర్శకుడు శ్రీను వైట్ల సినిమాలు. ఒకప్పుడు వరుస విజయాలతో బాక్సాఫీస్ ముందు జోరు చూపించిన ఆయన.. ఆరేళ్ల విరామం తర్వాత 'విశ్వం'తో అలరించేందుకు సిద్ధమయ్యారు. గోపీచంద్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్, వేణు దోనేపూడి సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 11న విడుదలవుతోంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకున్నారు శ్రీను వైట్ల.

సినిమాల నుంచి ఇన్నేళ్ల విరామానికి కారణమేంటి?

"నేను సినిమాలు తెరకెక్కించే తీరును.. వాటిలోని వినోదాన్ని ప్రేక్షకులు ఇష్టపడుతున్నారు. కాకపోతే థీమ్‌లు రిపీట్ అవుతున్నాయని వాళ్లు ఫీలవుతున్నారు. అందుకే కాస్త విరామం తీసుకుని దీనిపై పని చేశా. ఈతరం ప్రేక్షకుల అభిరుచులకు తగ్గట్లుగా సరికొత్త థీమ్ సిద్ధం చేసి.. దానికి నాదైన వినోదాన్ని అనుసంధానం చేసి సినిమా చేయాలని నిర్ణయించుకున్నా. కాకపోతే ఇదంత తేలికైన విషయం కాదు. అందుకే కాస్త ఆలస్యమైనా అన్ని జాగ్రత్తలు తీసుకునే 'విశ్వం'ను పట్టాలెక్కించా".

కొవిడ్ తర్వాత ప్రేక్షకులు, చిత్ర పరిశ్రమ చాలా మారింది. మీరెలా అప్‌డేట్ అయ్యారు?

"విరామం తీసుకున్నప్పటికీ నేను సినిమాలతోనే ప్రయాణిస్తున్నా. ఈ గ్యాప్‌లో ఎక్కువ సమయం సినిమాలు చూస్తూనే గడిపా. పరిశ్రమలో వస్తున్న మార్పులు గమనించా. అన్నీ దృష్టిలో పెట్టుకుని.. వాటికి అనుగుణంగా నాదైన శైలి వినోదాన్ని అందించడం కోసం ఎంతో శ్రమించా".

ఈ 'విశ్వం' ప్రయాణం ఎలా మొదలైంది? ఈ సినిమా ఎలా ఉంటుంది?

"గోపీచంద్‌తో సినిమా చేయాలని ఎప్పట్నుంచో అనుకుంటున్నా. తనని దృష్టిలో పెట్టుకునే ఈ కథను సిద్ధం చేశా. తనకూ ఈ స్క్రిప్ట్ నచ్చడంతో వెంటనే చిత్రీకరణ ప్రారంభించాలనుకున్నా. కాకపోతే నా మార్క్ వినోదాన్ని అందిస్తూనే.. గోపీచంద్ శైలి యాక్షన్‌ను అందించడం కోసం దాదాపు 8నెలల సమయం తీసుకుని పని చేశా. అన్నీ పక్కాగా కుదిరాయనుకున్నాక దీన్ని ప్రారంభించా. ప్రస్తుత సమాజంలో ఉన్న ఓ సమస్యను ఆధారం చేసుకుని ఈ కథను సిద్ధం చేసుకున్నాం. దీన్నొక లైన్‌గా చెప్పాలంటే విశ్వం అనే పాత్ర చేసే భావోద్వేగభరిత ప్రయాణంగా ఉంటుంది. గోపీచంద్ పాత్రలో చాలా కోణాలుంటాయి. అవేంటన్నది సినిమా చూస్తే అర్థమవుతుంది. కథకు తగ్గట్లుగానే టైటిల్ పెట్టాం. విశ్వంలో ఎన్నో రహస్యాలు ఉన్నట్లుగానే మా చిత్రంలో ఎన్నో సీక్రెట్స్ ఉంటాయి".

ఈ చిత్రంలో 'వెంకీ' తరహా ట్రైన్ సీక్వెన్స్ పెట్టినట్లున్నారు. అదెలా ఉంటుంది?

"వెంకీ'లో ట్రైన్ ఎపిసోడ్ హిట్టయ్యిందని దీంట్లో అలాంటి ట్రాక్‌ను బలవంతంగా ఏమీ ఇరికించలేదు. కథలో భాగంగా ఒక ట్రావెల్ ఎపిసోడ్ వస్తుంది. ఈ సీన్ చిత్రీకరిస్తున్నప్పుడే తప్పకుండా దీన్ని 'వెంకీ'తో పోల్చి చూస్తారని అర్థమైంది. కాకపోతే రెండింటికీ సంబంధం ఉండదు. ఇది దాని కన్నా ఇంకా అద్భుతంగా ఉంటుంది. అలాగే ఇందులోని యాక్షన్ సీక్వెన్స్‌ను ఇటలీ, రోమ్, గోవా తదితర ప్రాంతాల్లో చిత్రీకరించాం. అవి చాలా సహజంగా ఉంటాయి. ప్రేక్షకుల్ని అలరిస్తాయి".


'అమర్ అక్బర్ ఆంటోని' పరాజయంపై మీరేమంటారు?

"అప్పుడున్న సమయంలో ఓ కన్ఫ్యూజన్‌తో తీసుకున్న నిర్ణయమది. ఆ సినిమా ద్వారా నిర్మాతలకు లాభాలొచ్చాయి. కానీ, ఈ చిత్ర రిజల్ట్ ప్రభావం నాపై పడింది. కేవలం నిర్మాతల్ని రక్షించడం మాత్రమే సినిమా కాదు.. ప్రేక్షకుల్ని దృష్టిలో పెట్టుకుని కథ విషయంలో రాజీ పడకుండా మూవీ చేయాలని అర్థమైంది. ఏదేమైనా సరే ప్రేక్షకులు మెచ్చే సినిమానే చేయాలని అర్థం చేసుకున్నా".

'ఢీ' సీక్వెల్ ఎప్పుడు చేస్తారు? కొత్త చిత్ర విశేషాలేంటి?

"ఢీ 2' చేద్దామనుకున్నాం కానీ వర్కవుటవ్వడం లేదు. ఎందుకంటే ఇప్పుడు శ్రీహరి లేరు. ఆయన పాత్రను రీప్లేస్ చేయడం చాలా కష్టం. అందుకే దాన్ని పక్కకు పెట్టేశా. ఇకపై విరామం తీసుకోకుండా సినిమాలు చేస్తా. కొన్ని కథలు సిద్ధం చేసుకున్నా. 'విశ్వం' విడుదల తర్వాత తుది నిర్ణయం తీసుకుంటా".

దేవుడు రాసిన స్క్రిప్ట్.. త్రికాల


శ్రద్ధాదాస్

శ్రద్ధా దాస్, అజయ్, మహేంద్రన్ ప్రధాన పాత్రల్లో మణి తెల్లగూటి తెరకెక్కిస్తున్న చిత్రం 'త్రికాల'. స్క్రిప్ట్ ఆఫ్ గాడ్.. అన్నది ఉపశీర్షిక. రాధికా శ్రీనివాస్ నిర్మాత. తనికెళ్ల భరణి, ఆమని తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్ర టైటిల్ పోస్టర్‌ను నిర్మాత దిల్‌రాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాతలు మాట్లాడుతూ.. "కుమారి ఖండం నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని ఫాంటసీ హారర్ థ్రిల్లర్‌గా దీన్ని తెరకెక్కిస్తున్నాం. ఇది ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ అనుభూతిని అందిస్తుంది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం" అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, నేపథ్య సంగీతం: షాజిత్ హుమయూన్, ఛాయాగ్రహణం: పవన్ చెన్నా.

ప్రేమతో చేసినంత మాత్రాన తప్పు తప్పుకాకుండా పోదు!


సుధీర్‌బాబు, ఆర్ణ

"నా కోసం చేస్తే తప్పు. కానీ, ఇది నాన్న కోసం. తప్పదు" అంటున్నారు సుధీర్ బాబు. ఆయన హీరోగా అభిలాష్ రెడ్డి కంకర తెరకెక్కించిన చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. సునీల్ బలుసు నిర్మించారు. ఆర్ణ కథానాయిక. సాయిచంద్, సాయాజీ షిండే, రాజు సుందరం ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈనెల 11న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే హీరో మహేశ్ బాబు శనివారం ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. "ఒకప్పుడు ఈ డబ్బు అవసరమే నా కొడుకును నాకు దూరం చేసింది. దాని విలువ పాతిక సంవత్సరాలు" అంటూ సాయిచంద్ చెప్పే డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం భావోద్వేగభరితంగా సాగింది. ఇది తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో సాగే కథ. పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న ఓ తండ్రి డబ్బు కోసం చిన్నతనంలోనే కొడుకును అమ్మేసుకోవడం.. ఆ బిడ్డను మరో తండ్రి పెంచి పెద్ద చేయడం.. పాతికేళ్ల తర్వాత ఆ కుర్రాడి జీవితంలోకి కన్న తండ్రి మళ్లీ ప్రవేశించడం.. ఈ క్రమంలో తలెత్తే సంఘర్షణ కథలో కీలకంగా ఉండనున్నట్లు ప్రచార చిత్రాన్ని బట్టి అర్థమవుతోంది. "కళ్లజోడు పెట్టుకుంటే ప్రపంచం మారిపోదు. ప్రేమతో చేసినంత మాత్రాన తప్పు తప్పు కాకుండా పోదు", "కంటే తండ్రైపోవు. తనతో ఉండాలి. సరిగా పెంచాలి" అంటూ ట్రైలర్‌లో సుధీర్‌బాబు చెప్పిన డైలాగ్స్ మనసుల్ని హత్తుకునేలా ఉన్నాయి. ఈ సినిమాకి సంగీతం: జై క్రిష్, ఛాయాగ్రహణం: సమీర్ కల్యాణి.

కాలంతో ముడిపడిన ప్రయాణం


అమృత , సాయి రోనక్

సాయి రోనక్, అమృత చౌదరి జంటగా కల్యాణ్ చక్రవర్తి స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'రివైండ్'. సురేశ్, అభిషేక్ విశ్వకర్మ, నాగి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 18న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో సాయి రోనక్ మాట్లాడుతూ.. "చిన్న చిత్రమైనా ఒక మంచి లైన్‌తో స్క్రిప్ట్ సిద్ధం చేసుకుని దీన్ని ముస్తాబు చేశాం. ఈ సినిమాని ప్రేక్షకులందరూ చూసి విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం" అన్నారు. 'కాల ప్రయాణంతో ముడిపడి ఉన్న ప్రేమకథతో సైన్స్ ఫిక్షన్ జానర్ చిత్రంగా దీన్ని రూపొందించాం. స్క్రీన్‌ప్లే చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుంది" అన్నారు దర్శక నిర్మాత కల్యాణ్ చక్రవర్తి. ఈ కార్యక్రమంలో అమృత, తుషార పాలా తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ నిజమైనా.. బాధే ఎక్కువ!


షాహీర్, కృతి సనన్

"అతను నా హృదయాన్ని గాయపరచగలడేమో కానీ.. ఎన్నాళ్లయినా ఆయన మీదున్న నా ప్రేమను చంపలేడు" అని తన ప్రియుడి కోసం తాపత్రయపడుతోంది బాలీవుడ్ కథానాయిక కృతి సనన్. మరి వీరిద్దరి మధ్య ప్రేమకథేంటో తెలుసుకోవాలంటే 'దో పత్తీ' చూడాల్సిందే. ఆమె, కాజోల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. శశాంక్ చతుర్వేది దీన్ని తెరకెక్కిస్తున్నారు. షాహీర్ షేక్, తన్వీ అజ్మీ తదితరులు నటిస్తున్నారు. ఇటీవలే విడుదలైన టీజర్, పోస్టర్లకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ సినిమాలోని 'రాంఝున్..' అనే మొదటి పాటను విడుదల చేసింది చిత్రబృందం. ఇందులో 'అతనిపై ఆమెకున్న ప్రేమ నిజమైందే. కానీ.. దాని కోసం ఆమె పడుతున్న బాధే ఎక్కువ' అనే అర్థం వచ్చేలా సాగుతున్న ఈ పాట సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం ఈ నెల 25న విడుదల కానుంది.

మాస్ 'హరుడు'


ప్రవీణ్ రెడ్డి, వెంకట్, రాజ్ తాళ్లూరి

వెంకట్ హీరోగా రాజ్ తాళ్లూరి తెరకెక్కిస్తున్న చిత్రం 'హరుడు'. హెబ్బా పటేల్ కథానాయిక. సలోని కీలక పాత్ర పోషిస్తోంది. ప్రవీణ్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో ఈ చిత్ర గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో వెంకట్ మాట్లాడుతూ.. "ఇది అన్ని రకాల వాణిజ్య హంగులతో మాస్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది. నేను తొలిసారి శక్తిమంతమైన మాస్ పాత్ర చేశాను. నా పాత్రకు దీటుగా హెబ్బా పాత్ర ఉంటుంది. సలోని ప్రత్యేక గీతంలో కనిపిస్తారు. వచ్చే నెలలో సినిమా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు. "గతంలో లవర్‌బాయ్‌గా చేసిన వెంకట్ ఈ చిత్రంలో మాస్ హీరోగా కనిపిస్తారు. సినిమా బాగా వచ్చింది" అన్నారు దర్శకుడు రాజ్ తాళ్లూరి. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

స్వశక్తిని నమ్ముకున్న 'గులాబి'


హ్యూమా ఖురేషీ

'జాలీ ఎల్ఎల్‌బీ 3'తో బాలీవుడ్‌లో నవ్వులు పూయించేందుకు సిద్ధమైంది కథానాయిక హ్యూమా ఖురేషీ. తాజాగా ఈమె ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'గులాబి'. మహిళలు స్వతంత్రంగా, స్వశక్తితో జీవించాలనే కథాంశంతో విపుల్ మెహతా తెరకెక్కించిన చిత్రమిది. మహిళలు తమ భవిష్యత్తును తామే నిర్దేశించుకుంటామని నిరూపించే ఓ మహిళా ఆటో డ్రైవర్ పాత్రలో కనిపించనుంది హ్యూమా. నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందిన చిత్రమిది. విశాల్ రానా, జ్యోతి దేశ్ పాండే సంయుక్తంగా నిర్మించారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు తెలుపుతూ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ ఫొటోను పంచుకుంది చిత్రబృందం. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం 'బయాన్'తో బిజీగా ఉంది హ్యూమా.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరంగారావు, పక్కన సభ్యులు మనోహర్‌రాజు, కృష్ణయ్య

ఏఆర్‌ఆర్‌పై 21 నుంచి బహిరంగ విచారణ

రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మన్ శ్రీరంగారావు

ఈనాడు, హైదరాబాద్: విద్యుత్ సంస్థలు(డిస్కంలు) సమర్పించిన వార్షిక ఆదాయ అవసరాలు(ఏఆర్‌ఆర్) సహా ఇతర అన్ని పిటిషన్‌లపై ఈ నెల 21 నుంచి 25 వరకు బహిరంగ విచారణ నిర్వహిస్తామని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్‌సీ) ఛైర్మన్ శ్రీరంగారావు ప్రకటించారు. శనివారం మండలి ప్రధాన కార్యాలయంలో జరిగిన రాష్ట్ర విద్యుత్ సలహా కమిటీ(పీఏసీ) సమావేశంలో ఆయన మాట్లాడుతూ... "విద్యుత్ సంస్థల పిటిషన్లపై ప్రజలెవరైనా ఈ నెల 11 వరకు అభ్యంతరాలను దాఖలు చేయవచ్చు. ఈ గడువును పొడిగించాలని కొందరు కోరుతున్నా సమయం లేనందున పొడిగించడం లేదు. ఈ నెల 29తో మండలి ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం ముగుస్తున్నంది. ఆలోగా ఏఆర్‌ఆర్ సహా అన్ని పిటిషన్లపై తుది ఉత్తర్వులు జారీ చేయకుంటే డిస్కంలు ఆర్థిక అస్థిరతను ఎదుర్కోవాల్సి వస్తుంది. భవిష్యత్తులో వాటికి నష్టాలు వస్తాయి. రాష్ట్రంలో విద్యుత్ సరఫరాపైనా ప్రభావం పడుతుంది. అయితే, బహిరంగ విచారణ సందర్భంగా ఎవరైనా తమ అభ్యంతరాలను, సలహాలను తెలిపితే వాటిని ఈఆర్‌సీ పరిగణనలోకి తీసుకుంటుంది. పిటిషన్ల దాఖలులో జాప్యం చేసినందుకు డిస్కంలకు జరిమానాలు విధించాం" అని వివరించారు. అయితే తమపై జరిమానాలు వేయడం సరికాదని, వాటిని ఎత్తివేయాలని డిస్కంల సీఎండీలు ముషారఫ్, వరుణ్‌రెడ్డి కోరారు. మిగులు విద్యుత్ ఉందని డిస్కంలు చెబుతున్నప్పుడు, అదనంగా సౌరవిద్యుత్‌ను ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఏంటని విద్యుత్ రంగ నిపుణులు వేణుగోపాలరావు ప్రశ్నించారు. విద్యుత్ ప్రమాదాలను, మరణాలను తగ్గించాలని దొంతి నరసింహారెడ్డి మండలిని కోరారు.

రూ.958 కోట్ల రాయితీ విడుదల

వ్యవసాయం, ఇళ్లకు ఉచితంగా కరెంటు సరఫరా కోసం రాయితీ పద్దు కింద డిస్కంలకు ప్రస్తుత నెలకు రూ.958 కోట్ల రాయితీని విడుదల చేస్తూ రాష్ట్ర ఇంధన శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. నెలనెలా ఇలా రాయితీ విడుదల చేయడం ఆనవాయితీ.

బీసీ కులాల ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చాలి

సీఎం రేవంత్‌రెడ్డికి ఆర్.కృష్ణయ్య లేఖ

కాచిగూడ, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని బీసీ కులాల ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చి ఒక్కో కార్పొరేషన్‌కు రూ.వెయ్యి కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శనివారం లేఖ రాశారు. విశ్వబ్రాహ్మణ, రజక, వడ్డెర, నాయిబ్రాహ్మణ, వాల్మీకి, భట్రాజు, మేదర, కృష్ణ-బలిజ, పూసల, సగర-ఉప్పర, కుమ్మరి-శాలివాహన ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మారిస్తే లక్షలాది మంది ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ, బీసీ కార్పొరేషన్లలో బడ్జెట్ లేకపోవడంతో ఎలాంటి పథకాలు అమలు కావడం లేదని పేర్కొన్నారు.



బ్లేడు పని గొడ్డలి చేయగలదా?

బ్లేడు, గొడ్డలి రెండూ పదునైనవే. అయితే బ్లేడు చెట్టును నరకలేదు. అలాగే గొడ్డలి జుత్తును కత్తిరించలేదు. అంతమాత్రాన అవి పనికిరావని అనుకోం కదా. ఆ విధంగానే ప్రతి ఒక్క వ్యక్తికీ తనకంటూ ప్రత్యేక సామర్థ్యాలు ఉంటాయి. అందుకు తగ్గ వృత్తిని ఎంచుకుంటే అందులో తప్పక రాణిస్తారు. మీరు ఒక పనిని సరిగ్గా చేయనంత మాత్రాన మీ జీవితం వృథా అనుకుంటూ కుమిలిపోవద్దు. మీ సామర్థ్యాలేంటో గుర్తించి అందుకు అనువైన వృత్తిని ఎంచుకుని అంకితభావంతో పనిచేయండి.

– రాజేశ్ బి, మానసిక ఆరోగ్య నిపుణులు

3 మార్కెట్ యార్డులకు పాలకవర్గాలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో మరో మూడు మార్కెట్ యార్డులకు పాలకవర్గాలను ఏర్పాటుచేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. హనుమకొండ జిల్లా ఆత్మకూర్, నల్గొండ జిల్లా నిడమనూరు, నారాయణపేట జిల్లా కోస్గి మార్కెట్ యార్డులకు ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్, సభ్యులను నియమించినట్లు వ్యవసాయశాఖ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

రూ.1,180 కోట్ల ఎగవేత

- జీఎస్టీ చెల్లింపుల్లో వ్యాపారుల మోసాలు
- టర్నోవర్ తక్కువ చూపి అక్రమాలు
- 9,800 కంపెనీల ఖాతాల ఆడిట్‌లో గుర్తింపు

ఈనాడు, హైదరాబాద్: జీఎస్టీ చెల్లింపుల్లో తవ్వినకొద్దీ లోపాలు, మోసాలు వెల్లడవుతున్నాయి. వ్యాపారుల జీఎస్టీ రిటర్నులపై ఆడిట్ చేస్తే ఏకంగా రూ.1,180 కోట్ల వరకు ఎగవేతలు ఉన్నట్లు వాణిజ్య పన్నుల శాఖ తాజాగా గుర్తించింది. 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జీఎస్టీ చెల్లింపులపై ఈ శాఖ ప్రస్తుతం నమూనాగా 12 వేల మంది వ్యాపారుల ఖాతాలను ఆడిట్ చేస్తోంది. ఈ ప్రక్రియను 2025 ఫిబ్రవరికల్లా పూర్తి చేయాలని గడువు ఉంది. ఇప్పటికే 9,800 ఖాతాల పరిశీలన పూర్తికాగా రూ.1,180 కోట్ల వరకు పన్ను తక్కువగా చెల్లించినట్లు గుర్తించారు. వీరికి నోటీసులు జారీచేసి వెంటనే మిగిలిన పన్ను చెల్లించాలని, లేనిపక్షంలో చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో 5 లక్షల వరకు జీఎస్టీ ఖాతాలున్నాయి. వీటిలో ఒక శాతం(5 వేలు) వరకు ఖాతాలను ఆడిట్ చేయాలని కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నాయి. అంతకంటే ఎక్కువ సంఖ్యలోనే ఖాతాలను రాష్ట్ర వాణిజ్య పన్నులశాఖ ఆడిట్ చేయిస్తోంది. 2021-22 తర్వాతి సంవత్సరాలకు సంబంధించి ఆడిట్‌పై ఇంకా



ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు.

అనేక మోసాలు బహిర్గతం

ఒక పరిశ్రమలో సొంత అవసరాలకు కార్లు కొన్నారు. వాటికి చెల్లించిన జీఎస్టీలో 'ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్'(ఐటీసీ) క్లెయిం చేశారు. వాస్తవానికి ఆ పరిశ్రమకు కార్లపై ఐటీసీ క్లెయిం చేయడానికి అవకాశం లేదు. ఇలా వివిధ పరిశ్రమలు, వ్యాపార సంస్థలు జీఎస్టీ చెల్లించకపోవడంతోపాటు ఐటీసీని క్లెయిం చేస్తున్నట్లు తేలింది. నిర్మాణాల్లో వాడే స్టీల్‌పైనా జీరో వ్యాపారం చేస్తున్నారు.

- ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి సరకులు తరలించేటప్పుడు తక్కువ మొత్తం విలువ చూపడం, ఒకే వేబిల్లుపై ఎక్కువ వాహనాలను తిప్పడం వంటి అనేక మోసాలకు పాల్పడుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి సరకులు తెచ్చి అమ్మిన 27 మంది వ్యాపారులకు సంబంధించిన రూ.76.23 కోట్ల విలువైన సరకులపై ఆడిట్ చేస్తే రూ.5.56 కోట్ల పన్ను తక్కువగా చెల్లించినట్లు వెల్లడైంది.
- జీఎస్టీ చెల్లింపులపై తనిఖీలు పక్కాగా లేనందున మోసాలు అధికంగా ఉంటున్నాయి. వాణిజ్య పన్నుల శాఖ అధికారులు కూడా నిర్ణీత శాతంకన్నా తక్కువ జీఎస్టీని వసూలు చేస్తున్నట్లు ఆడిట్‌లో తేలింది. ఉదాహరణకు ఆరు జీఎస్టీ సర్కిళ్లకు చెందిన ఆరుగురు డీలర్లు సెల్‌ఫోన్ల అమ్మకాల విలువపై 14.5% జీఎస్టీ వసూలు చేయాలి. కానీ, 5% మాత్రమే వసూలు చేసినట్లు చూపి, రూ.9.28 కోట్ల వరకు పన్నును ఎగవేసినట్లు ఆడిట్‌లో బయటపడింది.
- సికింద్రాబాద్ మెట్టుగూడ మురికివాడలోని చిన్న ఇంటిని ఒక వ్యాపారి అద్దెకు తీసుకుని వ్యాపార సంస్థ బోర్డు పెట్టి నెలకు రూ.5 వేలు అద్దె చెల్లిస్తున్నాడు. ఆ ఇంటి పేరుతో ఉన్న కరెంటు బిల్లును తీసుకుని తన వ్యాపార సంస్థ జీఎస్టీ చెల్లింపుల కోసం వాణిజ్య పన్నుల శాఖలో రిజిస్ట్రేషన్ చేయించాడు. ఈ ఇంటి చిరునామాతో మహారాష్ట్రకు రూ.3 కోట్ల విలువైన కేబుల్స్ పంపి, రూ.36 లక్షల జీఎస్టీ చెల్లించినట్లు బిల్లులు పెట్టారు. దీనిపై ఐటీసీ క్లెయిం చేశారు. అధికారులు తనిఖీ చేస్తే అక్రమం బయటపడింది. అక్కడ వ్యాపారం ఏమీ జరగడంలేదని, ఆయన పెట్టినవన్నీ బోగస్ బిల్లులని తేలింది.



గాయత్రి మాతగా 'భద్రకాళి' దర్శనం

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం వరంగల్ జిల్లాలోని భద్రకాళి అమ్మవారు గాయత్రి మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.
– న్యూస్‌టుడే, రంగంపేట(వరంగల్)



శ్రీఅన్నపూర్ణాదేవిగా బెజవాడ దుర్గమ్మ

విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ శనివారం శ్రీఅన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. అన్నపూర్ణదేవిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా నిత్యం సాయంత్రం వేళలో ప్రకాశం బ్యారేజీకి ఎగువన దుర్గాఘాట్‌లో నదీ హారతిని కనులపండువగా నిర్వహిస్తున్నారు.
–ఈనాడు, అమరావతి

తిరుమలకు పూర్వవైభవం తెస్తాం

- ప్రసాదాలు బాలేవని ఆందోళనలు చేసినా గతంలో ఎవరూ పట్టించుకోలేదు
- ఇప్పుడు పరిస్థితి మెరుగైందని భక్తులు చెబుతున్నారు
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు

ఈనాడు, తిరుపతి: తిరుమల దివ్యక్షేత్రానికి పూర్వవైభవం తెచ్చేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. ప్రసాదం రుచిపై భక్తులు గతంలో అనేక సందర్భాల్లో ఆందోళనలు చేసినా పాలకులు పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఇక్కడ పరిశుభ్రత, అధికారుల ఆలోచనా విధానంలో.. ప్రసాదాల రుచి, నాణ్యతలో మార్పు రావడంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. కల్తీని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. తితిదే పేరు తలిస్తే ఏడుకొండలవాడి వైభవం, ఆధ్యాత్మికత మాత్రమే చర్చకు రావాలన్నారు. రెండో రోజు తిరుమల పర్యటనలో భాగంగా శనివారం శ్రీపద్మావతి అతిథిగృహంలో తితిదే అధికారులతో సమీక్షించారు. 'ప్రసాదాల నాణ్యతలో ఎక్కడా రాజీపడం. ముడిసరకుల సేకరణలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. శ్రీవారి లడ్డూ ప్రసాదానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇదే తరహాలో తయారు చేయాలని ఎంతో మంది ప్రయత్నించి, విఫలమయ్యారు.



తిరుమలలోని శ్రీ పద్మావతి అతిథిగృహంలో తితిదే అధికారులతో సమీక్షిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు

అది స్వామి మహిమ. లడ్డూకు పేటెంట్ హక్కు ఉంది. వడకు ఒక ప్రత్యేకత ఉంది. లడ్డూ ప్రసాదం, అన్నప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు చెబుతున్నారు. ఇది ఎల్లప్పుడూ, పూర్తిగా కొనసాగించాలి. ఇంకా మెరుగుపడేలా చర్యలు చేపట్టాలి. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండాలి. వీటిని పరీక్షించేందుకు తిరుపతి ఐఐటీ సహకారం తీసుకుంటాం' అని పేర్కొన్నారు.

'అధికారులు తితిదే సేవలపై భక్తుల స్పందన తీసుకొని, నమోదు చేయాలి. వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలి. వారి సూచనలకు అనుగుణంగా తితిదే అధికారులు పనిచేయాలి' అంటూ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డికి ముఖ్యమంత్రి సూచించారు.

వీఐపీ సంస్కృతి తగ్గాలి

'తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలి. ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా అలంకరణ ఉండాలి. ఆర్భాటం, అనవసర వ్యయం కాకుండా భక్తిభావం ప్రతిఫలించేలా చర్యలు చేపట్టాలి. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలి. ఏ విషయంలోనూ రాజీపడొద్దు' అని చంద్రబాబు అధికారులకు సూచించారు.

వకుళమాత కేంద్రీకృత వంటశాల ప్రారంభం

అనంతరం చంద్రబాబు తిరుమలలో వకుళమాత కేంద్రీకృత వంటశాలను ప్రారంభించారు. 'ఈ వంటశాల ద్వారా 1.25 లక్షల మందికి అన్న ప్రసాదం తయారు చేయొచ్చు. 30 నిమిషాల వ్యవధిలో ఒక వంటకం తయారు చేయవచ్చు. తిరుమలలోని మూడు వంటశాలల ద్వారా 3 లక్షల మందికి ఏ సమయంలోనైనా వంటలు చేసి అందించవచ్చు. వేంకటేశ్వరస్వామి వద్దకు వచ్చినవారు తితిదే అందించే ఆహారాన్నీ ప్రసాదంగానే భావిస్తారు. ఎన్టీఆర్ హయాంలో 3 వేల మందితో అన్నదానం ప్రారంభమైంది. ఇప్పుడు 3 లక్షల మందికి అన్నం పెట్టే పరిస్థితి ఉంది. అన్నదానం ట్రస్టు కార్పస్ ఫండ్ పెరిగింది. దానిపై వచ్చే వడ్డీతోనే భోజనం పెట్టొచ్చు. ఇంకా చాలా మంది దాతలు ముందుకొస్తున్నారు. ఫ్యాన్సీ ఆహారం కాకుండా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఇక్కడ సంప్రదాయాలకు అనుగుణంగా చేయాలని ఆదేశించాం. గతంలో నేను ఉన్నప్పుడు ప్రాణదానం పెట్టాం. అన్నదానంతో పాటు ప్రాణదానాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం' అని ఆయన పేర్కొన్నారు.

నాలుగేళ్లు నివాసం ఉండి అర్హత పరీక్ష రాస్తే..

స్థానిక కోటా కింద అర్హులే: హైకోర్టు

ఈనాడు, హైదరాబాద్: వరుసగా నాలుగేళ్లు నివాసముండి పరీక్షలో అర్హత సాధించిన వారిని వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు స్థానిక కోటా కింద అర్హులుగా పరిగణించాలంటూ కాళోజీ వైద్య విశ్వవిద్యాలయాన్ని హైకోర్టు ఆదేశించింది. 2019 నుంచి తెలంగాణలో ఉంటూ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించినా స్థానిక కోటా కింద పరిగణించకపోవడాన్ని సవాలు చేస్తూ 32 ఏళ్ల అనమ్తా ఫరూక్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావుల ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది మయూర్‌రెడ్డి, న్యాయవాది దివాకర్‌రెడ్డిలు వాదనలు వినిపిస్తూ పిటిషనర్ 1998 నుంచి 2008 వరకు దుబాయ్‌లో చదువుకున్నారని, 2019లో తెలంగాణకు వచ్చి ఇక్కడే ఇంటర్మీడియట్ పూర్తి చేశారన్నారు. ఇక్కడ గత మేలో నిర్వహించిన నీట్‌కు కూడా హాజరైన పిటిషనర్. . నాలుగేళ్ల స్థానిక నివాసానికి సంబంధించి శేరిలింగంపల్లి ఎమ్మార్వో జారీ చేసిన నివాస ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారని, అయినా పిటిషనర్‌ను స్థానికేతర కోటా కింద చూపడం చెల్లదన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. అభ్యర్థులు నిబంధనల ప్రకారం తెలంగాణలో వరుసగా నాలుగేళ్లు చదివి ఉండాలని దీంతోపాటు నీట్‌లో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. పిటిషనర్ నాలుగేళ్లు తెలంగాణలో నివాసం ఉండటంతోపాటు ఉత్తీర్ణత సాధించినందున ప్రవేశాల్లో స్థానిక కోటాకింద పరిగణించాలంటూ విచారణను ముగించేసింది.



గాంధీభవన్‌లో ఘనంగా బతుకమ్మ

మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ఆధ్వర్యంలో శనివారం గాంధీభవన్‌లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, హైదరాబాద్

విపత్తుల సమాచారం ఇచ్చే వ్యవస్థ ఏదీ?

క్షేత్రస్థాయిలో కనిపించిన వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థల రద్దు ప్రభావం



- అప్రమత్తత చర్యలకు ఆస్కారం లేక భారీ నష్టం
- గ్రామస్థాయి రెవెన్యూ యంత్రాంగం ఆవశ్యకతను చాటిన వరదలు

ఈనాడు, హైదరాబాద్: వరదలు పోటెత్తుతున్నప్పుడు.. విపత్తులు ముంచుకొస్తున్నప్పుడు.. క్షేత్రస్థాయిలో అందరినీ అప్రమత్తంచేసే వ్యవస్థ లేనిలోటు కనిపించింది. విపత్తుల నిర్వహణను పర్యవేక్షించే రెవెన్యూశాఖ పరిధిలో.. గ్రామస్థాయిలో తగిన యంత్రాంగం లేకపోవడం పెను నష్టానికి కారణమైందని అన్ని వర్గాల నుంచి వినవస్తోంది. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలంలో పెద్దవాగు ప్రాజెక్టు కట్ట కొట్టుకుపోయిన సంఘటన నుంచి మున్నేరు, పాలేరు, ఆకేరు వాగుల వరదలు, చెరువులు ఉప్పొంగిన ఘటనల వెనుక తీవ్ర సమాచార లోపం ప్రస్ఫుటమవుతోంది. దీంతో వరదల తాకిడి సందర్భంగా ప్రభుత్వ ఉన్నతాధికారులు సమాచారం కోసం రెవెన్యూ మినహా ఇతర శాఖలు, స్థానికులపై ఆధారపడాల్సి వస్తోంది.

ముందస్తు సమాచారం లేకే..

భారీ వర్షాలతో మహబూబాబాద్‌లో చెరువులన్నీ పూర్తిగా నిండి.. క్రమేపీ వరద దిగువకు వెళ్లడం ప్రారంభమైంది. దీంతో ఆకేరు వాగు ఉద్ధృతి అమాంతం పెరిగింది. ఆగస్టు 30, 31 తేదీల్లో అతి భారీ వర్షాలు కురిశాయి. చెరువుల్లోకి భారీ వరద రావడం ప్రారంభమైంది. దీన్ని గుర్తించి ముందుగానే చెరువులకు గండ్లు పెట్టడం లేదా తూములను ఎత్తి నీటిని వదలడం లాంటి చర్యలు చేపట్టలేకపోయారు. పాలేరు, మున్నేరు పరీవాహకంలో ఆగస్టు 31వ తేదీ మధ్యాహ్నం నుంచే వరద ప్రారంభమైంది. దీన్ని కూడా గుర్తించి.. సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయడంలో లోపం చోటుచేసుకుంది. ఆ రోజు అర్ధరాత్రి దాటాక 3 గంటల సమయంలో ఖమ్మం నగరంలో యుద్ధప్రాతిపదికన ఇళ్లు ఖాళీ చేయాలంటూ అధికారులు మైకు ద్వారా హెచ్చరికలు జారీచేశారు. అప్పటికే విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఆ సమయంలో చాలామేర ప్రజలు ఎక్కడికీ వెళ్లలేక పోయారు. చివరికి మందులు, సర్టిఫికెట్లు కూడా పోగొట్టుకున్నారు. మున్నేరును ఆనుకుని ఉన్న పెద్దతండా తదితర పంచాయతీల్లో ఈ సమాచారం కూడా బాధితులకు అందలేదని సమాచారం. దీంతో ప్రజలకు రూ.వందల కోట్ల నష్టం వాటిల్లింది. జులై 20న భద్రాద్రి జిల్లాలో పెద్దవాగు ప్రాజెక్టుకు వస్తున్న వరద క్రమేపీ పెరుగుతున్నా ముందుగా గుర్తించలేక పోయారు. ఎగువన వస్తున్న వరద సమాచారం యంత్రాంగానికి అంది ఉంటే ముందస్తు చర్యలు తీసుకునే వెసులుబాటు ఉండేది. ఇవేమీ లేకపోవడంతో కట్ట తెగిపోయి వరద ఊళ్లపై పడింది.

వీఆర్ఏ, వీఆర్వోల విధుల్లో అవే కీలకం..

గ్రామ రెవెన్యూ సహాయకులు, రెవెన్యూ అధికారులు (వీఆర్ఏ, వీఆర్వోలు) అనగానే ప్రధానంగా భూ సంబంధిత కార్యకలాపాలే కనిపిస్తుంటాయి. కానీ ఈ రెండు వ్యవస్థలు ప్రభుత్వ యిలో అన్ని రకాల కార్యకలాపాలను ప్రభుత్వానికి చేరవేయడంలో కీలకంగా ఉండేవి. చెరువుల్లో నీటిమట్టం, శిఖం కబ్జాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, మరణాలు, విపత్తుల సమాచారం, గ్రామంలో అంతర్గతంగా సాగుతున్న వ్యవహారాల వివరాలు, పిడుగుపాటు సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి తహసీల్దార్లకు అందజేసేవారు. అక్కడి నుంచి ఆర్డీవోలు, కలెక్టర్లు, సీఎస్‌కు వేగంగా సమాచారం అందేది. దీంతోపాటు ప్రభుత్వం నుంచి వచ్చే సమాచారం గ్రామాలకు వేగంగా చేర్చే వ్యవస్థ దండోరా, టాంటాం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ఈ రెండు వ్యవస్థలు కీలక పాత్ర పోషిస్తుండేవి. గత ప్రభుత్వం 2020లో వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థలను రద్దు చేయడంతో గ్రామస్థాయిలో లోటు ఏర్పడింది. వీరి స్థానంలో గ్రామస్థాయిలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో విపత్తుల సమయంలో ఆ లోపం కనిపిస్తోంది.

స్థానిక పరిస్థితులపై అవగాహన లోపం..

వరదల సమయంలో స్థానిక పరిస్థితులపై అవగాహన ఉన్న అధికారులు లేకపోవడం మరో లోటుగా కనిపించింది. గత సంవత్సరం, ఈ ఏడాది శాసన సభ, లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. నిబంధనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్, ఆర్డీవో, ఎంపీడీవో తదితర కేడర్ అధికారులను బదిలీ చేశారు. వారికి సుదూర ప్రాంతాల్లో పోస్టింగులు ఇచ్చారు. సాధారణంగా ఎన్నికలు పూర్తికాగానే తిరుగు బదిలీలు చేపడతారు. ఏపీలోనూ పూర్తిచేశారు. రాష్ట్రంలో మాత్రం ఇంతవరకు చేపట్టలేదు. దీంతో దక్షిణ, పశ్చిమ అధికారులు ఉత్తర, తూర్పు జిల్లాల్లో.. అక్కడి వారు ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. దీంతో ప్రమాదకరమైన వాగులు, ఉపనదులు, చెరువుల ప్రవాహాలు, ఉద్ధృతిపై వారికి అంతగా అవగాహన, పట్టు లేవు. తీరా విపత్తు చోటుచేసుకున్నాక ఉన్నతాధికారులు ఒత్తిడితో హడావుడి చేసినా పెద్దగా ప్రభావం కనిపించలేదన్న అభిప్రాయం ఉంది. ప్రభుత్వం కీలకమైన ఈ అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న చర్చ నడుస్తోంది.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేయకపోవడంపై కోర్టు ధిక్కరణ పిటిషన్

వైద్యారోగ్య శాఖకు హైకోర్టు నోటీసులు

ఈనాడు, హైదరాబాద్: ఎంబీబీఎస్, బీడీఎస్, పీజీ కోర్సుల్లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎంసీఐ) నిబంధనల ప్రకారం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పిస్తామంటూ ప్రభుత్వం హైకోర్టుకు ఇచ్చిన హామీ అమలు చేయకపోవడంపై కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి కోర్టు ధిక్కరణ పిటిషన్ వేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావుల ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 2024-25 విద్యాసంవత్సరానికి ఎంబీబీఎస్, పీజీ కోర్సుల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేయాలని గత ఆగస్టులో తాము ఇచ్చిన వినతిపత్రాన్ని పట్టించుకోలేదంటూ ఈ పిటిషన్ వేశామన్నారు. ఎన్ఎంసీ నోటిఫికేషన్ ప్రకారం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను 10 శాతం అమలు చేయాల్సి ఉందన్నారు. ఎన్ఎంసీ మార్గదర్శకాల ప్రకారం మెడికల్ కోర్సుల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పిస్తామని అడ్వొకేట్ జనరల్ హామీ ఇవ్వడంతో హైకోర్టు దీన్ని రికార్డు చేస్తూ ఆ పిటిషన్‌పై విచారణను మూసివేసిందని, అయినా రిజర్వేషన్లను అమలు చేయలేదన్నారు. హైకోర్టు ఉత్తర్వులపై ఈ-మెయిల్ ద్వారా నోటీసులిచ్చినా పట్టించుకోలేదని, కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించిన అధికారులను కోర్టు ధిక్కరణ కింద శిక్షించాలని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తూ, కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా.సంధ్యకు నోటీసులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.



చేవెళ్లలో జరిగిన విద్యాసదస్సులో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు. వేదికపై మనోహర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, యాదయ్య, రంజిత్‌రెడ్డి, భీంభరత్

దసరాలోపు ఉపాధ్యాయులకు తీపి కబురు

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

చేవెళ్ల, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం తెచ్చిన జీవో 317తో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులకు దసరా పండగ లోపు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందిస్తుందని ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ అంశంపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపసంఘం త్వరలో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుందన్నారు. శనివారం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో చేవెళ్లలో 'తెలంగాణ ప్రజా పాలనలో ఉపాధ్యాయుల పాత్ర' అంశంపై విద్యా సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో నూతన విద్యావిధానం రూపొందించడానికి ప్రభుత్వ మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. మేధావులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తమ సలహాలు, సూచనలు కమిటీ దృష్టికి తెస్తే పరిశీలిస్తుంది. జాతీయ విద్యావిధానాన్ని కొన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో దీనిపై లోతైన అధ్యయనం జరగాల్సి ఉంది. ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తున్నా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు ఎందుకు ఆకర్షితులవుతున్నారో ఉపాధ్యాయులు అధ్యయనం చేయాలి' అని తెలిపారు. ఉపాధ్యాయులకు పీఆర్సీ అమలు, డీఏ పెంపు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని పలువురు కోరగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. సదస్సులో శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి, భీంభరత్ తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం నగరం బొక్కలగడ్డలో మహిళకు దుస్తులు అందజేస్తున్న 'మార్గదర్శి' ఖమ్మం మేనేజర్ పి.హనుమంతరావు

మున్నేరు వరద బాధితులకు అండగా 'మార్గదర్శి'

ఖమ్మం కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఖమ్మం నగరంలో మున్నేరు వరద బాధితులకు 'మార్గదర్శి' అండగా నిలిచింది. మహిళలు, యువతులు, చిన్నారులకు ఆ సంస్థ సిబ్బంది దుస్తులను అందజేశారు. పద్మావతినగర్, బొక్కలగడ్డ, మోతీనగర్, పంపింగ్ వెల్ రోడ్, దానవాయిగూడెం, పెద్దమ్మతల్లిగుడి రోడ్, ఖమ్మం గ్రామీణ మండలం కరుణగిరి, రాజీవ్ గృహకల్ప, సాయినగర్‌కాలనీ, దివ్యాంగులకాలనీ, భద్రాద్రి కాలనీలలో 'మార్గదర్శి' ఖమ్మం మేనేజర్ పారుపల్లి హనుమంతరావు చీరలు, డ్రస్సులు శనివారం పంపిణీ చేశారు. బతుకమ్మ సంబురాలు, దసరా పండగ నేపథ్యంలో కొత్త దుస్తులు అందజేశారని మార్గదర్శి ఎండీ శైలజాకిరణ్‌కు వరద బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

ఊబకాయులూ... తస్మాత్ జాగ్రత్త!

- అజాగ్రత్తగా ఉంటే కిడ్నీ సమస్యలు రావచ్చు
- ఎలుకలపై హైదరాబాద్‌లో చేసిన ప్రయోగాల్లో వెల్లడి



ఈనాడు, హైదరాబాద్: మధుమేహం ఉన్న వారికి మూత్రపిండాల సమస్యలు రావడం అత్యంత సహజం. అయితే, అధిక ప్రొటీన్లతో కూడిన ఆహారాన్ని, జంక్‌ఫుడ్‌ను ఎక్కువగా తింటూ ఊబకాయులుగా మారుతున్న వారి కిడ్నీలు కూడా త్వరగా పాడయ్యే ప్రమాదముందని తాజా అధ్యయనంలో తేలింది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం(హెచ్‌సీయూ) సహ ఆచార్యుడు అనిల్‌కుమార్, జాతీయ పోషకాహార సంస్థ(ఎన్ఐఎన్) శాస్త్రవేత్త డాక్టర్ జి.భానుప్రకాశ్‌రెడ్డి సంయుక్తంగా ఈ పరిశోధన చేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఊబకాయుల సంఖ్య పెరుగుతున్నట్లు పలు అధ్యయనాలు రావడంతో... వీరికి వచ్చే ఆరోగ్య సమస్యలపై పరిశోధన చేయాలని నివేదికను సమర్పించగా... సైన్స్ ఇంజినీరింగ్ పరిశోధన బోర్డు అవసరమైన నిధులను సమకూర్చింది. ఈ మేరకు వీరిద్దరూ చుంచు ఎలుకలు, పుట్టుకతోనే ఊబకాయంతో ఉన్న విస్టార్ ఎలుకలపై ప్రయోగాలు చేశారు. వీటికి జంక్‌ఫుడ్‌ను, కొవ్వు అధికంగా ఉండే ఆహార పదార్థాలను తినిపించారు. కొన్ని నెలల తర్వాత ఎలుకలకు ఊబకాయం వచ్చింది. వాటి మూత్రం ద్వారా అధికంగా ప్రొటీన్యూరియా బయటకు వెళ్లినట్లు గుర్తించారు. ఈ పరిణామాన్ని కిడ్నీలు దెబ్బతింటున్నాయనడానికి సూచనగా భావిస్తారు. వచ్చిన ఫలితాలను మనుషులకు సంబంధించిన డేటాతో సరిపోల్చగా... ఊబకాయులకు మూత్రపిండాల వ్యాధి త్వరగా సోకుతోందని, కిడ్నీల పనితనమూ దెబ్బతింటోందని నిర్ధారించారు. వీరి పరిశోధనకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. మరింత కచ్చితత్వం, శాస్త్రీయ ఆధారాల కోసం పరిశోధకులిద్దరూ ఊబకాయుల ఆరోగ్య పరిస్థితులు, వారికి సోకుతున్న జబ్బుల డేటాను విశ్లేషిస్తున్నారు.



నెల్లికల్‌లో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. చిత్రంలో జైవీర్‌రెడ్డి, జానారెడ్డి, నారాయణరెడ్డి, ఎంసీ కోటిరెడ్డి

దేశానికే ఆదర్శంగా ఆర్వోఆర్ చట్టం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తిరుమలగిరి సాగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో గత ప్రభుత్వం అమలు చేసిన ధరణితో సామాన్య ప్రజలు, రైతులు ఇబ్బందులు, అభద్రతా భావానికి గురయ్యారని, అలాంటి సమస్యల పరిష్కారానికి ఆర్వోఆర్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ చట్టాన్ని దేశానికే ఆదర్శంగా మారుస్తామని వివరించారు. ఆర్వోఆర్ చట్టాన్ని పటిష్ఠంగా అమలుచేసేందుకు పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం నెల్లికల్ గ్రామ రైతులతో శనివారం నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సలహాలు, సూచనలు తీసుకుని చట్టాన్ని పక్కాగా పట్టాలెక్కించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. "కాందిశీకుల భూములను 2005 చట్టం ప్రకారం సాగు చేసుకుంటున్న రైతులు రూ.450 చెల్లిస్తే కాస్ట్ ఆఫ్ పేమెంట్ కింద పట్టాలు అందిస్తాం. కొద్ది రోజుల్లో సర్వే పూర్తి చేసి అటవీ, రెవెన్యూ స్థలాలను సాగు చేసుకుంటున్న రైతులకు శాశ్వత పరిష్కారం చూపుతాం. వీలైతే డిసెంబరు 9న బహిరంగసభ ఏర్పాటు చేసి సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా తిరుమలగిరి మండలంలోని అర్హులైన పేదలకు ప్రభుత్వ భూములకు సంబంధించి పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కుందూరు జైవీర్‌రెడ్డి, బీఎల్ఆర్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నాందేవ్.. చిత్రంలో ఆయన కుటుంబసభ్యులు

సీఎంకు సౌదీ బాధితుడి కృతజ్ఞతలు

ఈనాడు, హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో సౌదీ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న నిర్మల్ జిల్లా ముథోల్ మండలం రావి గ్రామానికి చెందిన రాథోడ్ నాందేవ్ శనివారం సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇంటిపని కోసం కువైట్‌కు వెళ్లిన రవిని అక్కడి యజమాని అక్రమంగా సౌదీకి తరలించి ఒంటెలు కాపరిగా పని చేయించాడు. తాను నరకం అనుభవిస్తున్నానంటూ సీఎం రేవంత్‌ను వేడుకున్న వీడియో గత ఆగస్టులో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. స్పందించిన సీఎం అతడిని కాపాడాలని అధికారులను ఆదేశించారు. జీఏడీ అధికారులు కువైట్, సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయ అధికారులు, దిల్లీలోని విదేశాంగ శాఖ అధికారులతో మాట్లాడి నాందేవ్‌కు విముక్తి కలిగించారు. రవి తన కుటుంబసభ్యులతోపాటు ఎండీసీ ఛైర్మన్ అనిల్‌కుమార్, కాంగ్రెస్ ప్రవాస విభాగం నేతలు భీంరెడ్డి, స్వదేశ్, దేవేందర్, శ్రీనివాస్‌రావులతో సీఎంను కలిసి ఉపాధి కల్పించాలని కోరారు.

అప్పుల బాధతో ఆటో డ్రైవర్ బలవన్మరణం



పాపారావు

బోనకల్లు, న్యూస్‌టుడే: అప్పుల బాధతో ఓ ఆటోడ్రైవర్ బలవన్మరణానికి పాల్పడ్డ ఘటన ఖమ్మం జిల్లా బోనకల్లు మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన అమరబోయిన పాపారావు అలియాస్ ధనయ్య (32) కొద్ది నెలల క్రితం ఫైనాన్స్ కంపెనీలో అప్పు తీసుకొని ఓ ఆటో కొన్నాడు. నెలకు రూ.10 వేలు కిస్తీ కట్టాల్సి ఉంది. ఇటీవల రోజువారీ ఆదాయం తగ్గి కిస్తీలు కట్టడం భారంగా మారడంతో మనోవ్యథ చెందేవాడు. ఈ నేపథ్యంలో పాపారావు శుక్రవారం రాత్రి 1 గంట సమయంలో ఇంటికి రాగా ఇంతసేపూ ఎక్కడికి వెళ్లావని భార్య అడగటంతో... ఆమెతో గొడవపడ్డాడు. తర్వాత భార్యాపిల్లల్ని బలవంతంగా బయటకు పంపి ఆటో స్టార్ట్ చేసే తాడుతో ఉరివేసుకున్నాడు. పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు. పాపారావుకు భార్య నీలావతి, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

ఇన్‌ఫార్మర్ల నెపంతో ముగ్గురి హత్య

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్, సుక్మా జిల్లాల్లో పోలీస్ ఇన్‌ఫార్మర్ల నెపంతో ముగ్గురు యువకులను శుక్రవారం రాత్రి మావోయిస్టులు హత్య చేశారు. బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్‌స్టేషన్ పరిధి సావ్నార్ గ్రామానికి చెందిన అర్జున్ పూనెం(28), మోతు కుర్సం(29)లు తమ ఇళ్ల వద్ద ఉన్నారు. సాయంత్రం సమయంలో కొందరు మావోయిస్టులు వారిని కిడ్నాప్ చేసి గ్రామస్థుల సమక్షంలో వీరిద్దరిపై ప్రజాకోర్టు నిర్వహించారు. వీరిద్దరితో పాటు మరి కొంతమంది గ్రామస్థులు పోలీసు ఇన్‌ఫార్మర్లుగా పని చేస్తున్నారని ఆరోపించారు. యువకులిద్దరినీ నరికి దారుణంగా హత్య చేశారు. సుక్మా జిల్లా పెదబొడ్కెల్ గ్రామానికి చెందిన బార్సే ఎరా(31) అనే యువకుడు ఇంట్లో నిద్రిస్తుండగా శుక్రవారం అర్ధరాత్రి మావోయిస్టులు కిడ్నాప్ చేసి గ్రామ శివారులో హత్య చేశారు.



ఇలాంటి వ్యక్తుల నుంచి దూరంగా ఉండండి

సమస్యల పరిష్కారానికి ఏ మాత్రం ఆలోచించకపోగా, ఇతరులు చేసే ప్రతి సూచననూ తప్పుపట్టేవారు; నలుగురిలో ఆడంబరంగా కనిపించడానికి తహతహలాడేవారు; ఇతరుల గురించి వారు లేనప్పుడు చెడుగా మాట్లాడేవారు; మిమ్మల్ని చులకన చేసి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం దెబ్బతీసేవాళ్లు; ఎదుటివారి నుంచి ఎక్కువ ఆశించేవారు; నిజాయతీ లేనివారు.. ఇలాంటి వ్యక్తుల నుంచి దూరంగా ఉండండి. లేకపోతే మీకు మనశ్శాంతి కరవై మీ పని మీద శ్రద్ధ పెట్టలేరు.

– వాలా అఫ్సర్, కాలమిస్ట్

పీఎం జుగా.. పరిస్థితులిక మెరుగ్గా..!

● గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల వృద్ధికి అవకాశం ● రాష్ట్రంలోని 924 ఆవాసాల్లో అమలుకు ప్రతిపాదనలు

ఈనాడు, హైదరాబాద్: ఏజెన్సీలు, మైదాన ప్రాంతాల్లోని గిరిజన ఆవాసాల పరిధిలో 4జీ సర్వీసులు, అన్ని గ్రామాలకు నూరు శాతం విద్యుదీకరణ చేయాలని కేంద్రం నిర్ణయించింది. రాష్ట్రంలో 500 జనాభా దాటిన దాదాపు 924 గిరిజన ఆవాసాలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను చేపట్టనుంది. ఇప్పటివరకు అమల్లో ఉన్న పీఎం జనజాతి ఆదివాసీ న్యాయమహా అభియాన్‌ను ఉన్నతీకరించి ప్రధానమంత్రి జన్ జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్‌గా (పీఎం జుగా) మార్చింది. రానున్న ఐదేళ్ల కాలంలో ఎంపిక చేసిన ప్రాంతాల్లోని గిరిజనుల సామాజిక, ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనుంది. ఈ పథకం కింద ఐదేళ్లలో దేశవ్యాప్తంగా రూ.79,156 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపింది. పథకం వివరాలను ముసాయిదా రూపంలో ప్రకటించింది. ఇందులో భాగంగా 17 మంత్రిత్వశాఖలు ఆయా ప్రాజెక్టులు చేపట్టనున్నాయి. రాష్ట్రంలో ఈ పథకం అమలు కోసం నాలుగు కమిటీలు వేయాలని కేంద్రం తెలిపింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో అపెక్స్ కమిటీ పథకం అమలును పర్యవేక్షిస్తుంది. దీంతోపాటు రాష్ట్ర, జిల్లా, మండలస్థాయుల్లో కమిటీలు.. మౌలిక సదుపాయాలు, ఇతర పనుల ప్రతిపాదనల్ని నోడల్ విభాగమైన గిరిజన సంక్షేమశాఖ ద్వారా పంపించనున్నాయి. పీఎం జుగా కార్యక్రమాలకు ప్రత్యేక విధివిధానాలు త్వరలో జారీ చేస్తామని వెల్లడించింది. గిరిజన జీవన పర్యాటకం కోసం స్వదేశీదర్శన్ పేరిట నూరు శాతం నిధులతో హోం స్టే గృహాలు నిర్మించనున్నట్లు పేర్కొంది.



చేపట్టే కార్యక్రమాలివీ..

- ★ కరెంటు లేని గిరిజన ఆవాసాల్లో కుటుంబాలు, ప్రభుత్వ విభాగాలకు విద్యుత్తు సౌకర్యం, రహదారుల అభివృద్ధి
- ★ ఏజెన్సీ ప్రాంతాల్లో 5 కి.మీ., మైదాన ప్రాంతాల్లో 10 కి.మీ. దూరంలో హెల్త్‌సెంటర్ లేకుంటే సంచార మెడికల్ యూనిట్ ఏర్పాటు, గిరిజన కుటుంబాలకు ఆయుష్మాన్ భారత్ వైద్య బీమా కార్డుల పంపిణీ.
- ★ గిరిజన రైతుల సుస్థిర వ్యవసాయ కార్యక్రమాల కోసం నిధుల కేటాయింపు; పశుపోషణ కార్యక్రమాలు.

కొత్త అంగన్‌వాడీలకు రూ.12 లక్షలు..

రాష్ట్రంలో ఇప్పటివరకు అమలైన పీఎం జనజాతి ఆదివాసీ న్యాయమహా అభియాన్ కింద 81 గిరిజన ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి మహిళా శిశు సంక్షేమశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. పాత నిబంధనల ప్రకారం కేంద్రం 60, రాష్ట్రం 40 శాతం నిధులు భరించాలి. కానీ కొత్త నిబంధనల ప్రకారం పూర్తి నిధులు కేంద్రమే భరిస్తుంది. గిరిజన ప్రాంతాల్లో కొత్త అంగన్‌వాడీ కేంద్రాలకు రూ.12 లక్షల చొప్పున నిధులివ్వనుంది. ప్రస్తుతం కొనసాగుతున్న కేంద్రాల ఉన్నతీకరణకు రూ.లక్ష చొప్పున అందించనుంది.

నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గుండెపోటుతో మృతి

సినీ, రాజకీయ ప్రముఖుల సంతాపం



గాయత్రి

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: ప్రముఖ సినీనటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి(38) గుండెపోటుతో మృతిచెందారు. శుక్రవారం మధ్యాహ్నం ఛాతీలో నొప్పి రావడంతో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ అర్ధరాత్రి ఒంటిగంటకు మరణించారు. రాజేంద్రప్రసాద్ దంపతులకు కుమార్తెతోపాటు కుమారుడు బాలాజీ ఉన్నారు. గాయత్రికి ప్రైవేటు ఉద్యోగి రాజ్‌కుమార్‌తో వివాహం కాగా వారికి కుమార్తె సాయితేజస్వి ఉన్నారు. శనివారం ఉదయం కేపీహెచ్‌బీ ఏడో ఫేజ్‌లోని ఇందూ విల్లాస్‌లోని రాజేంద్రప్రసాద్ నివాసానికి గాయత్రి భౌతికకాయాన్ని తరలించారు. రాజేంద్రప్రసాద్, ఆయన కుటుంబ సభ్యులను సినీనటులు చిరంజీవి, వెంకటేశ్, అల్లు అర్జున్, సాయికుమార్, దర్శకులు త్రివిక్రమ్, నాగ్ అశ్విన్, పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. మీడియాతో చిరంజీవి మాట్లాడుతూ.. 'నా పిల్లలు, రాజేంద్రప్రసాద్ పిల్లలు కలిసి పెరిగారు. మా కుటుంబాలు ఎప్పుడు కలిసినా వారి ఎదుగుదల గురించే మాట్లాడుకునేవాళ్లం. గాయత్రి అకాల మరణం నన్ను కలిచివేసింది. అందరినీ నవ్వించే రాజేంద్రప్రసాద్ ఇంట్లో విషాదం చోటుచేసుకోవడం బాధాకరం' అని ఆవేదన వ్యక్తంచేశారు. గాయత్రి అంత్యక్రియలు కేపీహెచ్‌బీలోని కైలాసవాసంలో ఆదివారం నిర్వహిస్తారు.



సీఎం రేవంత్‌రెడ్డికి చెక్కును అందజేస్తున్న ఎస్ఆర్ఆర్ ప్రాజెక్ట్స్ ప్రతినిధులు కృష్ణారావు, శ్రీనివాస్, చిత్రంలో కె.ఎస్.రామారావు, మురళి

సీఎం సహాయ నిధికి ఎస్ఆర్ఆర్ రూ.50 లక్షల విరాళం

ఈనాడు, హైదరాబాద్: వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధికి ఎస్ఆర్ఆర్ ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ రూ.50 లక్షల విరాళాన్ని ప్రకటించింది. ఈ మేరకు సంస్థ ప్రతినిధులు అల్లూరి శ్రీనివాస్, పరుచూరి మురళీకృష్ణ, కె.ఎస్.రామారావు, అడుసుమిల్లి కృష్ణారావులు శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సంబంధిత చెక్కును అందజేశారు.

హైకోర్టు ఉత్తర్వుల ఉల్లంఘనలపై విద్యాశాఖ ఉన్నతాధికారులకు నోటీసులు

ఈనాడు, హైదరాబాద్: ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో సీఎస్ఈలో సీట్ల పెంపునకు అనుమతించాలన్న ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, సాంకేతిక విద్య కమిషనర్ ఎ.శ్రీదేవసేన, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, టీజీ ఈఏపీ సెట్ కన్వీనర్ డాక్టర్ బి.డీన్‌కుమార్‌లకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. సీట్ల పెంపునకు అనుమతించకపోవడాన్ని కోర్టు ధిక్కరణగా ఎందుకు పరిగణించరాదో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఏఐసీటీఈ, జేఎన్‌టీయూలు ఆమోదించిన ప్రకారం కంప్యూటర్ సైన్స్ తదితర కోర్సుల్లో సీట్ల పెంపునకు అనుమతించాలని, వాటి భర్తీకి మాప్-అప్ కౌన్సెలింగ్ నిర్వహించాలని సెప్టెంబరు 9న కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. వీటిని అమలు చేయకపోవడంపై కేఎంఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఎంఎల్ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఎంజీఆర్, సీఎంఆర్ ఇంజినీరింగ్ కాలేజీ, చంద్రమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ, మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ, విద్యాజ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ తదితర కాలేజీలు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలుచేశాయి. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ సీట్ల పెంపునకు అనుమతించాలంటూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లిందన్నారు. ఈ ఉత్తర్వులనే సుప్రీంకోర్టు సమర్థించిందన్నారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.



హరియాణాలోని కురుక్షేత్రలో శనివారం ఓటు వేయడానికి గుర్రంపై వచ్చిన భాజపా నాయకుడు నవీన్ జిందాల్

మహిళా నేతకు వేధింపులు..
కాంగ్రెస్‌పై మండిపడిన భాజపా

దిల్లీ: అందరూ చూస్తుండగా ఒక మహిళను లైంగికంగా వేధించారంటూ కాంగ్రెస్‌పై భాజపా తీవ్ర విమర్శలు గుప్పించింది. సంబంధిత దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. కాంగ్రెస్ ఎంపీ, హరియాణా నేత దీపేందర్ హుడ్డా, ఇతర నేతలు వేదికపై ఉన్న సమయంలోనే ఈ ఘటన చోటుచేసుకుందని దుయ్యబట్టింది. ‘‘అందరూ చూస్తుండగా కాంగ్రెస్ నేతలున్న వేదికపై ఒక మహిళా నేతకు వేధింపులు ఎదురయ్యాయి. పార్టీ కార్యక్రమంలో, బహిరంగ ప్రదేశాల్లోనే మహిళలకు భద్రత లేకపోతే ఇక రాష్ట్రంలోని మహిళలు ఎలా సురక్షితంగా ఉంటారు? ఇది మహిళా వ్యతిరేక పార్టీ. హుడ్డా మద్దతుదారులపై ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ చర్యలు తీసుకుంటారా..?’’ అని భాజపా ప్రతినిధి షెహజాద్ పూనావాలా ప్రశ్నించారు. కాంగ్రెస్ సీనియర్ నేత కుమారి సెల్జా ఈ ఘటనను ఖండించారు. రాజకీయాల్లో ఎదిగేందుకు ఎంతో కష్టపడి పనిచేస్తోన్న ఓ మహిళకు ఇలాంటి పరిస్థితి ఎదురుకావడం తీవ్రంగా ఖండించదగినదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జానీమాస్టర్‌కు
జాతీయ పురస్కారం తాత్కాలిక నిలిపివేత

ఈనాడు, హైదరాబాద్: నృత్య దర్శకుడు షేక్ జానీ బాషా అలియాస్ జానీమాస్టర్‌కు ప్రకటించిన జాతీయ అవార్డును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు నేషనల్ ఫిల్మ్ అవార్డు సెల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. 2022 సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ నృత్య దర్శకుడిగా జానీ ఎంపికయ్యారు. ఈ నెల 8న దిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో పురస్కారం అందుకోవాల్సి ఉంది. అయితే తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు ఓ సహాయ నృత్యదర్శకురాలు ఆయనపై ఇటీవల నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోక్సో కేసు నమోదు కావడంతో అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ అభియోగాల నేపథ్యంలో ఆయనకు ప్రకటించిన అవార్డును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు, ఆహ్వానపత్రికను రద్దు చేస్తున్నట్లు సెల్ పేర్కొంది. కాగా పురస్కార కార్యక్రమానికి వెళ్లేందుకు జానీకి న్యాయస్థానం ఈ నెల 6 నుంచి 9 వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

సింగపూర్‌లో ‘నమస్తే భారత్’ ప్రదర్శన

సింగపూర్: భారత్, సింగపూర్‌ల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి వచ్చే ఏడాదికి 60 ఏళ్లు పూర్తవుతున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని 2025లో రెండు దేశాలు సంబరాలు జరుపుకొంటాయని, తమ ప్రజల మధ్య సంబంధాల వృద్ధికి ప్రాధాన్యమిస్తాయని సింగపూర్‌లోని భారత హై కమిషనర్ శిల్పాక్ ఆంబులే తెలిపారు. ‘నమస్తే భారత్’ పేరిట శనివారం ఇక్కడ వాణిజ్య ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. భారత్‌లో తయారైన వస్తువులను ఈ కార్యక్రమంలో ప్రదర్శిస్తున్నారు. మూడు రోజులపాటు జరిగే నమస్తే భారత్ ప్రదర్శనను 25,000 మంది సందర్శిస్తారని అంచనా. చిరుధాన్యాలతో తయారైన ఆహార వస్తువులు ప్రదర్శనలో విశేషంగా నిలుస్తున్నాయి.

నవరాత్రి వేడుకల సందడిలో..
స్నేహితుణ్ని నిర్బంధించి యువతిపై గ్యాంగ్‌రేప్

వడోదర: గుజరాత్‌లోని వడోదర నగర శివారులో ఓ టీనేజీ యువతిపై గుర్తుతెలియని వ్యక్తులు కొందరు సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు శనివారం వెల్లడించారు. ఆమెతోపాటు ఉన్న స్నేహితుణ్ని నిర్బంధించి ఈ అఘాయిత్యం చేశారు. నగరమంతా నవరాత్రి వేడుకల సందడిలో ఉండగా ఈ దారుణం జరిగింది. తన బాల్య స్నేహితుణ్ని కలిసేందుకు రాత్రి 11.00 గంటల ప్రాంతంలో ఆమె లక్ష్మీపుర ప్రాంతానికి వెళ్లినట్లు వడోదర గ్రామీణ ఎస్పీ రోహన్ ఆనంద్ తెలిపారు. అర్ధరాత్రి సమయంలో వీరిద్దరూ నగరంలోకి వచ్చేందుకు స్కూటీపై బయలుదేరగా.. ద్విచక్ర వాహనాలపై వస్తున్న ముగ్గురు వ్యక్తులు నిర్మానుష్య ప్రదేశంలో అటకాయించారన్నారు. ఆ ముగ్గురిలో ఓ వ్యక్తి యువతి స్నేహితుణ్ని నిర్బంధించగా, మిగతా ఇద్దరూ ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు ఎస్పీ తెలిపారు. నిందితులు వెళ్లిపోయాక బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో ఘటనాస్థలిలో గాలించి, ఆధారాలు సేకరించామన్నారు. నిందితుల అరెస్టుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ఇరాన్‌పై భారీస్థాయిలో
విరుచుకుపడతాం

- వ్యూహరచన సాగుతోంది
- ఇజ్రాయెల్ సైన్యం ప్రకటన
- అణు, చమురు క్షేత్రాలే లక్ష్యం!
- లెబనాన్‌పై కొనసాగుతున్న దాడులు
- హెజ్‌బొల్లాకు మరో దెబ్బ
- శుక్రవారం నుంచి దొరకని ఛైర్మన్ సఫీద్దీన్ ఆచూకీ



ఇజ్రాయెల్ బాంబు దాడుల అనంతరం దక్షిణ లెబనాన్ నుంచి వెలువడుతున్న పొగ

టెల్ అవీవ్: దాదాపు 200 క్షిపణులతో తమపై దాడి చేసిన ఇరాన్‌పై భీకరస్థాయిలో విరుచుకుపడతామని శుక్రవారం ఇజ్రాయెల్ సైన్యం(ఐడీఎఫ్) ప్రకటించింది. రానున్న ఏడు రోజుల్లో ఈ దాడి జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇందుకోసం వ్యూహరచన జరుగుతోందని ఐడీఎఫ్ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ప్రధాని బెంజమిన్ నెతన్యాహు దగ్గరకు దాడికి సంబంధించిన ప్రతిపాదనలు చేరినట్లు సమాచారం. వీటిని నెతన్యాహుతో పాటు రక్షణమంత్రి యోవ్ గలాంట్ ఆమోదించాల్సి ఉంది. అయితే ఇరాన్ అణుక్షేత్రాలపై దాడులు చేయాలా.. చమురు క్షేత్రాలపై విరుచుకుపడాలా అన్న అంశంపై ఇజ్రాయెల్ భద్రతా క్యాబినెట్‌లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ విషయంలో నెతన్యాహు.. అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ప్రత్యామ్నాయాలను ఆలోచించాలని ఇజ్రాయెల్ ప్రధానికి బైడెన్ యంత్రాంగం నచ్చచెప్పే ప్రయత్నం చేస్తోంది. అగ్రరాజ్యం మాటను ఎంతవరకు నెతన్యాహు పాటిస్తారన్నది అనుమానాస్పదమే. ఇరాన్‌లోని చమురు క్షేత్రాలను లక్ష్యంగా చేసుకుంటే.. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగుతాయని అమెరికా ఆందోళన చెందుతోంది. ‘‘నేను నెతన్యాహు స్థానంలో ఉంటే చమురు క్షేత్రాలపై దాడి చేయడం కంటే ఇతర ప్రత్యామ్నాయాలను ఆలోచిస్తాను’’ అని అమెరికా అధ్యక్షుడు బైడెన్ తెలిపారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాత్రం ఇరాన్ అణుస్థావరాలపైనే ఇజ్రాయెల్ దాడి చేయొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. అయితే అణుస్థావరాలతో పాటు.. చమురు క్షేత్రాలనూ లక్ష్యంగా చేసుకొనే అవకాశం ఉందని ఐడీఎఫ్ వర్గాలు పేర్కొంటున్నాయి.

సఫీద్దీన్ చనిపోయాడా..!

అధినేత నస్రల్లా సహా కీలక కమాండర్లను కోల్పోయిన హెజ్‌బొల్లాకు మరో షాక్. కార్యనిర్వాహకమండలి ఛైర్మన్ హాషీమ్ సఫీద్దీన్‌తో ఆ సంస్థకు సంబంధాలు తెగిపోయాయి. ఆయనకు సంబంధించి శుక్రవారం నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని హెజ్‌బొల్లా వర్గాలు తెలిపాయి. సఫీద్దీన్.. నస్రల్లాకు దగ్గరి బంధువు. హెజ్‌బొల్లా పగ్గాలను కూడా ఆయన చేపడతారని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే సఫీద్దీన్ లక్ష్యంగా బీరుట్‌లోని దాహియాపై శుక్రవారం ఉదయం ఐడీఎఫ్ భారీస్థాయిలో విరుచుకుపడింది. ఓ బంకర్‌లో హెజ్‌బొల్లా నేతలతో సఫీద్దీన్ భేటీ కానున్నారన్న పక్కా సమాచారంతోనే దాడులు నిర్వహించింది. చాలా భవనాలు నేలమట్టం చేసింది. ఆ శిథిలాల కిందే సఫీద్దీన్ మృతదేహం ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే దాడులకు ఇజ్రాయెల్ విరామం ఇవ్వకపోవడంతో సహాయక చర్యలు కొనసాగడం లేదు. పరిస్థితి తీవ్రత నేపథ్యంలో ఇజ్రాయెల్ దాడులు ఆపేలా చూడాలని అంతర్జాతీయ సమాజానికి లెబనాన్ ప్రభుత్వం, హెజ్‌బొల్లా విజ్ఞప్తి చేశాయి.

మరో ఇద్దరు హమాస్ నేతలు హతం

హెజ్‌బొల్లా లక్ష్యంగా లెబనాన్‌పై భీకర దాడులు చేస్తున్న ఇజ్రాయెల్... హమాస్ నేతలనూ వదిలిపెట్టడం లేదు. ఇద్దరు కీలక హమాస్ నేతలను (సయీద్ అతల్లా అలీ, మహమ్మద్ హుస్సేన్ అల్-లావిస్) శుక్రవారం హతమార్చింది. వీరి మరణాలను హమాస్ కూడా ధ్రువీకరించింది. ఉత్తర లెబనాన్ ట్రిపోలిలోని పాలస్తీనా శరణార్థుల శిబిరంపై జరిగిన దాడుల్లో అల్ ఖసమ్ బ్రిగేడ్ సాయుధ విభాగ సభ్యుడైన సయీద్ అతల్లా మృతి చెందారని హమాస్ తెలిపింది. దాడిలో అత్లాకు చెందిన ముగ్గురు కుటుంబ సభ్యులూ ప్రాణాలు కోల్పోయారని పేర్కొంది. బెకాలోయపై జరిగిన దాడిలో హుస్సేన్ చనిపోయారు. హుస్సేన్.. లెబనాన్‌లోని హమాస్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో సభ్యుడు. లెబనాన్‌పై శుక్రవారం ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 24 మంది మృతి చెందారు. 127 మందికి గాయాలయ్యాయి. ఈ విషయాన్ని లెబనాన్ ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది. గాజా, లెబనాన్ ప్రజలకు సంఘీభావంగా పారిస్‌లో వేల మంది శుక్రవారం ప్రదర్శనలు నిర్వహించారు. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గాజాలో యుద్ధం ఆపాలని డిమాండ్ చేశారు.

మహారాష్ట్రలో పోలీసులపై రాళ్ల దాడి

- 21 మందికి గాయాలు

అమరావతి, జమ్మూ: దైవదూషణకు పాల్పడి, మతపరంగా అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని కోరుతూ మహారాష్ట్రలోని అమరావతిలో కొందరు ఆందోళనకారులు పోలీసులపై రాళ్లు రువ్వారు. శుక్రవారం రాత్రి జరిగిన ఈ ఘటనలో 21 మంది పోలీసులు గాయపడగా.. 10 పోలీసు వ్యాన్లు ధ్వంసమైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనల తర్వాత ఆ వ్యాఖ్యలు చేసిన గాజియాబాద్‌కు చెందిన యతి నరసింహానంద్ మహారాజ్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు ప్రకటించడంతో నిరసనకారులు వెనక్కి తగ్గారు. పోలీసులపై దాడికి సంబంధించి 1,200 మందిపై కేసు నమోదు చేశామని, ఇప్పటి వరకూ 26 మందిని గుర్తించినట్లు అమరావతి పోలీస్ కమిషనర్ నవీన్ చంద్రారెడ్డి వెల్లడించారు. జమ్మూ కశ్మీర్‌లోని జమ్మూ, రాజౌరీ జిల్లాల్లోనూ దైవదూషణకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. ఈ నిరసనల్లో ఇతర మతస్థులూ పాల్గొని, మత సామరస్యాన్ని కాపాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడం విశేషం. అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదైనట్లు పోలీసులు వారికి సర్ది చెప్పారు. మరోవైపు నరసింహానంద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఆయన సహాయకుడు తెలిపారు. దీనిపై పోలీసులు ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు.

నీతీశ్‌కు భారతరత్న ఇవ్వాలని పట్నాలో పోస్టర్లు

పట్నా: బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్‌కు దేశ అత్యున్నత పౌరపురస్కారమైన ‘భారతరత్న’ ఇవ్వాలని కోరుతూ శనివారం పట్నాలో పలుచోట్ల వెలిశాయి. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి నీతీశ్‌కుమార్ హాజరవుతున్న నేపథ్యంలో జేడీయూ కార్యాలయం వద్ద ఈ పోస్టర్లు కనిపించాయి. దీనిపై జేడీయూ సీనియర్ నేత ఒకరు మాట్లాడుతూ.. భారతరత్న గౌరవానికి నీతీశ్ పూర్తిగా అర్హులని అన్నారు. ‘‘నీతీశ్ తన సీఎం కుర్చీని ఖాళీచేయాలని భాజపా ఒత్తిడి పెంచడంతోనే జేడీయూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెలసిన ‘భారతరత్న’ పోస్టర్లు జేడీయూ అయోమయంలో ఉందనడానికి నిదర్శనం’’ అని ఆర్జేడీ విమర్శించింది.

ఎల్జీ దగ్గరకు వెళ్లడంలో హైడ్రామా

- దిల్లీలో ఆప్, భాజపా కలిశాయి.. కలహించుకున్నాయి
- కలిసి రావాలని భాజపా ఎమ్మెల్యే కాళ్లు మొక్కిన మంత్రి



ఎల్జీ వద్దకు రావాలంటూ భాజపా శాసనసభ్యుడు విజేందర్ గుప్తా కాళ్లు మొక్కుతున్న మంత్రి సౌరభ్ భరద్వాజ్

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలోని బస్సుల్లో మార్షల్స్‌ను పునరుద్ధరించాలని కోరుతూ లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) దగ్గరకు వెళ్లే విషయంలో శనివారం హైడ్రామా చోటుచేసుకుంది. అధికార ఆప్, భాజపా ఎల్జీ దగ్గరకు కలిసి వెళ్లినా ఆ వెంటనే కలహించుకున్నాయి.

మార్షల్స్ పునరుద్ధరణ కోసం ఎల్జీ సక్సేనా వద్దకు వెళ్లాలని నిర్ణయించిన ఆప్ నేతలు.. తొలుత భాజపా ఎమ్మెల్యే విజేందర్ గుప్తా దగ్గరకు వెళ్లారు. గుప్తా కాళ్లపై పడిన మంత్రి సౌరభ్ భరద్వాజ్ ఎల్జీ వద్దకు రావాలని కోరారు. దీంతో ఆయన అంగీకరించారు. ఆయన బయలుదేరడంతో సీఎం ఆతిశీ తన కారును వదిలి వెళ్లి గుప్తాతో కారులో కూర్చున్నారు. వారంతా కలిసి ఎల్జీ ఇంటికి వెళ్లారు. సీఎంతోపాటు భాజపా ఎమ్మెల్యేలు ఎల్జీ ఇంటి లోపలికి వెళ్లారు. ఈలోగా విజ్ఞాపన పత్రంపై భాజపా ఎమ్మెల్యేలు సంతకాలు చేయలేదని, మార్షల్స్‌ను పునరుద్ధరించాలన్న క్యాబినెట్ నోట్‌ను ఆమోదించాలని ఎల్జీని కోరలేదని ఆప్ నేతలు ఆందోళనకు దిగారు. సీఎం లోపల ఉండగానే వారు ఆందోళన చేపట్టడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఎల్జీతో భేటీ అనంతరం ముఖ్యమంత్రి ఆతిశీ కూడా భాజపా తీరును తప్పుబట్టారు. భాజపా వంచనకు పాల్పడిందని ఆరోపించారు. ఎల్జీ సంతకం చేయకపోవడంతో 10,000 మంది మార్షల్స్ రోడ్డునపడ్డారని ఆప్ నేతలు ఆరోపించారు. బస్సు మార్షల్స్ పునరుద్ధరణపై శనివారం ఉదయం భాజపా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి ఆతిశీని కలిశారు. దీంతో వెంటనే క్యాబినెట్ సమావేశమై పునరుద్ధరణకు ఆమోదం తెలుపుతామని ఆమె తెలిపారు. అన్నట్లుగానే వెంటనే సమావేశం ఏర్పాటు చేసి ఆమోదించారు. ఆ క్యాబినెట్ నోట్‌ను ఎల్జీ చేత ఆమోదింపజేసేందుకు కలిసి రావాలని భాజపా ఎమ్మెల్యేలకు ఆప్ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిని భాజపా ఎమ్మెల్యేలు తోసిపుచ్చారని, బతిమాలాక వచ్చారని, చివరకు వెనకడుగు వేశారని ఆప్ నేతలు ఆరోపించారు.

సర్వీస్ రైఫిల్‌తో కాల్చుకొని సైనికుడి ఆత్మహత్య

జమ్మూ: జమ్మూకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో శనివారం సైనిక సిబ్బంది ఒకరు తన సర్వీస్ రైఫిలుతో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడిని ఉత్తరాఖండ్‌కు చెందిన మనీశ్ బిష్త్‌గా గుర్తించారు. బాలాకోట్ సెక్టారులో సెంట్రీ విధుల్లో ఉండగా ఆత్మహత్య చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకుంటామన్నారు.

బెంగాల్‌లో కొనసాగుతున్న జూడాల నిరసనలు

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో విధుల బహిష్కరణను పూర్తిగా విరమిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ జూనియర్ డాక్టర్ (జూడా)లు శనివారం సైతం నిరసనలు తెలియజేశారు. రాత్రి నుంచి కురిసిన వర్షాన్ని కూడా లెక్కచేయకుండా నిరసనలు కొనసాగించారు. శుక్రవారం ఎస్ఎస్‌కేఎం ఆసుపత్రి నుంచి ఎస్ప్లనేడ్ ప్రాంతం వరకూ నిర్వహించిన ర్యాలీలో కొందరు వైద్యులను పోలీసులు దూషించారని, లాఠీచార్జి జరిపారని ఆరోపించారు. ఈ చర్యలపై పోలీసులు క్షమాపణలు తెలిపేంతవరకూ బైఠాయింపు కొనసాగుతుందని తేల్చిచెప్పారు. కాగా జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనలో తమ డిమాండ్లను 24గంటల్లోగా నెరవేర్చకపోతే నిరాహార దీక్షకు పూనుకుంటామని శుక్రవారం రాత్రి 8.30 గంటల సమయంలో జూడాలు బెంగాల్ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. ఆందోళనల్లో పెద్ద గడియారాన్ని ప్రదర్శించారు. అటు విధులు నిర్వర్తిస్తూనే, ఇటు నిరసన తెలియజేస్తామని, తమ నిరసనలో ప్రతి నిమిషం, ప్రతి గంటను ట్రాక్ చేయడానికి ఈ పెద్ద గడియారం ప్రదర్శిస్తున్నామని ఆందోళనకారుల్లో ఒకరు తెలిపారు.

రష్యా యుద్ధ విమానాన్ని కూల్చేసిన ఉక్రెయిన్

కీవ్: రష్యాకు ఎదురుదెబ్బ తగిలింది. ఆ దేశానికి చెందిన యుద్ధ విమానాన్ని శనివారం కూల్చేశామని ఉక్రెయిన్ సైన్యం ప్రకటించింది. కోస్టియాంటినివ్కా నగరంలో రష్యా బాంబర్‌ను నేలకూల్చామని వెల్లడించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఉక్రెయిన్ సైన్యం విడుదల చేసింది. అందులో ఓ ఇంటిపై విమానం కూలిపోతున్న దృశ్యాలున్నాయి. మరోవైపు పాక్షికంగా ఆక్రమించుకున్న దొనెట్స్క్ ప్రాంతంలో జెలానీ గ్రామాన్ని స్వాధీనం చేసుకున్నామని రష్యా ప్రకటించింది.



ఉక్రెయిన్‌లోని దొనెట్స్క్ రీజియన్‌లో శనివారం కూల్చివేసిన రష్యా యుద్ధ విమానం శకలాన్ని పరిశీలిస్తున్న ఉక్రెయిన్ సైనికులు



పాలస్తీనియన్లకు మద్దతుగా ఐర్లాండ్‌లోని డబ్లిన్‌లో శనివారం ప్రదర్శన నిర్వహిస్తున్న ప్రజలు

పాలస్తీనియన్లకు మద్దతుగా భారీ ప్రదర్శనలు

- ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నినాదాలు

రోమ్: గాజా యుద్ధానికి సోమవారంతో ఏడాది కావస్తున్న సమయంలో వేల సంఖ్యలో ప్రదర్శనకారులు శనివారం ఐరోపా వ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహించారు. కాల్పుల విరమణ డిమాండ్ చేస్తూ రోమ్, లండన్, పారిస్ సహా పలు నగరాల్లో కదం తొక్కారు. పాలస్తీనియన్లకు సంఘీభావం తెలిపారు. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రోమ్‌లో ప్రదర్శనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు జలఫిరంగులు ప్రయోగించారు. ఆది, సోమవారాల్లో కూడా ప్రపంచవ్యాప్తంగా పలు నగరాల్లో భారీ ప్రదర్శనలు జరగనున్నాయి.

జమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం కాదు

- రామ్‌నాథ్ కోవింద్ వ్యాఖ్య

దిల్లీ: జమిలి ఎన్నికల ఆలోచనను రాజ్యాంగ రూపశిల్పులు పరిగణనలోకి తీసుకున్నారని, అందువల్ల దాన్ని రాజ్యాంగ విరుద్ధంగా భావించరాదని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పేర్కొన్నారు. దీన్ని అమలు చేయడానికి అవసరమైన రాజ్యాంగ సవరణలను.. సంబంధిత కమిటీ పరిశీలిస్తుందని చెప్పారు. అంతిమంగా దీనిపై పార్లమెంటుదే తుది నిర్ణయమని తెలిపారు. శనివారం ఆయన ఇక్కడ లాల్ బహదూర్ శాస్త్రి స్మారక ఉపన్యాసం ఇచ్చారు. స్వాతంత్ర్యం తర్వాత మొదటి నాలుగు లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఉమ్మడిగానే జరిగాయని గుర్తుచేశారు. అందువల్ల జమిలి ఎన్నికలను రాజ్యాంగ విరుద్ధంగా ఎలా అభివర్ణిస్తారని విమర్శకులను ప్రశ్నించారు. జమిలి ఎన్నికలపై ఏర్పడ్డ కమిటీకి కోవింద్ నేతృత్వం వహించిన సంగతి తెలిసిందే.

సబర్మతి ఎక్స్‌ప్రెస్ ఇంజిన్‌లో ఇరుక్కుపోయిన సైకిల్

- యూపీలో ఘటన

సంత్ కబీర్ నగర్: ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ రైలు ఇంజిన్‌లో సైకిల్ ఇరుక్కుపోయింది. రైలు పట్టాలపై పడి ఉన్న సైకిల్‌పై రైలు ప్రయాణించడంతో అది కాస్త ఇంజిన్‌లో ఇరుక్కుపోయింది. దీనిని గమనించిన లోకో పైలట్ వెంటనే రైలును ఆపి సైకిల్‌ను తొలగించడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎటువంటి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. శనివారం ఉదయం 6 గంటల సమయంలో ఖలీలాబాద్, మగ్‌హర్ రైల్వే స్టేషన్ల మధ్య ప్రయాణిస్తున్న గోరఖ్‌పుర్-అహ్మదాబాద్ సబర్మతి ఎక్స్‌ప్రెస్‌లో ఈ ఘటన జరిగింది. ఘటన జరిగిన స్థలంలో కొందరు వ్యక్తులు రైల్వే ట్రాక్‌ను దాటుతుంటారని పోలీసులు తెలిపారు. దీనిపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

మహిళపై 72 మంది రేప్ చేసిన కేసు..
వీడియోల వీక్షణకు ప్రజలకు అనుమతి

ఇంటర్నెట్ డెస్క్: ఫ్రాన్స్‌లో ఓ వ్యక్తి తన భార్యకు మత్తుమందు ఇచ్చి.. పలువురితో అత్యాచారం చేయించిన కేసు తాజా విచారణ సందర్భంగా న్యాయమూర్తి సంచలన నిర్ణయం వెలువరించారు. వీడియో ఆధారాలు ప్రదర్శిస్తున్నప్పుడు కోర్టులో ఉన్న సాధారణ పౌరులు కూడా వాటిని చూడొచ్చని వెల్లడించారు. అయితే, సున్నిత మనస్కులతోపాటు మైనర్లు ఆ సమయంలో కోర్టు పరిసరాల్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాస్తవాలను వెలికితీసే క్రమంలో కచ్చితంగా అవసరమైతేనే ఈ వీడియోలను ప్రదర్శించనున్నారు. ఫ్రాన్సులోని ప్రభుత్వరంగ సంస్థ ఉద్యోగి (71) తన భార్యతో ఏళ్లతరబడి అత్యంత పాశవికంగా వ్యవహరించాడు. రాత్రిపూట ఆమె ఆహారంలో రహస్యంగా డ్రగ్స్ కలిపేవాడు. ఆమె మత్తులోకి జారుకున్నాక కొందరు వ్యక్తుల్ని ఇంటికి రప్పించి, వారు ఆమెపై లైంగికదాడికి పాల్పడుతుంటే రహస్య కెమెరాల్లో రికార్డు చేసేవాడు. ఇలా 2011 నుంచి 2020 మధ్య దాదాపు పదేళ్లపాటు అకృత్యాలు కొనసాగాయి. మొత్తం 72 మందితో 92 సార్లు ఆమెపై అత్యాచారం చేయించినట్లు దర్యాప్తులో తేలింది. అత్యాచారాలకు పాల్పడినవారిలో 51 మందిని గుర్తించగా, మిగిలినవారి ఆచూకీ ఇంకా తెలియరాలేదు.

కేసీ వేణుగోపాల్ వైఖరి రాజ్యాంగవిరుద్ధం : దుబే

- స్పీకర్‌కు లేఖ రాసిన భాజపా ఎంపీ

దిల్లీ: కేంద్ర ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేసేలా, దేశ ఆర్థికవ్యవస్థను దెబ్బతీసేలా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) ఛైర్మన్, కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ లేనిపోని అంశాలను లేవనెత్తుతున్నారని భాజపా ఎంపీ, పీఏసీ సభ్యుడు నిశికాంత్ దుబే మండిపడ్డారు. దీనిపై దుబే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. ‘‘వేణుగోపాల్ తన పదవిని, పీఏసీ విధి విధానాలను దుర్వినియోగం చేశారు. ‘టూల్ కిట్’లో భాగంగా ఆయన పనిచేస్తున్నారు. అక్టోబరు 24న తమ ముందు హాజరై ఆర్థిక అవకతవకల ఆరోపణలపై వాంగ్మూలం ఇవ్వాలని సెబీ చీఫ్‌ను కమిటీ విచారణ పేరిట ఆదేశించడం అహంకారంతో కూడిన చర్య’’ అని ఆయన లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వం తరఫున సెబీకి వ్యతిరేకంగా కాగ్ ఎటువంటి నివేదిక ఇవ్వకపోయినా ఇలా ఆదేశించడం పార్లమెంటు నిబంధనలను కూడా ఉల్లంఘించడమేనని తెలిపారు. వేణుగోపాల్‌ను నియంత్రించవలసిందిగా స్పీకర్‌ను దుబే కోరారు.

ఆ ద్రోహులను చేర్చుకునేదే లేదు: ఉద్ధవ్ ఠాక్రే



ముంబయి: మహారాష్ట్రలో అధికారపక్ష నేతలు త్వరలో నిరుద్యోగులుగా మారనున్నారని, వారికి తమ పార్టీలో ప్రవేశం ఉండదని మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే చెప్పారు. ‘‘అసెంబ్లీ ఎన్నికలకు మహారాష్ట్ర సిద్ధమవుతోంది. అధికారం కోల్పోబోతున్న నేతలు ఉద్యోగాల కోసం మళ్లీ మా వద్దకు వస్తారు. అలాంటి దేశద్రోహులకు పార్టీలో చోటు ఉండదు. వారికి ఉద్యోగం ఇవ్వబోను’’ అని పేర్కొన్నారు. 2022లో రాష్ట్రంలో రాజకీయ అస్థిరత నెలకొందని, ఆ తర్వాత ప్రధాని మోదీ ఎలాంటి భారీ ప్రాజెక్టును మహారాష్ట్రలో ప్రారంభించలేదని విమర్శించారు.

రాజస్థాన్ డిప్యూటీ సీఎం కుమారుడికి ట్రాఫిక్ జరిమానా

జైపుర్: రాజస్థాన్ ఉప ముఖ్యమంత్రి ప్రేమ్‌చంద్ బైర్వా కుమారుడికి రాష్ట్ర రవాణాశాఖ జరిమానా విధించింది. సెల్‌ఫోను మాట్లాడుతూ, సీట్‌బెల్టు పెట్టుకోకుండా వాహనం నడపడంతోపాటు ఆ జీపు డిజైను నిబంధనలకు విరుద్ధంగా మార్పు చేసి ఉండటంతో ఈ నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ నాయకుడు పుష్పేంద్ర భరద్వాజ్ కుమారుడు పక్కన కూర్చొని ఉండగా బైర్వా తనయుడు జీపు నడుపుతున్న వీడియో ఇటీవల వైరల్ అయింది. వీరి జీపునకు ఓ ప్రభుత్వ వాహనం ఎస్కార్టుగా రావడమూ అందులో కనిపించింది. దీనిపై విమర్శలు చెలరేగడంతో ఎట్టకేలకు రవాణాశాఖ స్పందించి రూ.7,000 జరిమానా విధించింది. ఆ జీపు కాంగ్రెస్ నాయకుడి కుమారుడి పేరుతో రిజిస్టర్ అయి ఉండటంతో అతడికి నోటీసు జారీ చేసి వివరణ కోరారు. ‘‘మరోసారి ఇలాంటి చర్యలు పునరావృతం కాకూడదని మా అబ్బాయిని హెచ్చరించా’’ అని బైర్వా పేర్కొన్నారు.

బల్క్ ఆర్డర్ల కోసం ఎక్స్‌ఎల్
అందుబాటులోకి తెచ్చిన స్విగ్గీ

ఈనాడు, హైదరాబాద్: త్వరలో పబ్లిక్ ఇష్యూకు రాబోతున్న ఆహార డెలివరీ సేవల సంస్థ స్విగ్గీ బల్క్ ఆర్డర్ల కోసం 'ఎక్స్‌ఎల్'ను ప్రారంభించింది. దీనివల్ల ఒకేసారి పెద్ద మొత్తంలో డెలివరీలు చేసేందుకు వీలవుతుంది. 10 నిమిషాల్లోనే ఆహారాన్ని డెలివరీ చేసేందుకు బోల్ట్ పేరిట కొత్త సేవలను కొన్ని నగరాల్లో ప్రారంభిస్తున్నామని ప్రకటించింది. ప్రస్తుతానికి గురుగ్రామ్‌లో దీన్ని శనివారం నుంచి ప్రయోగాత్మకంగా ప్రారంభించినట్లు స్విగ్గీ ఫుడ్ నేషనల్ బిజినెస్ హెడ్ సిద్ధార్థ్ బాకూ తెలిపారు. స్నేహితులు, బంధువులు కలిసినపుడు విందులు, సమావేశాలు తదితర సందర్భాల్లో ఈ సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో దసరా ఆఫర్లు

ఈనాడు, హైదరాబాద్: విజయ దశమి నేపథ్యంలో కొనుగోళ్లపై అధిక సేవింగ్స్ పేరుతో పలు ఆఫర్లను అందిస్తున్నట్లు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ తెలిపింది. దీనికి కొనుగోలుదారుల నుంచి మంచి స్పందన లభిస్తోందని పేర్కొంది. మహిళలు ఎక్కువగా ఇష్టపడే వైవిధ్యమైన పట్టు చీరలు, ఫ్యాన్సీ, పురుషులు, చిన్నారుల దుస్తులపైనా ఆఫర్లు అందిస్తున్నట్లు వెల్లడించింది. హెచ్‌డీఎఫ్‌సీ డెబిట్, క్రెడిట్ కార్డులతో కొన్నప్పుడు ఈఎంఐతోపాటు, రాయితీని అందిస్తున్నట్లు పేర్కొంది. దసరా-దీపావళి సందర్భంగా ప్రతి రోజూ తక్కువ ధరలే ఉంటాయని వివరించింది.

ఆర్.ఎస్.బ్రదర్స్‌లో తగ్గింపు ధరలు

హైదరాబాద్: దసరా పండగ రోజుల్లో ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తునట్లు ఆర్.ఎస్.బ్రదర్స్ వెల్లడించింది. మహిళలు, పురుషులు, చిన్నారులకు సంబంధించిన వివిధ రకాల దుస్తుల శ్రేణిపై రాయితీలు లభిస్తాయని పేర్కొంది. హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్, డెబిట్ కార్డులతో ప్రత్యేక డిస్కౌంట్, ఈఎంఐ వెసులుబాటు ఉందని తెలిపింది.

ప్రీమియం బైక్‌లకే యువత సై

- ధర ఎక్కువైనా తగ్గేది లేదు
- స్పోర్ట్స్, క్రూయిజ్ మోడళ్లకు అధిక గిరాకీ

ఈనాడు - హైదరాబాద్

ఇంట్లో ఒక ద్విచక్ర వాహనం ఉంటే చాలు.. పెద్దలతో పాటు యువత కూడా అవసరమైనప్పుడు వాడుకునే వారు. ముఖ్యంగా మైలేజీకి ప్రాధాన్యం ఇచ్చేవారు. ఇప్పుడు మాత్రం 'చిన్నా చితకా వాహనాలొద్దు.. అధిక సామర్థ్యం కలిగిన బైక్ కావాలి.. ఖరీదు ఎక్కువైనా, అదే సాధించాలి' అన్నది ప్రస్తుత యువతరం ధోరణి. యువత ఆసక్తులే, దేశీయ మోటార్ సైకిళ్ల మార్కెట్లో సరికొత్త ధోరణులకు కారణమవుతున్నాయి. కంపెనీలు కూడా లాభదాయకత ఎక్కువగా ఉండే, ప్రీమియం మోటార్ సైకిల్ మోడళ్లను మరిన్ని ఆవిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. మొత్తం బైక్‌ల అమ్మకాల్లో ఖరీదైన మోటార్ సైకిళ్ల వాటా పెరుగుతుండటం ఇందుకు నిదర్శనం.



150-350 సీసీ ఇంజిన్లతో

మోటార్ సైకిళ్లలో 100 సీసీ నుంచి 350 సీసీ వరకు ఇంజిన్ సామర్థ్యం గలవి ఉన్నాయి. మైలేజీ కోసం 100 సీసీ బైక్‌లను సామాన్యులు అధికంగా కొంటారు. 150 సీసీ, అంతకుమించి ఇంజిన్ సామర్థ్యమున్న వాటిని ప్రీమియం/ లగ్జరీ మోటార్ సైకిళ్లుగా పరిగణిస్తున్నారు. కొన్నేళ్ల క్రితం ప్రీమియం మోటార్ సైకిళ్లపై వాహన తయారీ కంపెనీలకు పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. వాటి అమ్మకాలు అప్పట్లో బాగా తక్కువగా ఉండటమే ఇందుకు నేపథ్యం. ఇటీవల ప్రీమియం మోటార్ సైకిళ్ల కొనుగోళ్లు పెరగడంతో, ఈ విభాగంపై కంపెనీలు దృష్టి కేంద్రీకరిస్తున్నాయి.

ప్రస్తుతం 19% వాటా

దేశంలో జరుగుతున్న మోటార్ సైకిళ్ల అమ్మకాల్లో ప్రీమియం వాటా ప్రస్తుతం 19%. 2029 నాటికి ఇది 27-28 శాతానికి పెరుగుతుందని అంచనా. వచ్చే 3-5 సంవత్సరాల పాటు దేశంలో మోటార్‌సైకిళ్ల మార్కెట్లో 7- 8% వార్షిక వృద్ధి నమోదవుతుందని ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ ఇక్రా పేర్కొంది. అదే సమయంలో ప్రీమియం మోటార్ సైకిళ్ల విభాగంలో రెండంకెల వృద్ధికి అవకాశం ఉందని పేర్కొనడం ఆసక్తికర అంశం.

పండగల సీజన్‌పై ఆశాభావం


ప్రస్తుతం దసరా-దీపావళి సీజన్ నడుస్తోంది. పెళ్లిళ్లు, ఇతర శుభ కార్యాలకు అనువైన ముహూర్తాలు కూడా సమీపంలో ఉన్నాయి. ఇటువంటి తరుణంలో ప్రీమియం మోటార్ సైకిళ్లు, లగ్జరీ వాచీలు, ఖరీదైన పర్సులు, ఆభరణాల అమ్మకాలు బాగా పెరుగుతాయి. స్పోర్ట్స్, క్రూయిజ్ తరగతి మోటార్ సైకిళ్ల అమ్మకాలు అధికంగా జరుగుతాయని కంపెనీలు ఆశిస్తున్నాయి. ఇటువంటి మోడళ్లు మరిన్ని విడుదల కాబోతున్నట్లు డీలర్లు వివరిస్తున్నారు.

మార్పునకు దోహదపడుతున్న అంశాలివీ

- అధిక వార్షిక వృద్ధి సాధిస్తున్న పెద్ద దేశాల్లో మన దేశం అగ్రస్థానంలో ఉంది. దీనివల్ల ప్రజల తలసరి ఆదాయం పెరుగుతోంది. ఫలితంగా కొనుగోలు శక్తి అధికమై, ఖరీదైన - నాణ్యమైన- అధిక సామర్థ్యం కలిగిన వస్తువులు కొనుగోలు చేయడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.
- మధ్యతరగతి ఆదాయ వర్గీయుల సంఖ్య అధికమవ్వడమూ మరో కారణం.
- దేశంలో యువ జనాభా సంఖ్య ఎక్కువగా ఉంది. యువకులు ఇష్టపడే వస్తువుల్లో మోటార్ సైకిల్ అగ్రస్థానంలో ఉంటోంది.
- యువత ఆసక్తికి అనుగుణంగా, విదేశీ సంస్థలతో ఒప్పందం చేసుకుని మరీ, దేశీయ కంపెనీలు ప్రీమియం మోటార్ సైకిళ్లను ఆకర్షణీయ సదుపాయాలతో విడుదల చేస్తున్నాయి. కొత్తగా మార్కెట్లోకి వస్తున్న మోటార్ సైకిల్ మోడళ్లలో 75% ప్రీమియం తరగతివే ఉంటున్నాయి.

కంపెనీల మధ్య పోటా పోటీ

ప్రీమియం మోటార్ సైకిళ్ల విభాగంలో అధిక మార్కెట్ వాటా సాధించేందుకు దేశీయ ద్విచక్ర వాహన కంపెనీలు పరస్పరం తీవ్రంగా పోటీ పడుతున్నాయి. ఈ విభాగంలో రాయల్ ఎన్‌ఫీల్డ్, జావా-ఎజ్డి, కేటీఎం, ట్రయంఫ్ మోడళ్లు అగ్రగామిగా ఉన్నాయి. గత కొంతకాలంగా టీవీఎస్ మోటార్స్, బజాజ్ ఆటో, హోండా మోటార్‌సైకిల్స్ అండ్ స్కూటర్స్ ఇండియాలు ప్రీమియం మోటార్ సైకిళ్ల విభాగంపై దృష్టి సారించాయి. కొత్త మోడళ్లను తీసుకువచ్చి తమ మార్కెట్ వాటా పెంచుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నాయి. టీవీఎస్ మోటార్స్, తన అపాచీ మోడల్‌ను ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ చేస్తూ, యువతకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తోంది. అపాచీ ఆర్‌టీఆర్ 310 మోడల్‌ను మనదేశంలోని ఈశాన్య, తూర్పు రాష్ట్రాల్లో అందిస్తూ అమ్మకాలు పెంచుకునే యత్నాలు చేస్తోంది. బజాజ్ ఆటో అధిక ఇంజిన్ సామర్థ్యం కల విభిన్నమైన ప్రీమియం బైకులను మార్కెట్లోకి తీసుకువస్తోంది. కేటీఎం, డామినర్‌లను ఎంతోకాలంగా విక్రయిస్తున్న ఈ సంస్థ, కొంత కాలం క్రితం బ్రిటిష్ ప్రీమియం బ్రాండు అయిన ట్రయంఫ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పటికే ట్రయంఫ్ బ్రాండు మోటార్‌సైకిళ్లను మనదేశంలో అందుబాటులోకి తీసుకువచ్చింది.



మరోపక్క హీరో మోటోకార్ప్ ఏడాదిన్నర క్రితం హార్లే డేవిడ్‌సన్స్ బ్రాండుతో భాగస్వామ్యం కుదుర్చుకున్న విషయం విదితమే. ఇలా దాదాపుగా అన్ని ద్విచక్ర వాహన కంపెనీలు ప్రీమియం బ్రాండు మోటార్‌సైకిళ్లపై గట్టి కసరత్తు చేస్తున్నాయి. ప్రీమియం మోటార్‌సైకిళ్లలో కంపెనీలు ఆసక్తి చూపటానికి ఈ విభాగంలో అధిక వృద్ధి నమోదు కావటం, లాభాలు ఎక్కువగా ఉండటం ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.

ఈనాడు బిజినెస్ వారాంతం

చమురు-గ్యాస్ ధరలు పెరగొచ్చు!
పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యం

వాషింగ్టన్: పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ వారం చమురు ధరలు బ్యారెల్‌కు 6 డాలర్ల వరకు పెరిగాయి. ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణులను ప్రయోగించడంతో ఇజ్రాయెల్ కూడా ప్రతీకారం తీర్చుకుంటామని బెదిరించింది. ఈ ప్రాంతం నుంచి చమురు సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. చమురు ధరల పెరుగుదలతో సాధారణంగానే గ్యాస్ ధరలు పెరిగే అవకాశం ఉన్నా, ప్రస్తుతం అలా జరగకపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

✦ గత వారం గ్యాలన్ గ్యాస్ సరాసరి ధర కూడా 5 సెంట్ల (డాలర్- 100 సెంట్లు) వరకు పెరిగింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగితే చమురు ధరలు అమాంతం పెరిగే అవకాశం ఉంది. 1973లో యోమ్ కిప్పుర్ యుద్ధ సమయంలో చమురు ధరలు 4 రెట్లు పెరిగిన విషయాన్ని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు.



✦ ఇజ్రాయెల్- హమాస్, హెజ్‌బొల్లా, రెండు ఇరానియన్ ప్రాక్సీల మధ్య నెలల తరబడి యుద్ధం జరిగితే ఒపెక్, దాని 12 చమురు ఉత్పత్తి దేశాలు ముడి చమురు ధరలు పెంచేందుకు దోహదపడొచ్చు. ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య నేరుగా యుద్ధం జరిగితే ఇది జరిగే అవకాశం ఉంటుందని తెలుస్తోంది.

వినియోగదార్ల ఆశలపై నీళ్లు

చమురు ధరలు గతంతో పోలిస్తే బాగా తగ్గిన నేపథ్యంలో మన దేశంలోని చమురు మార్కెటింగ్ కంపెనీలకు మంచి లాభాలు వస్తున్నాయి. ప్రభుత్వ రంగ చమురు కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ (హెచ్‌పీసీఎల్)లు లీటరు పెట్రోలుపై రూ.15, లీటరు డీజిల్‌పై రూ.12 చొప్పున లాభాలను ఆర్జిస్తున్నాయని ఇటీవల ఇక్రా నివేదిక వెల్లడించింది. తగ్గిన ముడి చమురు ధరలకు అనుగుణంగా భారీ కోతలను వినియోగదార్లు ఆశిస్తున్న తరుణంలో పశ్చిమాసియా ఉద్రికత్తలు వారి ఆశలపై నీళ్లు చల్లుతున్నాయి.

✦ గ్యాసోలీన్ ధరలు పెరిగినా, గత ఏడాదితో పోలిస్తే చౌకగానే ఉన్నాయి. అమెరికాలో గ్యాస్ ధరలు ముడి చమురుతో పాటు పెరుగుతుంటాయి. ఎందుకంటే ఒక గ్యాలన్ గ్యాసోలీన్ ధరలో చమురు ధర సగం ఉంటుంది. అక్కడి ఏఏఏ ప్రకారం, గ్యాస్ జాతీయ సగటు ఒక గ్యాలన్‌కు 3.18 డాలర్లకు చేరింది. కానీ ఇప్పటికీ ఒక నెల క్రితం కంటే 13 సెంట్లు, ఏడాది క్రితం కంటే 60 సెంట్లు తక్కువగానే ఉంది. 2022లో రికార్డు స్థాయిలో జాతీయ సగటు గరిష్ఠ స్థాయి గ్యాలన్‌కు 5 డాలర్లకు చేరింది. యుద్ధ వాతావరణం - హరికేన్ సీజన్ ఇంకా ఉన్నప్పటికీ, గ్యాసోలిన్ ధరలు తక్కువగానే ఉన్నాయని ఏఏఏ ప్రతినిధి ఆండ్రూ గ్రాస్ వెల్లడించారు.

✦ యూఎస్ ముడి చమురు 74.38 డాలర్ల వద్ద, అంతర్జాతీయ ప్రామాణిక బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 78.05 డాలర్ల వద్ద ఉన్నాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే ఇది 80 డాలర్లు లేదా అంతకు మించి పెరగొచ్చని ఎనర్జీ అనాలసిస్ గ్లోబల్ హెడ్ టామ్ క్లోజా విశ్లేషించారు.

అవాంటెల్ లాభం రూ.22.89 కోట్లు

ఈనాడు, హైదరాబాద్: ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల విభాగంలో కార్యకలాపాలు సాగిస్తున్న అవాంటెల్ లిమిటెడ్, ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికి కన్సాలిడేటెడ్ ఖాతాల ప్రకారం రూ.77.91 కోట్ల ఆదాయం, రూ.22.89 కోట్ల నికర లాభం నమోదు చేసింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆదాయం రూ.54.72 కోట్లు, నికర లాభం రూ.16.07 కోట్లు ఉన్నాయి. దీంతో పోలిస్తే ప్రస్తుత రెండో త్రైమాసికంలో మెరుగైన ఫలితాలు నమోదు చేసినట్లు అవుతోంది.

ఇండిగోలో సాంకేతిక లోపం

ముంబయి: ఇండిగోలో సాంకేతిక లోపం తలెత్తడంతో సంస్థ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. విమాన సేవలపైనా ప్రభావం పడింది. టికెట్ బుకింగ్‌లు సైతం కావడం లేదు. ప్రధాన విమానాశ్రయాల్లో చెక్-ఇన్ కోసం పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ఎదురుచూశారు. తమకు ఎదురైన అసౌకర్యాన్ని సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు, వీడియోల రూపంలో పంచుకున్నారు. మధ్యాహ్నం 12:30 గంటల నుంచి ఈ సమస్య ఉత్పన్నమైనట్లు తెలుస్తోంది. సాంకేతిక లోపంపై ఇండిగో 'ఎక్స్' వేదికగా స్పందించింది. ప్రయాణికుల అసౌకర్యంపై విచారం వ్యక్తం చేసింది. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి సేవలను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఇండిగో పేర్కొంది.

టాటా పంచ్ కామో ఎడిషన్



ముంబయి: టాటా మోటార్స్ తన పంచ్ మోడల్‌లో ప్రత్యేక, పరిమిత కాల కామో ఎడిషన్‌ను విడుదల చేసింది. ప్రారంభ ధర రూ.8,44,900 (ఎక్స్-షోరూమ్, దిల్లీ). ఇది కొత్త సీవీడ్ గ్రీన్ కలర్‌లో వైట్ రూఫ్, ఆర్16 చార్‌కోల్ గ్రే అల్లాయ్ వీల్స్, ప్రత్యేకమైన కామో థీమ్డ్ నమూనాను కలిగి ఉన్న ప్రీమియం కారు. ఈ ఎడిషన్‌లో వైర్‌లెస్ ఆండ్రాయిడ్‌తో కూడిన 10.25 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, యాండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లే, వైర్‌లెస్ ఛార్జర్, కంఫర్ట్ టెక్ ఫీచర్లు ఉన్నాయి.

కోడి గుడ్లు

6న ఫారం వద్ద రైతు అమ్మకం ధరలు (నెక్) (100కు రూపాయలలో)

హైదరాబాద్	510
వరంగల్	512
విజయవాడ	535
గోదావరి	535
విశాఖపట్నం	535
చిత్తూరు	523

టెక్ మహీంద్రాతో పేయనీర్ జట్టు

దిల్లీ: టెక్ మహీంద్రా తన క్రౌడ్ సోర్సింగ్ ప్లాట్‌ఫామ్ 'పాపులి' చెల్లింపుల సామర్థ్యాన్ని మరింత మెరుగుపర్చేందుకు ఆర్థిక సేవల సాంకేతిక సంస్థ పేయనీర్‌తో జట్టు కట్టింది. ఈ భాగస్వామ్య ఒప్పందంలో భాగంగా పాపులీతో తన క్రాస్ బార్డర్ చెల్లింపుల వ్యవస్థను పేయనీర్ అనుసంధానం చేస్తుంది. తాత్కాలిక ఉద్యోగులకు ఏఐ ఆధారిత ప్రాజెక్టులకు సంబంధించి ఫ్రీలాన్సింగ్ అవకాశాలను పాపులి అందిస్తోంది. ప్రాజెక్టు పూర్తి చేసిన అనంతరం అంతర్జాతీయ చెల్లింపులను నిర్ణీత సమయంలో, సురక్షితంగా పాపులి వినియోగదారులు పొందేందుకు పేయనీర్‌తో ఒప్పందం దోహదం చేస్తుందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. భారత్‌లో తాత్కాలిక ఉద్యోగుల సంఖ్య 2030 కల్లా 2.35 కోట్లకు చేరుతుందని నాస్కామ్ నివేదిక అంచనా వేసినట్లు పేయనీర్ ఉపాధ్యక్షుడు గౌరవ్ శిసోడియా తెలిపారు.

10 గిగావాట్ల బ్యాటరీ నిల్వ ప్రాజెక్టులకు త్వరలో బిడ్లు

దిల్లీ: 10 గిగావాట్ల బ్యాటరీ ఇంధన నిల్వ ప్రాజెక్టుల నిమిత్తం బిడ్లను ప్రభుత్వం త్వరలోనే ఆహ్వానించనుంది. ఇంధన నిల్వ విభాగంలో దేశ స్థానాన్ని ఈ చర్య బలోపేతం చేస్తుంది. '10 గిగావాట్ ప్రతిపాదనల విజ్ఞప్తులకు ఆహ్వానం పలకనున్నాం. తద్వారా దేశీయంగా బ్యాటరీ ఇంధన నిల్వ వ్యవస్థ తయారీ సామర్థ్యాన్ని పొందగలమ'ని భారీ పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి విజయ్ మిత్తల్ పేర్కొన్నారు. శుక్రవారమిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'విద్యుత్ వాహనాలకు ఊతమిచ్చేందుకు కెమిస్ట్రీ సెల్స్‌ను దేశీయంగా తయారు చేసే ప్రణాళికలను మంత్రిత్వశాఖ ముందుకు తీసుకెళుతోంది. 2070 కల్లా నికరంగా సున్నా కర్బన ఉద్గారాలను చేరడమే మన లక్ష్యం. ఇందు కోసం పెట్రోలు, డీజిల్ ఇంజిన్ వాహనాల దిగుమతిని తగ్గించుకోవాల'ని అన్నారు. 2035 కల్లా కనీసం 550 గిగావాట్ అవర్ సెల్ తయారీ సామర్థ్యానికి భారత్‌ను చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇండియా ఎనర్జీ స్టోరేజ్ అలయన్స్(ఐఈఎస్ఏ) ఛైర్మన్ రాహుల్ వాల్‌వాల్కర్ అన్నారు.

ఈవీ పాత బ్యాటరీలకు మళ్లీ ప్రాణం

- ఇంధన నిల్వలో వినియోగం
- జేఎస్‌డబ్ల్యూ, విజన్ మెకట్రానిక్స్ భాగస్వామ్యం


దిల్లీ: విద్యుత్ వాహనాల్లో (ఈవీ) వాడిన బ్యాటరీలకు మళ్లీ ప్రాణం పోసి.. భారీ స్థాయి ఇంధన నిల్వలో వినియోగించుకునేలా దేశీయ బ్యాటరీ నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఇందు కోసం విజన్ మెకట్రానిక్స్‌తో జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా భాగస్వామ్యం కుదుర్చుకుంది. తొలుత యూపీఎస్ ఆధారిత పరిష్కారంపై విజన్ మెకట్రానిక్స్‌తో కలిసి జేఎస్‌డబ్ల్యూ ఒక ప్రాజెక్టు చేపట్టనుంది. ఈవీ బ్యాటరీలను తిరిగి వినియోగించినపుడు ఎంత మేర సామర్థ్యంతో అవి పనిచేస్తాయో నిరూపించడం కోసం పుణెలోని ఒక పారిశ్రామిక ప్లాంటులో తొలి ఉత్పత్తిని ఏర్పాటు చేయనున్నారు. 'విజన్ మెకాట్రానిక్స్‌తో కలిసి 36 కిలోవాట్ యూపీఎస్‌ను సిద్ధం చేశాం. దీనిని పారిశ్రామిక అవసరాలకు వినియోగించనున్నాం. కారులో వాడిన బ్యాటరీలకు ఇలా తిరిగి ప్రాణం పోయనున్నామ'ని జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా చీఫ్ గ్రోత్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా పేర్కొన్నారు.

'ఉల్లిలో ఫ్యూచర్స్ ట్రేడింగ్ ప్రారంభించాలి'

దిల్లీ: ఉల్లిపాయల్లో ఫ్యూచర్స్ ట్రేడింగ్‌ను ప్రారంభించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిశోధనా పత్రం సూచించింది. ముఖ్యంగా శీతాకాలం పంట సమయంలో ఫ్యూచర్ కాంట్రాక్టులను అందుబాటులోకి తేవాలని తెలిపింది. ఉల్లికి సరైన ధర నిర్ధరణకు, నష్ట నివారణకు ఇది దోహదం చేస్తుందని తెలిపింది. కూరగాయల మార్కెటింగ్‌లో పారదర్శకతను మెరుగుపర్చేందుకు, రైతులు తాము పండించిన పంటకు సరైన ప్రతిఫలం పొందేందుకు ప్రైవేట్ మండీల సంఖ్యను పెంచడం, మరిన్ని రైతు సంఘాలను ప్రోత్సహించడం లాంటి సంస్కరణలను చేపట్టాలని ఆర్‌బీఐ పరిశోధనా పత్రం తెలిపింది.

విలాస కార్ల రాయితీల పండగ

అమ్మకాలు పెంచుకునేందుకు కంపెనీల యత్నాలు



దిల్లీ: పండగల సీజన్‌లో అమ్మకాలు పెంచుకునేందుకు విలాస కార్ల కంపెనీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. అక్టోబరు నుంచి డిసెంబరు నెలల మధ్య వచ్చే దసరా, దీపావళి, క్రిస్మస్ పండగల సమయంలో కొత్త కార్ల కొనుగోలు చేసేందుకు వినియోగదారులు మొగ్గు చూపుతారు. వారిని ఆకట్టుకునేందుకు రాయితీలకు తోడు ఆకర్షణీయ నెలవారీ కిస్తీ (ఈఎంఐ)లు, కచ్చితమైన బైబ్యాక్ ఆఫర్లను కార్ల కంపెనీలు ప్రకటిస్తున్నాయి. దేశీయంగా కార్ల విక్రయాలు తగ్గడం, నిల్వలు పెరిగిపోవడంతో ఈ పండగల సీజన్ కంపెనీలకు కీలకం కానుంది. ఆయా కంపెనీల ఆఫర్లు ఇలా..

✦ ఆడి ఇండియా: సర్వీస్ ప్లాన్‌లు, యాక్సెసరీస్, ఇతర రాయితీలు, అదనపు వారెంటీలను కంపెనీ అందిస్తోంది. ప్రత్యేకమైన ఫైనాన్స్ సదుపాయం, ఎక్స్ఛేంజీ ప్రయోజనాలను కూడా ఇస్తోంది. సర్వీస్ ప్లాన్‌లపై 10%, ఆడి జెన్యూన్ మర్చండైజ్‌పై 20%, అదనపు వారెంటీ, యాక్సెసరీస్‌పై 10% రాయితీని ఇస్తున్నట్లు కంపెనీ హెడ్ బల్బీర్ సింగ్ తెలిపారు. ఆడి ఏ4, క్యూ5, కొత్తగా తెచ్చిన క్యూ8 మోడళ్లకు మంచి గిరాకీ వస్తోందన్నారు.

✦ **మెర్సిడెస్ బెంజ్:** 'డ్రీమ్ డేస్ క్యాంపైన్' పేరిట కంపెనీ ఆఫర్లను అందిస్తోంది. ఇందులో భాగంగా తక్కువ ఈఎంఐలు, కాంప్లిమెంటరీ బీమా, కారు ఎక్స్ఛేంజీ ప్రయోజనాలు ఇస్తోంది. విద్యుత్ కార్ల కొనుగోలుదార్లు 50% రహదారి పన్ను తగ్గింపు నుంచి ప్రత్యేకమైన రీసైక్లబుల్ ప్రయోజనాలను పొందొచ్చని కంపెనీ ఎండీ, సీఈఓ సంతోశ్ అయ్యర్ తెలిపారు.

✦ **బీఎండబ్ల్యూ ఇండియా:** 'బీఎండబ్ల్యూ జాయ్ డేస్' కార్యక్రమంతో బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా పండగ విక్రయాలను ప్రారంభించింది. 7.75% వార్షిక వడ్డీ రేటుతో రుణాలను అందిస్తోంది. 3 సిరీస్ కార్లకు అందిస్తున్న వడ్డీ కంటే ఇది 40% తక్కువ. బీఎండబ్ల్యూ 2 సిరీస్ గ్రాన్ కూపే, ఎక్స్1 కార్లపై బీఎండబ్ల్యూ సర్వీస్ ఇన్‌క్లూజివ్, రిజిస్ట్రేషన్ ఛార్జీలతో కలిపి ఈఎంఐ ప్లాన్ రూ.49,999 నుంచి ప్రారంభమవుతోంది. కొన్ని మోడళ్లపై 74% వరకు బైబ్యాక్ విలువను ఆఫర్ చేస్తోంది.

✦ **విశ్లేషకులు ఏమంటున్నారంటే:** పండగల సీజన్‌లో విలాస కార్ల విక్రయాలు స్థిరంగా ఉండొచ్చని, ధరలు కొంచెం పెరగడంతో మొత్తంగా ఆదాయం వృద్ధి నమోదుకావొచ్చని పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు. 2022 కంటే 2023 పండగల సీజన్‌లో అమ్మకాలు 11% పెరిగాయని, ఈసారి అమ్మకాలు 2022-2023 మధ్య ఉండొచ్చని చెబుతున్నారు. వినియోగ కార్ల (ప్రీ-ఓన్డ్)కు సైతం గిరాకీ పెరగొచ్చని భావిస్తున్నారు.

మన్నికైన వినియోగ వస్తువుల విపణి రూ.5 లక్షల కోట్లకు

2029-30 కల్లా చేరే అవకాశం: సీఐఐ

దిల్లీ: భారత మన్నికైన వినియోగ వస్తువుల విపణి 2029-30 కల్లా రూ.5 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని భారత పరిశ్రమ సంఘాల సమాఖ్య (సీఐఐ) అంచనా వేసింది. 2027 కల్లా ప్రపంచంలో నాలుగో అతిపెద్ద విపణిగా కూడా ఇది అవతరిస్తుందని తెలిపింది. 'దేశ ఉత్పత్తులు అంతర్జాతీయంగా ఆదరణను చూరగొంటున్నందున అత్యుత్తమ నాణ్యతా వ్యవస్థను, ప్రమాణాలను ఈ రంగంలో అభివృద్ధి చేయడం తప్పనిసరి. భారత ప్రమాణాలను విదేశాలూ అనుసరించే స్థాయికి చేరాల'ని ఎలక్ట్రానిక్స్, మన్నికైన వినియోగ వస్తువులపై ఏర్పాటైన సీఐఐ జాతీయ కమిటీ ఛైర్మన్ బి.త్యాగరాజన్ తెలిపారు. రాబోయే దశాబ్దంలో మన్నికైన వినియోగ వస్తువుల రంగం పలు రకాల అవకాశాలను సృష్టిస్తుందని బ్లూస్టార్ లిమిటెడ్‌కు ఛైర్మన్, ఎండీగా కూడా ఉన్న త్యాగరాజన్ వెల్లడించారు. దేశీయ ఉత్పత్తుల పోటీ సామర్థ్యాన్ని పెంచేందుకు, ఆత్మనిర్భరతను సాధించేందుకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (పీఎల్ఐ) సహా పలు పథకాల ద్వారా ప్రభుత్వం ఈ రంగానికి సహకారం అందిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. 'అంతర్జాతీయంగా తయారీలో కీలక దేశంగా భారత్ అవతరిస్తోందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. దేశ జీడీపీలో తయారీ రంగ వాటాను 25 శాతానికి చేర్చాలనే లక్ష్య సాధన దిశగా కూడా మనం అడుగులు వేస్తున్నాం. 500 బిలియన్ డాలర్లకు పైగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ), 8.5 లక్షల ఉద్యోగాల సృష్టితో పురోగతి స్పష్టంగా కనిపిస్తోంది. ఉదాహరణకు దేశీయ ఎయిర్ కండీషనింగ్ విభాగం 2040 కల్లా ప్రపంచంలో అతిపెద్ద విభాగంగా అవతరించే అవకాశం ఉంద'ని త్యాగరాజన్ వివరించారు.

టారిఫ్, నాన్- టారిఫ్‌ల విధింపు ద్వారా మన్నికైన వినియోగ వస్తువుల్లో వాడే విడిభాగాల తయారీదార్ల ప్రయోజనాలను పరిరక్షించాలని, తద్వారా పెట్టుబడిదార్లలో విశ్వాసాన్ని నింపాలని గోద్రెజ్ అప్లియెన్సెస్ బిజినెస్ హెడ్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కమల్ నంది తెలిపారు. వ్యయాలను తగ్గించుకునేందుకు, దేశీయ ఉత్పత్తుల పోటీ సామర్థ్యాన్ని పెంచేందుకు సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయడం కోసం కంపెనీలు కూడా పెట్టుబడులు పెట్టాలని సీఐఐ సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. 'ఉదాహరణకు రిఫ్రిజరేటర్ల కంప్రెషర్ల విషయాన్నే చూద్దాం. భారత్‌కు 1.8 కోట్ల కంప్రెషర్ల తయారీ సామర్థ్యం ఉంది. మనకు 14 మిలియన్లకే మార్కెట్ ఉన్నప్పటికీ.. కంప్రెషర్లను దిగుమతి చేసుకుంటున్నాం. మనం పూర్తి స్థాయిలో ఉత్పత్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోకుండా దేశీయంగా తయారీపై మాట్లాడుతున్నాం. అందువల్ల తయారీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు వివిధ చర్యల ద్వారా పెట్టుబడిదార్లలో విశ్వాసాన్ని పెంపొందించాలి. మరోవైపు చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్న విడిభాగాలతో పోలిస్తే దేశీయంగా తయారవుతున్న విడిభాగాల వ్యయాలు ఎక్కువగా ఉంటున్నాయి. ప్రస్తుతం పరిశ్రమ ఎదుర్కొంటున్న అది పెద్ద సవాలు ఇదే'నని కమల్ నంది వివరించారు.



ఇన్విట్‌ల లాట్ పరిమాణం రూ.25 లక్షలకు కుదింపు: సెబీ

దిల్లీ: మదుపర్ల భాగస్వామ్యాన్ని పెంచడానికి, ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లకు ద్రవ్య లభ్యత పెంచే ప్రయత్నంలో భాగంగా మార్కెట నియంత్రణ సంస్థ సెబీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేటుగా ఆర్డర్ చేసే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌ల (ఇన్విట్‌ల) ట్రేడింగ్ లాట్ పరిమాణాన్ని రూ.25 లక్షలకు కుదించింది. ప్రస్తుతం సెకండరీ మార్కెట్‌లో ప్రైవేటుగా పెడుతున్న ఇన్విట్‌ల ట్రేడింగ్ పరిమాణం రూ.కోటిగా ఉంది. ఒకవేళ పూర్తయిన లేదా ఆదాయం ఆర్జిస్తున్న ఆస్తుల్లో కనీసం 80 శాతం పెట్టుబడి పెడుతుంటే, అప్పుడు మాత్రం ట్రేడింగ్ లాట్ పరిమాణం రూ.2 కోట్లు ఉంటుంది. డెజిగ్నేటెడ్ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో యూనిట్ల ట్రేడింగ్ కోసం ట్రేడింగ్ లాట్ పరిమాణాన్ని రూ.25 లక్షలుగా నిర్ణయించినట్లు సెప్టెంబరు 26న సెబీ నోటిఫికేషన్ విడుదల చేసింది. అదే రోజు నుంచి ఇది అమల్లోకి వచ్చినట్లు పేర్కొంది. అలాగే రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (రీట్స్) విషయంలోనూ నిబంధనల భారం తగ్గించడం, సులభతర వ్యాపార నిర్వహణ కోసం సెబీ నిబంధనలను సవరించింది. దీని ప్రకారం, యూనిట్ హోల్డర్లకు రీట్, ఇన్విట్‌లను డిక్లరేషన్ నాటి నుంచి 5 పని దినాల్లో పంపిణీ చేయాల్సి ఉంటుంది. పంపిణీ ప్రక్రియలో ఇది సామర్థ్యాన్ని పెంచడంతో పాటు తక్కువ సమయంలోనే మదుపర్లకు నిధులు అందుబాటులో ఉంటాయి. అలాగే యూనిట్ హోల్డర్ల సమావేశాన్ని తక్కువ నోటీసు సమయంలోనే (21 రోజుల కంటే తక్కువ సమయం) నిర్వహించేందుకు సెబీ అనుమతి ఇచ్చింది. ఒకవేళ వార్షిక సమావేశం విషయానికొస్తే 95 శాతం యూనిట్ హోల్డర్లు పాల్గొనాల్సి ఉంటుంది. ఇతర సమావేశాల్లో అయితే మెజార్టీ యూనిట్ హోల్డర్లు ఉంటే సరిపోతుంది.



వచ్చే ఏడాది వేతనాలు 9.5% పెరగొచ్చు: సర్వే

ముంబయి: వచ్చే సంవత్సరం (2025) భారత్‌లో కార్పొరేట్ కంపెనీలు వేతనాలను 9.5 శాతం మేర పెంచే అవకాశం ఉందని ఓ సర్వే నివేదిక తెలిపింది. తయారీ, లైఫ్‌సైన్సెస్, రిటైల్ సహా వివిధ రంగాల్లో సానుకూల వ్యాపార పరిస్థితులు నెలకొనడం ఇందుకు దోహదం చేస్తాయని తెలిపింది. ప్రస్తుత సంవత్సరంలో వేతనాల పెంపును 9.3 శాతంగా నివేదిక అంచనా వేసింది. అంతర్జాతీయ వృత్తి నిపుణుల సేవల సంస్థ ఎయాన్ ఈ సర్వేను నిర్వహించింది. దీని ప్రకారం..



✦ ఇంజినీరింగ్, తయారీ, రిటైల్ రంగాల వేతనాల్లో రెండంకెల (10%) పెంపు ఉండొచ్చు. ఆ తర్వాతి స్థానంలో 9.9 శాతం వేతన పెంపుతో ఆర్థిక సేవల సంస్థలు ఉంటాయి.

✦ సాంకేతికత రంగాలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్‌లు, సాంకేతిక ఉత్పత్తుల సంస్థలు/ ప్లాట్‌ఫామ్‌లు నియామకాల నిర్ణయాల విషయంలో ఈ ఏడాదిని జాగ్రత్తగా ప్రారంభించినప్పటికీ.. ఈ విభాగాల్లో 9.3- 9.9% మేర వేతనాల పెంపు ఉండే అవకాశం ఉంది.

✦ సాంకేతిక కన్సల్టింగ్, సేవల విభాగంలో 8.1 శాతం వేతనాల పెరుగుదల ఉండొచ్చు.

✦ పోటీ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో కంపెనీలు ప్రస్తుతమున్న నిపుణులను అట్టేపెట్టుకునేందుకే ప్రాధాన్యమిస్తున్నాయని సర్వే అభిప్రాయపడింది.

✦ వలసల రేటు తగ్గడం కొనసాగుతోందని సర్వే గుర్తించింది. 2022లో వలసల రేటు 21.4 శాతం కాగా.. 2023లో 18.7 శాతం, 2024లో 16.9 శాతానికి తగ్గింది.

కాళీమాతకు ఖీర్ కదమ్



దసరా.. మనందరికీ ఎంతో ఇష్టమైన పండుగ. దేవీ నవరాత్రులు ఆరంభమైంది మొదలు.. దుర్గామాతకు ఒక్కోరోజు ఒక్కో నైవేద్యాన్ని సమర్పించి ఆరాధిస్తుంటాం. బెంగాలీలకు ఈ పండుగ మరింత ప్రత్యేకం కదా! ఇంటింటా.. వీధి వీధిలో సందడే సందడి. వాళ్లు అమ్మవారికి అర్పించే ప్రత్యేక నివేదనల్లో కొన్ని మీ కోసం...

ఖీర్ కదమ్

కావలసినవి: ఖోయా - 2 కప్పులు, పంచదార - 4 టేబుల్‌స్పూన్లు, పాలు - 3 టేబుల్ స్పూన్లు, చిన్న రసగుల్లాలు - 16, రోజ్ ఎసెన్స్ - ఒకటిన్నర చెంచా

తయారీ: ఖోయాను తరిగి పాలు, పంచదార వేసి మెత్తగా అయ్యేదాకా బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని రెండు నిమిషాలు వేయించాలి. చల్లారాక.. రోజ్ ఎసెన్స్ వేసి కలపాలి. ఈ ఖోయా మిశ్రమాన్ని పదహారు బాల్స్‌గా చేయాలి. ఒక్కో బాల్‌నీ బొటనవేలుతో మధ్యలోకి నొక్కుతూ గుంటలా చేసి.. అందులో మినీ రసగుల్లాను పెట్టి, అది బయటకు పూర్తిగా కనిపించకుండా అంచులను మూసేస్తే.. ఖీర్ కదమ్ రెడీ.

పాతిశప్తా



కావలసినవి: మైదాపిండి, కొబ్బరి తురుము - కప్పు చొప్పున, ఖోయా - ముప్పావు కప్పు, పాలు - మూడు కప్పులు, బియ్యప్పిండి, బెల్లం తరుగు - అర కప్పు చొప్పున, ఉప్మా రవ్వ, పంచదార - పావు కప్పు చొప్పున, నెయ్యి - చెంచా, నూనె - 2 టేబుల్ స్పూన్లు

తయారీ: పాన్‌లో నెయ్యి వేడయ్యాక కొబ్బరి తురుమును సన్నసెగ మీద వేయించాలి. అందులో బెల్లం తరుగు వేసి కలియబెడుతుండాలి. నాలుగైదు నిమిషాల తర్వాత ఖోయా, కప్పు పాలు జతచేసి మధ్యలో కలుపుతూ మూడు నిమిషాలుంచి దించేయాలి. కాస్త చల్లారాక చిన్నచిన్న భాగాలుగా విడగొట్టి.. ఒక్కోదాన్నీ అంగుళం మందం, ఐదంగుళాల పొడవుతో చిన్న స్థూపాల్లా చేయాలి. మరో పాత్రలో రెండు కప్పుల పాలు, మైదాపిండి, బియ్యప్పిండి, ఉప్మారవ్వ, పంచదార వేసి ఉండలు కట్టకుండా కలిపి, గంటసేపు నిలవుంచాలి.

పాన్ వేడయ్యాక.. సిలికాన్ కుంచెతో నూనె రాసి.. మైదా మిశ్రమంతో చిన్న దోశలా వేసి కొద్దిగా కాలనివ్వాలి. దాని మీద స్థూపం ఆకృతిలో ఉన్న స్టఫింగ్‌ను ఉంచి, స్పాటులా సాయంతో నెమ్మదిగా చుట్టాలి. అది అతుక్కున్నట్టు అయ్యాక కొన్ని క్షణాలుంచి తీసేయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేసుకోవాలి.

మిష్టీ దోయీ



కావలసినవి: పంచదార, పెరుగు - కప్పు చొప్పున, పాలు - 3 కప్పులు, పిస్తా పలుకులు - చారెడు, యాలకుల పొడి - పావు చెంచా, కుంకుమ పువ్వు - కొద్దిగా

తయారీ: పెరుగును స్ట్రెయినర్‌లో వేసి కొంతసేపు పక్కనుంచితే నీళ్లన్నీ కిందికి జారిపోతాయి. కడాయిలో పంచదార వేసి కలియతిప్పుతూ క్యారమెల్ చేయాలి. అది గోధుమ రంగులోకి మారాక.. కొద్దికొద్దిగా చొప్పున పాలు పోస్తూ కలియతిప్పుతుండాలి. అందులో పిస్తా పలుకులు, యాలకుల పొడి, కుంకుమ పువ్వు జతచేసి అలాగే కలియబెడుతుండాలి. పాలు సగానికి తగ్గాక.. సెగ తీసేయాలి. అందుకు సుమారు పావుగంట పడుతుంది. దీన్ని చల్లారనివ్వాలి. ఈలోగా పెరుగును బాగా బీట్‌చేసి.. పాలమిశ్రమంలో కలిపి, కొంతసేపు ఫ్రిజ్‌లో ఉంచితే సరిపోతుంది.


సందేశ్



కావలసినవి: పాలు - రెండు లీటర్లు, పంచదార పొడి - ముప్పావు కప్పు, నిమ్మరసం - చెంచా, యాలకుల పొడి - అర చెంచా, పిస్తా పప్పులు - చారెడు, ఫుడ్ కలర్ - నచ్చిన రంగు కొద్దిగా

తయారీ: పాలు పొంగు వచ్చాక సెగ తగ్గించాలి. అవి మరుగుతుండగా నిమ్మరసం వేయాలి. విరిగిన పాలను వడకట్టాలి. అందులో చల్లటి నీళ్లు పోసి ఇంకోసారి వడకడితే.. పనీర్ మరింత మెత్తగా అవుతుంది. దాన్ని బాగా కలిపి.. పంచదార పొడి, యాలకుల పొడి, ఫుడ్ కలర్ జోడించాలి. ఈ మిశ్రమాన్ని కడాయిలో వేసి కలియ తిప్పుతూ ఆరేడు నిమిషాలు వేయించి దించేయాలి. మిశ్రమం చల్లారాక చిన్న ఉండలుగా తీసుకుని.. గుండ్రంగా చేసుకోవాలి. ఒక్కో సందేశ్ పైన పిండిని కొంచెం లోనికి నొక్కి.. పిస్తా పప్పును గుచ్చినట్లుగా పెట్టాలి.

మాల్‌పువా



కావలసినవి: మైదాపిండి - కప్పు, పాలు, ఉప్మారవ్వ - అర కప్పు చొప్పున, పంచదార - కప్పుంబావు, సోంపు పొడి - ముప్పావు చెంచా, యాలకుల పొడి - అర చెంచా, నూనె - వేయించేందుకు సరిపడా, డ్రైఫ్రూట్స్ పలుకులు - చారెడు, కుంకుమ పువ్వు - కొద్దిగా

తయారీ: ఒక వెడల్పయిన పాత్రలో పాలు, మైదాపిండి, ఉప్మారవ్వ, పావు కప్పు పంచదార, సోంపు పొడి, కొద్దిగా యాలకుల పొడి వేసి ఉండలు కట్టకుండా బాగా కలపాలి. అవసరమైతే కొన్ని నీళ్లు పోయొచ్చు. మెత్తగా అయ్యేదాకా మళ్లీ మళ్లీ కలిపి, అరగంట పక్కనుంచాలి. ఈలోగా కప్పు పంచదారలో అర కప్పు నీళ్లు, పావు చెంచా యాలకుల పొడి, కుంకుమపువ్వు వేసి పాకం పట్టాలి. మైదా మిశ్రమంతో అప్పాల్లా చేసుకుని కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేదాకా వేయించి, పంచదార సిరప్‌లో వేయాలి. అందులోంచి తీసి.. డ్రైఫ్రూట్స్ పలుకులు చల్లితే మాల్‌పువా తయారైపోతుంది.

పాఠక వంట

ఈ బర్ఫీ సూపరః



మిఠాయి దుకాణాల్లో దొరికే స్వీట్లు గట్రా ఆరోగ్యానికి అంత మంచిది కాదని ఇంట్లోనే ప్రయోగాలు చేస్తుంటాను. అలాంటిదే బనానా బర్ఫీ. దీనికి గోధుమపిండి ముప్పావు కప్పు, ఓ కప్పు పంచదార, పావు కప్పు ఉప్మారవ్వ, నాలుగు అరటిపండ్లు, 4 టేబుల్‌స్పూన్ల నెయ్యి, బాదం, పిస్తా, జీడిపప్పు పలుకులన్నీ కలిపి అర కప్పు, యాలకుల పొడి పావుచెంచా తీసుకోవాలి. అరటిపండ్లను ముక్కలుగా కోసి, మిక్సీజార్‌లో వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. కడాయిలో రెండు టేబుల్‌స్పూన్ల నెయ్యి వేడయ్యాక.. బాదం, పిస్తా, జీడిపప్పులను దోరగా వేయించి పళ్లెంలోకి తీయాలి. అదే కడాయిలో గోధుమపిండి వేసి కలియబెట్టాలి. అది కాస్త వేగాక.. ఉప్మారవ్వ జతచేసి వేయించి దించేయాలి. మరో పాత్రలో కప్పు నీళ్లలో పంచదార, యాలకుల పొడి వేసి మరిగించాలి. పాకం కాస్త చిక్కబడ్డాక.. గోధుమపిండి మిశ్రమం, ఇంకాస్త నెయ్యి, డ్రైఫ్రూట్స్ పలుకులు జతచేసి సన్నసెగ మీద ఉడికించాలి. బర్ఫీ మిశ్రమం కడాయిలో అంటుకోకుండా విడిపోయినప్పుడు సెగ తీసేసి.. నెయ్యి రాసిన ట్రేలో సమంగా సర్దాలి. ఇంకొన్ని డ్రైఫ్రూట్స్ పలుకులు పైన చల్లి.. ముక్కలుగా కోసుకోవాలి. అంతే.. నోరూరించే బనానా బర్ఫీ వారెవా అనిపిస్తుంది. నచ్చితే మీరూ చేసి చూడండి.



– రాధా శివమోహన్, హైదరాబాద్

పొరుగు రుచి



ఇవి ముంబై చిప్స్!

చిప్స్ అంటే మనందరికీ భలే ఇష్టం కదూ! అన్నంలో వడియాల్లా ఆరగిస్తాం. టీవీ చూస్తూ గుప్పెళ్లకొద్దీ లాగించేస్తాం. ముఖ్యంగా స్మోక్‌డ్ పప్రికా పొటాటో చిప్స్ అయితే.. ఇక చెప్పాల్సిందే లేదు.. యమా టేస్టీగా ఉంటాయి. ఇవి అన్ని ప్రాంతాల్లో దొరుకుతున్నప్పటికీ.. ముంబైలో మరీ ప్రసిద్ధం. ఈ చిప్స్ చేసేందుకు.. రెండు బంగాళదుంపలు, రెండు టేబుల్‌స్పూన్ల ఆలివ్‌నూనె, తగినంత మిరియాల పొడి, స్మోక్‌డ్ పప్రికా సాల్ట్ ఉంటే చాలు. ముందుగా బంగాళదుంపలను కడిగి, పీల్‌చేసి, మాండలిన్‌తో సన్నగా తరగాలి. ఈ స్లయిసులను ఐదారు నిమిషాలు చల్లటి నీళ్లలో వేసి, ఆ నీళ్లు వడకట్టేయాలి. అందులో ఆలివ్ నూనె, మిరియాల పొడి, స్మోక్‌డ్ పప్రికా సాల్ట్ వేసి.. ఎగరేసినట్లు చేయాలి. పప్రికా సాల్ట్, పెప్పర్ ముక్కలకు పట్టిందనుకున్నాక.. నూనె రాసిన బేకింగ్ షీట్‌పై సమంగా సర్ది.. అవెన్‌లో బంగారు రంగు వచ్చే వరకూ బేక్ చేయాలి. ఇందుకు సుమారు అరగంట పడుతుంది. అంతే.. అదిరిపోయే రుచితో కరకరలాడే స్మోక్‌డ్ పప్రికా పొటాటో చిప్స్ తయారైపోతాయి. ముంబై చిప్స్ రుచిని ఎంచక్కా ఆస్వాదించవచ్చు. ఎలాంటి రసాయనాలూ ఉపయోగించం కనుక ఆరోగ్యకరం కూడా.

షెఫ్ స్పెషల్

మటన్ రోగన్ జోష్ ఇలా చేయండి!



కావలసినవి: లేత మాంసం ఎముకలతో - అర కిలో, నెయ్యి - 3 టేబుల్ స్పూన్లు, తాజా పెరుగు - అర కప్పు, బిర్యానీ ఆకు - 1, యాలకులు - 3, దాల్చిన చెక్క పొడి, లవంగాల పొడి - పావు చెంచా చొప్పున, యాలకుల పొడి - ముప్పావు చెంచా, సోంపు పొడి, అల్లం వెల్లుల్లి పేస్ట్ - చెంచా చొప్పున, కశ్మీరీ కారం - 2 టేబుల్ స్పూన్లు, కొత్తిమీర తరుగు - అర కప్పు


తయారీ: మటన్ కడిగి ముక్కలు కోయాలి. కుక్కర్లో నూనె వేడయ్యాక బిర్యానీ ఆకు, యాలకులు, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయాలి. అవి కాస్త వేగాక.. మాంసం ముక్కలు, ఉప్పు, లవంగాలు, దాల్చినచెక్క, యాలకుల పొడులు వేయాలి. ముక్కలు లేత గోధుమ రంగు వచ్చేవరకు వేయించాలి. అందుకు 5 నిమిషాలు పడుతుంది. అందులో కప్పు వేడి నీళ్లు, పెరుగు వేసి కలియతిప్పి మూతపెట్టి, మీడియం ఫ్లేమ్ మీద రెండు విజిల్ వచ్చే వరకు ఉడికించాలి. ఆవిరి పోయాక మూత తీసి.. కశ్మీరీ కారం, ఇంకొన్ని వేడినీళ్లు పోసి మరో పది నిమిషాలు ఉడికించాలి. గ్రేవీ చిక్కగా అయ్యాక దించేసి కొత్తిమీర తరుగు చల్లితే సరి.. రుచికరమైన మటన్ రోగన్ జోష్ రెడీ. ఇది బాస్మతి రైస్, బటర్ నాన్, రోటీ ఎందులోకైనా బాగుంటుంది.



– పవన్ సిరిగిరి, షెఫ్, హైదరాబాద్

ఆహారం ఆరోగ్యం

మెదడుకు మేలు చేసే అవొకాడో




అవొకాడో.. ఖరీదు కొంచెం ఎక్కువైతేనేం.. ప్రత్యేకమైన రుచితో ఆకట్టుకుంటుంది. ఎ, బి2, బి3, బి5, బి6, సి, ఇ, కె- విటమిన్లు, ఫొలేట్, మాంగనీస్, మెగ్నీషియం, ఐరన్, క్యాల్షియం, జింక్, భాస్వరం, కాపర్, పొటాషియంలతో మంచి పోషకాహారమిది. అవొకాడో కంటి చూపును మెరుగుపరుస్తుంది, హైపర్ టెన్షన్, డయాబెటిస్, రక్తపోటులను నిరోధిస్తుంది. జీర్ణప్రక్రియను మెరుగు పరుస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిని అదుపులో ఉంచుతుంది. ఎముకల పటుత్వాన్ని పెంచుతుంది. చర్మానికి కాంతినిస్తుంది. మూత్రపిండాలకు మేలు చేస్తుంది. ఆస్టియోపోరోసిస్‌ను నివారిస్తుంది. ఊబకాయం రానివ్వదు, మానసిక ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది. ఉద్వేగాలను నియంత్రించి, ఉల్లాసంగా ఉండేలా చేస్తుంది. మెదడును చురుగ్గా ఉంచుతుంది. తగినంత బరువు ఉండేందుకు తోడ్పడుతుంది. గర్భిణులూ, పాలిచ్చే తల్లులకు ఇది చాలా మంచిది. ఇందులో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉన్నందున కొన్నిరకాల క్యాన్సర్లను సైతం నివారిస్తుంది. చికెన్, చేపలు, బంగాళదుంపలు, టొమాటో లాంటి కూరలు, సలాడ్స్, శాండ్‌విచెస్, చాక్లెట్ మౌస్సె మొదలైన వాటిల్లో అవొకాడో ఉపయోగిస్తారు. ఈ ముక్కల్లో ఉల్లి, కొత్తిమీర తరుగు, నిమ్మరసం చల్లితే రుచిగా ఉంటాయి. ఇన్ని సుగుణాలున్న అవొకాడోను తరచూ తిందామా మరి!

ఒకప్పుడు వయసు పైబడినవారికి చూపు మందగించేది. ఇప్పుడలా కాదు, పిల్లలకి కూడా కళ్లజోడు వచ్చేస్తోంది. మన ఆహారంలో కొన్ని మార్పులు చేసుకుంటే.. ఆ సమస్యకు కొంతవరకూ చెక్ పెట్టొచ్చు. ఎ, సి, ఇ-విటమిన్లు, ఒమేగా-3 అధికంగా ఉన్న పదార్థాలు తరచుగా తింటుంటే కంటిచూపు మెరుగ్గా ఉంటుంది. ఏయే పదార్థాల్లో ఈ విటమిన్లు లభిస్తాయంటే..

ఇవి తింటే కంటికి మంచిది!

ఎ-విటమిన్: కోడిగుడ్డు, క్యారెట్, గుమ్మడికాయ, లివర్, పాలు.. మొదలైనవాటిల్లో ఎ-విటమిన్ విస్తారంగా ఉంటుంది. **సి-విటమిన్:** క్యాబేజీ, క్యాలీఫ్లవర్, నిమ్మకాయలు, నారింజపండ్లలో సి-విటమిన్ పుష్కలంగా ఉంటుంది. **ఇ-విటమిన్:** బాదంపప్పు, పొద్దుతిరుగుడు గింజలు, బఠాణీలలో ఇ-విటమిన్ అధికంగా ఉంటుంది. **ఒమేగా-3:** చేపల్లో ఇది ఎక్కువగా ఉంటుంది.



నువ్వులన్నం క్షణాల్లో చేయాలంటే..

రుచి పెంచే రహస్యం





రోజూ కూర, చారుతో తినే బదులు అప్పుడప్పుడూ పుదీనా, టొమాటో, క్యాలీఫ్లవర్, కొత్తిమీర రైస్ లాంటివి చేస్తే మార్పుగానూ ఉంటుంది, తేలిగ్గానూ పనైపోతుంది. వాటిల్లో నువ్వులన్నం ఒకటి. దీనికోసం పౌడర్ చేసి నిలవుంచుకోవచ్చు. అందుకు- అర కప్పు నువ్వులు; శనగ, మినప్పప్పులు రెండు టేబుల్ స్పూన్ల చొప్పున; రెండు చెంచాల జీలకర్ర; చెంచా మిరియాలు; పది ఎండుమిర్చి; నిమ్మకాయంత చింతపండు; పావు కప్పు ఎండు కొబ్బరి ముక్కలు; రుచికి సరిపడా ఉప్పు; పావు చెంచా ఇంగువ తీసుకోవాలి. కడాయిలో శనగ, మినప్పప్పులను వేయించాలి. అవి కాస్త వేగాక.. జీలకర్ర; మిరియాలు; ఎండుమిర్చి; ఎండు కొబ్బరి ముక్కలు; చింతపండు జతచేసి వేయించాలి. ఇవి బంగారు రంగులోకి మారిన తర్వాత ఇంగువ వేసి అర నిమిషం వేయించి దించేయాలి చల్లారిన తర్వాత ఉప్పు జోడించి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ పొడిని తడి లేని, గాలి చొరబడని సీసాలో భద్రం చేసుకోవాలి.

నువ్వులన్నం చేయదలచినప్పుడు.. కడాయిలో నూనె కాగనిచ్చి ఆవాలు, పల్లీలు, శనగపప్పు, మినప్పప్పు వేయాలి. అవి కాస్త వేగాక.. జీడిపప్పు, ఎండుమిర్చి, కరివేపాకు జోడించాలి. ఇవి కూడా వేగిన తర్వాత అన్నం, రెండు చెంచాల నువ్వుల పొడి, చెంచా నెయ్యి వేసి కలియబెడుతూ రెండు నిమిషాలుంచి దించేస్తే సరి.. ఘుమఘుమలాడుతూ నోరూరిస్తుంది.

చిత్రంగా

నవ్వుల విందు!



ఒక స్మైల్ ఎంత బాగుంటుందో కదూ?! అవి అనేక నవ్వులుగా విచ్చుకుంటే.. మరింత ఉల్లాసం, ఉత్సాహం. మన చిరునవ్వుల సంగతలా ఉంచితే.. స్వీట్స్, కుకీస్ నవ్వు ముఖాలతో కనిపించాయనుకోండి.. ఆ అందమైన ఊహనే నిజం చేశారు. ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా ఈ స్మైలీ ఫుడ్స్‌ని ఆస్వాదించండి!

సౌకర్యం

సిరామిక్ గార్లిక్ కీపర్





వెల్లుల్లి ఏ వంటల్లో వేసినా.. వాటి రుచి రెండు రెట్లు పెరిగిపోతుంది. కానీ ఇవి త్వరగా పాడైపోతాయి. అలాగని ఫ్రిజ్‌లో పెట్టకూడదు. దీనికి పరిష్కారం సిరామిక్ గార్లిక్ కీపర్. వెల్లుల్లి రెబ్బలు కొన్నాళ్లపాటు తాజాగా ఉండాలంటే ఈ పాత్రలో ఉంచితే సరిపోతుంది. ఈ కుండ లాంటి సాధనం అవసరాన్ని తీర్చడమే కాదు, వంటింటికి అందాన్ని కూడా తెస్తుందంటే అతిశయం కాదు.

నట్‌మెగ్ గ్రేటర్



మసాలా కూరలు, ఫ్రైడ్ రైస్, బిర్యానీల్లో జాజికాయ వాడతాం. దాన్ని ముక్కలు చేసేకంటే పొడి చేసి వేస్తే మరింత రుచిగానూ ఉంటుంది, కొద్ది పరిమాణమే సరిపోతుంది కూడా. మరి జాజికాయను సులువుగా పొడి చేయాలంటే- నట్‌మెగ్ గ్రేటర్ అనువుగా ఉంటుంది. ఈ చిన్ని సాధనంతో అల్లం, శొంఠి మొదలైనవాటిని కూడా తురమొచ్చు.

టీజీపీఎస్సీ, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

కెమిస్ట్రీ

వాటి పరిమాణం పెరిగితే.. చలన వేగం తగ్గుతుంది



కొల్లాయిడ్ ద్రావణాలు

కొల్లాయిడ్ ద్రావణాలను శుద్ధి చేయడం

సాధారణంగా కొల్లాయిడ్ ద్రావణాల్లో విద్యుద్విశ్లేష్యకాలు (Electrolytes), కరిగిన స్థితిలో ఇతర మలినాలు ఉంటాయి.

✦ కొల్లాయిడ్ ద్రావణాలు స్థిరత్వంతో ఉండేందుకు అల్ప పరిమాణంలో విద్యుద్విశ్లేష్యకాలు అవసరం. అయితే అదే విద్యుద్విశ్లేష్యకాలు పరిమితికి మించి ఉన్నట్లయితే కొల్లాయిడ్ స్థిరత్వం కోల్పోయి స్కందన ప్రక్రియకు గురవుతుంది.

✦ అవసరమైన అల్పపరిమాణ స్థాయికి కొల్లాయిడ్ ద్రావణంలో కరిగి ఉన్న మలినాలను తగ్గించేందుకు కొల్లాయిడ్ ద్రావణాల శుద్ధి ప్రక్రియను ఉపయోగిస్తారు.

✦ కొల్లాయిడ్ ద్రావణంతో నింపిన అనువైన జంతుపటలం లేదా పార్చిమెంట్ కాగితంతో తయారుచేసిన సంచిని నిరంతరం నీరు ప్రవహిస్తున్న పాత్రలో ముంచి ఉంచుతారు. శుద్ధత లేని కొల్లాయిడ్ ద్రావణంలో కరిగి ఉన్న విద్యుద్విశ్లేష్యకంలోని అయాన్‌లు జంతుపటలం ద్వారా వ్యాపనం చెంది పాత్రలోని నీటిలోకి వెళ్తాయి. సంచిలో శుద్ధ కొల్లాయిడ్ ద్రావణం మిగిలిపోతుంది. ఈ ప్రక్రియను 'డయాలసిస్' (Dialysis) అంటారు.

✦ విద్యుత్ డయాలసిస్ (Electro - dialysis) ప్రక్రియ ద్వారా శుద్ధత లేని కొల్లాయిడ్ ద్రావణంలోని విద్యుద్విశ్లేష్యకాలను వేగంగా వేరుచేసి శుద్ధ కొల్లాయిడ్ ద్రావణాలను పొందవచ్చు.

కొల్లాయిడ్ ద్రావణాల ధర్మాలు

కణాధార ధర్మాలు

నిజద్రావణాల్లోని కణాల సంఖ్య కంటే కొల్లాయిడ్ ద్రావణాల్లో ఉండే కణాల సంఖ్య చాలా తక్కువ. కణాధార ధర్మాలైన ద్రవాభిసరణ పీడనం, బాష్పపీడన నిమ్నత, ఘనీభవన ఉష్ణోగ్రత నిమ్నత, బాష్పీభవన ఉష్ణోగ్రత ఉన్నతి మొదలైనవి కణాల సంఖ్యపై ఆధారపడతాయి. కాబట్టి నిర్దిష్ట గాఢత వద్ద నిజద్రావణాలు ప్రదర్శించే కణాధార ధర్మాల కంటే కొల్లాయిడ్ ద్రావణాలు ప్రదర్శించే కణాధార ధర్మాలు తక్కువ.

టిండాల్ ఫలితం

ఒక నిజద్రావణాన్ని చీకటిలో ఉంచి, దాని నుంచి కాంతిని ప్రసరింపజేసి, ఆ ప్రసరణ దిశలో పరిశీలించినప్పుడు ద్రావణం నిర్మలంగా కనిపిస్తుంది. అయితే కాంతి దిశకు లంబదిశలో ద్రావణాన్ని పరిశీలించినప్పుడు చీకటిగా కనిపిస్తుంది.

- ఒక కొల్లాయిడ్ ద్రావణం నుంచి కాంతిని ప్రసరింపజేసి, కాంతి దిశకు లంబదిశలో పరిశీలించినట్లైతే ఒక కాంతిమంతమైన పుంజం కనిపిస్తుంది. అంటే కాంతి కిరణం ప్రయాణించే మార్గం నీలిరంగు కాంతిలో కనిపిస్తుంది. దీన్నే టిండాల్ ప్రభావం అంటారు. ఈ ప్రకాశవంతమైన మార్గాన్ని సూక్ష్మదర్శిని సహాయంతో చూడవచ్చు.
- కొల్లాయిడ్ కణాలు కాంతిని అన్ని దిశల్లో పరిక్షేపణం చేయడం వల్ల టిండాల్ ప్రభావం చోటు చేసుకుంటుంది.
- ఒక చీకటి గదిలో చిన్న రంధ్రం ద్వారా కాంతి ప్రసరించినప్పుడు గాలిలోని ధూళి కణాలు కనిపిస్తాయి. ఈ ధూళి కణాలు కాంతిని పరిక్షేపించడం ద్వారా మనకు కనిపిస్తుంది.
- సినిమా హాల్‌లో ప్రొజెక్టర్ నుంచి వెలువడే కాంతి గాలిలోని ధూళి, పొగ కణాల ద్వారా పరిక్షేపణం చెందడంవల్ల టిండాల్ ప్రభావాన్ని గమనించవచ్చు.

రంగు

కొల్లాయిడ్ ద్రావణంలోని విక్షిప్త ప్రావస్థ కణాలు పరిక్షేపించిన కాంతి తరంగదైర్ఘ్యంపై కొల్లాయిడ్ ద్రావణం రంగు ఆధారపడుతుంది.

- విక్షిప్త ప్రావస్థ కణాల పరిమాణం, ఆకారంపై పరిక్షేపించిన కాంతి తరంగదైర్ఘ్యం ఆధారపడుతుంది.
- పెద్ద పరిమాణం ఉన్న కణాలు తక్కువ తరంగదైర్ఘ్యం ఉన్న కాంతిని, చిన్న పరిమాణం ఉన్న కణాలు ఎక్కువ తరంగదైర్ఘ్యం ఉన్న కాంతిని పరిక్షేపిస్తాయి.
- అతిసూక్ష్మ గోల్డ్ కణాలు ఉన్న గోల్డ్‌సోల్ ఎరుపు రంగును ప్రదర్శిస్తుంది. గోల్డ్ కణం పరిమాణం పెరిగినకొద్దీ కొల్లాయిడ్ ద్రావణం రంగు ఊదా నుంచి నీలం, నీలం నుంచి బంగారు రంగును ప్రదర్శిస్తుంది.

బ్రౌనియన్ చలనం

అతి సూక్ష్మదర్శిని సహాయంతో కొల్లాయిడ్ ద్రావణాలను పరిశీలిస్తే కొల్లాయిడ్ కణాలు నిరంతరంగా, క్రమరహితంగా చలిస్తూ ఉంటాయి. ఈ విధమైన చలనాన్ని రాబర్ట్ బ్రౌన్ అనే శాస్త్రవేత్త కనుక్కున్నారు. ఈ దృగ్విషయాన్ని 'బ్రౌనియన్ చలనం' అని పిలుస్తారు.

- కొల్లాయిడ్ కణాలు విక్షిప్త యానకంలోని కణాలతో జరిపే సంతులనం కాని తాడనాల కారణంగా బ్రౌనియన్ చలనం సంభవిస్తుంది.
- ఈ చలనం కొల్లాయిడ్ కణాల పరిమాణం, ద్రావణం స్నిగ్ధతపై ఆధారపడి ఉంటుంది.
- కొల్లాయిడ్ కణాల పరిమాణం పెరిగేకొద్దీ ఈ చలన వేగం తగ్గుతుంది.
- బ్రౌనియన్ చలనం ప్రదర్శించే గిలకరించే స్వభావం వల్ల కొల్లాయిడ్ కణాలు పాత్ర అడుగు భాగానికి చేరలేవు. తద్వారా కొల్లాయిడ్ ద్రావణానికి స్థిరత్వం ప్రాప్తిస్తుంది.

కొల్లాయిడ్ కణాల విద్యుదావేశం

కొల్లాయిడ్ కణాలు విద్యుదావేశాన్ని కలిగి ఉంటాయి.

- ఒక కొల్లాయిడ్ ద్రావణంలోని అన్ని కొల్లాయిడ్ కణాలకు ఒకే రకమైన ఆవేశం ఉంటుంది.
- ద్రావణంలో ఉండే ఇతర అయాన్‌లను దాని ఉపరితలంపై అధిశోషించుకోవడం వల్ల కొల్లాయిడ్ కణాలు ఆవేశాన్ని సంతరించుకుంటాయి.

ధనావేశ సోల్‌లు	ఋణావేశ సోల్‌లు
ఆర్ద్రలోహ ఆక్సైడ్ సోల్‌లు ఉదా: ఆర్ద్ర అల్యూమినియం ఆక్సైడ్‌సోల్	లోహ సోల్‌లు ఉదా: గోల్డ్‌సోల్, సిల్వర్‌సోల్
క్షారగుణం కలిగిన రంజన పదార్థాలు ఉదా: మెథిలిన్ బ్లూ సోల్	ఆమ్లగుణం కలిగిన రంజన పదార్థాలు ఉదా: కాంగోరెడ్ సోల్
హిమోగ్లోబిన్	స్టార్చ్, జిలాటిన్, బంకమట్టి సోల్‌లు.

- ద్రావణంలోని ధనావేశ లేదా ఋణావేశ అయాన్‌లు వరణాత్మక అధిశోషణం వల్ల కొల్లాయిడ్ కణాలు ధనావేశాన్ని లేదా ఋణావేశాన్ని సంతరించుకొంటాయి.
- విక్షిప్త యానకంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ రకం అయాన్‌లు ఉన్నట్లయితే కొల్లాయిడ్ కణం వరణాత్మకంగా కొల్లాయిడ్ కణ సమ్మేళనంలో, విక్షిప్తయానకంలో ఉండే ఉభయ సామాన్య అయాన్‌ను అధిశోషించుకుంటుంది.

ఉదా: అధిక పరిమాణంలో తీసుకున్న విలీన పొటాషియం అయొడైడ్ (KI) ద్రావణానికి విలీన సిల్వర్ నైట్రేట్ ($AgNO_3$) ద్రావణాన్ని కలిపితే ఏర్పడే సిల్వర్ అయొడైడ్ (AgI) అవక్షేపం అధిక పరిమాణంలో ఉన్న ఉభయ సామాన్య అయొడైడ్ (I^-)ను అధిశోషించుకుంటుంది. తద్వారా ఋణావేశ సిల్వర్ అయొడైడ్ కొల్లాయిడ్ ద్రావణం ఏర్పడుతుంది.

విద్యుదావేశిత కణచలనం

కొల్లాయిడ్ ద్రావణంలో రెండు ప్లాటినం ఎలక్ట్రోడ్‌లను ముంచి, వాటి మధ్య విద్యుత్ పొటెన్షియల్ (Emf)ను అనువర్తనం చేసినట్లయితే కొల్లాయిడ్ కణాలు రెండు ఎలక్ట్రోడ్‌లలో ఏదో ఒక దాని వైపు చలించే ప్రక్రియను విద్యుదావేశిత కణచలనం అంటారు.

- ధనావేశిత కణాలు కాథోడ్ వైపు, ఋణావేశిత కణాలు ఆనోడ్ వైపు చలిస్తాయి.



రచయిత
డా. పి. భానుప్రకాష్
అసిస్టెంట్ ప్రొఫెసర్

స్కందనం

కొల్లాయిడ్ ద్రావణం (సోల్) స్థిరత్వానికి కొల్లాయిడ్ కణాలపై ఉండే విద్యుదావేశమే ప్రధాన కారణం. ఆ ఆవేశాన్ని తటస్థపరిస్తే కొల్లాయిడ్ కణాలు ఒకదాని దగ్గరకు మరొకటి చేరి, పాత్ర అడుగు భాగంలో అవక్షేపంగా స్థిరపడతాయి. ఈ ప్రక్రియనే స్కందనం లేదా అవక్షేపణం లేదా ఫ్లాక్యులేషన్ అని అంటారు.

స్కందనం: కొల్లాయిడ్ కణాలు ⟶ అవక్షేపణ కణాలు

- రెండు విరుద్ధ ఆవేశాలు ఉన్న కొల్లాయిడ్ ద్రావణాలను సమాన పరిమాణాల్లో కలిపితే కొల్లాయిడ్ కణాలపై ఉన్న ఆవేశాలు పరస్పరం తటస్థమై పాక్షికంగా లేదా సంపూర్ణంగా అవక్షేపణం చెందుతాయి.
- కొల్లాయిడ్ ద్రావణానికి అధిక పరిమాణంలో విద్యుద్విశ్లేష్యకాన్ని కలిపితే కొల్లాయిడ్ కణాలు అవక్షేపణం చెందుతాయి.
- కొల్లాయిడ్ కణాలపై ఉన్న ఆవేశాన్ని విద్యుద్విశ్లేష్యకంలోని విరుద్ధ ఆవేశం ఉన్న అయాన్‌లు అన్యోన్య చర్య జరిపి తటస్థపరుస్తాయి. దీని కారణంగా కొల్లాయిడ్ కణాలు స్కందన ప్రక్రియకు గురవుతాయి. స్కందనం జరిపే అయాన్‌ను స్కందన అయాన్ లేదా ఫ్లాక్యులేటింగ్ అయాన్ అంటారు.
- ధనావేశ కొల్లాయిడ్‌ను ఋణావేశ అయాన్, ఋణావేశ కొల్లాయిడ్ ధనావేశ అయాన్ స్కందన ప్రక్రియకు గురిచేస్తుంది.

హార్డీ - షుల్జ్ నియమం

స్కందన అయాన్ సంయోజకత పెరిగిన కొద్దీ దాని స్కందన సామర్థ్యం పెరుగుతుంది.

❖ ఋణావేశ కొల్లాయిడ్ ద్రావణ స్కందనంలో ఋణావేశ అయాన్‌ల స్కందన సామర్థ్య క్రమం: $Al^{+3} > Ba^{+2} > Na^{+}$

❖ ధనావేశ కొల్లాయిడ్ ద్రావణ స్కందనంలో ఋణావేశ అయాన్‌ల స్కందన సామర్థ్య క్రమం: $PO_4^{-3} > SO_4^{-2} > Cl^{-}$

❖ వివిధ విద్యుద్విశ్లేష్యకాల స్కందన సామర్థ్యం వేర్వేరుగా ఉంటుంది.

❖ రెండు గంటల కాలవ్యవధిలో ఒక సోల్‌ను (కొల్లాయిడ్ ద్రావణం) స్కందనం చేయడానికి అవసరమైన విద్యుద్విశ్లేష్య కనిష్ఠ గాఢతను (మిల్లీమోల్/లీటర్) స్కందన విలువ అంటారు.

❖ స్కందన విలువ ఎంత తక్కువైతే ఒక అయాన్ స్కందన సామర్థ్యం అంత అధికంగా ఉంటుంది.

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో ఋణావేశ సోల్‌కు ఉదాహరణ ఏది?
   1) గోల్డ్ సోల్ 2) సిల్వర్ సోల్
   3) కాపర్ సోల్ 4) పైవన్నీ
2. కొల్లాయిడ్ కణాల నిరంతర జిగ్-జాగ్ (అస్తవ్యస్త) చలనాన్ని ఏమంటారు?
   1) టిండాల్ ఫలితం 2) బ్రౌనియన్ చలనం
   3) విద్యుత్ ద్రవాభిసరణం 4) స్కందనం
3. కింది ఏ ప్రక్రియల ద్వారా కొల్లాయిడ్ ద్రావణాలను స్కందన ప్రక్రియకు గురిచేయవచ్చు?
   1) ఎలక్ట్రోఫోరోసిస్ 2) మరిగించడం
   3) ఎలక్ట్రోలైట్ కలపడం 4) పైవన్నీ
4. Al^{+3}, Ba^{+2}, Na^{+} అయాన్‌లలో ఋణావేశ కొల్లాయిడ్‌ను సులభంగా స్కందనం చేసేదేది?
   1) Al^{+3} 2) Ba^{+2} 3) Na^{+} 4) పైవన్నీ
5. ధనావేశ కొల్లాయిడ్ స్కందనంలో ఆనయాన్‌ల స్కందన సామర్థ్యానికి సరైన క్రమం?
   1) $Cl^{-} > SO_4^{-2} > PO_4^{-3}$
   2) $PO_4^{-3} > SO_4^{-2} > Cl^{-}$
   3) $SO_4^{-2} > Cl^{-} > PO_4^{-3}$
   4) $PO_4^{-3} > Cl^{-} > SO_4^{-2}$
6. కొల్లాయిడ్ కణాలు కాంతిని అన్ని దిశల్లో పరిక్షేపణం చేసే ప్రక్రియను ఏమంటారు?
   1) టిండాల్ ఫలితం
   2) బ్రౌనియన్ చలనం
   3) ఎలక్ట్రోఫోరోసిస్
   4) డయాలసిస్

సమాధానాలు

1-4 2-2 3-4 4-1 5-2 6-1

432 Word of the Day

Flagrant

Telugu meaning: తీవ్రమైన, ఘోరమైన

English meaning: The word flagrant is an adjective that describes something shockingly noticeable or obviously offensive.

Synonyms: Blatant, Outrageous

Antonyms: Subtle, Concealed

Usage: **1.** The company's flagrant disregard for safety regulations led to a serious accident.

2. His flagrant violation of the rules shocked everyone in the room.

నోటిఫికేషన్స్

సీనియర్ రెసిడెంట్ పోస్టులు

గుజరాత్, రాజ్‌కోట్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) వివిధ విభాగాల్లో సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. మొత్తం పోస్టుల సంఖ్య 39. దరఖాస్తు ఫీజు రూ.1000. అర్హులైన అభ్యర్థులు 2024, అక్టోబరు 24న ఇంటర్వ్యూకు హాజరుకావొచ్చు.

పీజీ డిప్లొమా, డిప్లొమా కోర్సులు

విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ పీజీ డిప్లొమా, డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఆఫ్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ 21 అక్టోబరు 2024.

ఫ్యాకల్టీ పోస్టులు

కోల్‌కతాలోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ) టీచింగ్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. మొత్తం పోస్టుల సంఖ్య 24. ఆఫ్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ 31 అక్టోబరు 2024.

దరఖాస్తు చేశారా..?

ఈ పోస్టులు, స్కాలర్‌షిప్పులకు నేడే (అక్టోబరు 6) ఆఖరు తేదీ

❖ క్యాప్ జెమినీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ పోస్టులు. బీఈ/ బీటెక్, ఎంఈ/ ఎంటెక్, ఎంసీఏ/ ఎంఎస్సీ ఉత్తీర్ణులు అర్హులు.

❖ రిలయన్స్ ఫౌండేషన్ యూజీ స్కాలర్‌షిప్ 2024-25. డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అర్హులు.

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.



☛ నిరుద్యోగం ఒక సాంఘిక, ఆర్థిక సమస్య. సాధారణంగా పనిచేసే వయసు, కోరిక, సామర్థ్యం ఉన్న వ్యక్తులకు వేతనానికి తగ్గ పని లభించని స్థితిని నిరుద్యోగితగా పేర్కొంటారు. ఒక దేశ వర్తమాన, భవిష్యత్తు జీవనాన్ని ప్రభావితం చేసే అంశాల్లో నిరుద్యోగ సమస్య ప్రధానమైంది. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మూలధన కొరత వల్ల నిరుద్యోగం ఏర్పడుతుంది.

☛ ఈ వీడియోలో నిరుద్యోగం అంటే ఏమిటి? అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల్లో ఈ సమస్య ఏ విధంగా ఉంటుంది? నిరుద్యోగ కొలమానాలు, పంచవర్ష ప్రణాళికల్లో నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంది అనే విషయాలను వివరించారు.

క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. వీడియో పాఠం చూడండి.. మరిన్ని వీడియోల కోసం ఈప్రతిభ యూట్యూబ్ ఛానల్ సబ్‌స్క్రైబ్ చేయండి!

Current Affairs



Retired IPS officer Sharad Kumar was appointed as the new chief of the BCCI's Anti-Corruption Unit (ACU) on 4 October 2024. He headed the anti-terror organisation National Investigation Agency (NIA) for four years from 2013 to 2017. His name was finalised in the BCCI's Annual General Meeting on 29 September 2024.

- He is a 1979 batch IPS officer from the Haryana cadre.

India, Nepal, and Bangladesh have signed a trilateral agreement to export 40 MegaWatts of electricity from Nepal to Bangladesh via India's power grid. Nepal Electricity Authority (NEA), Bangladesh Power Development Board (BPDB) and NTPC Vidyut Vyapar Nigam (NVVN) signed the agreement in Kathmandu enables Nepal to sell electricity to Bangladesh for the first time on 3 October 2024. Nepal has only been exporting electricity to India.

The Union Cabinet officially granted classical language status to Marathi, Pali, Prakrit, Assamese, and Bengali on 3 October 2024. This decision marks a significant addition to India's classical language list, which was first established on 12 October 2004, with the declaration of Tamil as a classical language.

- The category was created to honor languages with a long and rich history, ancient literature, and cultural heritage.

World Animal Day is observed every year on October 4 to raise awareness about animal welfare and advocating for the rights of animals.

☛ **2024 theme:** "The world is their home too."

For more Current Affairs: Scan QR code

RRB Exams
Reasoning

Directions

Directions (Qs. 1 - 3): *Seven buildings named R, S, T, U, V, W, X are constructed in an area such that the buildings are at different directions with each other. Building R is 15m west of building W which is 9m north of the building T. Building S is 17m north of building U which is 10m east of building T. Building S is 9m west of building V which is 7m north of building X.*

1. In which direction is building S with respect to building T?
A) North east B) North west
C) South east D) South west

2. What is the shortest distance between building S and building T?
A) $\sqrt{389}$ m B) $\sqrt{313}$ m
C) $\sqrt{167}$ m D) $\sqrt{412}$ m

3. What is the total distance from building R to building U?
A) 36 m B) 41 m
C) 34 m D) 43 m

Directions (Qs. 4 - 6): *Eight schools are situated at some distance with respect to each other in different directions. School J is 15m to the north of school K which 18m to the east of school L. School N is 10 m to the south of the school M. School J is 13 m to the west of school N. School O is 11m to the north of school L. School Q is 14m to the north of the school O and to the west of school M. School P is 12m to the east of the School O.*

4. What is the distance Between school Q and school L?
A) 25m B) 12m C) 10m D) 9m

5. In which direction is school M with respect to school L?
A) South west B) South east
C) North east D) North west

6. Three among the four are the same in a particular way and form a group. Which among the following does not belong to the group?
A) L-M B) O-J C) P-M D) K-Q

7. Jaya starts walking from point L in the north and walks for 20m and reaches at point M. Then she takes a right turn and walks for 40m till point N. From point N she walks for 4m to her left till point O then takes a left turn and walk 50 m till she reaches her final position at P. What is the shortest distance between P and L?
A) 26 B) 14 C) 36 D) 56

8. Radha started walking from her workplace. She walks 10m in north and reaches at point A. Then she turns left and walks 13 m to reach point B. Again she turns left and walks for 15m to reach at point C. Now she turns right and walks 9m to reach her home. What is the shortest distance between Radha's workplace and home?
A) $\sqrt{106}$ m B) $\sqrt{212}$ m
C) $\sqrt{208}$ m D) $\sqrt{509}$ m

9. Raju is facing towards the east. He turns towards north and walks for 10 km and then turns 270 degrees anti-clockwise and walks for 17 km more. What is the minimum distance between his initial and final position?
A) $\sqrt{309}$ km B) $\sqrt{119}$ km
C) $\sqrt{389}$ km D) $\sqrt{129}$ km

10. A bike travels 14 km south, then turns east and travels 8 km, then turns north and travels 6 km, then turns to its left and travels 8 km. Where is the bike now with reference to its starting position?
A) 8 km B) 2 km C) 5 km D) 6 km

11. Divya travels from home for 4 km towards south then she turns towards east and travels for 6 km then turns left and travels for 2 km ,then turns right and travels for 3 km. In which direction is he facing now?
A) East B) West C) North D) South

12. Jenny travels towards north for 5km then turns right and travels for 3km again turns right and travels for 5km then takes right and travels for 4 km. In which direction is she facing now?
A) North west B) South
C) West D) North east

13. Ravi and Varma start from the same point and walk 10 km in the opposite direction to each other. Ravi turns right and walks 3 km. Varma turns right and walks 3 km. How far (in km) are they from each other?
A) $\sqrt{436}$ km B) $\sqrt{345}$ km
C) $\sqrt{111}$ km D) $\sqrt{201}$ km

14. Manvita starts walking from her office and walks 100 m towards the south, then she turns right and walks 50 m, and then she turns left and walks 30 m. She finally turns left and walks 250 m to reach a bank. What is the shortest distance between her office and the bank?
A) $6\sqrt{267}$ m B) $3\sqrt{112}$ m
C) $12\sqrt{212}$ m
D) $10\sqrt{569}$ m

For Key scan the QR code

*These model questions were prepared by subject experts of **QnA Academy** Hyderabad*

ఈనాడు ప్రతిభ
ఆదివారం, అక్టోబరు 6, 2024
23
pratibha.eenadu.net/eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

ప్రిపరేషన్ టెక్నిక్

పరీక్షలకు సంబంధించిన ఒత్తిడిని ఎప్పుడూ పెట్టుకోవద్దు. ఒక క్రమంలో చదువుతూ ఉంటే సిలబస్ అదే పూర్తవుతుంది. ఒత్తిడికి గురైనప్పుడు నచ్చిన పద్ధతుల్లో రిలాక్స్ కావడానికి ప్రయత్నించాలి.

డీఎస్సీ - 2024
విద్యా దృక్పథాలు

కరెంట్ అఫైర్స్

మాదిరి ప్రశ్నలు



■ సీనియర్ ఐఏఎస్ అధికారిణి సుజాతా సౌనిక్ ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు? (ఈ రాష్ట్ర చరిత్రలో ఈ అత్యున్నత పదవిని చేపట్టిన మొదటి మహిళగా ఈమె రికార్డు సృష్టించారు.) **జ:** మహారాష్ట్ర

■ భారత క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ - 2024 విజేతగా నిలిచింది. టీమిండియా టీ20 ప్రపంచకప్ విజేతగా నిలవడం ఇది ఎన్నోసారి? (బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో జరిగిన ఫైనల్లో టీమిండియా 7 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి విజేతగా నిలిచింది. విరాట్ కోహ్లీకి 'ప్లేయర్ ఆఫ్ ది ఫైనల్ మ్యాచ్', బుమ్రాకు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' పురస్కారాలు లభించాయి.) **జ:** రెండోసారి

■ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీబీడీటీ) నూతన ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? **జ:** రవి అగర్వాల్

■ భారత్‌లో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఏటా ఏ రోజున నిర్వహిస్తారు? (ప్రముఖ వైద్యుడు, పశ్చిమ బెంగాల్ రెండో సీఎం డాక్టర్ బీసీ రాయ్ జయంతి, వర్ధంతి అయిన ఈ రోజును ఏటా జాతీయ వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు) **జ:** జులై 1

■ టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన టీమిండియాకు భారత క్రికెట్ నియంత్రణ మండలి ఎంత మొత్తం నజరానాగా ప్రకటించింది? **జ:** రూ.125 కోట్లు

మరింత సమాచారం

TENTH English



Because of their strong will..

4 x 3 = 12 Marks

Unit - I A: Reading: Attitude is Altitude

Questions (1-5): Read the following passage.

Nick began travelling the world and in 2008.............. one person then my job in this life is done.'

(Refer to Page No: 5, 6 (Attitude is altitude))

Now, answer the following questions in three or four sentences.

Q&A

1) What is the similarity between Nick and Bethany Hamilton?

A: Nick is a torso by birth. Bethany Hamilton lost one arm to a shark. Both are physically disabled. Inspite of the disability, they were successful because of their strong will.

2) Who is referred to as 'the football fan' in the above passage? What are the games played by him?

A: Nick is referred to as football fan. He plays golf, swims and surf.

3) Why did Nick want to learn surfing from Bethany Hamilton?

A: Nick wants to learn surfing from Bethany Hamilton as he hoped that she would make a good teacher with a deep understanding because of her disability.

4) Why did Nick speak to groups of people? What is Nick's message?

A: Nick speaks to groups of people to encourage them. The message is, if fail try again and again. The human spirit can handle much worse than we realize, so finish it strongly.

Some more Imp questions

Read the following passage. 4 x 3 = 12 M

His parents decided not to send him to a special .... 'It was very hard but it gave me independence.'

for answers

- V. Satyanarayana Rao

SUBSCRIBE CHANNEL

కటిక చీకటిలో రంగు రంగుల కాంతులు!


అనంత శక్తివనరు అయిన సూర్యుడి నుంచి కిరణాల రూపంలో విడుదలయ్యే శక్తిలో కొంత మాత్రమే భూమికి చేరుతుంది. అదే సౌర పుటం. గ్రహించిన శక్తిలో నుంచి కొంత భాగాన్ని తిరిగి వాతావరణంలోకి భూమి విడుదల చేస్తుంది. అందుకే సూర్యకిరణాలు మొదట భూమిని, ఆ తర్వాత భూమిపై వాతావరణాన్ని వేడెక్కిస్తాయి. భూమి ఉపరితల ఆకారం కారణంగా అంతటా ఒకే విధంగా వేడెక్కదు. భూమధ్యరేఖ వద్ద ఎక్కువగా, ధ్రువాల వద్ద తక్కువగా వేడెక్కుతుంది. దేశంలో దక్షిణాదిన వేడిగా, ఉత్తరాదిన చల్లగా ఉండటానికి ఇదే కారణం. ఆ విధంగా సౌర, భూ వికిరణాల వల్ల జరిగే శక్తి మార్పిడి, వాటి శాతాలపై పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. సౌరపుటాన్ని ప్రభావితం చేసే కారకాలు, రుతువుల వారీగా పగటి సమయంలో మార్పులు, వాటి ప్రభావాలు, వివిధ పదార్థాలకు ఉండే పరావర్తన శక్తి గురించి తెలుసుకోవాలి.

సౌరపుటం

సూర్యుడి నుంచి నిరంతరం యానకం అవసరం లేకుండా శక్తి విడుదల కావడాన్ని సౌర వికిరణం అంటారు. ఇది హ్రస్వ తరంగాల రూపంలో ప్రయాణిస్తుంది.

భూ వికిరణం లేదా భౌమ వికిరణం: భూమి నుంచి విడుదలయ్యే శక్తి. ఇది దీర్ఘతరంగాల రూపంలో ప్రయాణిస్తుంది. వాతావరణం ప్రధానంగా భౌమ వికిరణం ద్వారా వేడెక్కుతుంది.

సౌరపుటం (Insolation): భూమి వైపుగా ప్రసరించే సౌరశక్తిని సౌరపుటం అంటారు. ఇది మొత్తం సౌరశక్తిలో 1/2000 మిలియన్ వంతు లేదా 200 కోట్ల సూర్యకిరణాల్లో ఒక వంతు ఉంటుంది. సౌరపుటాన్ని ప్రభావితం చేసే అంశాలు- 1) సూర్యకిరణాల వాలు/ పతన కోణం/ సూర్యకిరణాలు వంగడం 2) పగటి సమయంలో మార్పు 3) భూమికి, సూర్యుడికి మధ్య ఉన్న దూరం 4) వాతావరణ పారదర్శకత



జనరల్ స్టడీస్
ప్రపంచ భూగోళ శాస్త్రం

1) సూర్యకిరణాల వాలు: భూమధ్యరేఖ నుంచి ధ్రువాల వైపు వెళ్లేకొద్దీ సూర్యకిరణాల వాలు పెరుగుతుంది. సూర్యకిరణాల తీవ్రత లేదా సాంద్రత తగ్గుతుంది. దీనికి పలు కారణాలున్నాయి.

i) భూమధ్యరేఖ వద్ద సూర్యకిరణాలు వాతావరణంలో తక్కువ దూరం, ధ్రువాల వద్ద వాతావరణంలో ఎక్కువ దూరం ప్రయాణిస్తాయి. దీనివల్ల భూమధ్యరేఖ వద్ద సూర్యకిరణాల తీవ్రత ఎక్కువగా ఉండి అధిక సౌరపుటాన్ని గ్రహిస్తుంది.



అరోరా బొరియాలిస్

ii) భూమధ్యరేఖ వద్ద పడే నిట్టనిలువు కిరణాలు తక్కువ ప్రదేశాన్ని ఆక్రమించి ఎక్కువ సౌరపుటాన్ని ఇస్తే, ధ్రువాల వద్ద ఏటవాలు కిరణాలు ఎక్కువ ప్రదేశాన్ని ఆక్రమించి తక్కువ సౌరపుటాన్ని ఇస్తాయి.

iii) భూమికి, సూర్యుడికి మధ్య దూరం భూమధ్యరేఖ కంటే ధ్రువాల వద్ద అధికంగా ఉంటుంది.

✲ మహబూబ్‌నగర్ పట్టణం కంటే ఆదిలాబాద్‌లో సూర్యకిరణాల తీవ్రత తక్కువ. ✲ రాజస్థాన్‌తో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో సూర్యకిరణాల తీవ్రత ఎక్కువ. ✲ హైదరాబాద్ కంటే జైపుర్‌లో సూర్యకిరణాల తీవ్రత తక్కువ. ✲ సింగపూర్ కంటే బీజింగ్ పట్టణంలో సూర్యకిరణాల తీవ్రత అల్పం. ✲ జూన్ 21న ఉత్తరార్ధ గోళంలో అత్యల్ప సూర్యకిరణాల వాలు, అత్యధిక సూర్య కిరణాల సాంద్రత ఉంటుంది. ఇదే తేదీన దక్షిణార్ధ గోళంలో అత్యధిక సూర్యకిరణాల వాలు, అత్యల్ప సూర్యకిరణాల సాంద్రత ఉంటుంది.

✲ డిసెంబరు 22 నాడు ఉత్తరార్ధ గోళంలో అత్యధిక సూర్యకిరణాల వాలు, అత్యల్ప తీవ్రత, దక్షిణార్ధ గోళంలో అత్యల్ప వాలు, అత్యధిక తీవ్రత ఉంటుంది.

✲ 0° రేఖాంశం వద్ద 100 యూనిట్ల సూర్యపుటాన్ని భూమి గ్రహిస్తే.- 1) 45°ల వద్ద 75 యూనిట్ల సూర్యపుటాన్ని భూమి గ్రహిస్తుంది. 2) 66 1/2°ల వద్ద 50 యూనిట్ల సూర్యపుటాన్ని భూమి గ్రహిస్తుంది. 3) 90°ల వద్ద 40 యూనిట్ల సూర్యపుటాన్ని భూమి గ్రహిస్తుంది.

2) పగటి సమయంలో మార్పు: రుతువుల్లో మార్పు రావడం పగటి సమయంలో మార్పు రావడానికి కారణమవుతుంది.

ఉత్తరార్ధ గోళంలో అక్షాంశాల వారీగా పగటి సమయం (గంటల్లో)

అక్షాంశం ఉనికి	డిసెంబరు 22	జూన్ 21
0°	12.00	12.00
20°	10.48	13.12
40°	9.08	14.52
60°	5.33	18.27
90°	0.00	24.00

నోట్: దక్షిణార్ధ గోళంలో దీనికి పూర్తి విరుద్ధంగా ఉంటుంది. అంటే ఉత్తరార్ధ గోళంలో డిసెంబరు 22 నాటి పరిస్థితులు జూన్ 21న దక్షిణార్ధ గోళంలో ఏర్పడతాయి.

3) సూర్యుడికి, భూమికి మధ్య దూరం: సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతున్న క్రమంలో పరిహేళి, అపహేళి ఏర్పడుతున్నాయి. పరిహేళికి, అపహేళికి మధ్య 7% సౌరపుట వ్యత్యాసం ఉంటుంది. పరిహేళి రోజు అధిక సౌరపుటం ఉంటుంది.

4) వాతావరణ పారదర్శకత: పరావర్తనం చెందించడం, గ్రహించడం, వెదజల్లడం ద్వారా వాతావరణం సౌరపుటాన్ని ప్రభావితం చేస్తుంది.

ఎ) పరావర్తనం ద్వారా: నష్టపోయే సౌరశక్తి మొత్తం - 1) మేఘాల పరావర్తనం ద్వారా 20% 2) వాతావరణ పరావర్తనం ద్వారా 6% 3) భూమి ఉపరితల పరావర్తనం ద్వారా 4% మొత్తం సౌరశక్తిలో భూమి పరావర్తనం చేసే సౌరశక్తి 30%. దీన్నే ఆల్బిడో అంటారు. తాజాగా కురిసిన మంచుకు ఆల్బిడో అత్యధికంగా 75-90% ఉంటుంది.

బి) గ్రహించడం ద్వారా: 1) మేఘాలు గ్రహించడం ద్వారా 3% 2) వాతావరణం గ్రహించడం ద్వారా 16% (మొత్తం 19%)

సి) పరావర్తనం ద్వారా 30%, గ్రహించడం ద్వారా 19%, సౌరశక్తిని నష్టపోగా మిగిలిన 51% సౌరశక్తిని భూమి, సముద్రాలు కలిపి సంయుక్తంగా గ్రహిస్తాయి. భూమి, సముద్రాలు గ్రహించిన 51% ని 100% అనుకుంటే అందులో 1) వాతావరణం 64% సౌరశక్తిని విభిన్న ప్రక్రియల ద్వారా నష్టపోతుంది. 2) ద్రవీభవన గుప్తోష్ణ ప్రక్రియ ద్వారా 23% 3) వహన ప్రక్రియ ద్వారా 7% 4) భూమి ఉపరితలం నేరుగా నష్టపోయేది 6% **నోట్:** భూమి గ్రహించిన నికర సౌరపుటం = 0 యూనిట్లు.

అరోరా బొరియాలిస్ లేదా ఉత్తర ప్రాంతపు వెలుగులు: ఉత్తర ధ్రువం మీద కటిక చీకటి ఉన్న 6 నెలల సమయంలో (సెప్టెంబరు నుంచి మార్చి) కనిపించే రంగురంగుల కాంతులు.

అరోరా ఆస్ట్రాలిస్ లేదా దక్షిణ ప్రాంతపు వెలుగులు: దక్షిణ ధ్రువం మీద కటిక చీకటి ఉన్న 6 నెలల సమయంలో (మార్చి నుంచి సెప్టెంబరు) కనిపించే రంగురంగుల కాంతులు. థర్మో ఆవరణంలో ఇవి ఏర్పడతాయి.

సౌర స్థిరాంకం: భూమిపై ఏకాంక వైశాల్యం ఉన్న ఉపరితలం గ్రహించే సౌర విద్యుదయస్కాంత వికిరణాల పరిమాణమే సౌరస్థిరాంకం.

సౌర దినం: ఒక రోజులో భూమి గ్రహించే సగటు సూర్యపుటాన్ని సౌర దినం అంటారు. భూమధ్యరేఖ ప్రాంతంలో సగటు సౌరదినాలు 350 ఉంటే, ధ్రువ ప్రాంతంలో 150 వరకు ఉంటాయి.



రచయిత: నక్కిరి జయకర్

ఉగ్రవాదుల చొరబాటును కనిపెట్టే నేత్ర

భారత రక్షణ రంగంలో పరిశోధన, అభివృద్ధి కోసం డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో అనేక ప్రయోగశాలలు ఏర్పాటయ్యాయి. రక్షణ రంగానికి కావాల్సిన ఆయుధాలు, పరికరాలు, వాహనాలను అభివృద్ధి చేయడానికి అవి తోడ్పడుతున్నాయి. డీఆర్‌డీఓ చేపట్టిన వివిధ ప్రాజెక్టులు రక్షణ రంగంలో స్వావలంబన సాధించడానికి, స్వదేశీ తయారీ పెంచడానికి ఉపయోగపడుతున్నాయి. ఈ రంగ అభివృద్ధికి భారతదేశం చేపడుతున్న ప్రాజెక్టులు, ప్రయోగశాలలు రూపొందించిన, అభివృద్ధి చేసిన సాంకేతికతల గురించి అభ్యర్థులు పోటీపరీక్షల కోణంలో తెలుసుకోవాలి. ఆధునిక యుద్ధతంత్రానికి తగినట్లుగా భారత అమ్ములపొదిలో ఉన్న ఆయుధాలు, క్షిపణులు, యుద్ధనౌకలు, జలాంతర్గాములు, డ్రోన్ వ్యవస్థలతో పాటు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న రక్షణ పరికరాలు, సాంకేతికతల గురించి అవగాహన కలిగి ఉండాలి.



ఐఎన్ఎస్ అరిహంత్

రక్షణ రంగం సాంకేతికతలో పరిశోధన, అభివృద్ధి

1. **1958లో డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఏ సంస్థల కలయిక వల్ల ఏర్పడింది?**
ఎ) టెక్నికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (టీడీఈ)
బి) డైరెక్టరేట్ ఆఫ్ టెక్నికల్ డెవలప్‌మెంట్ అండ్ ప్రొడక్షన్ (డీటీడీపీ)
సి) డిఫెన్స్ సైన్స్ ఆర్గనైజేషన్ (డీఎస్ఓ)
1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి

2. **రక్షణ రంగ సాంకేతికతకు సంబంధించిన కింది ఏ సంస్థల కార్యాలయం హైదరాబాద్‌లో ఉంది?**
ఎ) అడ్వాన్స్‌డ్ న్యూమరికల్ రిసెర్చ్ అండ్ అనాలిసిస్ గ్రూప్ (ఏఎన్‌యూఆర్‌ఏజీ)
బి) అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లాబొరేటరీ (ఏఎస్ఎల్)
సి) ఏరియల్ డెలివరీ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఏడీఆర్‌డీఈ)
1) ఎ, బి 2) బి, సి 3) బి 4) ఎ

3. **డీఆర్‌డీఓకు సంబంధించిన కిందివాటిని జతపరచండి.**
1) సెంటర్ ఫర్ హైఎనర్జీ సిస్టమ్స్ అండ్ సైన్సెస్ — ఎ) బెంగళూరు
2) ఎయిరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ — బి) హైదరాబాద్
3) ఏరియల్ డెలివరీ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ — సి) పుణె
4) ఆర్మమెంట్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ — డి) ఆగ్రా
1) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ 2) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి
3) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి 4) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ

4. **అస్సాంలోని తేజ్‌పుర్‌లో ఉన్న 'డిఫెన్స్ రిసెర్చ్ లాబొరేటరీ (డీఆర్ఎల్)' వేటి గురించి పరిశోధన చేస్తుంది?**
ఎ) సైనికులకు కలిగే వాహక వ్యాధుల నియంత్రణ.
బి) సురక్షిత తాగునీరు అందించడం.
సి) రక్షణ పరంగా కీలకంగా ఉండే ఎత్తయిన పర్వత ప్రాంతాల ఉద్యానవన పంటలు.
డి) వ్యర్థ పదార్థాల నిర్వహణ, విచ్ఛిన్నం
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

5. **కింది పరిశోధనా సంస్థలు, అవి అభివృద్ధి చేస్తున్న సాంకేతికతలను సరైన క్రమంలో అమర్చండి.**
1) రిసెర్చ్ సెంటర్ ఇమరత్ (ఆర్‌సీఐ) — ఎ) క్షిపణులను పరీక్షించడం
2) ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ — బి) క్షిపణులు, వ్యూహాత్మక వ్యవస్థల అభివృద్ధి
3) నావల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లాబొరేటరీ — సి) యుద్ధ సంబంధ ఎలక్ట్రానిక్స్ సాంకేతికత
4) డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రిసెర్చ్ లాబొరేటరీ (డీఈఆర్ఎల్) — డి) టార్పిడోలు, నీటిఅడుగున మందుపాతరలు
1) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ 2) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
3) 1-సి, 2-బి, 3-డి, 4-ఎ 4) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి

6. **పరిశోధనాశాలలు, అవి అభివృద్ధి చేస్తున్న సాంకేతికతలకు సంబంధించి కిందివాటిలో తప్పుగా ఉన్న వాటిని గుర్తించండి.**
ఎ) సైంటిఫిక్ అనాలిసిస్ గ్రూప్ - రహస్య లిపి, రహస్య సమాచారాన్ని చేరవేయడం లాంటి వాటిపై పరిశోధన చేస్తుంది.
బి) స్నో అండ్ అవాలాంచ్ స్టడీ ఎస్టాబ్లిష్‌మెంట్ - మంచుపై పండించే పంటల సాంకేతికత అభివృద్ధి.
సి) నావల్ ఫిజికల్ అండ్ ఓషియానోగ్రఫిక్ లాబొరేటరీ - సోనార్‌లను అభివృద్ధి చేస్తుంది.
డి) ఎలక్ట్రానిక్స్ అండ్ రాడార్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ - రాడార్‌లను అభివృద్ధి చేస్తుంది.
1) ఎ, బి 2) బి 3) సి 4) డి

7. **రక్షణరంగ పరిశోధన సంస్థలున్న కింది ప్రదేశాలను సరైన క్రమంలో అమర్చండి.**
1) నావల్ ఫిజికల్ అండ్ ఓషియానోగ్రఫిక్ లాబొరేటరీ — ఎ) బెంగళూరు
2) ఎలక్ట్రానిక్స్ అండ్ రాడార్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ — బి) కొచ్చి
3) డిఫెన్స్ రిసెర్చ్ లాబొరేటరీ — సి) గ్వాలియర్
4) డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ — డి) తేజ్‌పుర్
1) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ 2) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
3) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి 4) 1-డి, 2-ఎ, 3-సి, 4-బి

సైన్స్ అండ్ టెక్నాలజీ

8. **కిందివాటిలో సరైన వాటిని గుర్తించండి.**
1) నావల్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థ అభివృద్ధి చేసిన టార్పిడో - గరుడాస్త్ర.
2) క్షిపణి సాంకేతికత, టార్పిడో సాంకేతికతలను కలిపి ఏర్పరచిన వ్యవస్థ - స్మార్ట్ టార్పిడో వ్యవస్థ
3) భారతదేశం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన అవాక్స్ వ్యవస్థ - నేత్ర
4) ఫాల్కన్ అవాక్స్ వ్యవస్థను భారతదేశం ఇజ్రాయెల్ నుంచి దిగుమతి చేసుకుంది.
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) సి, డి 4) ఎ, డి

9. **రక్షణ రంగ సాంకేతికతకు సంబంధించిన కింది ప్రాజెక్టులను జతపరచండి.**
1) ప్రాజెక్టు - 75 — ఎ) విమాన వాహక నౌకలు
2) ప్రాజెక్టు - 71 — బి) డీజిల్ జలాంతర్గాములు
3) ప్రాజెక్టు ఆల్ఫా — సి) సాధారణ యుద్ధనౌకలు
4) ప్రాజెక్టు - 28 — డి) అణుశక్తితో నడిచే జలాంతర్గాములు
1) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి 2) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
3) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి 4) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి

10. **ఐఎన్ఎస్ అరిహంత్ జలాంతర్గామికి సంబంధించి కిందివాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ) ఇది ఎస్ఎస్‌బీఎన్ రకానికి చెందిన జలాంతర్గామి.
బి) దీన్ని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెసెల్ (ఏటీవీ) ప్రోగ్రాంలో భాగంగా అభివృద్ధి చేశారు.
సి) దీన్ని నిర్మించింది విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్.
డి) దీనిలో కె-15 రకం క్షిపణులను ఉంచారు.
1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, బి, సి, డి

11. **కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానాన్ని గుర్తించండి.**
ఎ) మిషన్‌శక్తి అనే పేరుతో యాంటీ శాటిలైట్ క్షిపణిని పరీక్షించారు.
బి) రుద్రం-1 అనే క్షిపణి రాడార్‌లను, నిఘా పరికరాలను ధ్వంసం చేస్తుంది.
1) ఎ, బి లు సరైనవి. ఇవి ఒకదాంతో మరొకటి సంబంధం లేని వాక్యాలు.
2) ఎ, బి లు సరైనవి కావు. ఇవి ఒకదాంతో మరొకటి సంబంధం ఉన్న వాక్యాలు.
3) ఎ సరైంది, బి సరైంది కాదు. ఇవి రెండూ ఒకే అంశానికి సంబంధించినవి.
4) ఎ సరైంది కాదు, బి సరైంది. ఇవి రెండూ వేర్వేరు అంశాలు.

12. **కిందివాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.**



టీ-90 యుద్ధట్యాంకు

ఎ) బ్లూవాటర్ సామర్థ్యం అంటే సముద్ర జలాలను రక్షించడం.
బి) భారతదేశం వద్ద ప్రస్తుతం నాలుగు అణు జలాంతర్గాములు ఉన్నాయి.
సి) ఐఎన్ఎస్ - చక్ర అణు జలాంతర్గామిని భారత్ రష్యా నుంచి లీజుకు తీసుకుంది.
డి) భారతదేశ స్వదేశీ అణుజలాంతర్గామి - ఐఎన్ఎస్ అరిహంత్
1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

13. **విమానవాహక నౌకలకు సంబంధించి కిందివాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ) భారతదేశం ఐఎన్ఎస్ - విక్రమాదిత్య విమాన వాహకనౌకను రష్యా నుంచి లీజుకు తీసుకుంది.
బి) ఐఎన్ఎస్-విక్రాంత్ స్వదేశీ విమాన వాహక నౌక.
సి) భారతదేశం రూపొందిస్తున్న రెండో స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ - విశాల్.
డి) భారతదేశం ఉపయోగించిన మొదటి విమాన వాహక నౌక ఐఎన్ఎస్ - విక్రాంత్.
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

14. **డ్రోనులు లేదా పైలట్ రహిత విమానాలకు సంబంధించి కిందివాటిని సరైన క్రమంలో అమర్చండి.**
1) లక్ష్య — ఎ) ప్రాజెక్ట్ ఘాతక్
2) రుస్తుం — బి) శిక్షణ కోసం ఉపయోగిస్తున్నారు
3) నేత్ర — సి) సరిహద్దుల్లో ఉగ్రవాదుల చొరబాటును కనిపెట్టడానికి
4) యుద్ధం చేయగల డ్రోనులు — డి) లాపాస్ ప్రాజెక్టులో అభివృద్ధి
1) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ 2) 1-సి, 2-బి, 3-డి, 4-ఎ
3) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ 4) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి

15. **యుద్ధట్యాంకులకు సంబంధించి కిందివాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.**
ఎ) భారతదేశ ప్రధాన యుద్ధట్యాంకు - అర్జున్
బి) అర్జున్ యుద్ధట్యాంకుపై కంచన్ అనే క్షిపణి రక్షణ కవచం ఉంది.
సి) టీ - 90 యుద్ధట్యాంకును భీష్మ అని అంటారు.
డి) టీ - 72 యుద్ధట్యాంకును అజేయ అంటారు.
1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి
3) బి, డి 4) ఎ, సి, డి

16. **భారతదేశం వద్ద ఉన్న హెలికాప్టర్ల గురించి కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ) ధ్రువ్ హెలికాప్టర్లను హిందుస్థాన్ ఏరోనాటిక్స్ తయారుచేస్తోంది.
బి) క్షిపణులు, తుపాకులతో కూడిన హెలికాప్టర్ రుద్ర.
సి) హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారుచేస్తున్న తేలిక రకం యుద్ధ హెలికాప్టర్ ప్రచండ్
1) ఎ, బి 2) బి, సి 3) ఎ, బి, సి 4) ఎ, సి

17. **యుద్ధనౌకలు, విమాన వాహక నౌకలకు సంబంధించి కిందివాటిని సరైన క్రమంలో అమర్చండి.**
1) ఐఎన్ఎస్ - విరాట్ — ఎ) డిస్ట్రాయర్ యుద్ధనౌక
2) ఐఎన్ఎస్ - కవరాటి — బి) కార్వెట్టి రకం యుద్ధ నౌక
3) ఐఎన్ఎస్ - విశాఖపట్నం — సి) సేవల నుంచి ఉపసంహరించిన విమాన వాహక నౌక
4) ఐఎన్ఎస్ - కమోర్త — డి) జలాంతర్గామి వినాశక నౌక
1) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి 2) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
3) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి 4) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి

18. **డ్రోన్‌లను ఎదుర్కొనే వ్యవస్థ గురించి కిందివాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.**
ఎ) 'గ్రీన్ రోబోటిక్' సంస్థ అభివృద్ధి చేసిన యాంటీ డ్రోన్ వ్యవస్థ - ఇంద్రజాల్
బి) ఇజ్రాయెల్ నుంచి భారతదేశం దిగుమతి చేసుకున్న యాంటిడ్రోన్ వ్యవస్థ - స్మాష్ 2000
సి) డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన యాంటీడ్రోన్ వ్యవస్థ - D4
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి



రచయిత: డాక్టర్ బి.నరేశ్

సమాధానాలు

1-4; 2-1; 3-3; 4-4; 5-2; 6-2; 7-3; 8-1; 9-3; 10-4; 11-1; 12-1; 13-4; 14-1; 15-2; 16-3; 17-3; 18-4.